అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 30-05-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 150 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 16 పేజీలు వెల : 6.50

అదిగో వచ్చేస్తున్నాయ్..

- నేడు కేరళను తాకనున్న రుతుపవనాలు
- విస్తారంగా వర్షాలు పడే అవకాశం



తిరువనంతపురం : గంటల వ్యవధిలో రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉందని కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. కేరళ తీరంలో పశ్చిమ దిశగా బలమైన గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో రానున్న ఏడు రోజుల పాటు కేరళలో ఉరుములు,

...15లో



పేదలకు భారంగా ప్రజా రవాణా



రైళ్లలో ఏసీ బోగీలకే ప్రాధాన్యత

- టిక్కెట్ రేట్లతో జేబుకు చిల్లులు
- సౌకర్యాల కల్పనలోనూ నిర్లక్ష్యం
- భద్రతా వైఫల్యాలతో ప్రమాదాలు
- పట్టించుకోని పాలకులు
- ఊపందుకున్న ప్రయివేటీకరణ

దేశంలో రవాణా వ్యవస్థ పేదలకు అందుబాటులో లేకుండా పోతోంది. ప్యాసింజర్ రైళ్లకు ఏనాడో కాలం చెల్లిపోయింది. ఎక్స్‌ప్రెస్, సూపర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పట్టాలపై పరుగులు పెడుతున్నాయి. వాటిలో ఒకటో రెండో జనరల్ బోగీలు కన్పిస్తుంటాయి. అవి ఎప్పుడూ సాధారణ ప్రయాణికులతో కిక్కిరిసి ఉంటాయి. తాజాగా పట్టాల పైకి ఎక్కిన వందేభారత్ రైళ్లలో చార్జీలు మన జేబులకు చిల్లులు పెడుతున్నాయి. రైల్వే స్టేషన్లు, బస్సు స్టేషన్లు... విమానాశ్రయాలు కూడా నిత్యం రద్దీగానే ఉంటున్నాయి. చివరికి ప్రయాణమంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. వాస్తవ చిత్రం ఇలా ఉంటే మనం బులెట్ రైళ్ల గురించి కలల ప్రపంచంలో విహరిస్తున్నాము. ఇదంతా చూస్తుంటే దీవార్ చిత్రంలోని ఓ సన్నివేశం గుర్తొస్తుంది. 'ఇవాళ మనకు రైళ్లు, బస్సులు, విమానాలు, క్రూయిజ్ ఓడలు ఉన్నాయి. లేనిదేముంది?' అన్న ప్రశ్నకు ఆ సన్నివేశంలో వచ్చే సమాధానం ఏమిటో తెలుసా? 'పేదలకు సీట్లు లేవు'.

న్యూఢిల్లీ : గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు రవాణా సేవలు అందించే విషయంలో ప్రభుత్వం ఏ మాత్రం ఆసక్తి చూపలేదు. వాటి నిర్వహణపై శ్రద్ధ పెట్టలేదు. ప్యాసింజర్ రైళ్లు క్రమేపీ కనుమరుగవుతు న్నాయి. వాటి స్థానంలో ఖరీదైన ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తున్నాయి. వాటిలో కూడా స్లీపర్ కోచ్‌ల సంఖ్యను తగ్గిస్తూ ఏసీ బోగీలను పెంచుతున్నారు. పేదలు, కార్మికులు పిల్లాపాపలు, తట్టాబుట్టాతో ప్రయాణించేది జనరల్ బోగీల్లోనే. కానీ ఎక్స్‌ప్రెస్, సూపర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఈ బోగీల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. దీంతో విధిలేని పరిస్థితుల్లో అమానవీయంగా మరుగుదొడ్లలో సైతం నిలబడి ప్రయాణించాల్సి వస్తోంది.

> ఇప్పటికీ ప్రతి గ్రామానికీ రోడ్డు సౌకర్యం లేదు. గర్భిణులు, రోగులను నానా కష్టాలు పడుతూ ఆస్పత్రులకు తరలించాల్సిన దుస్థితి నెలకొంది. మౌలిక సదుపాయాల కల్పన పేరిట జరుగుతున్న ఆటలో సామాన్యుడితో పాటు నష్టపోతోంది ఎవరో తెలుసా? బ్యాంకులు. అవును...ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు రావాల్సిన వేలాది కోట్ల పారుబకాయిలు రోడ్డు రంగానికి చెందినవే.

టిక్కెట్ రేటు జాస్తి...సౌకర్యాలు నాస్తి

మోడీ పాలనలో రైల్వేల లాభదాయకత 7.8 శాతం తగ్గింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రైల్వే శాఖకు రూ.15,024.58 కోట్ల నష్టం వచ్చింది. కోవిడ్ సమయంలో నిలిపేసిన సీనియర్ సిటిజన్ల రాయితీని ఇప్పటికీ పునరుద్ధరించలేదు. ఈ రాయితీని ఆపేయడం ద్వారా గత నాలుగు సంవత్సరాల్లో ప్రభుత్వానికి రూ.5,800 కోట్ల ఆదాయం సమకూరింది. ఏసీ బోగీల రాకతో

...15లో



వేళాపాళా లేదు..

- అడ్డగోలుగా ఎమ్ఎమ్‌టీఎస్ నిర్వహణ
- రికార్డుల్లో రాసుకునేందుకే రైళ్లను నడుపుతున్న దక్షిణమధ్య రైల్వే
- దూరమవుతున్న ప్రయాణికులు

వివరాలు 6లో

జయ జయహే తెలంగాణ

రాష్ట్ర గీతం ..2.30 నిమిషాలు

- భావం మారకుండా కీరవాణి స్వరకల్పన
- తెలంగాణ అధికారిక చిహ్నానికి తుదిరూపం
- గీత రచయిత, చిత్రకారులతో సీఎం సమీక్ష
- కాకతీయ తోరణానికి రేవంత్ సూచనలు
- జూన్ 2న ఆవిష్కరణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ" గీతాన్ని పలు మార్పులతో ఖరారు చేశారు. తెలంగాణ, అస్థిత్వం, ఆత్మగౌరవం, ప్రతిబింబించేలా 6 నిమిషాల నిడివితో ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ రాసిన ఈ గీతాన్ని రెండు నిమిషాల 30 సెకన్లకు కుదించారు. తెలంగాణ ఔన్నత్యం, భావం, భావోద్వేగం దెబ్బతినకుండా ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా సులువుగా రూపొందించారు. ప్రముఖ సంగీత దర్శకులు కీరవాణి ఈ గీతానికి స్వరకల్పన చేశారు. అలాగే తెలంగాణ అధికారిక చిహ్నాం తుది రూపం ఖరారైంది. ప్రముఖ చిత్రకారులు రుద్ర రాజేశం తయారు చేసిన 12 చిహ్నాల్లో ఒక దాన్ని ఎంపిక చేశారు. బుధవారం హైదరాబాద్‌లో అధికారిక చిహ్నాం, రాష్ట్ర గీతంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఎంపిక చేసిన చిహ్నాంలో కొన్ని మార్పులు చేయాలని వారికి సూచించారు. గత చిహ్నాంలో రాజరిక ముద్రలకు ప్రతీకగా ఉన్న, కాకతీయ తోరణాన్ని మార్చి ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమం, త్యాగధనుల బలిదానాలు ప్రతిబింబించేలా కొత్త రూపాన్ని చేర్చనున్నారు. చార్మినార్, మూడు సింహాలు, జాతీయ జెండాలోని మూడు రంగులు మొదలైనవి యధాతథంగా ఉండనున్నాయి. తెలంగాణ ఏర్పడి పదేండ్ల

...15లో

ఫోన్ల ట్యాపింగ్ 1200 మందికిపైనే..

జడ్జీలు, న్యాయవాదులనూ వదలని వైనం

- ప్రస్తుత సీఎం, మంత్రులు, వారి అనుచరుల నగదు పెద్దఎత్తున స్వాధీనం
- 16 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యుల ఫోన్లూ ట్యాపింగ్
- ప్రశ్నించేవారిపైనా నిఘా
- ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే : వాంగ్మూలనా పత్రంలో పేర్కొన్న ప్రణీత్‌రావు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి- హైదరాబాద్

రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు ఉదంతంలో భయంకరమైన నిజాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. తాజాగా ఈ కేసులో నిందితుడైన డీఎస్పీ ప్రణీత్‌రావు దర్యాప్తు అధికారులకు ఇచ్చిన వాంగ్మూలంలో ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి తాము జడ్జీలను కూడా వదిలిపెట్టలేదని ఇచ్చిన స్టేట్‌మెంట్ రాష్ట్ర న్యాయ వ్యవస్థలో కలంకానికి దారితీసింది. అంతేగాక, 1200 మందికిపైగా విపక్ష నాయకులు, బ్యూరోక్రాట్లు, జడ్జీలు, విద్యార్థి, కార్మిక సంఘాల నేతలు, జర్నలిస్టులతో పాటు పారిశ్రామిక వేత్తలు, వారి కుటుంబసభ్యుల ఫోన్లనూ ట్యాపింగ్ చేసినట్టు ప్రణీత్‌రావు అంగీకరించారు. ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ప్రత్యేకంగా రెండు లాగిన్ రూమ్‌లను ఏర్పాటు చేసి 17 కంప్యూటర్లతో ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి ఈ వ్యవహారానికి పాల్పడినట్టు ఒప్పుకున్నారు. ప్రణీత్‌రావు వాంగ్మూలం ప్రకారం.. రాష్ట్రంలో వచ్చిన ప్రతి ఉప ఎన్నికలు మొదలుకొని ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల వరకు ప్రతిపక్షాలను

...6లో

కేఆర్ఎంబీ కొత్త చైర్మెన్‌గా అశోక్ ఎస్.గోయల్

- రేపు శివనందన్‌కుమార్ ఉద్యోగ విరమణ



వివరాలు 15లో

మార్కెట్‌కు ఎన్నికల భయాలు

- నెలన్నర కనిష్టానికి రూపాయి
- సెషన్‌లో 0.2 శాతం తగ్గి డాలర్‌కు రూ.83.34



ముంబయి: దిగుమతిదారుల నుంచి డాలర్‌కు డిమాండ్ పెరగడంతో పాటుగా ఎన్నికల సంబంధిత భయాలతో రూపాయి విలువ నెలన్నర కనిష్టానికి

...15లో

షార్జీల్ ఇమామ్‌కు ఉపశమనం

- రాజద్రోహం కేసులో బెయిల్
- మరో కేసులో జైల్లోనే



న్యూఢిల్లీ : వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ)కి వ్యతిరేకంగా జరిగిన నిరసనల సందర్భంగా రాజద్రోహ ప్రసంగాలు చేశారనే కేసులో విద్యార్థి నాయకుడు

...15లో

కవిత కేసులో ఈడీ సప్లమెంటరీ చార్జిషీట్

- జూన్ 3కు విచారణ వాయిదా



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పాత్రపై ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దాఖలు చేసిన చార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ (ట్రయల్)కోర్టు పరిగణనలోకి తీసుకున్నట్టు

...15లో

షూ వేసుకురావొద్దు

అభ్యర్థుల చేతులపై గోరింటాకు, టాటూలు ఉండొద్దు

- జూన్ 1 నుంచి వెబ్‌సైట్‌లో గ్రూప్-1 హాల్‌టికెట్లు
- 9న ఆఫ్‌లైన్‌లో ప్రిలిమ్స్ రాతపరీక్ష
- అరగంట ముందే పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేత : టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్ష జూన్ తొమ్మిదిన ఆఫ్‌లైన్ విధానంలో ఓఎంఆర్ పద్ధతిలో జరగనుంది. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి టీజీపీఎస్సీ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశముందని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-1కు 4.03 లక్షల దరఖాస్తులొచ్చాయి. గ్రూప్-1 ప్రిలిమినరీ రాతపరీక్షను జూన్ తొమ్మిదిన ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అదేరోజు ఉదయం తొమ్మిది గంటల నుంచే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని పేర్కొన్నారు. ఉదయం పది గంటలకు అంటే పరీక్షా ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని వివరించారు. ఆ తర్వాత వచ్చిన అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. సకాలంలో చేరుకోవాలని సూచించారు. అభ్యర్థుల వివరాలతో ముద్రించిన ఓఎంఆర్ పత్రాలను అందజేస్తామని తెలిపారు. టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో నమూనా ఓఎంఆర్ పత్రం అందుబాటులో ఉందని పేర్కొన్నారు. హాల్‌టికెట్‌లోని నిబంధనలను అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఓఎంఆర్ పత్రంలో తప్పులు రాసినా, నిబంధనలు పాటించపోయినా కమిషన్ బాధ్యత వహించబోదని వివరించారు. కాలిక్యులేటర్లు, పేజర్లు, సెల్‌ఫోన్లు, టేబుల్స్, పెన్‌డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, గడియారాలు, మ్యాథమెటికల్ టేబుళ్లు, లాగ్ బుక్స్, లాగ్ టేబుళ్లు, వ్యాలెట్, హ్యాండ్‌బ్యాగ్‌లు, సంచులు, పౌచ్‌లు, ప్యాడ్‌లు,

...6లో

బ్రిజ్ భూషణ్ కుమారుడి కాన్వాయ్‌లో ప్రమాదం

బైక్‌ను ఢీకొన్న ఎస్‌యూవీ..ఇద్దరు మృతి



లక్నో : యూపీలోని గోండా జిల్లాలోని కర్నల్‌గంజ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ప్రస్తుత ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ కుమారుడు కరణ్ భూషణ్ సింగ్ కాన్వాయ్‌లో ప్రమాదం చోటు చేసుకున్నది. కాన్వాయ్‌లో భాగమైన ఎస్‌యూవీ వాహనం మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు మరణించారు. కరణ్ పోటీ చేస్తున్న కైసర్‌గంజ్ నియోజకవర్గం లోక్‌సభ ఎన్నికల ఐదవ దశ పోలింగ్‌లో మే 20న ఓటింగ్ జరిగింది. మృతులను షెహజాద్ ఖాన్ (24), రెహాన్ ఖాన్ (19)గా గుర్తించినట్టు పోలీసులు తెలిపారు. పోలీసులు ఎస్‌యూవీని స్వాధీనం చేసుకుని దాని డ్రైవర్ లవకుష్ శ్రీవాస్తవను

...15లో

అమెరికా నిస్సిగ్గు సమర్థన !

ఇజ్రాయిల్ మారణకాండపై అంతర్జాతీయంగా ఖండనలు



వాషింగ్టన్ : ఇజ్రాయిల్ చర్యలను ప్రపంచ దేశాలన్నీ ముక్త కంఠంతో ఖండిస్తున్నా అమెరికా మాత్రం నిస్సిగ్గుగా సమర్థిస్తూనే వస్తోంది. తాజాగా రఫాలో జరిపిన దాడిలో 45మంది అమాయకులు మరణించడంపై అంతర్జాతీయంగా ఖండనలు, విమర్శలు వస్తున్నా అమెరికా మాత్రం ఒక అడుగు ముందుకేసి ఇజ్రాయిల్ ఇంకా తాము విధించిన లక్ష్మణ రేఖను దాటలేదంటూ చెబుతోంది. పైగా ఆయుధాల సరఫరా ఆపేది లేదని తెగేసి చెప్పింది. అమెరికా జాతీయ భద్రతా ప్రతినిధి జాన్ కిర్బీ విలేకర్లతో మాట్లాడుతూ, ఇజ్రాయిల్ చర్యల ఫలితంగా తాము ఆ దేశం పట్ల అనుసరిస్తున్న విధానాల్లో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. అవసరమైతే భవిష్యత్తులో ఆయుధాల బదిలీని ఆపుచేసేందుకు అధ్యక్షుడు జో బైడెన్ విధించిన 'రెడ్ లైన్'ను ఇజ్రాయిల్ ఇంకా దాటలేదని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో కూడా దాటదని అనిపిస్తోందని అన్నారు. ఎంతమంది పౌరులు చనిపోతే ఇజ్రాయిల్‌ను శిక్షించాలనేది నిర్ణయించడానికి కొలమానం అంటూ లేదని చెప్పారు. "రఫాలో జనాభా కేంద్రీకృతమైన ప్రాంతాల్లో ఇజ్రాయిల్ ఇంకా పెద్ద ఎత్తున ఎలాంటి సైనిక చర్యలు చేపట్టడం లేదు. పైగా ఆ దిశగా వారు కదలడం కూడా లేదు." అని కిర్బీ వ్యాఖ్యానించారు. అమాయకుల ప్రాణాలను కాపాడేందుకు ఇజ్రాయిల్ సాధ్యమైన ముందు జాగ్రత్తలు తీసుకుంటోందని చెప్పారు. ఆదివారం జరిగిన దాడిని వైట్‌హౌస్ నామమాత్రపు రీతిలో ఖండించింది. పైగా ఈ దాడిపై ఇజ్రాయిల్ దర్యాప్తు ఫలితాల కోసం ఎదురుచూస్తున్నామని కిర్బీ చెప్పారు. ఈ దాడిలో అమెరికా అందచేసిన ఆయుధాలే వాడారా లేదా అన్న విషయం కూడా తమకు తెలియదని పెంటగన్ డిప్యూటీ పత్రికా కార్యదర్శి సబ్రినా సింగ్ తెలిపారు.



ఆ..ఒక్కటీ అడక్కు

ఒకే రకం పత్తి విత్తనాలపై రైతుల ఆసక్తి

- ఇచ్చేందుకు దుకాణాదారుల తిరకాసు
- మరో రకాన్ని అంటగడుతున్న వైనం
- అదును రాకముందే అగచాట్లు.. సొమ్ము చేసుకుంటున్న డీలర్లు
- వ్యవసాయశాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- 60 మి.మీ వర్షం కురిస్తేనే విత్తాలంటున్న నిపుణులు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

అదును రాకముందే రైతుల్లో ఆందోళన మొదలైంది. వర్షాలు సమృద్ధిగా కురిస్తే కావాల్సిన పత్తి విత్తనాలు లభిస్తాయో.. లేదోనని రాష్ట్రవ్యాప్తంగా దుకాణాలు, వ్యవసాయశాఖ కార్యాలయాల చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. విత్తనాల కోసం బారులు తీరిన రైతులు.. వాటి కోసం పోలీసులు బందోబస్తు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 'రాష్ట్రంలో విత్తనాల కొరత లేదు.. రైతులకు కావాల్సిన విత్తనాలు సిద్ధంగా ఉన్నాయి' అని ప్రభుత్వం చెబుతోంది. కాగా, డిమాండ్ ఉన్న విత్తన రకానికి తోడు మరో రకాన్ని అంటగడుతున్నారు. రైతులు ఎక్కువగా అడిగే విత్తన రకాన్ని కొన్నిచోట్ల బ్లాక్‌లో విక్రయిస్తున్నారు. మరోవైపు తక్కువ రేటంటూ రైతులకు నకిలీ విత్తనాలు అంటగడుతున్నారు.

తెలంగాణలో వరి తర్వాత అత్యధిక విస్తీర్ణంలో సాగయ్యే పంట పత్తి. రాష్ట్రంలో 2024-25 ఖరీఫ్ సీజన్‌లో 1.34 కోట్ల ఎకరాల్లో పంటలు సాగు చేస్తారని వ్యవసాయశాఖ అంచనా. దీనిలో 60 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అధికారులు భావిస్తున్నారు. ఈ ఏడాది రోహిణి కార్తె ముందు నుంచే చెదురుమదురు వర్షాలు కురుస్తుండటంతో రైతులు సాగుకు సన్నద్ధమయ్యారు. పత్తి విత్తనాలు నాటేందుకు దుక్కులు సిద్ధం చేసుకుంటున్నారు. సరైన పదును కాకుండా గింజలు నాటొద్దని.. కనీసం 60 మి.మీ వర్షపాతం నమోదుకాకుంటే విత్తనాలు మొలకెత్తవని వ్యవసాయ అధికారులు చెబుతున్నా.. రైతులు

...15లో

అందరి కండ్లూ రఫాపైనే


(ఫైల్)

పట్టు వీడని ఇజ్రాయిల్

- మరో ఏడు మాసాలు యుద్ధం సాగుతుందని వెల్లడి
- భద్రతా మండలిలో అల్జీరియా ముసాయిదా తీర్మానం
- ఇజ్రాయిల్ తీరును ఖండిస్తున్న ప్రముఖులు
- రఫాలోకి చొచ్చుకుపోతున్న ట్యాంకులు

గాజా : రఫాపై విచక్షణారహితంగా ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడులు యావత్ ప్రపంచాన్ని కదిలిస్తున్నాయి. కానీ ఇజ్రాయిల్ మాత్రం తన నిరంకుశత్వాన్ని విడనాడడం లేదు. తాజాగా ఆదివారం రాత్రి రఫాలోని శిబిరంపై జరిగిన దాడిలో అమాయకులైన పౌరులు మరణించడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతున్న నేపథ్యంలో తక్షణమే ఈ హత్యలను ఆపాలంటూ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో అల్జీరియా ముసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించింది. మరోవైపు 'ఆల్ ది ఐస్ ఆన్ రఫా' హ్యాష్ ట్యాగ్ సోషల్ మీడియాలో బాగా ట్రెండ్ అవుతోంది. అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖులందరూ రఫా దాడులపై గళమెత్తారు. అక్కడ జరుగుతున్నది యుద్ధం కాదని, మారణహోమమని నినదించారు. మన దేశంలో కూడా పలువురు ప్రముఖులు ఈ నినాదానికి మద్దతు తెలిపారు. ఇజ్రాయిల్ దురహంకారానికి మూల కారణమైన అమెరికా దీనిపై స్పందిస్తూ రఫాపై దాడి ఖండించింది. కానీ ఇంతమాత్రాన ఇజ్రాయిల్ పట్ల తాము అనుసరిస్తున్న విధానంలో ఎలాంటి మార్పు లేదని, ఇజ్రాయిల్ రెడ్ లైన్ దాటలేదని వైట్‌హౌస్ ప్రకటించింది. మరో ఏడు మాసాల పాటు అంటే ఈ సంవత్సరాంతం వరకు గాజాలో యుద్ధం కొనసాగుతుందని ప్రధాని నెతన్యాహు జాతీయ భద్రతా సలహాదారు జాచి హనెగ్బి చెప్పారు. గాజా, ఈజిప్ట్‌ల మధ్య ప్రాంతమైన ఫిలడెల్ఫియా కారిడార్ 75శాతం మిలటరీ అదుపులోకి వచ్చిందని చెప్పారు.

మంగళవారం జరిగిన భద్రతా మండలి సమావేశంలో అల్జీరియా రాయబారి అమోర్ బెండ్జమా ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. తక్షణమే కాల్పుల విరమణ అమలు చేయాలని, రఫాపై అన్ని రకాల దాడులను నిలిపివేయాలని తీర్మానం కోరుతోంది. పైగా గాజాలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితుల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తక్షణమే అక్కడ మానవతా సాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరింది. పౌరులపై, మౌలిక వసతులపై విచక్షణారహితంగా జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించింది. అల్జీరియా అభ్యర్థన మేరకు భద్రతా మండలి అత్యవసరంగా మంగళవారం సమావేశమైంది.

రఫాలోకి ఇజ్రాయిల్ ట్యాంకులు

రఫాతో సహా మొత్తంగా గాజాపై దాడులను ఆపేందుకు అంతర్జాతీయ సమాజం తర్జన భర్జనలు పడుతుంటే మరోపక్క ఇజ్రాయిల్ బుధవారం ఉదయం కూడా రఫావ్యాప్తంగా దాడులు జరిపింది. రఫాలోకి ఇజ్రాయిల్ ట్యాంకులు చొచ్చుకు పోతున్నాయని ప్రత్యక్ష సాక్షులు, పాలస్తీనా భద్రతా వర్గాలు తెలిపాయి. బయటకు ఎవరైనా వస్తే ఇజ్రాయిల్ డ్రోన్‌లతో కాల్చేస్తున్నందున ప్రస్తుతం ప్రజలు ఇళ్ళలోపలే వుంటున్నారని అక్కడి నివసిస్తున్న అబ్దుల్ ఖతీబ్ తెలిపారు. బదర్ శిబిరాన్ని, రఫాకు పశ్చిమంగా గల జురోబ్ ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకున్నారని పాలస్తీనా వర్గాలు తెలిపాయి. మంగళవారం 13 మంది బాలికలు, మహిళలతో సహా 21మంది పాలస్తీనియన్లు మరణించారు. రఫాలోని అల్‌మవాసి ఏరియాలోని నిర్వాసితుల శిబిరంపై ఈ దాడులు జరిగాయని పాలస్తీనా భద్రతా వర్గాలు తెలిపాయి. ఆర్మీ ఆదేశాల మేరకే నిర్వాసితులు అక్కడకు వచ్చి తలదాచుకున్నారు. ఇప్పుడు అక్కడ కూడా ఆర్మీ దాడులు జరిపింది. రఫా వ్యాప్తంగా కమ్యూనికేషన్, ఇంటర్‌నెట్ సేవలు పూర్తిగా స్తంభించాయి. ప్రస్తుతం ఫిలడెల్ఫి కారిడార్‌పై మిలటరీ పట్టు సాధించింది. ఆ కారిడార్ పశ్చిమంగా లోపలకు ట్యాంకులు దూసుకువెళుతున్నాయని ఆ వర్గాలు తెలిపాయి. గతంలో ఉత్తర, సెంట్రల్ గాజా ప్రాంతాలపై దాడి చేసినపుడు రఫా నగరాన్ని సురక్షితమైన జోన్‌గా ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. దాంతో గాజాలో దాదాపు సగానికి సగం మంది నిర్వాసితులు అక్కడకే చేరుకున్నారు. ఇప్పుడు అక్కడే దాడులు మొదలవడంతో ప్రాణనష్టం విపరీతంగా వుంటోంది. దాడులు మొదలైన తర్వాత దాదాపు 10లక్షల మంది రఫాను వీడినట్లు తెలుస్తోంది.

రోజుకు 500 ట్రక్కులకు పైగా ఆహారం అవసరమవుతుండగా, గత మూడు వారాల్లో కేవలం 170 ట్రక్కుల సాయం మాత్రమే అందిందని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. సమీప భవిష్యత్తులో రఫా క్రాసింగ్‌ను తెరిచే అవకాశాలు కనిపించడం లేదని పాలస్తీనా ఆరోగ్య మంత్రి చెప్పారు. నిత్యావసరాలు, మందులు సరఫరాలకు ఈ క్రాసింగ్ కీలకం.

VASUNDHARA RASAYANS LIMITED

CIN No. L24110TG1987PLC007242
Registered & Corporate Office : Shed No. 42, Phase-II IDA, Mallapur, Hyderabad - 500 076

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,188.31	872.87	1,007.93
2	పన్నుకు ముందు నికర లాభం(+)/నష్టం(-)	285.98	186.66	50.02
3	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (+)/నష్టం(-)	213.33	138.13	42.92
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం/ (నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం పన్ను తరువాత)	202.94	138.13	43.78
5	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	317.82	317.82	317.82
6	వాటా ఒక్కింటికి రాబడి (ఈపిఎస్) (వార్షికం కానివి)			
	ఎ) బేసిక్ (*)	6.71	4.35	1.35
	బి) డైల్యూటెడ్(*)	6.71	4.35	1.35

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలలో దాఖలుచేయబడిన త్రైమాసికం/ మూడు నెలల ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం/ మూడు నెలలు/ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్: (www.bseindia.com) పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.vrlindia.in పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
FOR VASUNDHARA RASAYANS LIMITED
సం/-
సునీల్ కుమార్ జైన్
డైరెక్టర్
DIN:00117331

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-05-2024

BARTRONICS INDIA LIMITED

Regd.off: Survey No. 351, Raj Bollaram Village, Medchal Mandal, Telangana, India, 501401
Corporate Off: Plot No 193, Ist Floor, SV Chambers, Phase I, Kavuri Hills, Madhapur, Hyderabad, lelangana-500033
URL: www.bartronics.com, email: info@bartronics.com, Ph: 040-49269269 CIN: L29309TG1990PLC011721

31.03.2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-03-2024 ఆడిట్‌చేసినవి	31-12-2023 ఆడిట్‌చేయనివి	31-03-2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31-03-2024 ఆడిట్‌చేసినవి	31-03-2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,241.20	1,192.07	1,205.41	4,883.80	5,262.71
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	86.04	-0.74	-76.96	97.22	(2,783.13)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	55.76	-0.74	15,675.24	23.45	12,969.07
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	197.71	-6.10	13,770.14	138.27	11,022.46
5	కాలవ్యవధికి పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	169.10	-6.10	10,081.67	109.66	11,022.46
6	ఈక్విటీ వాటా మూలధనం	3,045.77	3,045.77	3,045.77	3,045.77	3,045.77
7	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి (రూ.10 చొప్పున)					
	- బేసిక్	0.06	0.00	4.52	0.05	3.62
	- డైల్యూటెడ్	0.06	0.00	4.52	0.05	3.62

గమనికలు:
1) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. పైన పేర్కొన్న సారాంశం ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడింది మరియు 27.05.2024న నిర్వహించిన సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా రికార్డుపై తీసుకోబడినవి. కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు పై పేర్కొన్న ఫలితాలపై ఆడిట్‌ను నిర్వహించారు.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన త్రైమాసికం & వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. 31.03.2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.bartronics.com లో అందుబాటులో ఉన్నవి.

బోర్డు తరఫున మరియు కొరకు
సం/-
ఎస్. విద్యా సాగర్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN : (09474749)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 27-05-2024

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు

వ. సంఖ్య	రుణగ్రహీత(ల) పేరు (ఎ)	తాకట్టు ఆస్తి వివరాలు (బి)	ఎన్‌పిఎ తేది (సి)	బకాయిపున్న మొత్తం (రూ.) (డి)
1.	రుణ ఖాతా నం. HLLAAND00496920 1. అపెక్స్ ఫార్మాస్యూటికల్ అండ్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 2. రామ్‌కమల్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 3. సహాబుద్దీన్ సిరాజుద్దీన్ ఖాన్ కేరాఫ్ రామ్‌కమల్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 4. సద్రుద్దీన్ ఎస్ ఖాన్ అలియాస్ సద్రుద్దీన్ సిరాజుద్దీన్ ఖాన్ కేరాఫ్ రామ్‌కమల్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 5. సిరాజుద్దీన్ సర్దార్ ఖాన్ కేరాఫ్ అపెక్స్ ఫార్మాస్యూటికల్ అండ్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్	యూనిట్ నం. 406, (డోర్ నం. 4-100/1/పిఎస్ఆర్/4ఎఫ్/406), 4వ అంతస్తు, పిఎస్ఆర్ ప్రైమ్ టవర్, సర్వే నం. 126 (పి), గచ్చిబౌలి గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500032, తెలంగాణ.	04.04.2024	14.05.2024 నాటికి రూ. 1,04,15,480.75/- (ఒక కోటి నాలుగు లక్షల పదిహేను వేల నాలుగు వందల ఎనభై రూపాయలు మరియు డెబ్బై అయిదు పైసలు మాత్రమే)

పైన పేర్లు ఇవ్వబడిన రుణ గ్రహీత(లు) రుణ ఖాతా(ల)లో ఆర్థిక క్రమశిక్షణను పాటించడంలో విఫలమయ్యారు మరియు కంపెనీ నిర్వహించే మామూలు వ్యాపార నిర్వహణలో తేలిందేమిటంటే నిర్వహించబడే ఖాతాల పుస్తకాల ప్రకారం, బకాయిపున్న మొత్తాన్ని కాలమ్ డి సూచిస్తోంది.

రుణ గ్రహీత(లు) అప్పు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో పదేపదే విఫలమవుతున్న కారణంగా, రెగ్యులేటరీ అథారిటీ జారీచేసిన ఆస్తుల వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాల లోపల సదరు రుణ ఖాతాను కంపెనీ నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది (కాలమ్ సిలో తేది నాటికి ఉన్నట్లుగా). అనంతరం, ప్రతి రుణగ్రహీతకు చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం నోటీసులు కూడా జారీచేయడమైనది.

పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుంచి 60 రోజుల లోపల అప్పటి వరకు అయినవడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో సహా, పైన కాలమ్ డి లో సూచించబడిన చెల్లించవలసిన బకాయిలు మొత్తాన్ని చెల్లించడం ద్వారా కంపెనీ పట్ల ఉన్న అతని/ఆమె బాధ్యతలను పూర్తిగా నెరవేర్చవలసిందిగా పై రుణగ్రహీత(లు)ను కంపెనీ కోరుతోంది, అలా చెల్లించని పక్షంలో, పైన కాలమ్ బిలో తెలియజేసిన తనఖాఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు కంపెనీకి హక్కువుంది మరియు చట్టంలో కంపెనీకి లభించే ఎలాంటి ఇతర చర్యలను కూడా తీసుకుంటుంది.

సర్ఫేయిసి చట్టం సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనల ప్రకారం, "బహిరంగ వేలం ద్వారా, ప్రజల నుంచి కొటేషన్, టెండర్ పిలవడం ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటీ ద్వారా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విక్రయించేందుకు నోటీసు ప్రచురితమైన తేది వరకు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా మాత్రమే అయిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు అవుట్‌స్టాండింగ్ బకాయిల పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత సమర్పించవచ్చు. పైన తెలియజేసిన చట్టబద్ధంగా ప్రిస్క్రయిబ్ చేసిన కాల వ్యవధి లోపు సెక్యూర్డ్ ఆస్తిని రిడీమ్ చేసుకోవడంలో రుణగ్రహీత విఫలమైతే, ఆస్తిని రిడీమ్ చేసుకునేందుకు రుణగ్రహీతకు హక్కు లేదని కూడా గమనించాలి."

సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (13) నిబంధనల ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి ముందుగా రాతపూర్వక సమ్మతి లేకుండా, నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులు వేటినైనా విక్రయం, లీజు లేదా ఇతరత్రా (తన వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా ఇతరత్రా) బదిలీచేయకుండా మిమ్మల్ని ఇందుమూలంగా నిషేధించడమైనది.

ఇండియాబుల్స్ కమర్షియల్ క్రెడిట్ లిమిటెడ్ కోసం
అధీకృత అధికారి

స్థలం : హైదరాబాద్

ఇంటర్ విద్యార్థులకు
మధ్యాహ్న భోజనం అందించాలి

- ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలి
- రెమ్యూనరేషన్‌ను వెంటనే చెల్లించాలి : విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి టిగ్లా వినతి


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ విద్యలో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలని తెలంగాణ ఇంటర్మీడియెట్ గవర్నమెంట్ లెక్చరర్ల అసోసియేషన్ (టిగ్లా) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం జంగయ్య, ప్రధాన కార్యదర్శి ఎం రామకృష్ణగౌడ్ కలిసి వినపత్రం సమర్పించారు. వివిధ సమస్యలతో క్రమబద్ధీకరణ కాని కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని కోరారు. అతిథి అధ్యాపకులను కొనసాగించాలని సూచించారు. ప్రాక్టికల్, వార్షిక పరీక్షలు, మూల్యాంకనంలో పాల్గొన్న అధ్యాపకులు, సిబ్బందికి రెమ్యూనరేషన్, టీఏ, డీఏల డబ్బులను వెంటనే చెల్లించాలని తెలిపారు. 317 జీవో బదిలీల బాధితులను సొంత ప్రాంతాలకు బదిలీ చేయాలని కోరారు. అక్రమ సస్పెన్షన్లను ఎత్తేయాలనీ, అవినీతి, అక్రమార్కులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలనీ, సీనియార్టీ ప్రకారం ప్రిన్సిపాళ్లకు 27 జిల్లాలకు డీఐఈవో/ఎఫ్ఏసీ లేదా ఇన్‌చార్జీ ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ కాలేజీలకు పోస్టులను మంజూరు చేయాలని తెలిపారు. మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను సకాలంలో పంపిణీ చేయాలని కోరారు. ఉచిత బస్‌పాస్, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డులో అక్రమ ఓడీలు, డిప్యూటేషన్ల రద్దు వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించారనీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇంటర్ విద్యలోని సమస్యలను పరిష్కరిస్తామంటూ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. రెమ్యూనరేషన్ చెల్లింపులపై ఇంటర్ బోర్డు కార్యదర్శితో సమీక్ష నిర్వహించి అతిత్వరలో డబ్బులు చెల్లిస్తామన్నారని తెలిపారు.

ఇంటర్ బోర్డు పేరు టీజీబీఐఈగా మార్చండి

- జీజేఎల్ఏ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ స్టేట్ ఇంటర్మీడియెట్ బోర్డు (టీఎస్‌బీఐఈ) పేరును తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డు (టీజీబీఐఈ)గా మార్చాలని జీజేఎల్ఏ అధ్యక్షులు, ఇంటర్ విద్యా జేఏసీ చైర్మెన్ పి మధుసూదన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజాకు బుధవారం ఆయన లేఖ రాశారు. టీఎస్ పేరును టీజీగా మారుస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందని గుర్తు చేశారు. అందులో భాగంగా టీఎస్‌బీఐఈ పేరును టీజీబీఐఈగా వెంటనే మార్చాలని సూచించారు.

బడిబాట కార్యక్రమాన్ని
వాయిదా వేయాలి : టీఎస్టీయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా వచ్చేనెల మూడు నుంచి ప్రారంభించే బడిబాట కార్యక్రమాన్ని వాయిదా వేయాలని టీఎస్టీయూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాజిరెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బడిబాట కార్యక్రమాన్ని వాయిదా వేస్తూ సవరణ ఉత్తర్వులివ్వాలని కోరారు. వేసవి సెలవుల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పర్యవేక్షణ, బడిబాట వంటి కార్యక్రమాలను చేపట్టి ఉపాధ్యాయులకు సెలవుల్లేకుండా చేయడం సరైంది కాదని తెలిపారు.

SPACENET ENTERPRISES INDIA LIMITED

CIN : L72200TG2010PLC068624
Regd Office: Plot No.114, Survey No.66/2, Street No.03, Raidurgam, Prasanth Hills, Gachibowli, NavKhalsa ,Serilingampally , Ranga Reddy, Hyderabad-500008, Telangana, India. Tel: 040 48578444, Email: cs@spacenetent.com, info@spacenetent.com, http://spacenetent.com/

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో ప్రతి షేర్ డాటాకు మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	స్టాండ్అలోన్ ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	4031.06	10301.94	2590.93	4794.18	12855.63	2833.58
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల ఐటంలకు ముందు)	128.22	732.63	115.10	182.17	1081.53	108.97
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు, మినహాయింపుగల ఐటంల తరువాత)	128.22	732.63	115.10	182.17	1081.53	108.97
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)	115.69	720.10	115.10	169.00	1068.36	108.97
5	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	114.15	718.11	113.69	174.15	1073.06	107.56
6	కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 1/- చొప్పున)	5492.31	5492.31	5336.70	5492.31	5492.31	5336.70
7	వాటా ఒక్కింటికి రాబడి/నష్టం నామినల్ విలువ రూ. 1/- చొప్పున						
	-బేసిక్	0.02	0.13	0.02	0.03	0.20	0.02
	-డైల్యూటెడ్	0.02	0.13	0.02	0.03	0.20	0.02

గమనికలు:
సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన 31.03.2024 తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. 31.03.2024తో ముగిసిన త్రైమాసికం &సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తివివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ అనగా నేషనల్ స్టాక్ఎక్స్ఛేంజ్ ఇండియా లిమిటెడ్: https://www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: http://www.spacenetent.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల మరియు తరఫున
Spacenet Enterprises India Limited
సం/-
వాసుదేవరావు మరక
పూర్తికాలిక డైరెక్టర్
DIN: 05111313

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28-05-2024

GVK Power & Infrastructure Limited

CIN: L74999TG2005PLC059013
Registered office: Darshak Chambers, Plot No.32, Ground Floor, Street No.1, Penderghast Road, Secunderabad – 500003, Telangana
Phone No: 040-2790 2663/64, Fax: 040-2790 2665
Website: www.gvk.com; Email: sanjeevkumar.singh@gvk.com

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక

రూపాయలు లక్షల్లో

వివరాలు	ముగిసిన త్రైమాసికం (ఆడిట్‌చేయనివి) 31.03.2024	31.12.2023	31.03.2023	ముగిసిన సంవత్సరం (ఆడిట్‌చేసినవి) 31.03.2024	31.03.2023
ఆపరేషన్ల నుండి నికర అమ్మకాలు/ ఆదాయం	260	-	250	760	1,000
పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి లాభం/(నష్టం)	(2,201)	45	237	(1,794)	646
పన్నుతరువాత సాధారణ కార్యకలాపాలనుండి లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	(2,201)	45	237	(1,794)	646
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖవిలువ వాటాకు రూ.1/- చొప్పున)	15,792	15,792	15,792	15,792	15,792
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (వార్షికంకానివి)					
ఎ) బేసిక్ (రూ.లో)	(0.14)	0.00	0.02	(0.11)	0.04
బి) డైల్యూటెడ్ (రూ.లో)	(0.14)	0.00	0.02	(0.11)	0.04
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తర్వాత) (వార్షికం కానివి)					
ఎ) బేసిక్ (రూ.లో)	(0.14)	0.00	0.02	(0.11)	0.04
బి) డైల్యూటెడ్ (రూ.లో)	(0.14)	0.00	0.02	(0.11)	0.04

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక

రూపాయలు లక్షల్లో

వివరాలు	ముగిసిన త్రైమాసికం (ఆడిట్‌చేయనివి) 31.03.2024	31.12.2023	31.03.2023	ముగిసిన సంవత్సరం (ఆడిట్‌చేసినవి) 31.03.2024	31.03.2023
ఆపరేషన్ల నుండి నికర అమ్మకాలు/ ఆదాయం	6,870	13,464	18,625	108,014	212,036
పన్ను తరువాత కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి నష్టం	(14,294)	(7,727)	(8,512)	21,121	(17,092)
పన్ను తర్వాత సాధారణ కార్యకలాపాల నుండి లాభం/(నష్టం) (అసాధారణ ఐటెమ్స్ తర్వాత)	(14,294)	(7,727)	(8,512)	21,121	307,108
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.1/- చొప్పున)	15,792	15,792	15,792	15,792	15,792
బ్యాలెన్స్ షీట్ ప్రకారం రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి రిజర్వు					
వాటా ఒక్కింటికి రాబడి: బేసిక్ అండ్ డైల్యూటెడ్ (అసాధారణ ఐటంలకు ముందు) (వార్షికంకానివి)	(0.91)	(0.49)	(0.54)	1.34	(1.06)
వాటా ఒక్కింటికి రాబడి: బేసిక్ అండ్ డైల్యూటెడ్ (అసాధారణ ఐటంల తరువాత) (వార్షికంకానివి)	(0.91)	(0.49)	(0.54)	1.34	19.45

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ బిఎస్ఇ (www.bseindia.com) లేదా ఎన్ఎస్ఇ (www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ పై అందుబాటులో ఉంటాయి.

గమనిక: పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలు 28 మే, 2024 తేదీన ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 28 మే, 2024 తేదీన నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో రికార్డుపై తీసుకోబడినవి.

For GVK Power & Infrastructure Limited
పి వి ప్రసన్న రెడ్డి
పూర్తికాలిక డైరెక్టర్

తేది: 28-05-2024
ప్రదేశం: హైదరాబాద్

Tyche Industries Limited

CIN;L72200TG1998PLC029809
H.No.C-21/A,Road No.9,Film Nagar,Jubilee Hills,Hyderabad. Telangana, Hyderabad - 500096

31 మార్చ్, 2024తో ముగిసిన 4వ త్రైమాసికం మరియు 12 నెలల కాలానికి స్టాండ్అలోన్ ఆడిట్‌చేసిన ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	1419.64	2222.49	2528.79	6950.97	7538.52
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	293.69	586.51	562.33	1662.85	1920.37
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	293.69	586.51	562.33	1662.85	1908.42
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	210.15	428.72	410.41	1224.26	1417.15
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	192.56	428.72	400.56	1206.67	1407.30
ఈక్విటీ వాటా మూలధనం (వాటా ఒక్కింటికి చెల్లించిన విలువ రూ.10/-)	1,024.53	1,024.53	1,024.53	1024.53	1024.53
వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)					
కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు (ఎ) బేసిక్:	1.88	4.18	3.91	11.78	13.74
(బి) డైల్యూటెడ్:	1.88	4.18	3.91	11.78	13.74

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాలపూర్తి ఫార్మాట్ స్టాక్ ఎక్స్ఛేంజిల వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.tycheindustries.net పై లభించును.
2) పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 28 మే, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదించారు.
3) ముగిసిన సంవత్సరానికి అమ్మకాలు రూ.4662.95 లక్షల ఎక్స్‌పోర్ట్ అమ్మకాలతో కలిపి ఉన్నాయి.
4) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాలను కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్ల ద్వారా ఆడిట్ చేయబడినవి.
5) అవసరమైనచోట గత కాలవ్యవధుల కొరకు అంకెలు రీగ్రూప్ చేయబడినవి/ రీ-అరెంజ్ చేయబడినవి.
6) 31 మార్చ్, 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి రూ.10/- చొప్పున ముఖ విలువగల వాటాకు రూ.2.50/- ఈక్విటీ వాటా ఒక్కింటికి తుది డివిడెండ్‌ను కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు సిఫారసు చేశారు, జరగబోయే వార్షిక సర్వసభ్య సమావేశంలో కంపెనీ యొక్క వాటాదారుల ఆమోదానికి లోబడి ఉంటాయి.

టైచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున &కొరకు
సం/-
జి.గణేష్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28-05-2024

RAMINFO LIMITED

RAMINFO Ideate • Collaborate • Deliver
Regd. Off: 3-225/SH/401, 4th Floor, Sterling Heights, Mahindra Mindspace, Kavuri Hills, GB PET Phase 2, Hyderabad - 500033, Telangana
CIN: L72200TG1994PLC017598

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	స్టాండ్అలోన్ ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	2,492.93	8,208.51	2,056.73	2,492.93	8,208.51	2,056.73
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	74.03	1,032.23	87.42	91.97	1,042.14	71.51
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	74.03	1,032.23	87.42	92.20	1,042.07	71.50
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	31.09	629.82	51.80	42.38	637.80	36.09
5.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	26.25	624.78	53.38	37.54	632.76	37.67
6.	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున)	75.42	75.42	67.14	75.42	75.42	67.14
7.	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	-	4200.21	-	-	4160.67	
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది)						
	ఎ) బేసిక్ (రూ.లలో)	0.45	9.37	0.77	0.69	9.49	0.54
	బి) డైల్యూటెడ్ (రూ.లలో)	0.45	9.37	0.77	0.69	9.49	0.54

గమనికలు:
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల వివరించిన ఫార్మాట్ యొక్క పై పేర్కొన్న వాటికి సారాంశం. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్: www.raminfo.com మరియు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు తరఫున మరియు కొరకు
సం/-
ఎల్. శ్రీనాద్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 03255638

తేది: 29-05-2024
ప్రదేశం: హైదరాబాద్

గుర్తుకొస్తున్నాయి...!

న్యూఢిల్లీ : ఎన్నికల సమయంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా, మతపరమైన విభజనకు దారితీసేలా ప్రసంగాలు చేయడం మన దేశంలో కొత్తేమీ కాదు. గత మూడు దశాబ్దాలలో ఇలాంటి ప్రసంగాలు లేకుండా లోక్‌సభకు కానీ, రాష్ట్రాల శాసనసభలకు కానీ ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవు. అయితే ప్రధాని నరేంద్ర మోడీ ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల ప్రచారం సందర్భంగా గత రికార్డులన్నింటినీ చెరిపేశారు. ముఖ్యంగా ముస్లిం మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని విషం చిమ్మారు. పనిలో పనిగా ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పైన కూడా ఆరోపణలు సంధించారు.

విద్వేషపూరిత ప్రసంగాలు, మత విభజనకు దారితీసే వ్యాఖ్యలు చేయవద్దని, సంయమనం పాటించాలని ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్ అన్ని రాజకీయ పార్టీలకూ విజ్ఞప్తి చేశారు. అయితే దురదృష్టవశాత్తూ కమిషన్ సమర్థవంతంగా పనిచేయకపోవడంతో మోడీ గీత దాటారు. ఏడు దశల సుదీర్ఘ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జూన్ 1న చివరి విడత పోలింగ్ జరగబోతోంది. ఎన్నికల కమిషన్ ఎన్ని విజ్ఞప్తులు చేసినప్పటికీ పాలక పక్షం, దాని స్టార్ క్యాంపెయినర్ మోడీ అనేక సార్లు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారు. మోడీ వ్యవహార శైలిపై టైమ్స్ గ్రూప్ మాజీ సీనియర్ ఎడిటర్, సీనియర్ పాత్రికేయుడు అమల్ సర్కార్ వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఆయన మాటల్లోనే...



కాగితం పులే

రెచ్చగొట్టే ప్రసంగాలు

డబుల్ ఇంజిన్ సర్కారు, రామమందిరం వంటి నినాదాలు ఓట్లను రాల్చడం లేదని తొలి రౌండ్ల పోలింగ్‌లో మోడీ గ్రహించారు. దీంతో ఆయన ప్రచార సరళిని మార్చారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎలా వ్యవహరించారో అదే విధంగా ప్రవర్తించడం మొదలు పెట్టారని, ముస్లింలపై మళ్లీ విషం చిమ్మడం ప్రారంభించారని పరిశీలకులు అభిప్రాయపడ్డారు.

ఈ నెల మధ్యలో బెంగాల్‌లో పర్యటించిన మోడీ హిందువులు, ముస్లింల మధ్య విభేదాలు సృష్టించేందుకు అన్ని ప్రయత్నాలు చేశారు. బెంగాల్‌లో హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నారని చెప్పారు. కేంద్రంలో ప్రతిపక్ష కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ప్రస్తుతం అట్టడుగు కులాల వారికి లభిస్తున్న రిజర్వేషన్లను గుంజుకొని ముస్లింలకు కట్టబెడుతుందని ఆరోపించారు. 'దీనిని మీరు అంగీకరిస్తారా? దేశంలోని అట్టడుగు వర్గాలు, గిరిజనులు, వెనుకబడిన తరగతుల వారు దీనిని సహిస్తారా?' అంటూ రెచ్చగొట్టేలా ప్రశ్నించారు.

ఆశ్చర్యకరమైన విషయమేమంటే అధికార పార్టీ, దాని నేతలు అనేక సందర్భాలలో ప్రవర్తనా నియమావళిని తుంగలో తొక్కినప్పటికీ ఎన్నికల కమిషన్ 'కాగితం పులి' మాదిరిగానే వ్యవహరించింది.

సాక్షాత్తూ ప్రధానమంత్రి కోడ్‌ను ఉల్లంఘించినప్పటికీ ప్రధాని కార్యాలయాన్ని వివరణ అడగాల్సింది పోయి బీజేపీ అధ్యక్షుడిని వివరణ కోరింది. ప్రధానిపై ఆరోపణలు చేయడం సబబు కాదని తన చర్యల ద్వారా ఎన్నికల కమిషన్ సూచించినట్టు కన్పించింది. అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు సైతం ఎన్నికల కమిషన్ పాత్రపై ప్రతికూల వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఎన్నికల కమిషనర్లు, ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కేఎం జోసఫ్ (ఇప్పుడు రిటైర్ అయ్యారు) ఓ కీలకమైన ప్రశ్న లేవనెత్తారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ స్వభావరీత్యా స్వతంత్రుడిగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నదని నొక్కిచెబుతూ ప్రధానిపై ఆరోపణలు వచ్చినప్పుడు ఆయనపై సీఈసీ చర్య తీసుకోకపోతే వ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నం అయినట్లు కాదా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

గుజరాత్ హింస సమయంలో...

గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మోడీ ముస్లింలకు వ్యతిరేకంగా ప్రత్యక్ష యుద్ధాన్ని ప్రకటించారని పలువురు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు ఆయన చేస్తున్న వ్యాఖ్యలు ఆ రోజులను గుర్తుకు తెస్తున్నాయని వ్యాఖ్యానించారు. మోడీపై వచ్చిన ఆరోపణలను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసినప్పటికీ ఆయనపై రాజకీయ, సామాజిక పరిశీలన కొనసాగింది. గుజరాత్ హింసాకాండ సమయంలో మోడీ చేసిన పలు వ్యాఖ్యలు ముస్లింల పట్ల ఆయనకు ఉన్న తృణీకార భావాన్ని, వివక్షను బయటపెట్టాయి. ఆ సమయంలో అనేక మంది నిరాశ్రయులైనప్పుడు, ప్రాణాలు కోల్పోయినప్పుడు, దేశమంతా ఆగ్రహంతో ఊగిపోయినప్పుడు మోడీ ఏమన్నారో తెలుసా? 'సహాయ శిబిరాలు వాస్తవానికి పిల్లలను కనే కర్మాగారాలుగా మారాయి. దేశ జనాభాను పెంచుతూ ఉండే వారికి గుణపాఠం చెప్పాలి'...ఇదీ ప్రధాని వ్యాఖ్య. ఈ వ్యాఖ్య ద్వారా మత హింసను ఆయన సమర్థించినట్లు కన్పించింది. న్యూటన్ సిద్ధాంతాన్ని మోడీ ఉటంకిస్తూ 'ప్రతి చర్యకు సమానమైన, వ్యతిరేకమైన చర్య ఉంటుంది' అని చెప్పారు.

అబద్ధాల గూడు అల్లుతూ...

కాంగ్రెస్ మ్యానిఫెస్టోపై మోడీ అసత్యాలు ప్రచారం చేశారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లింలకు పంచుతుందని ఆరోపించారు. హిందూ మహిళల మంగళసూత్రాలు గుంజుకుంటారని ధ్వజమెత్తారు. హిందువుల సంక్షేమం కోసం బీజేపీ మాత్రమే కృషి చేస్తుందని నమ్మించేందుకు కాషాయ దళం విశ్వ ప్రయత్నం చేసింది. మొత్తంమీద అబద్ధాల గూడు అల్లేందుకు మోడీ, ఆయన మద్దతుదారులు అన్ని ప్రయత్నాలు చేశారు. మైనారిటీలు...ముఖ్యంగా ముస్లింల కారణంగా మెజారిటీ హిందువులు బాధితులుగా మారుతున్నారని నచ్చచెప్పడానికి కృషి చేశారు.

గుజరాత్ సీఎంగా వ్యవహరిస్తున్న ప్రధాని మోడీ

- విద్వేష ప్రసంగాల రికార్డులు చెరిపేశారు
- ముస్లింలపై విషం చిమ్మారు
- మత విభజనకు ప్రయత్నించారు
- హిందువుల్లో భయాందోళనలు రేపారు

మేము సైతం అంటున్న మోడీ బృందం

ప్రతి ఎన్నికల సభలోనూ హిందువుల్లో భయాందోళనలు రేపేందుకు మోడీ బృందం ప్రయత్నించింది. నేడు హిందువులు ప్రమాదంలో ఉన్నారంటూ భయపెట్టింది. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ జార్ఖండ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ 'చాలా కాలం తర్వాత హిందువులు జాగరూకులయ్యారు. ఇప్పుడు వారు అప్రమత్తంగా ఉండాలి' అని అన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఓ అడుగు ముందుకు వేసి 'కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గొడ్డు మాంసం తినేందుకు ముస్లింలను అనుమతిస్తుంది. తద్వారా గోవధను సమర్థిస్తుంది. మన గ్రంథాలు గోవును తల్లిగా పిలుస్తాయి. వారేమో ఆవులను కసాయిల చేతిలో పెట్టాలని అనుకుంటున్నారు. అందుకు భారతావని అంగీకరిస్తుందా?' అని ప్రశ్నించారు. హోం మంత్రి అమిత్ షా కూడా హిందువుల్లో భయాన్ని పాదుకొల్పేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే అయోధ్యలోని రామమందిరంపై బాబ్రీ తాళాన్ని వేలాడదీస్తారని చెప్పారు.

మీడియా మౌనముద్ర

దురదృష్టవశాత్తూ ఇటీవలి ఎన్నికల ప్రచార సభల్లో ముస్లింలపై ప్రధాని తీవ్రమైన దాడి చేస్తుంటే దేశంలోని ప్రముఖ మీడియా సంస్థలు ఆయనను విమర్శించలేదు. సరికదా...ది న్యూయార్క్ టైమ్స్, ది గార్డియన్, ది గ్లోబ్ అండ్ మెయిల్, ఎబీసీ వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలు మోడీ వివాదాస్పద వ్యాఖ్యలను ప్రచురించాయి. కాగా మోడీ ప్రసంగాన్ని అమెరికన్-ఇస్లామిక్ రిలేషన్స్ కౌన్సిల్ ఖండించింది. ఇది అమెరికాలోని అతి పెద్ద ముస్లిం పౌర హక్కుల సంస్థ. గుజరాత్ హింస తర్వాత మోడీకి అమెరికా వీసా నిరాకరించారు. ముస్లింలు సహా వేలాది మంది ప్రాణాలను హరించిన ఊచకోతలను నియంత్రించాల్సిన బాధ్యతను నిర్వర్తించడంలో మోడీ విఫలమయ్యారన్న కారణంతో ఆయనకు వీసా నిరాకరించడం జరిగింది.

ముస్లింపై విషం చిమ్మారు

గతంలో కంటే ప్రధానిపై ఇప్పుడే ఎక్కువగా ఆరోపణలు రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. 2014లో ప్రధాని అయిన తర్వాత మోడీపై ఇలాంటి ఆరోపణలు పెద్దగా రాలేదు. కానీ ఇప్పుడు ముస్లింలకు వ్యతిరేకంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై నేరుగా తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. గత నెల 21న రాజస్థాన్‌లో జరిగిన ఓ ర్యాలీలో మోడీ ప్రసంగిస్తూ ముస్లింలను కించపరిచే వ్యాఖ్యలు చేశారు. వారిని అధిక సంతతి కలవారుగా చిత్రీకరించారు. అదే సందర్భంలో కాంగ్రెస్‌పై కూడా అసత్య ఆరోపణలు చేశారు. ఆ పార్టీ అధికారంలోకి వస్తే హిందూ మహిళల మంగళసూత్రాలు గుంజుకొని ముస్లింలకు బంగారాన్ని ఇస్తుందంటూ తీవ్రమైన అభియోగం మోపారు. ముస్లింలను చొరబాటుదారులుగా అభివర్ణించారు.

గిరిజన రాష్ట్రంలో ఎవరి జెండా ఎగిరేది?

- జార్ఖండ్‌లో ఎన్డీయే-ఇండియా మధ్య పోటీ
- ఇక్కడ ఇండియా బ్లాక్‌కి హేమంత్ కీలకం
- భూకబ్జా ఆరోపణలపై ఇప్పటికే జైలులో మాజీ సీఎం
- ఫలితాలే రెఫరెండం అవుతాయి : రాజకీయ విశ్లేషకుల అంచనాలు

రాంచీ: దేశం మొత్తం భౌగోళిక ప్రాంతంలో జార్ఖండ్ విస్తీర్ణం 2.42 శాతం. మొత్తం జనాభాలో 2.77 శాతం. ఇంకా ప్రాతినిధ్య పరంగా, 543 సభ్యులున్న లోక్‌సభలో ఈ రాష్ట్రానికి ఉన్నది 14 సీట్లు. అంటే, ఇది 2.5 శాతం అన్నమాట. అయితే, జాతీయ రాజకీయాల్లో గిరిజనుల పరంగా ఈ రాష్ట్రానికి ప్రత్యేకత ఉన్నది. జాతీయంగా షెడ్యూల్డ్ తెగల(ఎస్టీ) కోసం రిజర్వ్ చేయబడిన 47 సీట్లలో ఐదు స్థానాలను ఈ రాష్ట్రమే కలిగి ఉన్నది. ఇందుకు, ప్రధానంగా ఇక్కడ అధికంగా ఉండే గిరిజన జనాభానే కారణం. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన జార్ఖండ్ ముక్తి మోర్చా(జేఎంఎం), బీజేపీ, కాంగ్రెస్‌లతో పాటు ఇతర ప్రాంతీయ పార్టీలకు కూడా ఈ సీట్లు ముఖ్యం. ఇక్కడ అధిక సీట్లను గెలవటం ద్వారా ఆదివాసీల్లో తమకూ స్థానం ఉన్నదనే ప్రచారాన్ని పార్టీలు చేసుకోవాలని చూస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.జార్ఖండ్ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వాలు ఏవీ పూర్తి కాలాన్ని పాలించలేపోయాయి. ఖనిజ వనరులు సమృద్ధిగా ఉన్నప్పటికీ రాజకీయ అస్థిరత రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్నది. అయితే లోక్‌సభ ఎన్నికల్లో కాషాయ పార్టీ తన పనితీరును మెరుగుపరుచుకున్నది. 2004లో ఒక సీటు నుంచి, 2014లో 14కి 12 స్థానాలను బీజేపీ కైవసం చేసుకున్నది. 2009లో ఆర్జేడీలు తుడిచిపెట్టుకుపోగా, కాంగ్రెస్ ఒక్క సీటుతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 2014లో కాంగ్రెస్‌కు స్థానం దక్కకపోగా.. 2019లో ఒక్క సీటును మాత్రమే కైవసం చేసుకున్నది. అయితే, జేఎంఎం కనీసం ఒక సీటును నిలుపుకోవడం ద్వారా ఈ అన్ని ఎన్నికలలో కాషాయ పార్టీకి పోటీ ఇచ్చింది.ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలతో పాటు ఈ ఏడాది చివర్లోనే ఇక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. జార్ఖండ్‌లోని గిరిజన జనాభా, ప్రధానంగా హెూ, ముండా, సంతాల్, ఓరాన్ కమ్యూనిటీలు, 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 3.2 కోట్ల జనాభాలో 26.21 శాతం ఉన్నారు. రాబోయే జనాభా లెక్కల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందని అంచనా.


పాటియాలాలో రాహుల్ గాంధీ


జార్ఖండ్ దుంకిలో జేపీ నడ్డా


కులు ఎన్నికల ప్రచారసభలో ప్రియాంక గాంధీ


ఒడిశా బాలసోర్‌లో మల్లికార్జున ఖర్గే

ఓటరు నాడి ఎటు ?

దేశంలో అతి పెద్ద ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. ఉత్తరప్రదేశ్ (యూపీ)లో నిర్వహించనున్న ఏడవ దశ కీలకంగా మారనుంది. ఇటు ఎన్డీఏ, అటు ఇండియా బ్లాక్ ల మధ్య టఫ్ ఫైట్ నడుస్తోంది. ఇంతకీ ఓటరు నాడి ఎటు అన్నదానిపైనే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.


- కీలకంగా దళిత ఓట్లు.. బీజేపీకి ఎదురుగాలి..
- దశాబ్ద పాలనలో అణగారిన సామాన్య జనం
- ఇండియా వైపు మొగ్గుచూపుతున్న యువతరం..
- మార్పు తెచ్చేవారి కోసం ఆశగా ఎదురుచూపులు

ఆసక్తికరంగా యూపీ చివరి పోలింగ్

ఘోసీ, బల్లియా (ఉత్తరప్రదేశ్) : సమాజ్ వాదీ పార్టీకి చెందిన అఖిలేశ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీకి చెందిన రాహుల్ గాంధీ నేతత్వంలోని ఇండియా బ్లాక్‌కు అధికారంలో ఉన్న బీజేపీకి గట్టి పోటీ నెలకొంది. వీరిద్దరూ వరుసగా కన్నౌజ్, రాయ్ బరేలీ నుంచి ఎంపీలుగా పోటీ చేస్తున్నారు. గతంలో 80 సీట్లలో 62 సీట్లు బీజేపీ గెలుపొంది ప్రత్యర్థులకు నిరాశనే మిగిల్చింది. అయితే ఈసారి సీన్ అలా కనిపించటంలేదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

యూపీలోని యువకులు ఇప్పటిదాకా బీజేపీ వల్లించిన హిందూత్వం, ఉద్యోగావకాశాల భరోసా వంటి ఆశలకు ఆకర్షితులయ్యారు. కానీ అనతికాలంలోనే కాషాయపార్టీ ఇచ్చిన హామీలన్నీ నీటిమూటలయైనట్టు నిరుద్యోగయువత గుర్తించింది.

ప్రతిపక్షాలు బీజేపీ పట్ల వ్యతిరేకంగా ఉండటం ఒక్కటే ముఖ్యం కాదు, వారి గొంతును బలంగా వినిపించి వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టగలిగితేనే, ఈసారి కమలానికి తక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంది. అది దళితుల్లో ఎక్కువ మంది ఇండియా బ్లాక్‌కు మద్దతునిస్తేనే సాధ్యమవుతుందనే చర్చ ఎక్కువగా వినిపిస్తోంది.



యూపీలో దళిత ఓట్లు

2014లో బీఎస్పీ తన ప్రాబల్యాన్ని పోగొట్టుకుంది. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో, 12.88 ఓట్లతో కేవలం ఒక ఎమ్మెల్యే సీటు సాధించింది. ఈ సమయంలో కూటమితో బీఎస్పీకి పొత్తు కుదరలేదు. అయితే బీఎస్పీ అవసరాల కోసం ఎవరితోనైనా పొత్తు పెట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు సంకేతాలిచ్చింది. ఈ సారి మార్పు కోసం దళిత ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారనేది చాలా ముఖ్యం. పెట్టుకోలేను. ఇందుకేనా బీజేపీకి పదేండ్లు అధికారం ఇచ్చింది? ప్రస్తుతం కాంగ్రెస్ మీద పూర్తి నమ్మకం ఉంది. కాంగ్రెస్‌తో పాటు ఎవరు ఉన్నా, వారిమీద కూడా ఎటువంటి సందేహం లేదు" అని చెప్పాడు.

లీకులతో పరీక్షలు రద్దు.. ఇప్పటికీ నిర్వహించలే

జౌన్‌పూర్‌కు చెందిన డిప్లొమా చేసిన దీపక్ కుమార్ పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు హాజరయ్యారు. ఆ పేపర్ లీకవ్వడంతో పరీక్షలు రద్దయ్యాయి. 7-8 నెలల్లో మళ్లీ పరీక్షలు నిర్వహిస్తామని సీఎం యోగి చెప్పినప్పటికీ, అది జరిగేలా లేదని అతను ఆవేదన వ్యక్తం చేశాడు. మన దేశంలో మహిళలు మహంతులు, ముల్లాలు కాలేరు కానీ ప్రధానిగా, రాష్ట్రపతి, సీఎంగా ఎదగగలరు. అది రాజ్యాంగం ద్వారానే సాధ్యమవుతుంది. మన దేశంలో రాజ్యాంగం ద్వారా వచ్చిన సమానత్వపు హక్కు మాత్రమే ఆ పని చేయగలదు. మరేదీ చేయలేదు. దళిత సమాజం ఏ పురోగతి సాధించినా అది విద్య, ఉద్యోగాల వల్లనే. అయితే ఇప్పుడు అవి తీవ్ర ప్రమాదంలో ఉన్నాయి.

వన్‌మ్యాన్ షో వద్దు.. నిశ్శబ్ద విప్లవం చూపుతాం

గ్రామంలోని యువకులందరూ ఈసారి ఒకే వ్యక్తి పాలనను వదిలించుకోవడానికి గట్టిగానే నిర్ణయించుకున్నారు. ఇది కేవలం వారి కుల ప్రాతిపదికన కాదు, సమాజ్‌వాదీ పార్టీ కోసం కాదు. భవిష్యత్ తరాల పురోగతిని అణచివేస్తుందనే ఆలచనతో మార్పుకు పూనుకుంటున్నారు. అయితే "నిశ్శబ్ద విప్లవం" అని పిలిచే దళితుల్లోనూ సామాజిక పరిస్థితుల గురించి సందేహాలున్నాయి. ఓటరు మదిలో ఏమున్నది, వాళ్లు ఎటువైపు మొగ్గుచూపుతున్నారో! జూన్ 1న పోలింగ్‌లో తమ ఓటు ద్వారా తేల్చనున్నారు. అంతిమంగా ఫలితాలు వచ్చేదాక ఓపిక పట్టాల్సిందే!



బలియాలో దళితుల గోస..

బలియా జిల్లాలోని ఒక పెద్ద దళిత గ్రామంలో 80-90 దళిత గహాలు ఉన్నాయి. అక్కడ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ పెద్ద విగ్రహం ఉంది. ఇది ప్రత్యేకమైనది కూడా. విగ్రహం దగ్గరకు కాళ్లకు చెప్పులు లేకుండా వెళ్లాలనే నిబంధన వుంది. ఇక్కడ ప్రతిరోజూ యువకులు, వద్దులు కూర్చుని రాజకీయాల్లో వస్తున్న మార్పులతో పాటు యువకుల జీవితాలను దెబ్బతీసిన ఉద్యోగావకాశాలు, పేపర్ లీకేజీలు, ప్రయివేటీకరణ గురించి చర్చించుకుంటూ ఉంటారు. భవిష్యత్ రాజకీయాలను ప్రస్తావిస్తారు.

భిన్నాభిప్రాయాలతో ప్రజలు..


ఘోసి గ్రామంలో దళిత సామాజిక వర్గానికి చెందిన పలువురు ఓటర్లు రాష్ట్రంలోని రాజకీయ పరిణామాల పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఒకే పార్టీ అధికారంలో ఉండడాన్ని వారు నిరసిస్తున్నారు.

మాల్తీదేవి అనే మహిళ, ఆమె భర్త ఇద్దరూ పకోడీలు, టీ అమ్ముతుంటారు. ఎన్నికల విషయంపై ఆమెతో సంభాషించినపుడు బీజేపీ పాలనా తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. "దేశాన్ని ఏలడానికి అతనొక్కడే(మోడీ)నా? పిల్లలకు ఉద్యోగాలు లేవు, వేరే బతుకుదెరువు అవకాశాలు లేవు. ఇవన్నీ అంతం కావాలంటే మార్పు తీసుకువచ్చే దిశగా ఆలోచించాలి" అని అభిప్రాయం వ్యక్తం చేశారు.

అదే సామాజిక వర్గానికి చెందిన మరికొందరు మాల్తీదేవి దుకాణం వద్దకు వస్తుంటారు. వారిలో శివ్‌ప్రతాప్ మాట్లాడుతూ... "కోవిడ్ సమయంలో నా జీవితం మారిపోయింది. ఢిల్లీలో నేను పనిచేస్తున్న ఫ్యాక్టరీ మూతపడింది. పరిస్థితులు కాస్త కుదుటపడ్డాక కూడా ఫ్యాక్టరీ తెరుచుకోలేదు. అప్పటి నుంచి ఖాళీగా కూర్చోవడం తప్ప చేయడానికి పనేం లేదు. ఇలాగే కొనసాగితే నా పిల్లలకు ముందు తిండి కూడా

లూటీ చేస్తున్న పాలకులకు బుద్ధి చెప్పాలి :

- ఒడిశా ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ



ఒడిశా : గత పదేండ్ల పాలనలో తమ ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతి బాట పట్టించిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న పాలకులకు బుద్ధి చెప్పి, ఈసారి ఒడిశా ప్రజలు డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని నెలకొల్పాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒడిశాలోని కేంద్రపారాలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి మోడీ మాట్లాడారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో భారీ కుంభకోణాలు మినహా ఎలాంటి అభివద్ధి జరగలేదని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సంపాదకీయం

మారణగీతి



"పాపం పుణ్యం ప్రపంచమార్గం కష్టం సౌఖ్యం శ్లేషార్థాలు ఏమీ ఎరుగని పూవుల్లారా!" అని పిలిచాడు మహాకవి శ్రీశ్రీ. అలాంటి ఏమీ ఎరుగని పూవుల్లా పూసిన ప్రాణాలు నిర్లక్ష్యపు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ నిర్లక్ష్యానికి బాధ్యులెవరు? ఆ పసిపిల్లల తల్లుల కడుపుకోతను తీర్చేదేవరు? గుజరాత్ రాజ్ కోట్ ప్లేజోన్లో, ఢిల్లీ దవాఖానాలో ఎగిసిన అగ్నికీలలు దేశవ్యాప్తంగా మేటవేసిన వ్యవస్థాగత లోపాలను మరోసారి ఎత్తి చూపాయి. కొన్ని గంటల వ్యవధిలో చోటు చేసుకున్న ఈ రెండు దుర్ఘటనల్లో పసిపిల్లలు సజీవ దహనమయ్యారు.

> ప్రాణాలు పోయాల్సిన దవాఖానాలు, ఆహ్లాదాన్ని పెంచాల్సిన ప్లేజోన్లు ముక్కుపచ్చలారని పసి ప్రాణాలను కబళించే కబేళాలుగా మారిపోతున్నాయి. వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలను చూస్తుంటే ఈ దేశంలో ప్రాణాలకు ఏమాత్రం విలువే లేదన్నది స్పష్టం. అందుకు గుజరాత్ ప్రభుత్వం ఆ రాష్ట్ర హైకోర్టుకు తెలిపిన సమాధానమే నిదర్శనం. 33మందిని బలి తీసుకున్న దుర్ఘటనను సుమోటాగా విచారించిన గుజరాత్ హైకోర్టు మున్సిపల్ కార్పొరేషన్, రాష్ట్రప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండి పడింది.

హృదయాన్ని ఛిద్రం చేసిన ఈ రెండు ఘటనలకు నిర్లక్ష్యం, ఉదాసీనతలే ప్రధాన కారణాలు. ప్రాణాలు పోయాల్సిన దవాఖానాలు, ఆహ్లాదాన్ని పెంచాల్సిన ప్లేజోన్లు ముక్కుపచ్చలారని పసి ప్రాణాలను కబళించే కబేళాలుగా మారిపోతున్నాయి. వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలను చూస్తుంటే ఈ దేశంలో ప్రాణాలకు ఏమాత్రం విలువే లేదన్నది స్పష్టం. అందుకు గుజరాత్ ప్రభుత్వం ఆ రాష్ట్ర హైకోర్టుకు తెలిపిన సమాధానమే నిదర్శనం. 33మందిని బలి తీసుకున్న దుర్ఘటనను సుమోటాగా విచారించిన గుజరాత్ హైకోర్టు మున్సిపల్ కార్పొరేషన్, రాష్ట్రప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండి పడింది. తగిన అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోలేదంటూ రాష్ట్రప్రభుత్వ న్యాయవాది చెప్పిన నిర్లక్ష్యపు సమాధానంపై న్యాయస్థానం మరింత ఆగ్రహించింది.

'మీ పరిధిలో అంత నిర్మాణం వెలిస్తే మీరు కళ్లు మూసుకున్నారా? లేక నిద్రపోతున్నారా? గత మూడున్నరేండ్లుగా అక్కడ గేమింగ్ జోన్ నడుస్తుంటే ఆ విషయం మీకు తెలియదా? అగ్నిమాపక అనుమతుల కోసం వారు దరఖాస్తు చేసుకున్నారా? అక్కడికి వెళ్లే వారికి ఇచ్చే టికెట్లపై వినోదం పన్ను (మున్సిపాల్టీకి చెల్లించే పన్ను) వసూలు చేస్తారు. అదైనా మీకు తెలుసా?' అని ప్రశ్నల వర్షం కురిపించింది. బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలంటూ మరో న్యాయవాది చేసిన వాదనను కొట్టిపారేస్తూ 'ఎవరు కఠిన చర్యలు చేపడతారు? రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మీద మాకు నమ్మకం పోయిందంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది నాలుగేండ్ల క్రితం మేం ఆదేశాలు జారీ చేశాం. వాటి అమలుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. తాజా ఘటనతో కలిపి ఆరు అగ్ని ప్రమాదాలు జరిగాయి. ప్రాణాలు పోయిన తరువాతే అధికారులు రంగంలోకి దిగుతున్నారు. దీనినిబట్టి ప్రాణాలు పోవాలని కోరుకుంటున్నట్టున్నారు?' అంటూ కోర్టు అసహనం వ్యక్తం చేసిందంటే ప్రజల ప్రాణాలు పట్ల ప్రభుత్వాల ఉదాసీనతను ఇది అద్దం పడుతోంది.

అగ్నిమాపక నిబంధనలను ఏమాత్రం ఖాతరు చేయకుండా రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రయివేటు దవాఖానాలు దేశంలో గల్లీగల్లీకి పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ప్రభుత్వాల అలక్ష్యం, అక్రమార్కుల కాసుల కక్కుర్తి, అధికారుల అవినీతి వెరసి మానవతా విలువలను సజీవ సమాధి చేస్తున్నాయి. బూడిద కుప్పగా మారిన 33 మందిని డిఎన్ఎ ఆధారంగా వారిని గుర్తించాల్సిన దుస్థితి రావడం అత్యంత దారుణం.

పై రెండు ఘటనల్లోనూ ప్రమాదాలను నివారించడానికి, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడటానికి అవసరమైన కనీస సదుపాయాలే మృగ్యమయ్యాయి. అగ్నిమాపక పరికరాలు, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే మార్గాలు, సహాయక చర్యలు చేపట్టేందుకు శిక్షణ పొందిన సిబ్బంది లేరు. సరైన భద్రతా ఏర్పాట్లు లేకుండా వీటిని నడపడానికి అనుమతించిన పాలకుల, అధికారుల బాధ్యతారాహిత్యమే ప్రధాన కారణం. వీటితోపాటు దేశవ్యాప్తంగా అనేక ఘటనలు జరిగాయి. ఉత్తర ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ పాలనలో కోవిడ్ కాలంలో ఆక్సిజన్ అందక 63 మంది బాలలు మరణించిన ఘటన ఆనాడు చర్చనీయాంశమైంది. 2021లో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని ఆసుపత్రిలో మంటలు చెలరేగి 10 మంది చిన్నారులు ఆహుతయ్యారు. 2018 నాటి ఫిక్కీ-పింకర్టన్ అధ్యయనం ప్రకారం మన దేశంలోని పట్టణ ప్రాంతాల్లో అవసరమైన అగ్నిమాపక కేంద్రాలకంటే 40 శాతం తక్కువగా ఉన్నాయి. దేశంలోని అగ్నిమాపక మౌలిక సదుపాయాలను ఆధునీకరించాలని 15వ ఆర్థిక సంఘం స్పష్టం చేసింది. అయినా అడుగు ముందుకుపడింది లేదు.

తెలంగాణ రాష్ట్రాన్ని ఇప్పటికే డ్రగ్స్ సమస్య వేధిస్తుంటే, నిన్నటికి నిన్న చిన్నారుల అక్రమ అమ్మకాలు వెలుగు చూడటం శోచనీయం. అయితే మన రాష్ట్ర యంత్రాంగం ఇలాంటి ఘటనలపై కఠినంగానే వ్యవహరిస్తోంది. చిన్నారుల అక్రమ రవాణా చేసే అంతర్రాష్ట్ర ముఠా గుట్టును రట్టు చేసిన 16 మంది చిన్నారులను రక్షించడం అభినందనీయం. అయితే ఇదే సరిపోదు. చిన్నారుల, ప్రజల ఉసురు తీసే రాజకీయ వత్తిళ్లను అధికారుల నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించకూడదు. నిబంధనలు కఠినంగా అమలు జరిగేలా న్యాయ వ్యవస్థ కొరడా ఝుళిపించడంతో పాటు ప్రజల అప్రమత్తత కూడా అవసరం.

రెక్కలు విరుచుకున్న కష్టం
కన్నీటితోనే అంతం కాదు
ఏదో ఒకరోజు
అలలై ఎగసిపడుతుంది

ముడుచుకున్న కాలు
అలానే ముడుచుకుని పోదు
ఎప్పుడో ఒకసారి
గెలుపు వైపు పరిగెడుతుంది

కట్టేసుకున్న మౌనం
అలానే కట్టి కాలిపోదు

ఏదో ఒకరోజు..!!



ఎప్పటికైనా సరే
న్యాయాన్ని బద్ధలుకొడుతుంది

ఏదో ఒకరోజు
బడుగుల బరువు
తేలికైపోతూ కదులుతుంది
వెలుగు రేఖలా విచ్చుకుంటూ
విజయానికి
వారసత్వమౌతుంది

తొక్కబడిన ప్రతిదీ
పాతాళాన్ని ముద్దాడదు
ఎక్కడో ఒక చోట
విస్ఫోటనమై విజృంభిస్తుంది


రాజకీయ బొమ్మవై
ఎల్లకాలం ఆడుతూ వుండిపోవు
ఏనాటికైనా
బ్రతుకు చిత్రానికి
మెరుగులద్దే మెరుపవుతుంది

అంచనాలన్నీ
మంచమెక్కి కూతెయ్యలేవు
ఏదో ఒక సమయంలో
జీవన రాగానికి పల్లవిగా
నిరంతరం ఆలపిస్తుంది

ఏదో ఒకరోజు
బడుగుల ఆశాజ్యోతులు
లోకాన్ని వెలిగిస్తాయి
చీకటిని తరిమికొడతాయి

- నరెద్దుల రాజారెడ్డి
9666016636

కార్పొరేట్ల లాభాలకే వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయం



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

కార్పొరేట్లు, మధ్య దళారీలు అత్యంత లాభాలు సంపాదించ డానికి అనుకూలంగా ప్రభుత్వాలు వ్యవసాయోత్పత్తుల ధరలు నిర్ణయిస్తున్నాయి. సరుకు ధరలో ఉత్పత్తి ధర, కనీస మద్దతు ధర మరియు గిట్టుబాటు ధరలుగా విభజించి చూడాలి. ఉత్పత్తి ధరకు సంబంధించి పారిశ్రామిక సరుకులకు గానీ, వ్యవసాయ ఉత్పత్తులకు గానీ ఒకే సూత్రం ఉండాలి. కానీ పారిశ్రామిక సరుకులకు నిర్ణయించిన సూత్రాలలో రెండు అంశాలను వ్యవసాయ ఉత్పత్తులకు పరిగణనలోకి తీసుకోకుండా వదిలేస్తున్నారు. ముడిసరుకు ఖరీదుతో పాటు దానిని వినియోగ సరుకుగా మార్చడానికి వేతనాలు, టెక్నాలజీ, ఫ్యాక్టరీలు, వాటికొరకు తెచ్చిన అప్పుపై వడ్డీ మరియు లాభం 16శాతం పైగా కలిపి పారిశ్రామిక సరుకుల ధరలు నిర్ణయించుకుంటున్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి రైతు పెట్టిన ఉపకరణాల పెట్టుబడి (విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు) మరియు కుటుంబ శ్రమను మాత్రమే కలిపి ఉత్పత్తి వ్యయంగా నిర్ణయిస్తున్నారు. భూమిపై పెట్టిన పెట్టుబడి, బోర్లు, యంత్రాలు, వాటి అరుగుదల, భూమి అద్దె పరిగణనలోకి తీసుకోవడంలేదు. అందువల్ల ఉత్పత్తి ధర తక్కువగా నిర్ణయించడంతో స్వామినాథన్ సిఫారసుల మేరకు 50శాతం అదనంగా కలిపినప్పటికీ రైతుకు గిట్టుబాటు కాదు. పారిశ్రామిక సరుకుల ఉత్పత్తిని విలువ కట్టడానికి, వ్యవసాయ ఉత్పత్తులకు విలువ కట్టడానికి వడ్డీలు, అద్దెలు, అరుగుదల, యాంత్రీకరణ మొదలగువాటిని పరిగణలోకి తీసుకోవాలి.

వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరల నిర్ణయం

1966-67లో కనీస మద్దతు ధరల విధానాన్ని కేంద్రం రూపొందించింది. 1965లో హరిత విప్లవం ప్రారంభంతో వ్యవసాయానికి కేంద్రం నుంచి పెద్దఎత్తున రాయితీలు ఇచ్చారు. వ్యవసాయ ఉపకరణాలకు రాయితీలు ఇవ్వడమే కాక వ్యవసాయ పరిశోధనలకు కేంద్ర బడ్జెట్ నుంచి పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టారు. ఉత్పత్తి, ఉత్పాదకత 1980 నాటికి నాలుగురెట్లు పెరిగింది. మిగులు ఉత్పత్తి పెరగడంతో వ్యాపారస్తులు వ్యవసాయ ఉత్పత్తుల ధరలను ఒక్కసారిగా తగ్గించారు. నాడు, నేడు వ్యవసాయ ఉత్పత్తులు పరిశ్రమలకు ముడిసరుకులుగా వినియోగిస్తున్నారు. పారిశ్రామికవేత్తలు తమకు కావల్సిన ముడిసరుకును తక్కువ రేటుకు కొనుగోలు చేసి ప్రోసెస్ చేసిన తర్వాత వినిమయ సరుకులను 80 నుంచి 100 శాతానికి పెంచి అమ్మకాలు చేసి లాభాలు సంపాదిస్తున్నారు. ఈ ధరలను నియంత్రించడానికి "కనీస మద్దతు ధరల" విధానాన్ని రూపొందించారు. వందకు పైగా పంటలు పండుతున్నప్పటికీ 23 పంటలకే ధరలు నిర్ణయించారు. ఈ ధరలను నిర్ణయించడానికి ముందు "వ్యవసాయ ధరల కమిషన్ (సీఏసీపీ)"ను 1965లో స్థాపించారు. దీనిని 1985లో విస్తరించారు. ఈ కమిషన్‌కు చైర్మన్, మెంబర్ సెక్రటరీ, ఒక అధికార ప్రతినిధి, ఇద్దరు అధికారేతర ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. వీరు రాష్ట్రాలలో వివిధ పంటల ఉత్పత్తుల పెట్టుబడిని సేకరిస్తారు. నిర్దేశించిన 23పంటల ధరలను సేకరించి సగటు ధర నిర్ణయిస్తారు. ఈ ధరను కూడా వారు కేంద్ర ప్రభుత్వానికి తెలియపరుస్తారు. కేంద్ర ప్రభుత్వంలో తొమ్మిది శాఖల మంత్రుల కేబినెట్ కమిటీ సీఏసీపీ రిపోర్టును పరిశీలించి ఉత్పత్తి వ్యయంపై 20-25శాతం అదనంగా కలిపి వ్యవసాయ ఉత్పత్తుల ధరను నిర్ణయిస్తున్నారు. ఈ క్యాబినేట్ కమిటీలో ప్రధాని మోడీతో పాటు రక్షణ శాఖ, హెూంశాఖ, రవాణా శాఖ, ఆర్థిక శాఖ, వ్యవసాయ శాఖ, విదేశాంగ శాఖ, వాణిజ్యం-పరిశ్రమల శాఖ, విద్య-నైపుణ్యం శాఖల క్యాబినేట్ మంత్రులు సభ్యులుగా ఉన్నారు. వాస్తవానికి ఈ క్యాబినేట్ కమిటీ ధరల నిర్ణాయక కమిషన్ ఇచ్చిన ధరకు 50శాతం కలిపి వ్యవసాయ ఉత్పత్తుల ధరలు నిర్ణయించాలి. కానీ ధరల నిర్ణయంలోనే వ్యవసాయ పెట్టుబడులలోని కీలక భాగాన్ని తొలగించడం వల్ల ఉత్పత్తి ఖర్చును తగ్గించి చూపి, దానికి 50శాతం కలిపి స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తున్నట్టు చెపుతున్నారు. నిర్ణయించిన కనీస మద్దతు ధరలు కూడా మార్కెట్‌లో అమలు కావడంలేదు. మద్దతు ధరలు తక్కువ నిర్ణయించడం వల్ల రైతులు పెట్టుబడి రాక నష్టపోయి రుణగ్రస్తులవుతున్నారు. 2022-23 సంగనికి దేశంలో వ్యవసాయ ఉత్పత్తుల విలువ 18లక్షల కోట్లు కాగా అందులో 15లక్షల కోట్ల సరుకు మార్కెట్‌కు వస్తున్నది. నిర్ణయించిన మద్దతు ధరలు అమలుజరపక పోవడం వల్ల రైతులు ఏటా 3లక్షల కోట్లు నష్టపోతున్నట్టు నీటి ఆయోగ్ ఆర్థికవేత్త అశోక్ గులాటి అనేక సందర్భాలలో ప్రస్తావించారు. అనేకమంది ఆర్థికవేత్తలు కూడా రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు వాస్తవమైన ఉత్పత్తి ధర నిర్ణయించాలని కోరుతున్నారు. పప్పు ధాన్యాలు క్వింటాలుకు రు.6300లుగా నిర్ణయించారు. క్వింటాలు ముడిసరుకు నుంచి 80కిలోల పప్పు వస్తుంది. కిలో పప్పు ప్రస్తుతం మార్కెట్‌లో రు.160లు ఉంది. అనగా రు.12,400లు ఆదాయం వస్తుంది. రు.6300లకు కొనుగోలు చేసి ప్రోసెస్ చేయగా 100శాతం లాభం వస్తుంది. ధాన్యం ధర క్వింటాలు రు.2183లు కాగా ఒకటిన్నర క్వింటాళ్ళ ధాన్యానికి క్వింటాలు బియ్యం వస్తాయి. అనగా రు.3270లకి క్వింటా బియ్యం దిగుబడి వస్తుంది. కానీ మార్కెట్‌లో రు.45 నుంచి రు.65కు కిలో అమ్ముతున్నారు. దాదాపు 80శాతం లాభం ఆర్జిస్తున్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్న ప్రచారమే తప్ప నిర్ణయించిన కనీస మద్దతు ధరలు కూడా శాస్త్రీయంగా లేవు. దీనికి తోడు వ్యవసాయ ఉపకరణాల ధరలు దినదినం పెరుగుతున్నాయి.

ఎరువులు, క్రిమిసంహారక మందులు, యంత్రాలు, డీజిల్, విద్యుత్ తదితర సరుకుల ధరలు 200శాతం పెరిగాయి. కానీ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు మాత్రం నాటి గణాంకాలతో పరిశీలిస్తే 45శాతం మాత్రమే పెరిగాయి. వ్యవసాయ ఉపకరణాల ధరలకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరగకపోవడంతో రైతులకు పెట్టుబడి ఖర్చు రావడంలేదు. గతంలో ఇచ్చిన వ్యవసాయ సబ్సిడీలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, యంత్రాలు, విత్తనాలు, బోర్లు, వడ్డీలేని రుణాలు తదితర బడ్జెట్ కేటాయింపులు నేడు పూర్తిగా తగ్గిపోయాయి. 1995లో అంతర్జాతీయ వాణిజ్య సంస్థ ఒప్పందంపై సంతకాలు పెట్టిన తర్వాత వ్యవసాయ సబ్సిడీలను తగ్గించారు. అంతర్జాతీయ వాణిజ్య సంస్థ 2005 వరకు రాయితీలు కొనసాగించుకోవచ్చని అవకాశం కల్పించినప్పటికీ జి-7 దేశాల వత్తిడితో 1997లోనే రాయితీలను తగ్గించుకోవడం జరిగింది. రాయితీలు తగ్గినప్పటి నుండి దేశంలో రైతుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి. నేటికీ కొనసాగుతున్నాయి. ద్రవ్యోల్బణం దినదినం పెరగడం వల్ల అన్ని సరుకుల ధరలు పెరుగుతున్నాయి. అందుకనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు మాత్రం పెరగడంలేదు.

అమెరికా వంటి కొన్ని బాగా అభివృద్ధి చెందిన దేశాల్లోగాని, పాకిస్థాన్ వంటి మనకంటే బాగా వెనకబడ్డ దేశాల్లోగాని రైతులను వివిధ రూపాల్లో ఆదుకుంటున్న తీరు చూస్తే.. భారతదేశ రైతాంగానికి తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కాదు కదా, కనీస మద్దతు ధర కూడా లభించడం లేదు. 2022-23లో ధాన్యం క్వింటాల్ ఉత్పత్తి ధర రు.2,707లు కాగా, మద్దతు ధర రు.2,040గా నిర్ణయించారు. అనగా, పెట్టిన పెట్టుబడికి రు.650లు రైతులు నష్టపోతున్నారు. నేటికీ అది కొనసాగుతూనే ఉన్నది. అదే విధంగా జొన్న, ముతక ధాన్యాలు, పప్పు ధాన్యాల ధరలు కనీస ఉత్పత్తి ధరలు కూడా మద్దతు ధరగా నిర్ణయించడం లేదు. అందువల్ల శాస్త్రీయంగా ధరలు నిర్ణయించాలని అనేక ఆందోళనలు సాగుతున్నాయి.

మద్దతు ధరలను చట్టబద్ధత చేయాలని కోట్ల మంది రైతులు ఢిల్లీ కేంద్రంగా ఆందోళనలు సాగిస్తున్నారు. నేటికీ 105 రోజులుగా లక్షల మంది రైతులు ఢిల్లీలో ఆందోళనలు సాగిస్తూనే ఉన్నారు. ధరల నిర్ణాయక సంఘం సూచించిన పెట్టుబడి ధరకు 50శాతాన్ని కలిపి కనీస మద్దతు ధరలుగా నిర్ణయించాలి. వారు నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం ఉన్న సరుకును కేంద్ర ప్రభుత్వ కొనుగోలు సంస్థలు కొనుగోలు చేయాలి. మధ్య దళారీలు, కార్పొరేట్ సంస్థల బారిన పడకుండా రైతులకు రక్షణ కల్పించాలి. నేడు మార్కెట్లల్లో కార్పొరేట్ సంస్థలు నిర్ణయించిన ధరలే అమలు జరుగుతున్నాయి. రైతులకు ప్రయోజనం కలిగే విధంగా కనీసం పెట్టుబడికి గ్యారెంటీ ఉండే విధంగా ధరలను నిర్ణయించాలి. ఆ ధరలను మార్కెట్లల్లో అమలు చేయాలి. అప్పుడే రైతుల ఆత్మహత్యలు నివారించబడతాయి. ■



> క్యాబినేట్ కమిటీలో ప్రధాని మోడీతో పాటు రక్షణ శాఖ, హెూంశాఖ, రవాణా శాఖ, ఆర్థిక శాఖ, వ్యవసాయ శాఖ, విదేశాంగ శాఖ, వాణిజ్యం-పరిశ్రమల శాఖ, విద్య-నైపుణ్యం శాఖల క్యాబినేట్ మంత్రులు సభ్యులుగా ఉన్నారు. వాస్తవానికి ఈ క్యాబినేట్ కమిటీ ధరల నిర్ణాయక కమిషన్ ఇచ్చిన ధరకు 50శాతం కలిపి వ్యవసాయ ఉత్పత్తుల ధరలు నిర్ణయించాలి. కానీ ధరల నిర్ణయంలోనే వ్యవసాయ పెట్టుబడులలోని కీలక భాగాన్ని తొలగించడం వల్ల ఉత్పత్తి ఖర్చును తగ్గించి చూపి, దానికి 50శాతం కలిపి స్వామినాథన్ సిఫారసులను అమలు చేస్తున్నట్టు చెపుతున్నారు. నిర్ణయించిన కనీస మద్దతు ధరలు కూడా మార్కెట్‌లో అమలు కావడంలేదు. మద్దతు ధరలు తక్కువ నిర్ణయించడం వల్ల రైతులు పెట్టుబడి రాక నష్టపోయి రుణగ్రస్తులవుతున్నారు.

> ఎరువులు, క్రిమిసంహారక మందులు, యంత్రాలు, డీజిల్, విద్యుత్ తదితర సరుకుల ధరలు 200శాతం పెరిగాయి. కానీ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు మాత్రం నాటి గణాంకాలతో పరిశీలిస్తే 45శాతం మాత్రమే పెరిగాయి. వ్యవసాయ ఉపకరణాల ధరలకు అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరగకపోవడంతో రైతులకు పెట్టుబడి ఖర్చు రావడంలేదు. గతంలో ఇచ్చిన వ్యవసాయ సబ్సిడీలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, యంత్రాలు, విత్తనాలు, బోర్లు, వడ్డీలేని రుణాలు తదితర బడ్జెట్ కేటాయింపులు నేడు పూర్తిగా తగ్గిపోయాయి.

> మద్దతు ధరలను చట్టబద్ధత చేయాలని కోట్ల మంది రైతులు ఢిల్లీ కేంద్రంగా ఆందోళనలు సాగిస్తున్నారు. నేటికీ 105 రోజులుగా లక్షల మంది రైతులు ఢిల్లీలో ఆందోళనలు సాగిస్తూనే ఉన్నారు. ధరల నిర్ణాయక సంఘం సూచించిన పెట్టుబడి ధరకు 50శాతాన్ని కలిపి కనీస మద్దతు ధరలుగా నిర్ణయించాలి. వారు నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాల ప్రకారం ఉన్న సరుకును కేంద్ర ప్రభుత్వ కొనుగోలు సంస్థలు కొనుగోలు చేయాలి. మధ్య దళారీలు, కార్పొరేట్ సంస్థల బారిన పడకుండా రైతులకు రక్షణ కల్పించాలి. నేడు మార్కెట్లల్లో కార్పొరేట్ సంస్థలు నిర్ణయించిన ధరలే అమలు జరుగుతున్నాయి. రైతులకు ప్రయోజనం కలిగే విధంగా కనీసం పెట్టుబడికి గ్యారెంటీ ఉండే విధంగా ధరలను నిర్ణయించాలి. ఆ ధరలను మార్కెట్లల్లో అమలు చేయాలి. అప్పుడే రైతుల ఆత్మహత్యలు నివారించబడతాయి.

'న.మో'ని హిట్లర్, గోబెల్స్ ఆవహించారా!

ప్రధాని నరేంద్ర మోడీ, ఇతర సంఘ పరివార్ నేతలను హిట్లర్, గోబెల్స్ ఆవహించినట్టు కనిపిస్తోంది. లేకుంటే ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ-కాంగ్రెస్‌కు ఓటు వేస్తే వారు అయోధ్య రామాలయాన్ని బుల్డోజర్లతో కూల్చివేస్తారని, బాలరాముడిని తిరిగి గుడారాల్లో కూర్చో పెడతారని నరేంద్ర మోడీ చెప్పేవారు కాదేమో! ఇంతకీ ఆయన ఎందుకిలా మాట్లాడినట్టు? వాట్సాప్‌లో తిరుగుతున్న ఒక కథనంలో రచయిత ఎవరో తెలియదు గానీ నరేంద్ర మోడీ-హిట్లర్ మధ్య ఒక పోలిక తెచ్చారు. ఒక మతం వారు దేశానికి వ్యతిరేకులనే భావాన్ని హిట్లర్ తలకు ఎక్కించుకున్నాడు. హిట్లర్‌ను ఎవరైనా విమర్శిస్తే మద్దతుదార్లు సహించేవారు కాదు. అన్ని రకాల మీడియాను తన గురించి గొప్పలు చెప్పుకోవటానికి హిట్లర్ ఉపయోగించుకున్నాడు. తన వ్యతిరేకులందరినీ అణచివేశాడు. వారు దేశ ద్రోహులని, జాతి వ్యతిరేకులని ఎల్లవేళలా పిలిచాడు. అన్ని సమస్యలనూ స్వల్ప కాలంలోనే పరిష్కరిస్తానని వాగ్దానం చేశాడు. మంచి రోజులు రానున్నాయన్నది హిట్లర్ నినాదం. మంచి దుస్తులు వేసుకొని అందంగా కనిపించేందుకు హిట్లర్ చూసేవాడు. అబద్ధాలను నిజాలుగా భ్రమింపచేసే కళను హిట్లర్ ప్రదర్శించేవాడు. రేడియోలో ఉపన్యాసాలు ఇచ్చేందుకు హిట్లర్ ఇష్టపడేవాడు. స్నేహితులు, సోదరులు, సోదరీమణులంటూ తన ప్రతి ప్రసంగంలో హిట్లర్ మాట్లాడేవాడు. హిట్లర్‌కు ఫొటోలు తీయించుకోవటమంటే పిచ్చి. పైన పేర్కొన్న వాటిలో నరేంద్ర మోడీకి ఏ లక్షణాలు ఉన్నాయో లేవో ఎవరికి వారు బేరీజు వేసుకోవచ్చు.

2024 లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటి వరకు జరిగిన లేదా జరిపిన ప్రచారంలో 'ఇండియా' వేదిక బీజేపీ విధానాలపై విమర్శలతో పాటు ఆ వేదికలోని పార్టీలు విడివిడిగా ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలను, బీజేపీ చెబుతున్నట్టుగా నాలుగు వందల సీట్లు ఎందుకు కోరుతున్నదో, ఏం చేసేందుకు అన్ని సీట్లు కోరుతున్నదో స్పష్టంగానే ప్రచారం చేశాయి. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను ఎత్తివేస్తుందన్నది ప్రధానమైన విమర్శ. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ఎంతసేపూ ఎన్ని మరుగుదొడ్లు కట్టించిందీ, ఎన్ని ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిందీ, రోడ్లు వేసిందీ చెప్పుకోవటం తప్ప జన జీవితాలను మెరుగు పరిచేందుకు చేసిందేమిటో పెద్దగా చెప్పలేదు. పచ్చి అవాస్తవాలను, ఆధారం లేని ఆరోపణలను ఎన్నింటినో స్వయంగా నరేంద్ర మోడీ ప్రచారం చేస్తున్నారు. ప్రపంచ చరిత్రలో ఇంతగా వక్రీకరణ, అవాస్తవాలు, అభూత కల్పనలు ప్రచారం చేసిన ప్రభుత్వ నేత మరొకరు లేరన్నది వేరే చెప్పనవసరం లేదు. మీడియాలో ఎన్ని టీవీ ఛానళ్లు వాటి గురించి చర్చలు పెట్టాయి, ఎన్ని పత్రికలు ప్రముఖంగా విశ్లేషణలు, వాస్తవాలను వెల్లడించాయి? ఇదేం ప్రచారం అన్నట్లుగా కొందరు గొణిగినట్లు విమర్శించటం తప్ప గట్టిగా బట్టబయలు చేసే ధైర్యం చేయటం లేదు. విదేశీ మీడియాలో కూడా ఇదే వ్యక్తమైంది.



నరేంద్ర మోడీ ఇన్ని పచ్చి అబద్దాలను ప్రచారం చేయటం వెనుక ఉన్న మతలబు ఏమిటి? పలుకుబడి దిగజారుతున్న పూర్వ రంగంలో ఒక్క మైనారిటీ విద్వేషంతోనే లాభం లేదని గ్రహించి కాబోలు ముందే చెప్పుకున్నట్లు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రామాలయాన్ని బుల్డోజర్లతో కూల్చివేస్తారంటూ హిందువులను రెచ్చగొట్టి లబ్ధి పొందాలన్నది స్పష్టంగా కనిపిస్తున్నది. నిజానికి మసీదులు, చర్చిలను కూల్చివేసిన చరిత్ర కాషాయ దళాలది తప్ప ఇతర పార్టీలది కాదు. రోడ్ల విస్తరణ పేరుతో నరేంద్ర మోడీ సీఎంగా ఉండగా అహమ్మదాబాద్‌లో కొన్ని మందిరాలను కూడా తొలగించారన్న వార్తలు తెలిసిందే.కొందరు పనిగట్టుకొని పదే పదే తప్పుడు సమాచారాన్ని మెదళ్లలోకి ఎక్కిస్తే జనం ఎందుకు నమ్ముతున్నారనేది ప్రశ్న. దీని గురించి భిన్న కోణాలు వెలువడుతున్నాయి. తమ ముందుకు వచ్చిన ఒక సమాచారం వాస్తవం కాదని తెలిసినప్పటికీ అది పదే పదే వేర్వేరు మార్గాల్లో చేరితే 'ఏమో నిజమేనేమో!' అనే సందేహంలో పడతారు. బ్రాహ్మణుడు-మేకపిల్ల కథ తెలిసిందే. దానికి ప్రతిగా సమాచారం లేకపోతే చివరికి నిజమని నమ్ముతారు. ఉదాహరణకు వైరస్‌తో జలుబు చేస్తుంది. నిజానికి దానికి మందు లేదు. ఎందుకంటే ఎప్పటికప్పుడు మారే వైరస్‌కు వెంటనే మందు కనుగొనటం సాధ్యం కాదు. ఏదైనా బిళ్ల వాడితే వారంలో వాడకపోతే ఏడు రోజుల్లో జలుబు తగ్గుతుందన్న లోకోక్తి తెలిసిందే. మన శరీరంలోని రోగ నిరోధకశక్తి ఆ వైరస్‌ను ఎదుర్కొన్న తరువాత అదే తగ్గిపోతుంది. కానీ అనేక మంది ఫలానా బిళ్ల వేసుకుంటే మాకు తగ్గింది అని చెప్పారనుకోండి, కొంతకాలానికి మిగతావారు పోయేదేముంది మనమూ చూద్దాం అని ఆ బిళ్లలనే వాడతారు.

మరో ఉదాహరణ చెప్పుకుందాం. పొట్టను తగ్గించాలంటే సూక్ష్మంలో మోక్షంలా ఫలానా మిషన్ వాడితే తగ్గిపోతుందనే ప్రచారం తెలిసిందే. ఒకసారి చూద్దాం పోయేదేముంది అనుకొని అనేక మంది కొనుగోలు చేయటం, ఆయిల్ పుల్లింగ్, మంచి నీటి వైద్యాల వంటి వాటికి బుర్రలను అప్పగించటం చాలా మందికి తెలిసిందే. ఇలాంటి వాటి వలన వ్యక్తులు నష్టపోతారు. అదే ఒక ప్రతికూల భావజాలానికి చెవి అప్పగిస్తే యావత్ సమాజానికే ప్రమాదకరం. ప్రతి మనిషి సగటున రోజుకు 35 వేల నిర్ణయాలు తీసుకుంటున్నట్లు కొందరు పరిశోధకులు చెప్పారు. ఒక షర్టు ఆరటానికి అర్ధగంట పడితే పది షర్టులు ఎంతసేపటిలో ఆరతాయంటే ఐదు గంటలు అనేవారు, ఒక కిలో దూది బరువా ఒక కిలో ఇనుము బరువా అంటే ఇనుము అని చెప్పేవారి గురించి తెలిసిందే. అంటే ప్రతి క్షణానికి మన మెదళ్లకు ఎంతో సమాచారం అందుతుంటుంది. బహుశా ఈ కారణంగానే వెంటనే బుర్రకు తర్కం కూడా తట్టదు. మన బుర్రలో రెండు రకాల ఆలోచనా వ్యవస్థలుంటాయట. ఒకటి అదుపులేని స్పృహతో తక్షణమే స్పందించేది, రెండవది స్పృహతో దీర్ఘంగా, లోతుగా ఆలోచించి నిర్ణయించేది. జనాలు మొదటిదానికే ఎక్కువగా పనిపెడతారని, అందువలన లోతుగా ఆలోచించకుండా చేసే పద్ధతులు, సమాచారాన్ని కొన్ని శక్తులు మన బుర్రలకు చేరవేస్తాయని భావిస్తున్నందున హిట్లర్ వంటి నియంతలు, మార్కెటింగ్ నిపుణులు, రంగులు మార్చే రాజకీయవేత్తలు ప్రతి తరాన్ని ఏదో విధంగా మభ్యపెట్టగలుగుతూనే ఉన్నారు.అఫ్‌కోర్స్! పెరుగుట విరుగుట కొరకే. హిట్లర్‌ను ఆరాధించిన జర్మన్లే ఇప్పుడు ఆ పేరు ఎత్తటానికి కూడా ఇచ్చగించరు. 'వాడొక కుక్క' అంటారు. ఎవరికైనా అదే గతి.

- సత్య

> మంచి రోజులు రానున్నాయన్నది హిట్లర్ నినాదం. మంచి దుస్తులు వేసుకొని అందంగా కనిపించేందుకు హిట్లర్ చూసేవాడు. అబద్ధాలను నిజాలుగా భ్రమింపచేసే కళను హిట్లర్ ప్రదర్శించేవాడు. రేడియోలో ఉపన్యాసాలు ఇచ్చేందుకు హిట్లర్ ఇష్టపడేవాడు. స్నేహితులు, సోదరులు, సోదరీమణు లంటూ తన ప్రతి ప్రసంగంలో హిట్లర్ మాట్లాడేవాడు. హిట్లర్‌కు ఫొటోలు తీయించుకోవటమంటే పిచ్చి. పైన పేర్కొన్న వాటిలో నరేంద్ర మోడీకి ఏ లక్షణాలు ఉన్నాయో లేవో ఎవరికి వారు బేరీజు వేసుకోవచ్చు.

317 జీవో బాధితులకు న్యాయం చేయాలి

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి పీఆర్టీయూ తెలంగాణ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని 13 జిల్లాల్లో స్పౌజ్ బదిలీలు చేపట్టాలనీ, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని పీఆర్టీయూ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉమాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ కలిసి వినతిపత్రం సమర్పించారు. సెప్టెంబర్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ వల్ల నిలిచిపోయిన మల్టీజోన్-2 పదోన్నతులను వెంటనే చేపట్టాలని సూచించారు. మార్చి నుంచి ఉద్యోగ విరమణ పొందిన వారికి పదోన్నతి అవకాశం కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులందరికీ పదోన్నతులిస్తూ బదిలీలు జరిపించాలని కోరారు. 2010 ఒకటే ముందు నియామకమైన వారికి టెట్ నుంచి మినహాయింపునివ్వాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం నుంచే భాషా పండితులు, పీఈటీల అప్‌గ్రెడేషన్ చేపట్టాలని పేర్కొన్నారు. కేజీబీవీల్లో కేర్‌టేకర్లను నియమించాలని తెలిపారు. అందులో పనిచేస్తున్న వారికి మినిమం టైంస్కేల్ మంజూరు చేయాలనీ, మహిళా ఉపాధ్యాయులకు 27 సీఎల్స్ ఇవ్వాలని కోరారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైంస్కేల్ మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర నాయకులు యుగంధర్‌రెడ్డి, బాలాజీ, వనం శ్రీనివాస్, రవీందర్‌గౌడ్, రత్నాకర్‌రావు, వంగపల్లి సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్ టైగర్ రిజర్వును ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చాలి

జులై నెలాఖరులోగా ప్రక్రియ పూర్తి చేయాలి : సమీక్షలో సీఎస్ శాంతికుమారి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అమ్రాబాద్ టైగర్ రిజర్వును జులై నెలాఖరు లోగా పూర్తి ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ రూపొందించాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ను ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అటవీ, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సీఎస్ సమావేశమై చర్చించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై నిషేధం అమలు చేయాలని నొక్కి చెప్పారు. కాగితపు సంచులు, గుడ్డ/జనపనార సంచులు, విస్తరాకులు మొదలైన పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలనీ, ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నివారించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడానికి అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో అదనపు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచారంతో పాటు పంచాయతీల్లో, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. టైగర్ రిజర్వ్ ఏరియాలో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం గురించి హైవే వెంట ఉన్న స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని నాలుగు ఆవాసాల్లో నివాసముంటున్న ప్రజలను తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. హరితనిధి కింద ఉన్న నిధులను సంబంధిత వార్షిక సంవత్సరంలోనే వినియోగించుకోవాలని సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మైసమ్మ దేవాలయంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని ఎండోమెంట్ శాఖ అధికారులను ఆదేశించారు. సమీక్షలో అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి వాణీ ప్రసాద్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియల్, టీఎస్‌పీసీబీ సభ్య కార్యదర్శి బుద్ధ ప్రకాశ్ జ్యోతి, ఎండోమెంట్స్ కమిషనర్ హనుమంత రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాంబు బెదిరింపు కేసులో నిందితుడు అరెస్ట్

మద్యం మత్తులో కాల్ చేసినట్టు గుర్తింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కాలు చేసిన నిందితున్ని హైదరాబాద్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ప్రజాభవన్, నాంపల్లి కోర్టుకు బాంబు పెట్టామని, అది కొద్ది సేపట్లో పేలబోతుందని ఓ వ్యక్తి పోలీసులకు మంగళవారం ఫోన్ చేసిన విషయం తెలిసిందే. దాంతో అప్రమత్తమైన పోలీసులు ప్రజాభవన్‌కు చేరుకొని అణువణువూ గాలించారు. రెండు గంటలకుపైగా తనిఖీలు నిర్వహించినా అనుమానాస్పద వస్తువులు ఏవీ దొరక్కపోవడంతో ఇది ఆకతాయి పనిగా గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి సదరు వ్యక్తి కోసం ఆరా తీశారు. బుధవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి నాంపల్లి ఇన్‌స్పెక్టర్ అభిలాష్ తెలిపిన వివరాల ప్రకారం.. మౌలాలీ పోచమ్మ బస్తీకి చెందిన శివరామకృష్ణ కూలీగా పనిచేస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. మద్యానికి బానిసైన శివరామకృష్ణ జులాయిగా తిరిగేవాడు. అప్పుడప్పుడు లేబర్ పనిచేస్తూ వచ్చిన డబ్బులతో మద్యం సేవించేవాడు. అతని మానసిక పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో భార్య పిల్లలతో కలిసి కొద్ది నెలల నుంచి తన తల్లిగారి ఇంట్లో నివాసముంటున్నది. బుధవారం భార్యతో గొడవపడిన శివరామకృష్ణ పూటుగా మద్యం సేవించాడు. మద్యం మత్తులో డయల్ 100 కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి ప్రజాభవన్, నాంపల్లి కోర్టులో బాంబు పెట్టామని చెప్పాడు. అన్ని కోణాల్లో విచారించిన ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి నాంపల్లి పోలీసులకు అప్పగించారు.

సీల్డు టెండర్లు సమర్పించుటకు ఆహ్వానం

మెసర్స్ కోనసీమ గ్యాస్ పవర్ లిమిటెడ్ (కెజిపిఎల్) (లిక్విడేషన్‌లో) CIN: U40101TG1997PLC037013
రిజిష్టర్డు ఆఫీసు: ప్రొగ్రెసివ్ టవర్స్, 6-2-913/914, ఖైరతాబాద్, హైదరాబాద్-500004, తెలంగాణ.

"యాంకర్ బిడ్-కమ్-ఛాలెంజ్" ప్రక్రియ ద్వారా రావులపాలెం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా (గతంలో తూర్పు గోదావరి జిల్లా), ఆం.ప్ర వద్దగల కెజిపిఎల్ యొక్క నిర్దేశిత ఆస్తుల అమ్మకం

పోస్ట్ /కొరియర్ / హ్యాండ్ డెలివరీ ద్వారా దిగువ ఇవ్వబడిన చిరునామాలో యాంకర్ బిడ్డర్ ఎంపిక కోసం "యాంకర్ బిడ్-కమ్-ఛాలెంజ్" మెకానిజం కింద రాబోయే బిడ్డర్ల నుండి సీల్డ్ బిడ్‌లు ఆహ్వానించబడ్డాయి.
చిరునామా: సిహెచ్. సాయి రమేష్ కనుపర్తి, లిక్విడేటర్, కోనసీమ గ్యాస్ పవర్ లిమిటెడ్, ప్లాట్ 6-బి, టిడిపి ఆఫీస్ ప్రక్కన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.

అమ్మకం క్రింద నిర్దేశిత ఆస్తులు	445 ఎండబ్ల్యు నాచురల్ గ్యాస్ బేస్డ్ కంబైన్డ్ సైకిల్ పవర్ ప్లాంట్ (పి&ఎం) 2 గ్యాస్ టర్బైన్స్ (సీమెన్స్, వి94.2)-139.44 ఎండబ్ల్యుకొక్కొక్క + 2 హెచ్‌ఆర్‌ఎస్‌జి +1 స్టీమ్ టర్బైన్ (ఎల్‌ఎంజెడ్, రష్యా)-166.60ఎండబ్ల్యు కలిగిన, స్థలం దాదాపు 128.16ఎకరాలు, ప్లాంట్ సైటు వద్దగల రోడ్& పైప్‌లైన్ ఏరియాయు ఫ్యాక్టరీ బిల్డింగ్స్ & అన్ని ఇతర రిక్రూట్‌మెంట్‌తోకలిపి.
ఈఎండి మరియు ఐఒఐతో సీల్డు బిడ్ల స్వీకరణకు చివరి తేది	గురువారం, 13-06-2024
సీల్డు బిడ్లు తెరుచు తేది	ఐడిబిఐ బ్యాంక్, జోనల్ ఆఫీసు, ఇంటి నెం.5-9-89/1 & 2, 2వ అంతస్తు, ఎన్‌పిఎ మేనేజిమెంట్ గ్రూప్, చాపెల్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్-500001
సీల్డు బిడ్లు తెరుచు తేది& సమయం	శుక్రవారం, 14-06-2024 మ.12.00గం.లు
యాంకర్ బిడ్డరుదారు డిక్లరేషన్	తేది ప్రకటించబడును

1) "యాంకర్ బిడ్-కమ్-ఛాలెంజ్" మెకానిజం కింద కెజిపిఎల్ ఆస్తుల విక్రయ ప్రక్రియ గౌరవ ఎన్‌సిఎల్టి, హైదరాబాద్‌లో పెండింగ్‌లో ఉన్న ఐఏఎస్ ఏపి(ఐబి)948/2024 మరియు ఐఏ (ఐబి)949/2024 లో వచ్చు ఫలితాలకు లోబడి ఉంటుంది. ప్రక్రియ పత్రంలో వివరాలు ఇవ్వబడ్డాయి
2) ధరావత్తు రూ.5,00,00,000/- (రూపాయలు ఐదుకోట్లు మాత్రమే) మొత్తాలను 13-06-2024న లేదా ముందుగా ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌ఫర్ రూపంలో చెల్లించాలి లేదా డిడి (హైదరాబాద్ వద్ద చెల్లునట్లుగా) రూపంలో చెల్లించాలి.
3) ప్రక్రియ యొక్క వివరాలు, ఈఎండి మరియు సీల్డ్ బిడ్‌లో సమర్పించాల్సిన డాక్యుమెంట్‌ల జాబితాను కలిగిఉన్న ఇన్విటేషన్ కమ్ ప్రాసెస్ సమాచార పత్రాన్ని వెబ్‌సైట్: www.konaseemapower.com/https://nesl.co.in/auction-notices-under-ibc/ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు లేదా దిగువ ఇచ్చిన ఇమెయిల్స్‌కు అభ్యర్థనను పంపవచ్చును.
4) ఆస్తిగల నిర్దేశిత బిడ్డరుదారులు ఏదని స్పష్టీకరణల కొరకు లిక్విడేటర్ @98490 39674 లేదా అతని అధీకృత ప్రతినిధులు శ్రీ.సిఎస్.శ్రీధర్ @ 9949551805/ శ్రీ.కె.విజయ్ @94917 91079 లేదా liqkgp@gmail.com లేదా info@ksrfms.com వద్ద ఇమెయిల్ ద్వారా సంప్రదించండి.
5) లిక్విడేషన్ ప్రాసెస్‌లో ఆసక్తిలో తన విచక్షణ మేరకు టైమ్‌లైన్స్‌తోసహా అమ్మకపు ప్రక్రియ ఏదేని నియమ నిబంధనలను పొడిగించు/వాయిదావేయు/రద్దు చేయు మరియు/లేదా సవరించు, తొలగించు హక్కు లిక్విడేటర్‌కు ఉంటుంది మరియు అమ్మకపు ప్రక్రియకు సంబంధించి ఏదేని స్టేజ్‌లో ఎటువంటి కారణాలు తెలుపకుండానే లేదా ఏదేని ముందస్తు నోటీసు లేకుండానే ఏదేని బిడ్‌ను తిరస్కరించు హక్కు అతనికి ఉండి.
6) మొత్తం ప్రక్రియ కోడ్ మరియు అవసరమైన చోట న్యాయనిర్ణేత అథారిటీ ఆమోదానికి లోబడి ఉంటుంది. పై పేర్కొన్న ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నది" మరియు అక్కడ అలాగే" మరియు 'రికోర్స్ లేకుండా" ప్రతిపాదిత మాత్రమే నిర్వహించబడును.

సం/- సిహెచ్. సాయి రమేష్ కనుపర్తి, లిక్విడేటర్
IBBI Reg No.: IBBI/IPA-001/IP-P00910/2017-2018/11510)
(ఎఎఫ్ఎ 07.12.2024 వరకు చెల్లుబాటు)
సంప్రదించు చిరునామా: ప్లాట్ 6-బి, టిడిపి ఆఫీస్ ప్రక్కన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ.

తేది: 30-05-2024
ప్రదేశం: హైదరాబాద్

SOUTHERN MAGNESIUM AND CHEMICALS LIMITED

CIN: L27109TG1985PLC005303
Regd. Off: Deccan Chambers, 5th Floor, 6-3-666/B, Somajiguda, Hyderabad - 500 082.
31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు

(రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-03-2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-03-2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31-03-2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరానికి 31-03-2023 ఆడిట్‌చేసినవి
I	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	274.97	297.21	185.05	981.09	865.71
II	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపు ఐటెంలకు ముందు)	101.75	150.98	109.48	444.74	488.38
iii.	మినహాయింపుగల ఐటంలు	-	-	-	-	-
iv.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు మినహాయింపుగల ఐటంల తరువాత)	101.75	150.98	109.48	444.74	488.38
	ప్రస్తుత పన్ను వ్యయాలు	25.88	32.98	38.16	112.12	128.98
	ఐటివలి సంవత్సరాలకు సంబంధించినది	-	-	(1.22)	-	(1.22)
	వ్యత్యాస పన్ను	(0.50)	(0.35)	-	(0.42)	7.63
v.	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	76.37	118.35	72.54	333.04	352.99
vi.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	76.37	118.35	72.54	333.04	352.99
vii.	ఈక్విటీ వాటా మూలధనం	30,00,000	30,00,000	30,00,000	30,00,000	30,00,000
viii.	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి-(వార్షికం కానిది)					
	ఎ) బేసిక్:	2.55	395.00	4.42	11.10	11.77
	బి) డైల్యూటెడ్:	2.55	395.00	4.42	11.10	11.77

గమనికలు:
పై ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 29.05.2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ సెక్షన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీ వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.southernmagnesium.com పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు & తరఫున
Southern Magnesium & Chemicals Ltd
సం/-
(ఎన్.రాజేందర్ ప్రసాద్)
జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-05-2024

VAMSHI RUBBER LIMITED

ISO 9001:2015 COMPANY
CIN: L25100TG1993PLC016634
Regd. Office: 'VAMSHI HOUSE', Plot No. 41, Jayabheri Enclave, Gachibowli, Hyderabad-500032, Telangana
E-Mail: info@vamshirubber.org, Website : www.vamshirubber.org
31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి) (Ind AS)	ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి) (Ind AS)	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి (Ind AS)
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	2,178.28	1,927.48	7,781.45
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	16.61	18.22	82.38
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	16.56	18.22	82.32
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	21.71	(7.28)	61.08
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	39.29	2.53	78.66
6.	ఈక్విటీ వాటా మూలధనం	420.68	420.68	420.68
7.	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినట్లు రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	948.25	869.59	948.25
8.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటెంల తరువాత) (రూ. 10/-ల చొప్పున)			
	(ఎ) బేసిక్ (రూ.లలో)	0.93	0.06	1.87
	(బి) డైల్యూటెడ్ (రూ.లలో)	0.93	0.06	1.87

గమనిక:
1) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజిల వెబ్‌సైట్స్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.vamshirubber.org పై అందుబాటులో ఉంటాయి.
2) 1 ఏప్రిల్, 2017 నుండి కంపెనీల చట్టం, 2013 (ఇండ్ ఏఎస్) లోని సెక్షన్ 133 క్రింద ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను కంపెనీ ఆమోదించినది.

బోర్డు ఉత్తర్వుల మేరకు
for Vamshi Rubber Limited
సం/-
ఎం.రమేష్ రెడ్డి
చైర్మన్ & సిఎఫ్‌ఓ
DIN: 00025101

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-05-2024

BAMBINO AGRO INDUSTRIES LIMITED

CIN: L15440TG1983PLC004363
No.4E, Surya Towers, S.P. Road, Secunderabad - 500 003, Telephone No. 040-44363332,
Email id cs@bambinoagro.com, Website: www.bambinoagro.com

EXTRACT OF STATEMENT OF STANDALONE AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED 31ST MARCH 2024 (Rs. in lakhs)

Sl. No	Particulars	Quarter Ended 31-03-2024 Audited	Quarter Ended 31-03-2023 Audited	Year Ended 31-03-2024 Audited
1	Total Revenue	7581.49	7280.08	33261.20
2	Net Profit / (Loss) for the period (before Tax Exceptional and /or Extraordinary items)	180.78	111.99	1459.10
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and /or Extraordinary items)	180.78	111.99	1459.10
4	Net Profit/(Loss) for the period after tax (after Exceptional and /or Extraordinary items)	**173.80**	**63.57**	**1092.92**
5	Total Comprehensive Income for the period (Comprising Profit/Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)	173.80	63.57	1092.92
6	Equity Share Capital	800.88	800.88	800.88
7	Earnings Per Share (of Rs.10/- each) (not annualised):			
	1. Basic	2.17	0.79	13.65
	2. Diluted	2.17	0.79	13.65

Notes:
1. The above is an extract of the detailed format of Audited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the Securities and Exchange Board of India(Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.
2. The full format of the Audited financial Results is available on the websites i.e. www.bseindia.com & www.bambinoagro.com.

For and on behalf of the Board of Directors of
BAMBINO AGRO INDUSTRIES LIMITED
Sd/-
SHIRISHA RAGHUVEER MYADAM
CHAIRPERSON AND MANAGING DIRECTOR
DIN: 07906214

Place : Secunderabad
Date : 29-05-2024

COVIDH TECHNOLOGIES LIMITED

CIN: L72200TG1993PLC015306
Registered office: B-2, Plot 797/A, Road 36, Jubilee Hills, Hyderabad, Telangana 500033
31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-3-2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-3-2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	0.00	0.00	0.00	0.00	0.00
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	-6.53	-0.61	-2.02	-9.88	-11.64
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-6.53	-0.61	-2.02	-9.88	-11.18
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	-6.53	-0.61	-2.02	-9.88	-11.18
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్‌లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-6.53	-0.61	-2.02	-9.88	-11.18
6	ఈక్విటీ వాటా మూలధనం	30.00	30.00	30.00	30.00	30.00
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహా)	-	-	-	-51.61	-41.73
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)-					
	ఎ. బేసిక్:	-2.18	-0.20	-0.67	-3.29	-3.73
	బి. డైల్యూటెడ్:	-2.18	-0.20	-0.67	-3.29	-3.73

గమనికలు:
ఎ) పై ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 29.05.2024న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
బి) సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసికం& వార్షికానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com పై మరియు కంపెనీ వెబ్‌సైట్:www.covidh.com పై లభించును.
సి) సవరించినట్లుగా కంపెనీస్(ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి కంపెనీయొక్క ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.

For COVIDH TECHNOLOGIES LIMITED
సం/-
గణప నర్సి రెడ్డి
డైరెక్టర్
DIN : 09482406

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-05-2024

అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్. (ఆర్సిల్)

Arcil Premier ARC

ఆర్సిల్-సిపిఎస్-001-6ట్రస్ట్ & ఆర్సిల్-సిపిఎస్-021-1 ట్రస్ట్ యొక్క ట్రస్టీ, దాని యొక్క సామర్థ్యం మేరకు ట్రస్టీగా వ్యవహరిస్తోంది.
శ్రీ లలిత సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్)కు ఆర్థిక ఆస్తుల నిర్వహణకు సంబంధించి
ఆర్సిల్ ఆఫీసు: ది రూబీ, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400 028, www.arcil.co.in; CIN-U65999MH2002PLC134884

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో (సర్ఫేసి యాక్ట్)తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 6,8 & 9 కు అనుగుణంగా సంక్రమించిన అధికారాల ప్రకారం ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా అమ్మకం కోసం బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)/హామీదారుడు(లు)/తనఖాపెట్టినవారికి తెలియజేయునది ఏమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి/చరాస్తులు **అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్** వద్ద తనఖాపెట్టబడినవి/ఛార్జ్ చేయబడినవి,ఆర్సిల్-సిపిఎస్-001-6ట్రస్ట్ (ఎస్‌బిఐ) మరియు ఆర్సిల్-సిపిఎస్-021-1ట్రస్ట్ (ఎస్‌బిటిపి) ("ఆర్సిల్") యొక్క సామర్థ్యంలో (స్టేట్ బ్యాంక్ ఇండియా (ఎస్‌బిఐ) & స్టేట్ బ్యాంక్ ఆఫ్ పటియాలా (ఎస్‌బిటిపి)వారి ద్వారా ఫైనాన్షియల్ అస్సెట్ అసైన్ చేయబడినది), అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేదీ:జూన్ 30,2014(ఎస్‌బిఐ) మరియు జూన్ 27,2014 (ఎస్‌బిటిపి) ప్రకారం **ఆర్సిల్‌**కు రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ద్వారా అసైన్ చేయబడింది. **"ఎక్కడ ఎలా ఉందో అలాగే", "ఏదైతే ఉన్నదో అదే","ఏదైతో ఎలా ఉందో అలాగే", "రికోర్స్ ప్రాతిపదిక లేకుండా"** బకాయి ఉన్న మొత్తాలను రాబట్టుకునేందుకు వడ్డీతో పాటుగా,చార్జీలు మరియు ఖర్చులు, వగైరా కలుపుకొని వసూలు చేసేందుకు వీలుగా ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా విక్రయించనున్నారు. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్ 6, 8 & 9 కు అనుగుణంగా కింద వివరించిన నియమ, నిబంధనల ప్రకారం.

రుణగ్రహీత పేరు	1) శ్రీ లలిత సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్), చిరునామా: ఫ్లాట్ నెం. 301,304,సుస్మిత్ అపార్ట్‌మెంట్స్, 5-1-188/2, 3వ అంతస్తు, హిల్‌ఫోర్టు రోడ్, సైఫాబాద్, హైదరాబాద్-500004.
హామీదారులు/సహ-రుణగ్రహీతలు/ తనఖాపెట్టినవారి పేరు	1) పి. పార్వతి, 2)ఎస్.మధుచంద్ర, 3) పి.పద్మావతి, 4) గుట్ట సుధీర్, 5) బి.యాదగిరి, 6) పి.సుబ్బరాజు, 7)పి.నాగజగపతిరాజు, 8) పి.లక్ష్మీపతిరాజు, 10) కుమారి నిరుపమ(కీ.శే. ఎన్.అనూప్‌కుమార్ & కీ.శే. ఎన్.అశ్విన్‌కుమార్ మరణం నుంచి చట్టబద్ధ వారసురాలు), 11) ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి, 12) పి.నాగమణి, 13) ఎం/ఎస్. రాయుడు ఎంటర్‌ప్రైజెస్.
సర్ఫేసి నోటీసు తేదీ:12-09-2018 ప్రకారం బకాయి ఉన్న మొత్తం	రూ.309.91 కోట్లు (రూపాయలు మూడు వందల తొమ్మిది కోట్లు, తొంభై ఒక్క లక్షలు మాత్రమే), 27-08-2012 నాటికి, వాటితోపాటు కాంట్రాక్చువల్/డాక్యుమెంటెడ్ రేట్స్‌పై తదుపరి వడ్డీ మరియు ఇతర ఇన్సిడెంటల్ వ్యయాలు, వగైరా చెల్లించాల్సి ఉంటుంది.
స్వాధీనత	సర్ఫేసి యాక్ట్,2002లోని నిబంధనలకు అనుగుణంగా ఆర్సిల్‌వారు తేది: 09-07-2018న భౌతికంగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.
తనిఖీ తేదీ	మే 30, 2024 నుండి జూన్ 19, 2024
ధరావత్తు (ఇఎండి)	రూ. 8.10 కోట్లు (రూపాయలు ఎనిమిది కోట్లు, పది లక్షలు మాత్రమే) ధరావత్తును ఆర్‌టిజిఎస్ ద్వారా "అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్" యొక్క పేరిట కరెంట్ ఖాతా నెంబర్ : 02912320000561,హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ బ్రాంచ్: లోయర్ ప్యారెల్, ముంబయి, ఐఎఫ్ఎస్‌సి కోడ్: హెచ్‌డిఎఫ్‌సి0000291 వద్ద జమ చేయాల్సి ఉంటుంది.
బిడ్& ఇఎండి సమర్పణకు చివరి తేదీ	జూన్ 20, 2024 గం.1:00 సా. కంటే ముందుగా
రిజర్వ్ ధర	రూ. 81.00 (రూపాయలు ఎనభై ఒక్క కోట్లు మాత్రమే)
బిడ్ పెంపుదల	రూ.5.00 లక్షలు & దీని యొక్క గుణిజాల్లో
ఇ-వేలం తేదీ & సమయం	జూన్ 20, 2024 గం.03:00 సా.
ఆర్సిల్‌కు తెలిసిన సమాచారం మేరకు పెండింగ్‌లో ఉన్న వివాదాలు	తెలియదు
ఆర్సిల్‌కు తెలిసిన సమాచారం మేరకు బకాయిలు/రుణ భారం	1. చెల్లించాల్సిన వేతనం- రూ.2.30 కోట్లు 2. చెల్లించాల్సిన చట్టబద్ధమైన బకాయిలు(బ్రేకప్ లభించలేదు)- రూ.1.62 కోట్లు 3. మొత్తం బకాయిలు(వివరాలు లభించలేదు)- రూ.20.60 కోట్లు 4. విద్యుత్‌శాఖ నుండి అందిన లెటర్ తేదీ: జులై 09,2022-రూ1.18 కోట్లు ఆధారం :ఆర్థిక సంవత్సరం 13కు రుణగ్రహీత యొక్క వార్షిక గణాంక నివేదిక ఎస్ఆర్.నెం. 1 నుండి 3 ప్రకారం

వేలం నిర్వహించనున్న సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు:

శ్రీ లలిత సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు చెందిన ఆస్తి:- సెక్యూర్డ్ అస్సెట్స్ వివరణ : ఫ్యాక్టరీ భూమి విస్తీర్ణం : ఎకరాలు 100.38 గుంటలు మరియు సర్వే నెం. 300/డి, 300/డి/5, 300/డి/6, 300/డి/1/2, 300/డి/1/3, 300/డి/1/4, 318, 300/ఇ/8, 132, 247/ఎ, మరియు 300/ఆర్ వద్ద ఉన్న బిల్డింగ్, రఘునాథపాలెం గ్రామం వద్ద ఉన్నది, గుండ్లపల్లి గ్రామం, పెదవీడు రెవెన్యూ గ్రామం, మట్టంపల్లి మండలం, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా హుజూర్‌నగర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, తెలంగాణ, అక్కడ **శ్రీ లలిత సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్** యాజమాన్యంలోని అన్ని చరాస్తులు(ప్లాంట్ మరియు మెషినరీ)తోపాటు. **(గమనిక - చరాస్తుల యొక్క అమ్మకంపై వర్తించే జిఎస్‌టిని కొనుగోలుదారే భరించాల్సి ఉంటుంది. చరాస్తుల అంచనా విలువ రూ.56.65 కోట్లు).** ల్యాండ్ ఏరియా(ఎకరాలు 100.38 గుంటలు) యొక్క వివరణాత్మక వర్ణన దిగువ పేర్కొనబడినది :

1. సర్వే నెం.300/ఇ/8లోని మొత్తం భూమి: ఎకరాలు 10.00 గుంటలు, 4-04 హెక్టార్లకు సమానం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం & గ్రామపంచాయతీ వద్ద ఉన్నది, మట్టంపల్లి మండలం, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా హుజూర్‌నగర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, మరియు **సరిహద్దులు:- ఉత్తరం:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ యొక్క భూమి,రఘునాథపాలెం, **దక్షిణం:** గుండా కోటేశ్వరరావు యొక్క భూమి, **తూర్పు:** ఆర్ & బి రోడ్డు, **పడమర:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ యొక్క భూమి,రఘునాథపాలెం.

2. సర్వే నెం.300/డి/1/2 లోని మొత్తం భూమి: ఎకరాలు 6.00 గుంటలు, 2-41 హెక్టార్లకు సమానం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం & గ్రామపంచాయతీ వద్ద ఉన్నది, మట్టంపల్లి మండలం, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా హుజూర్‌నగర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, మరియు **సరిహద్దులు:- ఉత్తరం:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ యొక్క భూమి,రఘునాథపాలెం, **దక్షిణం:** రెడ్డివర్ల సీతారామరాజు, చెన్నపాయి సుధాకర్‌రాజు & ఇతరుల యొక్క భూమి, **తూర్పు:** రోడ్డు, ప్రభుత్వ భూమి, **పడమర:** కనపర్తి దుర్గాప్రసాద్ యొక్క భూమి.

3. సర్వే నెం.132 లోని మొత్తం భూమి: ఎకరాలు 10.00 గుంటలు, 4-04 హెక్టార్లకు సమానం, గుండ్లపల్లి రెవెన్యూ గ్రామం & గ్రామపంచాయతీ వద్ద ఉన్నది, మట్టంపల్లి మండలం, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా హుజూర్‌నగర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, మరియు **సరిహద్దులు:- ఉత్తరం:** సలావాది సీతారామయ్య మరియు ఇతరులు & ఎల్.సి.ఎల్. యొక్క భూమి, **దక్షిణం:** సలావాది సుబ్బారావు & ఇతరుల యొక్క భూమి, **తూర్పు:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ యొక్క భూమి,రఘునాథపాలెం, **పడమర:** కామాటి చెన్నారెడ్డి యొక్క భూమి.

4. సర్వే నెం.318 లోని మొత్తం భూమి: ఎకరాలు 9.32 గుంటలు, రఘునాథపాలెం గ్రామం, మట్టంపల్లి మండలం, నల్గొండ జిల్లా, ప్రొసీడిగ్ నెం. ఇ2/13405/2006, తేది: 12-6-2007, జిల్లా కలెక్టర్, నల్గొండ ప్రకారం.

5. సర్వే నెం.300/డి/1/4 లోని మొత్తం భూమి: ఎకరాలు 7.10 గుంటలు, సర్వే నెం.300/డి/1/3 లోని భూమి: ఎకరాలు 0.30 గుంటలు, భూమి మొత్తం విస్తీర్ణం:ఎకరాలు 8.00 గుంటలు, 3-23 హెక్టార్లకు సమానం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం & గ్రామపంచాయతీ వద్ద ఉన్నది, మట్టంపల్లి మండలం, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా హుజూర్‌నగర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, మరియు **సరిహద్దులు:- ఉత్తరం:** అబ్దుల్ సత్తార్ మరియు వాగంటి వెంకటేశ్వర్లు యొక్క భూమి, **దక్షిణం:**లలిత సిమెంట్స్ లిమిటెడ్, గుంటక సైదిరెడ్డి యొక్క భూమి, **తూర్పు:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ యొక్క భూమి,రఘునాథపాలెం, **పడమర:** చల్వాది సీతారామయ్య & కామాటి చెన్నారెడ్డి యొక్క భూమి.

6. సర్వే నెం.300/డి/5 లోని మొత్తం భూమి: ఎకరాలు 3.00 గుంటలు, సర్వే నెం.300/డి/6 లోని భూమి: ఎకరాలు 3.00 గుంటలు, భూమి మొత్తం విస్తీర్ణం:ఎకరాలు 6.00 గుంటలు, 2-41 హెక్టార్లకు సమానం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం & గ్రామపంచాయతీ వద్ద ఉన్నది, మట్టంపల్లి మండలం, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా హుజూర్‌నగర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, మరియు **సరిహద్దులు:- ఉత్తరం:** కనపర్తి దుర్గాప్రసాద్ మరియు వెంకటేశ్వర్లు యొక్క భూమి, **దక్షిణం:**లలిత సిమెంట్స్ లిమిటెడ్ యొక్క భూమి,రఘునాథపాలెం, **తూర్పు:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ యొక్క భూమి,రఘునాథపాలెం, **పడమర:** కనపర్తి దుర్గాప్రసాద్ మరియు వెంకటేశ్వర్లు యొక్క భూమి.

7. సర్వే నెం.300/డి లోని మొత్తం భూమి: ఎకరాలు 12.34 గుంటలు, సర్వే నెం.300/డి/1/4 లోని భూమి: ఎకరాలు 3.06 గుంటలు, భూమి మొత్తం విస్తీర్ణం:ఎకరాలు 16.00 గుంటలు, 6-47 హెక్టార్లకు సమానం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం & గ్రామపంచాయతీ వద్ద ఉన్నది, మట్టంపల్లి మండలం, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా హుజూర్‌నగర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, మరియు **సరిహద్దులు:- ఉత్తరం:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ యొక్క భూమి,రఘునాథపాలెం, **దక్షిణం:** బొబ్బాల లచ్చిరెడ్డి యొక్క భూమి, **తూర్పు:** ఆర్ & బి రోడ్డు, **పడమర:** లలిత సిమెంట్స్ లిమిటెడ్, గుంటక సైదిరెడ్డి యొక్క భూమి.

8. సర్వే నెం.300/డి/1/3 లోని మొత్తం భూమి: ఎకరాలు 6.17 గుంటలు, సర్వే నెం.300/డి/1/2 లోని భూమి: ఎకరాలు 11.23 గుంటలు, భూమి మొత్తం విస్తీర్ణం:ఎకరాలు 18.00 గుంటలు, 7-29 హెక్టార్లకు సమానం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం & గ్రామపంచాయతీ వద్ద ఉన్నది, మట్టంపల్లి మండలం, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా హుజూర్‌నగర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, మరియు **సరిహద్దులు:- ఉత్తరం:** అబ్దుల్ సత్తార్ మరియు ఇతరుల యొక్క భూమి, **దక్షిణం:**లలిత సిమెంట్స్ లిమిటెడ్ యొక్క భూమి,రఘునాథపాలెం, **తూర్పు:** ఆర్ & బి రోడ్డు, **పడమర:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ యొక్క భూమి,రఘునాథపాలెం.

9. సర్వే నెం.318 లోని మొత్తం భూమి: ఎకరాలు 10.00 గుంటలు, 4-01 హెక్టార్లకు సమానం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం & గ్రామపంచాయతీ వద్ద ఉన్నది, మట్టంపల్లి మండలం, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా హుజూర్‌నగర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, మరియు **సరిహద్దులు:- ఉత్తరం:** డొంక, **దక్షిణం:**లలిత సిమెంట్స్ లిమిటెడ్ యొక్క భూమి,రఘునాథపాలెం, **తూర్పు:** రోడ్డు, **పడమర:** లలిత సిమెంట్స్ లిమిటెడ్ యొక్క భూమి,రఘునాథపాలెం.

10. సర్వే నెం.300/ఆర్ లోని మొత్తం భూమి: ఎకరాలు 2.00 గుంటలు, 0-81 హెక్టార్లకు సమానం, రఘునాథపాలెం రెవెన్యూ గ్రామం & గ్రామపంచాయతీ వద్ద ఉన్నది, మట్టంపల్లి మండలం, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా హుజూర్‌నగర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, మరియు **సరిహద్దులు:- ఉత్తరం:** డొంక, **దక్షిణం:** గుండ్లపల్లి రెవెన్యూ, **తూర్పు:** శ్రీ లలిత సిమెంట్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క భూమి, **పడమర:** లలిత పెదవీడు రెవెన్యూ (సల్వాడి సీతారామయ్య).

11. సర్వే నెం.247/ఎ లోని మొత్తం భూమి: ఎకరాలు 5.06 గుంటలు, 2-07 హెక్టార్లకు సమానం, పెదవీడు రెవెన్యూ గ్రామం & గ్రామపంచాయతీ వద్ద ఉన్నది, మట్టంపల్లి మండలం, రిజిస్ట్రేషన్ ఉపజిల్లా హుజూర్‌నగర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, మరియు **సరిహద్దులు:- ఉత్తరం:** డొంక, **దక్షిణం:** గుండ్లపల్లి రెవెన్యూ, **తూర్పు:** శ్రీ లలిత సిమెంట్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క భూమి, **పడమర:** సల్వాడి సీతారామయ్య యొక్క భూమి.

షరతులు మరియు నిబంధనలు:

1) సర్ఫేసి యాక్ట్‌లోని నిబంధనల మేరకు అధీకృత అధికారి ద్వారా ఇ-వేలం ప్రక్రియ ద్వారా వేలం నిర్వహించబడును.ఇ-వేలం నిర్వహణ www.arcil.co.in వెబ్‌సైట్ ద్వారా **"ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం"**లో మాత్రమే వేలం/బిడ్డింగ్ నిర్వహించబడును.
2) బిడ్ డాక్యుమెంట్ యొక్క తదుపరి షరతులు మరియు నిబంధనల మేరకు వేలం నిర్వహించబడును మరియు దీనిలో పేర్కొన్న విధానం ద్వారా నిర్వహించబడును. వేలంలో పాల్గొనే బిడ్డర్లంతా దయచేసి ARCIL, www.arcil.co.in వెబ్‌సైట్‌ను సందర్శించగలరు మరియు పైన పేర్కొన్న లింక్‌ను సందర్శించి బిడ్ డాక్యుమెంట్స్, వేలం/బిడ్ ఫామ్స్ ద్వారా వేలం నిర్వహించనున్న సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు పొందవచ్చును.
3) బిడ్డర్లు ఇ-వేలంలో వారి యొక్క కోటింగ్‌ను పొందుపర్చి/వారి యొక్క కార్యాలయాల నుంచి/వారి యొక్క ఇష్టం వచ్చిన ప్రదేశం నుంచి బిడ్డింగ్‌లో పాల్గొనవచ్చును. ఈక్రమంలో ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని వారే స్వయంగా సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఇంటర్‌నెట్ సౌకర్యం, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ సరఫరాలో వైఫల్యం తదితర సమస్యలకు అధీకృత అధికారి/ఆర్సిల్/సర్వీస్ ప్రొవైడర్ వారు బాధ్యత వహించరని తెలియజేయనైనది.
4) పూర్తి వివరాలకు, సహాయం కోసం, ఇ-వేలం విధానం మరియు ఆన్‌లైన్ ట్రైనింగ్ కోసం ఔత్సాహిక బిడ్డర్లంతా దయచేసి శ్రీ మేరాజ్ సయెద్, సంప్రదించాల్సిన నెంబర్: + 91 9820485425, ఇ-మెయిల్ ఐడి: meraj.sayed@arcil.co.in మరియు శ్రీ.శ్రీనివాస యెకాబోటె, పైన పేర్కొన్న చిరునామాలో లేదా +91 9821232244, ఇ-మెయిల్ ఐడి: srinivasa.yekabote@arcil.co.in వద్ద సంప్రదించగలరు.
5) ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లను అభ్యర్థించునది ఏమనగా వారి యొక్క పేరును పైన పేర్కొన్న www.arcil.co.in వెబ్‌సైట్‌లోని పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి, దీని యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ ను ఉచితంగా పొంది ఇ-వేలం తేదీ మరియు సమయంలో పైన పేర్కొన్న విధంగా పొందవచ్చును.
6) ఆస్తికి సంబంధించిన వివరాలు లేదా మరింత సమాచారం కోసం ఔత్సాహిక వేలందారులంతా దయచేసి శ్రీ మేరాజ్ సయెద్‌ను పైన పేర్కొన్న చిరునామాలో లేదా +91 9820485425, ఇ-మెయిల్ ఐడి: meraj.sayed@arcil.co.in మరియు శ్రీ.శ్రీనివాస యెకాబోటె, పైన పేర్కొన్న చిరునామాలో లేదా +91 9821232244, ఇ-మెయిల్ ఐడి: srinivasa.yekabote@arcil.co.in వద్ద సంప్రదించగలరు.
7)వేలం క్రమంలో ఎప్పుడైనా, అధీకృత అధికారి వారు ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా , ఎలాంటి కారణం చూపకుండా వేలంను అంగీకరించవచ్చును/రద్దు చేయవచ్చును/సవరణలు చేయవచ్చును/రద్దు చేయవచ్చును/ ఆఫర్ లేదా వేలాన్ని వాయిదా వేయవచ్చును.
8) వేలంలో సఫలీకృతులైన కొనుగోలుదారులు/బిడ్డరు చట్టబద్ధమైన బకాయిలు, పన్నులు, చెల్లించాల్సిన ఫీజులు, వర్తించదగిన జీఎస్‌టీ తదితరమైన వాటిని పరిగణనలోకి తీసుకొని చెల్లించాల్సి ఉంటుంది. వర్తింపదగిన చట్టాలకు అనుగుణంగా సెక్యూర్డ్ ఆస్తులను కన్వే చేయబడం/అతడు/ఆమె పేరిట మార్చబడును.
9) ఔత్సాహిక వేలందారులంతా తాకట్టులు తదితర అంశాలకు సంబంధించి ముందస్తుగా స్వతంత్ర్య విచారణ చేపట్టుకోవాలి/ సెక్యూర్డ్ ఆస్తుల యొక్క హక్కుల గురించి విచారణ చేపట్టాలి, చట్టబద్ధమైన బకాయిలు తదితరమైన వాటి గురించి బిడ్‌లో పాల్గొనే ముందుగా విచారించుకోవాలి. ఈ వేలం ప్రకటన వేలందారులకు ఎలాంటి హక్కును ప్రకటించదు. **ఆర్సిల్** తరఫున ఎలాంటి ప్రాతినిధ్యం చూపించదు. **ఆర్సిల్** యొక్క అధీకృత అధికారి థర్డ్ పార్టీ క్లెయిమ్‌లకు/హక్కులకు/బకాయిలకు బాధ్యత వహించబోరని తెలియజేయనైనది.
10) దిగువ సంతకందారు యొక్క సమాచారం మేరకు వేలం నోటీసులో పేర్కొన్న వివరాలు తెలియజేయబడి ఉన్నాయి. ఏదైనా పొరపాటు, తప్పిదం, ఎమిషన్‌కు దిగువ సంతకందారు బాధ్యత వహించరని తెలియజేయనైనది.
11) ఏదైనా కోర్టు లేదా ట్రిబ్యునల్ యొక్క ఆదేశం/ కలుగజేసుకోవడం వంటివి లేదా కోర్టు వారు సరైన చట్టబద్ధమైన అభిప్రాయం ప్రకారం సరైన చట్టబద్ధమైన లీగల్ అభిప్రాయం మరియు చట్టబద్ధమైన రెమిడీ ఆర్సిల్ ద్వారా అందుబాటులో ఉన్నది, ఒకవేళ విక్రయం రద్దయినట్లయితే ఆర్సిల్ "ఇఎండి" తప్పకుండా రిఫండ్ చేయబడును మరియు/లేదా 'సేల్ ప్రొసీడ్స్'కొనుగోలుదారు/బిడ్డర్ సహకారం లేకుండా నిర్వహించబడును. ఆర్సిల్‌కు వ్యతిరేకంగా ఎలాంటి లేదా దీని యొక్క ఆఫర్లు, కొనుగోలుదారు/బిడ్డర్ ఎలాంటి క్లెయిమ్ చేసేందుకు ఎలాంటి హక్కు ఉండదు, దీనికి సంబంధించి నష్టం, డ్యామేజెస్, కాస్ట్స్/వ్యయాలు, నష్టం తదితరమైనవి పరిగణనలోకి తీసుకోబడును.
12) కొనుగోలుదారు/హామీదారులు/తనఖాపెట్టినవారు, బకాయి ఉన్న మొత్తాలను చెల్లించేందుకు, సేల్ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 8 మరియు 9 ప్రకారం పైన పేర్కొన్న వేలం నిర్వహించబడును.
13) ఏదైనా కారణం ద్వారా పైన పేర్కొన్న వేలం విఫలమైనట్లయితే, ఆర్సిల్ వారికి సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించేందుకు అధికారం ఉంటుంది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్ 8(5) ప్రకారం మరియు సర్ఫేసి యాక్ట్,2002లోని పద్ధతి ప్రకారం సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించేందుకు ఆర్సిల్ వారు హక్కును కల్గి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి,
అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్,
ఆర్సిల్-సిపిఎస్-001-6ట్రస్ట్ &
ఆర్సిల్-సిపిఎస్-021-1 ట్రస్ట్ యొక్క ట్రస్టీ

ప్రదేశం: ముంబయి
తేది: మే 30, 2024

బిజినెస్

పాక్ జీడీపీ కంటే ఎల్ఐసీ విలువ రెట్టింపు



ముంబయి : పాకిస్థాన్ జీడీపీ కంటే ప్రభుత్వ రంగంలోని దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) విలువ రెట్టింపుగా ఉంది. దేశంలో రెండు డజన్ల పైగా బీమా కంపెనీలు వచ్చినప్పటికీ.. ఎల్ఐసీ మెజారిటీ వాటాతో ఇప్పటికీ మార్కెట్ లీడర్‌గానే కొనసాగుతోంది. 2023-24 మార్చితో ముగిసిన ఏడాది నాటికి ఎల్ఐసీ పరిధిలోని ఆస్తుల విలువ (ఎయుఎం) రూ.51,21,887 కోట్లకు చేరింది. 2022-23 నాటి రూ.43,97,205 కోట్ల విలువతో పోల్చితే ఏడాదిలోనే 16.48 శాతం వృద్ధిని సాధించింది. రూ.51.21 లక్షల కోట్లు.. డాలర్లలో 616 బిలియన్ డాలర్లకు సమానం. కాగా.. పాక్ జీడీపీ విలువ 338.24 బిలియన్ డాలర్లుగా ఉంది. దీంతో పాక్ జీడీపీ కంటే ఎల్ఐసీ ఆస్తుల విలువ రెట్టింపుగా ఉండటం విశేషం.

నిర్వహణ లాభాల్లోకి జెఎస్‌డబ్ల్యు పెయింట్స్

ముంబయి : గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24లో రూ.2,000 కోట్ల పైగా రెవెన్యూ సాధించినట్లు జెఎస్‌డబ్ల్యు పెయింట్స్ తెలిపింది. సంస్థ స్థాపించిన ఐదేళ్లలోనే నిర్వహణ లాభాల్లోకి వచ్చినట్లు పేర్కొంది. వచ్చే రెండేళ్లలోరూ.5వేల కోట్ల రెవెన్యూ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ కంపెనీ ఎండి, సిఇఒ సుదరిసన్ ఎఎస్ తెలిపారు. పెయింట్స్ మార్కెట్ కంటే 5-10 రెట్ల మేర వృద్ధిని నమోదు చేశామన్నారు. ప్రస్తుతం 6వేల రిటైలర్లను కలిగి ఉన్నామని.. ప్రతీ ఏడాది 2,000-2500 స్టోర్లను జోడించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

షారుక్‌తో సన్‌ఫీస్ట్ నూతన ప్రచారం



హైదరాబాద్ : బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్‌తో నూతన ప్రచార క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు ఐటిసికి చెందిన సన్‌ఫీస్ట్ వెల్లడించింది. భోజనం తర్వాత స్వీట్స్, డెసర్ట్‌లను తరచుగా తీసుకుంటున్నట్లు గుర్తించిన నేపథ్యంలో 'హర్ టిఫిన్ కి స్వీట్ ఎండింగ్' నినాదంతో ఈ ప్రచారాన్ని ఎంచుకున్నట్లు పేర్కొంది. చాలా మంది భారతీయుల్లాగానే తాను కూడా టిఫిన్‌లో తియ్యదనం అంటే ఇష్టపడతానని షారుక్ తెలిపారు. అలాగే తన టిఫిన్‌లో తనకు ఎంతో ఇష్టమైన సన్ ఫీస్ట్ డార్క్ ఫాంటసీ కుకీలను వెంట తీసుకెళ్తానని పేర్కొన్నారు.

రాంకీ ఇన్‌ఫ్రాకు రూ.57.5 కోట్ల లాభాలు

- రూ.280 కోట్ల నిధుల సమీకరణపై దృష్టి



హైదరాబాద్ : వచ్చే ఆరు మాసాల్లో రూ.280 కోట్ల నిధులు సమీకరించనున్నామని రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వైఆర్ నాగరాజు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ సంస్థ చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ ఎన్ఎస్ రావుతో కలిసి రాంకీ ఇన్‌ఫ్రా ఆర్థిక ఫలితాలను వెల్లడించారు. ఆ వివరాలు.. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో కంపెనీ నికర లాభాలు 94.67 శాతం తగ్గి రూ.57.5 కోట్లుగా నమోదయ్యాయని ఎన్ఎస్ రావు తెలిపారు. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.1,077.08 కోట్ల లాభాలు ఆర్జించిందన్నారు. ఇదే సమయంలో రూ.576.43 కోట్లుగా ఉన్న కంపెనీ రెవెన్యూ గడిచిన క్యూ4లో 0.83 శాతం పెరిగి 581.19 కోట్లకు చేరిందన్నారు. ఆర్థిక సంవత్సరం 2023-24 రాంకీ ఇన్‌ఫ్రా నికర లాభాలు 73.01 శాతం తగ్గి రూ.307.79 కోట్లుగా చోటు చేసుకున్నాయని తెలిపారు. సంస్థ వద్ద రూ.9,300 కోట్ల ఆర్డర్ బుక్ ఉందన్నారు. బుధవారం బిఎస్ఇలో ఆ సంస్థ షేర్ 7.66 శాతం పెరిగి రూ.527.85 వద్ద ముగిసింది.

పశువుల అక్రమ రవాణా

- ఊపిరాడక కంటైనర్‌లోని 15 ఎద్దులు మృత్యువాత
- పోలీసుల అదుపులో ఇద్దరు వ్యక్తులు



నవతెలంగాణ-మఠంపల్లి

కంటైనర్‌లో ఎద్దులను అక్రమంగా తరలిస్తుండగా ఊపిరాడక 15 ఎద్దులు మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన బుధవారం సూర్యాపేట జిల్లా మట్టపల్లి చెక్‌పోస్ట్ వద్ద జరిగింది. ఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడుకు చెందిన ఇద్దరు ఈనెల 28న సాయంత్రం సూర్యాపేట నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా కదిరికి కంటైనర్‌లో అక్రమంగా 26 ఎద్దులను తరలిస్తుండగా మట్టపల్లి చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. కంటైనర్ ఓపెన్ చేసి పరిశీలించగా అందులో 15 ఎద్దులు ఊపిరి ఆడక అప్పటికే మృత్యువాతపడ్డాయి. కాళ్లు విరిగాయి. ప్రాణంతో ఉన్న 9 ఎద్దులను నల్లగొండ గోశాలకు తరలించారు. గాయపడిన వాటికి చికిత్స అందించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'ట్యాంపరింగ్' అధికారుల ఆస్తులను స్వాధీనం చేయాలి

- వారి సర్వీసు రద్దు చేయాలి
- సీఎం రేవంత్‌కు చనగాని దయాకర్ విజ్ఞప్తి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఫోన్ ట్యాంపరింగ్‌కు పాల్పడిన అధికారుల ఆస్తులను స్వాధీనం చేసుకోవాలనీ, వారి సర్వీసును రద్దు చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్‌గౌడ్ సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. బీఆర్ఎస్ పాలనలో చాలా ఇబ్బందులకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నేత రియాజ్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేసీఆర్ పాలనలో వివిధ సమస్యలపై నిరసన తెలిపితే పోలీసులు ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ కార్యక్రమం చేపట్టినా రాత్రిళ్లు వచ్చి సోదాలు చేయడంతోపాటు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లలో బంధించారని తెలిపారు. రజాకార్ల పాలనను మించి కేసీఆర్ పరిపాలించారని విమర్శించారు. ఇలాంటి రాక్షస ఖాకీలకు సీఎం రేవంత్‌రెడ్డి సరైనోడన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు తెలియకుండా జరిగాయా? అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల్లో ట్యాపరింగ్ ద్వారా ప్రతి పక్షాల ఇండ్ల మీద పడి లూటీ చేశారని విమర్శించారు. ఇందిరా పార్క్ ధర్నాలో జులై 18న, 2021 నాడు ఇంటెలిజెన్స్ ప్రభాకర్‌రావు పుట్టలో దాక్కున్నా బట్టలిప్పించి గుంజుకొచ్చి అరెస్టు చేస్తామని చేసిన ప్రకటన ఈనాడు నిజమైందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అనేక రాక్షస క్రీడలు బయట పడి సామాన్య ప్రజలకు విశ్వాసం కలిగిందన్నారు.

వేళాపాళా లేదు..

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్ల నిర్వహణపై దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్) ఏమాత్రం శ్రద్ధ చూపట్లేదు. శివారు ప్రాంత ప్రజలకు చౌకైన ప్రజారవాణాను దూరం చేయడమే లక్ష్యంగా 'నిర్వహణ' పేరుతో అడ్డగోలుగా సర్వీసుల్ని రద్దు చేస్తున్నది. ఎమ్ఎమ్‌టీఎస్ విస్తరణ పేరుతో 'రాజకీయం' చేయడమే తప్ప వాస్తవానికి ప్రయాణీకులకు సేవలు అందించాలనే లక్ష్యం మచ్చుకు కూడా కానరావట్లేదు. కేంద్ర ప్రభుత్వం 'విస్తరణ' పేరుతో ఎమ్ఎమ్‌టీఎస్‌కు నిధులు కేటాయించి, ట్రాక్‌లు, రైల్వేస్టేషన్లు నిర్మిస్తున్నది. తీరా అవి పూర్తయ్యాక ఆ ట్రాక్‌లపై సరుకు రవాణా రైళ్లను నడుపుతున్నది. కేవలం రికార్డుల్లో నమోదు చేసుకొనేందుకు మాత్రమే నామ్‌కే వాస్తేగా కొన్ని రూట్లలో ఎలాంటి సమయ పాలన లేకుండా ఎమ్ఎమ్‌టీఎస్‌లను నడుపుతున్నారు. ప్రయాణీకులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇష్టం వచ్చినట్టు సర్వీసుల్ని అప్పటికప్పుడు రద్దు చేస్తున్నారు. దీనితో రైల్వే స్టేషన్‌కు వెళ్తే, ఎమ్ఎమ్‌టీఎస్ ఉంటుందో లేదో అనే అనుమానంతో ప్రయాణీకులు ప్రత్యామ్నాయ రవాణాను ఆశ్రయిస్తున్నారు. కేవలం ఐదు రూపాయల టిక్కెట్‌తో ఈ సర్వీసుల్ని నడపడం రైల్వే అధికారులకు ఇష్టం ఉన్నట్టు కనిపించట్లేదు. ప్రతి త్రైమాసిక ఆర్థిక నివేదికల్లో ఆదాయం పెరిగినట్టు చూపడం కోసం ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్లను రద్దు చేసి, వాటి స్థానంలో సరుకు రవాణా రైళ్లను నడుపుతున్నారు. ఎమ్ఎమ్‌టీఎస్ విస్తరణపై కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ జీ కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం సహకరించట్లేదని అనేక ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఉన్న సర్వీసుల్నే సమర్థవంతంగా నడపలేక అడ్డగోలుగా రద్దు చేస్తూ, ప్రయాణీకులు ప్రత్యామ్నాయ రవాణావైపు వెళ్లేలా చేస్తున్న కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖకు రాష్ట్ర వాటా నిధులు ఎందుకివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నిస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివాదాలు ఎలా ఉన్నా...ఎమ్ఎమ్‌టీఎస్ రైళ్ళను ప్రయాణీకులకు దూరం చేయడంలో దక్షిణ మధ్య రైల్వే సక్సెస్ అయ్యింది. వేళాపాళా లేకుండా రైళ్లను నడిపి, ప్రయాణీకులు ఎక్కట్లేదంటూ ఎస్‌సీఆర్ జోన్ ఉన్నతాధికారులు ప్రచారం చేస్తున్నారు. ఈ రైళ్ల నిర్వహణపై సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఇచ్చిన సమాధానం ఈ అసమర్థ నిర్వహణను అధికారికంగానే వెల్లడిస్తున్నది. మేడ్చల్ నుంచి సికింద్రాబాద్ వరకు నడిచే ఎమ్ఎమ్‌టీఎస్ రైలు (నెంబర్ 47233) మార్చి 1వ తేదీ నుంచి నెలాఖరు వరకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ఎన్ని గంటలకు చేరిందనే ప్రశ్నను ఆర్టీఐ ద్వారా సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎమ్ శ్రీనివాస్ రైల్వే అధికారులను అడిగారు. వాస్తవానికి ఈ రైలు మేడ్చల్‌లో ఉదయం 8 గంటలకు బయల్దేరి 9 గంటలకు సికింద్రాబాద్‌కు చేరాలి. కానీ మార్చి 1నుంచి 30వ తేదీ వరకు ఒక్కరోజు కూడా ఆ షెడ్యూల్ ప్రకారం ఈ రైలు నడవలేదు.

ఈ రైలు ద్వారానే ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగులు, చిరువ్యాపారులు శివారు ప్రాంతాల నుంచి సిటీకి వస్తుంటారు. సకాలంలో రైలు బయల్దేరకపోవడం, గమ్యానికి చేరకపోవడంతో ఎమ్ఎమ్‌టీఎస్‌ను ఎక్కేందుకు ఎవరూ ఇష్టపడట్లేదు. ఈ రూట్‌లో రైల్వే ఉద్యోగులు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. గతంలో వారు ఎమ్ఎమ్‌టీఎస్‌లోనే ప్రయాణం చేసేవారు. సమయపాలన లేకపోవడంతో వారు కూడా ప్రత్యామ్నాయ రవాణాను ఆశ్రయిస్తున్నారు. మార్చి 1వ తేదీ సదరు నెంబర్ ఎమ్ఎమ్‌టీఎస్ రైలు ఉదయం 9 గంటల 47 నిముషాలకు సికింద్రాబాద్ చేరింది. ఆ తర్వాత 29 రోజుల్లో ఏనాడూ కనీసం ఆ టైంకి కూడా సికింద్రాబాద్‌కు రాలేదు. ఎక్కువ సార్లు ఉదయం 11 గంటల తర్వాతే సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరింది. మరికొన్ని సార్లు దాదాపు 12 గంటల టైంకి వచ్చింది. రైలు రాక, ప్రాణం పోకడ ఎవరూ చెప్పలేనట్టే ఎమ్ఎమ్‌టీఎస్‌లు బయల్దేరే...గమ్యానికి చేరే టైంను అంచనావేయడం ప్రయాణీకులకు కష్టతరమవుతున్నది. ఇప్పటికైనా దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రజోపయోగమైన ఈ రవాణా వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

ఇష్టారాజ్యం

- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్

నవతెలంగాణ-సిటీబ్యూరో



అత్యంత చౌకగా ప్రజలకు అందుబాటులో ఉండే ఎంఎంటీఎస్ రైళ్ల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఎంఎంటీఎస్ ఫేస్-2 కింద రూ.800 కోట్లు ఖర్చు చేసినా, ప్రయాణీకులకు ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయింది. రైళ్ల రాకపోకల సమయపాలన ఏ మాత్రం ప్రజలకు ఉపయోగకరంగా లేదు. మేడ్చల్ నుంచి సికింద్రాబాద్‌కు వచ్చే రైలు సమయపాలన వివరాలను సమాచార హక్కు చట్టం కింద సేకరించాం. నెలలో ఒక్కరోజు కూడా సమయాన్ని పాటించలేదు. అలాంటప్పుడు ప్రయాణికులు ఎంఎంటీఎస్‌లో ఎలా ప్రయాణం చేస్తారు? ఎప్పుడు వస్తుందో...ఎప్పుడు గమ్యం చేరుతుందో తెలియని ఈ రైలులో రోజూ 10 నుంచి 20 మంది మాత్రమే ప్రయాణిస్తున్నారు. ఫేస్-2 కింద నడుపుతున్న ఇతర రైళ్ల పరిస్థితి ఇంతకంటే దారుణంగా ఉంది. ఈ దుస్థితికి రైల్వే శాఖ బాధ్యత వహించాలి. ప్రజల్ని బలవంతంగా ప్రత్యామ్నాయ రవాణా, ప్రయివేటు రవాణాకు వెళ్లేలా రైల్వే అధికారుల చర్యలు ఉంటున్నాయి. దీన్ని కచ్చితంగా గాడిలో పెట్టాల్సిందే. సీఎం రేవంత్‌రెడ్డి కూడా మెట్రో రైల్ అభివృద్ధి కోసం సమీక్ష చేసినట్టే...ఎంఎంటీఎస్ వ్యవస్థపై కూడా సమీక్షలు నిర్వహించాలి. అభివృద్ధి కోసం తక్షణ చర్యలు చేపట్టాలి.

హనుమాన్ మాల దీక్షలో కుల వివక్ష?

మీ తాతలు రాలేదు.. మీరూ రావొద్దంటూ బెదిరింపులు

- అంటరానివారు, తక్కువ కులస్తులంటూ దూషణ
- ఎంత దమ్ముంటే గుడిలోకి వస్తారంటూ నిలదీత
- చొక్కాతో ఆలయ గేటు కట్టి మూసివేసిన వైనం
- అడ్డుకున్న అగ్రకుల వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు



నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

దళిత సామాజిక తరగతికి చెందిన కొంతమంది వ్యక్తులు హనుమాన్ మాల ధరించి గుడిలో పూజ చేసుకోవడానికి వెళ్లగా అగ్ర కులస్తులు అడ్డుకున్నారు. అంతేకాదు, వారిని కులంపేరుతో దూషించారు. దాంతో వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన ఘటన బుధవారం సిద్దిపేట రూరల్ మండలంలోని సీతారాం పల్లి గ్రామంలో జరిగింది. సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. ఎస్సీ సామాజిక తరగతికి చెందిన మిట్టపల్లి కిషన్‌తో పాటు ఐదుగురు వ్యక్తులు కొన్ని రోజుల క్రితం హనుమాన్ మాల ధరించారు. కాగా, మంగళవారం హనుమాన్ పూజ చేసుకోవడానికి గ్రామంలో ఉన్న హనుమాన్ ఆలయంలోకి వెళ్ళగా.. అదే గ్రామానికి చెందిన అగ్రకుల వ్యక్తులు దొంగల శ్రీకాంత్ రెడ్డి, గుర్రం భూమిరెడ్డి, చింతల మహేష్ గౌడ్.. ఎస్సీ కులానికి చెందిన మీరు గుడిలోకి రావొద్దంటూ బెదిరించి వారిని గుడి బయటనే నిలబెట్టారు. అంతేకాదు, మాదిగ కులానికి చెందిన మీరు.. మీ తాత ముత్తాతల నుంచి గుడిలోకి రావడం లేదు.. ఇప్పుడు మీరూ రావడానికి వీల్లేదు అంటూ అనుచిత వ్యాఖ్యలతో దూషించారు. చింతల మహేష్ గౌడ్ తన చొక్కాతో గుడి గేటును కట్టి లోపలికి రానివ్వకుండా మూసి వేశాడు. దొంగల శ్రీకాంత్ రెడ్డి ఫోన్ చేసి మీరు అంటరానివారు, తక్కువ కులానికి చెందినవారు, మీకు ఎంత దమ్ముంటే మా గుడిలోకి వస్తారు.. మీరు గుడిలోకి రావాలంటే మీ ఇంటి, కులం పేరు మార్చుకోవాలంటూ.. బూతులు తిడుతూ బెదిరించాడు. ఆలయంలోకి ప్రవేశం లేదని అడ్డుకున్న వ్యక్తులపై మిట్టపల్లి కిషన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో కేసు నమోదు చేసిన పోలీసులు.. వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

కులం, వ్యక్తిగత దూషణలు చేస్తే కఠిన చర్యలు : సిద్దిపేట రూరల్ సీఐ ఎం. శీను

హనుమాన్ గుడిలోకి రానివ్వడం లేదన్న ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన సీఐ శ్రీను, ఎస్ఐ అపూర్వ రెడ్డితో కలిసి సీతారాం పల్లి గ్రామంలో సంఘటనపై విచారణ చేపట్టారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ.. కులం పేరుతో వ్యక్తిగత దూషణలు చేసినా, వారి పనులకు ఆటంకపరిచినా చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఫోన్ల ట్యాపింగ్ 1200 మందికిపైనే..

(మొదటిపేజీ తరువాయి)

తొక్కిపెట్టి వారి వ్యూహాలను పసిగట్టి తిరిగి అధికారంలోకి రావాలన్న బీఆర్ఎస్ కీలక నేతల లక్ష్యంతో ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నిర్వహించారు. ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులే కాకుండా వారి కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారు. వాటి ద్వారా వచ్చిన సమాచారం మేరకు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ప్రముఖ నాయకులకు చెందిన కొన్ని వ్యాపార సంస్థలతో పాటు వారి సన్నిహితుల నుంచి ఎన్నికల సమయంలో భారీ మొత్తంలో డబ్బులను ప్రణీత్‌రావు టీమ్ సీజ్ చేసింది. ఈ డబ్బులను హవాలకు చెందినవిగా చూపెట్టారు. వాటిలో ప్రస్తుత మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామితో పాటు ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి నలుగురు అనుచరులకు చెందిన డబ్బులను భారీ మొత్తంలో సీజ్ చేశారు. ప్రతిపక్షమే కాకుండా స్వపక్షంలో ఉంటూ కాస్త నాయకత్వంతో విభేదిస్తున్న బీఆర్ఎస్‌కు చెందిన 16 మంది ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యుల ఫోన్లనూ ట్యాపింగ్ చేశారు. వచ్చిన సమాచారాన్ని ప్రభాకర్‌రావుకు ఎప్పటికప్పుడు పంపారు. ఆ సమాచారాన్ని ఆయన బీఆర్ఎస్ కీలక నేతలకు తిరిగి పంపారు. మరోవైపు ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పిన విద్యార్థి, కార్మిక సంఘాల నేతలతో పాటు సోషల్‌మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా యాక్టివ్‌గా ఉండేవాళ్ల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారు. వచ్చిన సమాచారంతో బెదిరించడం, చిత్రహింసలకు గురిచేయడం కూడా జరిగింది. ఏకంగా జ్యుడీషియల్ వ్యవస్థలో సైతం తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి జడ్జీల(ఇందులో ఒక జడ్జి పేరు ప్రస్తావించడం జరిగింది) ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారు. అలాగే, పలువురు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ప్రభుత్వ న్యాయవాదుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసి వారు ప్రభుత్వం తరపున సక్రమంగా వాదిస్తున్నారా? లేదా? అని తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ విధంగా తమకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఎవరివైనా సరే ఫోన్లను ట్యాపింగ్ చేయడం, బెదిరించడం వంటి చర్యలకు ప్రభాకర్‌రావు ఏర్పాటు చేసుకున్న ఫోన్ ట్యాపింగ్ బృందం పాల్పడింది. చివరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలియగానే కంప్యూటర్ హార్డ్ డిస్కులను, సాఫ్ట్‌వేర్లను ధ్వంసం చేయాలని ప్రభాకర్‌రావు ప్రణీత్‌రావును ఆదేశించారు. ఆ మేరకు కంప్యూటర్ హార్డ్‌డిస్కులను ధ్వంసం చేసిన ప్రణీత్‌రావు ఆ ముక్కలను తీసుకెళ్లి నాగోల్ సమీపంలోని మూసీ నదిలో పడేశారు. మరోవైపు పెన్‌డ్రైవ్‌లు, ఐఫోన్లలో ఉన్న సమాచారాన్ని కూడా ధ్వంసం చేసి వాటిని తీసుకెళ్లి బేగంపేటలోని నాలాలో వేశారు. ధ్వంసం చేసిన హార్డు డిస్కుల స్థానంలో 50 కొత్త హార్డ్ డిస్కులను తీసుకొచ్చి పెట్టారు. మొత్తం మీద ప్రభాకర్‌రావు ఇచ్చిన ఆదేశాలను ప్రణీత్‌రావు తూచా తప్పకుండా పాటించారు. ఇదివరకే, అదనపు ఎస్పీ భుజంగరావు, మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, మరో అదనపు ఎస్పీ తిరుపతన్నలు తాము బీఆర్ఎస్ కీలక నేతల ఆదేశాల మేరకే నడుచుకున్నామని ప్రకటించడం, ఇందులో ఐ న్యూస్ సీఈఓ శ్రవణ్‌కుమార్ కీలక పాత్ర పోషించారని తెలపడంతో ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక మలుపులు తీసుకున్నది. ఇక, ప్రధాన నిందితుడుగా ఉన్న ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావును విచారించడమే మిగిలి ఉందనీ, అతన్ని విచారించాక ఈ కేసులో తేలే రాజకీయ ప్రముఖుల వైపు తమ దృష్టి మరలుతుందని కేసు దర్యాప్తు చేస్తున్న ఓ సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు.

షూ వేసుకురావొద్దు

(మొదటిపేజీ తరువాయి)

నోట్స్, చార్టులు, లూజ్ షీట్స్, జ్యుయెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను వెంటతెచ్చుకోవద్దని కోరారు. అభ్యర్థులు షూ వేసుకురావొద్దనీ, చెప్పులతోనే హాజరు కావాలని సూచించారు. ఉదయం 9.30 గంటల నుంచి అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరును ఇన్విజిలేటర్లు తీసుకుంటారని తెలిపారు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ జవాబు పత్రం చెల్లుబాటుకాదని స్పష్టం చేశారు. అభ్యర్థులు గోరింటాకు, తాత్కాలిక టాటూలు చేతులపై వేసుకురావొద్దని కోరారు. పరీక్షా కేంద్రంలో అరగంటకోసారి బెల్ మోగిస్తారని పేర్కొన్నారు. లేదంటే ఇన్విజిలేటర్‌ను అడిగి సమయాన్ని తెలుసుకోవాలని సూచించారు. పరీక్ష ఒక రోజు ముందు కేంద్రాన్ని చూసుకోవాలని కోరారు.

అధికారుల హడావుడి

- చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన..
- సాగునీటి శాఖ ప్రాజెక్టుల నిర్వహణ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ప్రతిష్టాత్మకంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు విఫలమయ్యాక రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టుల నిర్వహణపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమయానుకూలంగా ఆపరేషన్ ప్రోటోకాల్‌ను పాటించకపోవడంతో పలు ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి దయనీయంగా మారింది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా రాష్ట్ర సాగునీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ పరిస్థితి ఉంది. ప్రాజెక్టుల నిర్వహణపై ప్రత్యేక దృష్టిపెట్టాలని తాజాగా భావిస్తున్నది. ఇప్పటివరకు లక్షల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టుల ఆలనా, పాలనా చూడటంలో పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. అలాగే ప్రభుత్వాలు సైతం ప్రాజెక్టులు నిర్మించడంలో చూపిన శ్రద్ధ, నిర్వహణలో పట్టించుకోవు. కనీసం నీటిని పంపిణీ చేసే కాలువల నిర్మాణం గురించీ ఆలోచించవు. కాళేశ్వరం బ్యారేజీలు విఫలం కావడం, మరో వారం పది రోజుల్లో వానాకాలం సీజన్ రానుండటంతో అధికారుల్లో హడావుడి పెరిగి ఆందోళన సైతం ప్రారంభమైంది.

డ్యామ్‌లు, బ్యారేజీలకు సమయానుకూలంగా మరమ్మతులు చేయడం, గేట్లు, కాలువల నిర్వహణ, ఇతర పనులను సాధ్యమైనంత తొందరగా పూర్తి చేయాలనే భావనతో రాష్ట్ర సాగునీటి శాఖ ఉంది. అధికారిక సమాచారం ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో ఐదు వేల ఎకరాల్లోపు ఆయకట్టుకు సాగునీటిని అందించేందుకుగాను 44,119 వనరులు అందుబాటులో ఉన్నాయి. ఐదు వేల నుంచి 25 వేల ఎకరాల్లోపు సాగునీటిని అందించే ప్రాజెక్టులు 40 వరకు , 25 వేల ఎకరాలకుపైగా సాగునీటిని అందించే భారీ ప్రాజెక్టులు 32 వరకు ఉన్నాయి. వీటిలో కొన్నింటి నిర్మాణం పూర్తయింది. మరికొన్నింటి పనులు నెమ్మదిగా నడుస్తున్నాయి. నిధుల కొరత ప్రాజెక్టులను వేధిస్తున్నది. నిర్మాణం ఆలస్యం కావడానికి కారణమవుతున్నది.

కృష్ణా, గోదావరి బేసిన్‌పై రాష్ట్రం ఆధారపడుతుంది. వ్యవసాయం, పరిశ్రమలు, తాగునీటి అవసరాలను నెరవేర్చుకునేందుకుగాను ప్రాజెక్టులకు ఉపయోగిస్తారు. ఆయా ప్రాజెక్టుల మరమ్మతులకు గాను రాష్ట్ర సాగునీటి శాఖ ఇంజినీర్లు పలురకాల ప్రతిపాదనలను రూపొందించి ఇటీవల జరిగిన ఒక ముఖ్యమైన సమావేశంలో చర్చించినట్టు తెలిసింది. ఇప్పటికే నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మరమ్మతులు చేయడానికి కేఆర్ఎంబీ అనుమతించింది. అలాగే వర్షాల నేపథ్యంలో గేట్లు, పంపుహౌజ్‌ల నిర్వహణ, మోటార్లు, పంపులు, ప్యానెల్ బోర్డులకు సంబంధించి అన్ని నిర్వహణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. చిన్న నీటి వనరులను సైతం నిర్లక్ష్యం చేయరాదని ప్రభుత్వం భావిస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులోని నీళ్లను ప్రతియేటా ఎండా కాలంలో దిగువకు వదిలేసి, డ్యామ్‌ల పరిస్థితిని అంచనా వేయాలన్నది ఆపరేషన్ ప్రోటోకాల్. ఈ సందర్భంగా అవసరమయ్యే మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. అలా చేయకపోవడంతోనే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు విఫలమయ్యాయని సమాచారం. సాగునీటి శాఖ తన విధులను నిర్వర్తించడంలో, ప్రభుత్వంతో నిర్భయంగా చర్చించడం లోనూ విఫలమైంది. దాని ప్రతిఫలమే నేటి రూ. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం, దాని బ్యారేజీలు ప్రశ్నార్థకమయ్యాయి. విలువైన ప్రజాధనం దుర్వినియోగమైంది. కానీ, తీరా వానలు పడుతున్న తరుణంలో హడావుడి ఆశ్చర్యం కలిగిస్తున్నదని సాగునీటిరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మైనార్టీ గురుకుల ప్రిన్సిపాళ్లకు డీడీవో అధికారాలు

- నూతన నియామకాలకు ముందే బదిలీలు, పదోన్నతులు
- టీఎస్‌యూటీఎఫ్ ప్రతినిధులతో కార్యదర్శి అయేషా మస్రత్ ఖానమ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మైనార్టీ గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సెలవులు, ఇంక్రిమెంట్లు మంజూరు, వేతనాల డ్రాయింగ్ అధికారాలను సంబంధిత ప్రిన్సిపాళ్లకే అప్పగించనున్నట్టు మైనార్టీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి అయేషా మస్రత్ ఖానమ్ స్పష్టం చేశారు. టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి నేతృత్వంలో మైనార్టీ గురుకుల ఉపాధ్యాయుల విభాగం ప్రతినిధులు బుధవారం సొసైటీ కార్యదర్శితో సమావేశమయ్యారు. పలు సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హైకోర్టు అనుమతితో నూతన నియామకాలకు ముందుగానే బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను నిర్వహించటానికి ప్రయత్నిస్తున్నామన్నారని వారు తెలిపారు. టీజీటీ హిందీ, ఆర్ట్, డ్రాయింగ్, మ్యూజిక్ టీచర్లు, లైబ్రేరియన్లకు పదోన్నతుల చానల్ కల్పించటానికి, సెలవుల్లో పనిచేసిన టీచర్లకు వీక్లీ ఆఫ్ ఇవ్వటానికి అంగీకరించారని పేర్కొన్నారు. సీపీఎస్ బకాయిలను వచ్చే నెలాఖరులోగా సంబంధితుల ఖాతాల్లో సర్దుబాటు చేస్తామనీ, చైల్డ్ కేర్ సెలవుల మంజూరు ఉత్తర్వుల్లో లోపాన్ని సవరిస్తామనీ, అకడమిక్ ప్రణాళికను సవరిస్తామన్నారని తెలిపారు. వినతి పత్రంలో ఇచ్చిన ప్రతి అంశాన్ని పరిశీలించి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పరిష్కరిస్తామంటూ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి లక్ష్మారెడ్డి, మైనార్టీ విభాగం అధ్యక్షులు జి రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎం మహేష్, కోశాధికారి పి నరసింహ, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు కె శైలజ, ఎం జ్యోతి, బి లింగస్వామి, షేక్ జావిద్, భూపేందర్ కౌర్, వి రాజిరెడ్డి, కె నరేష్, జి క్రాంతి కుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు సీఈవోగా అతుల్‌జైన్

- కేంద్ర జలశక్తి శాఖ ఉత్తర్వులు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

పోలవరం ప్రాజెక్టు అథారిటీ చైర్మెన్‌గా కేంద్ర ఆర్థిక శాఖలో కమిషనర్‌గా వ్యవహరిస్తున్న అతుల్‌జైన్ అదనపు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈమేరకు కేంద్ర జలశక్తి శాఖ డైరెక్టర్ మన్ను జీ ఉపాధ్యాయ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు.

కొండగట్టు జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు

- దేవాదాయ శాఖ కమీషనర్ హన్మంతరావు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కొండగట్టు హనుమాన్ దేవాలయంలో జూన్ 1వ తేదీ జరిగే హనుమాన్ జయంతి ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని దేవాదాయశాఖ కమిషనర్ హన్మంతరావు తెలిపారు. బుధవారంనాడిక్కడి కమిషనర్ కార్యాలయంలో దీనికి సంబంధించి అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణకు దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్లు రామకష్ణ, వినోద్‌రెడ్డిలను ప్రత్యేక అధికారులుగా నియమించారు. ఏటా కొండగట్టు జాతరకు పెద్ద సంఖ్యలో హనుమాన్ భక్తులు హాజరవుతారు, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా టార్పాలిన్ కార్పెట్లు, మహిళలు, వృద్ధులు, పిల్లలకు ప్రత్యేక క్యూలైన్లు, త్రాగునీటి ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, మొబైల్ టాయిలెట్లు, ప్రత్యేక మెడికల్ అంబులెన్సులు, ప్రసాదం కౌంటర్ల వద్ద తగినంతమంది సిబ్బందిని నియమించడం, పోలీస్ భద్రతా, పార్కింగ్ సదుపాయం తదితర ఏర్పాట్లపై ఈ సమావేశంలో సమీక్షించి, అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ జాతరకు మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారనీ, వారికోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సుల్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే వీఐపీ భద్రతా ఏర్పాట్లను కూడా పర్యవేక్షించారు.

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలి

- సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి వృత్తి సంఘాల రాష్ట్ర కమిటీ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల వర్గీకరణకు చర్యలు చేపట్టాలని వృత్తి సంఘాల రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ మాదాపూర్ లోని వేంనరేందర్ రెడ్డి నివాసంలో వివిధ వృత్తి సంఘాల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై నరేందర్ రెడ్డి స్పందిస్తూ, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశం న్యాయమైనదనీ, వాటిని అందరికీ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని అభిప్రాయపడ్డారు. ఈ అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని వృత్తి సంఘాల ప్రతినిధులకు హామీ ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బీసీ ఏ కులాల పరిరక్షణ సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం.బాగయ్య, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య, మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోర్రిగల శ్రీనివాస్, ప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి, యూత్ అధ్యక్షులు ఎ.ఎల్. సుధాకర్, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విగ్నేష్, తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ నాగరాజు, తెలంగాణ క్షౌరవృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేశం ఉన్నారు.

31న మున్సిపల్ చైర్‌పర్సన్ల ఎన్నిక

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఖాళీగా ఉన్న మూడు మున్సిపాల్టీల్లోని చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌ల ఎన్నికలను ఈనెల 31న నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు గురువారం ఆయా జిల్లాల కలెక్టర్లు స్థానికంగా నోటిఫికేషన్లు జారీ చేయనున్నారు. రాష్ట్రంలోని కొల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికతో పాటు, కామారెడ్డి పురపాలిక వైస్ చైర్‌పర్సన్, నార్సింగి మున్సిపాల్టీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులకు ఎన్నికలు జరుగుతాయి. ఏవైనా అనివార్య కారణాలతో 31వ తేదీ ఎన్నికలు నిర్వహించకుంటే, జూన్ 1వ తేదీ తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.

VINEET LABORATORIES LIMITED

Regd Office: SY. No. 11/A3, Saheb nagar, Kurdu Vill, Chintal Kunta, Eshwaramma Nilayam, L B Nagar, Hyderabad, Telangana-500074, India.
CIN:L24304TG2016PLC112888

31 మార్చి 2024తో ముగిసిన త్రైమాసికం& ఆర్థిక సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

(పూర్తి మొత్తాలు భారతీయ రూ.లక్షల్లో, షేర్ డాటా లేదా పేర్కొనకపోతే తప్ప)

వివరాలు	ముగిసిన త్రైమాసికం మార్చి 31, 2024 (ఆడిట్‌చేసినవి)	డిసెంబర్ 31, 2023 (ఆడిట్‌చేయనివి)	మార్చి 31, 2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరానికి మార్చి 31, 2024 (ఆడిట్‌చేసినవి)	మార్చి 31, 2023 (ఆడిట్‌చేసినవి)
పూర్తి ఆదాయం	3,745.93	3,265.95	5,723.52	15,105.44	21,241.63
నికర లాభం (పన్ను & మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల ముందు)	143.35	(233.23)	485.17	36.34	202.99
పన్నుకు ముందు నికరలాభం (మినహాయింపుగల/మరియు లేదా అసాధారణ ఐటెంల తరువాత)	143.35	(233.23)	485.17	102.71	125.25
పన్ను తరువాత నికరలాభం (మినహాయింపుగల/మరియు లేదా అసాధారణ ఐటెంల తరువాత)	192.38	(206.58)	354.76	102.71	125.25
పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	193.76	(206.58)	368.22	104.09	138.72
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 10/- ఈక్విటీ వాటా ఒక్కింటికి)	921.90	921.90	921.90	921.90	921.90
రిజర్వులు (ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యుయేషన్ రిజర్వుమినహాయించి)				2,550.53	2,446.45
వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (త్రైమాసికాలకు వార్షికం కానిది):					
ఎ) బేసిక్	2.09	(2.24)	3.85	1.11	1.36
బి) డైల్యూటెడ్	2.09	(2.24)	3.85	1.11	1.36

పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సిఫారసు చేసినట్లుగా 29 మే, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే పరిగణలోకి తీసుకోబడినవి & ఆమోదించబడినవి.

గమనికలు: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం &వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్న సారాంశం. త్రైమాసికం & వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు బాంబే స్టాక్ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: www. bseindia.com, నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.vineetlabs.com నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఉత్తర్వుల కొరకు & తరపున
గద్దం వెంకట రమణ
మేనేజింగ్ డైరెక్టర్ DIN: 00031673

తేది: మే 30, 2024
ప్రదేశం: హైదరాబాద్

NATURITE AGRO PRODUCTS LIMITED

CIN: L01119TG1990PLC011554
Sy. No 711-713, Lagadi Malakpet(V), Shamirpet(M), RR Dist, Telangana-500078

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు వార్షికానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు

సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 47(1)(బి) (రూ.లక్షలలో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	సంవత్సరం నుండి తేది 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	200.36	952.16	147.83
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను& మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	297.04	36.58	(17.65)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	297.04	36.58	(17.65)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	296.96	34.86	(18.11)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	296.96	34.86	(18.11)
6	ఈక్విటీ వాటా మూలధనం	529.6	529.6	529.6
7	ఇతర ఈక్విటీ (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్‌షీట్‌లో చూపినట్లు రిజర్వులు రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహా)		786.54	
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/-ల చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)			
	1. బేసిక్:	5.61	0.66	(0.34)
	2. డైల్యూటెడ్:	5.61	0.66	(0.34)

గమనికలు:
1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసుచేయబడినవి మరియు 29 మే, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 మరియు వీటితో పాటుగా సంబంధిత రూల్స్ మరియు దీనితో పాటుగా చదవదగిన సెబి సర్క్యులర్ తేది:5 జులై,2016 ప్రకారం ఆర్థిక ఫలితాలు ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ ('ఇఎన్‌డి ఎఎస్')అనుసరించి సిద్ధం చేయబడినవి.
3) త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి యొక్క వెబ్‌సైట్ నందు అందుబాటులో ఉన్నవి.

For Naturite Agro Products Ltd.
సం/-
వల్లభ్ రెడ్డి గద్దం
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-05-2024

SOURCE INDUSTRIES (INDIA) LIMITED

CIN : L45400TG1984PLC004777
Regd.Office: FLAT NO-301, DBN PADMAVATHI ARCADE, 6-3-709/A/10/A PUNJAGUTTA OFFICERS COLONY, PUNJAGUTTA HYDERABAD - 500082

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	1.66	6.57	0.95
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(1.19)	(14.55)	(2.41)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(1.19)	(14.55)	(2.41)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(1.19)	(14.55)	(2.41)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(1.19)	(14.55)	(2.41)
6	ఈక్విటీ వాటా మూలధనం	1,140.31	1,140.31	1,140.31
7	ఇతర ఈక్విటీ (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)			
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ. 10/-ల చొప్పున)			
	(ఎ) బేసిక్:	(0.01)	(0.13)	(0.02)
	(బి) డైల్యూటెడ్:	(0.01)	(0.13)	(0.02)
9	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ. 10/-ల చొప్పున)			
	(ఎ) బేసిక్:	(0.01)	(0.13)	(0.02)
	(బి) డైల్యూటెడ్:	(0.01)	(0.13)	(0.02)

గమనికలు:
1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు మంగళవారం, 28 మే, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ &అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాలకు సంబంధించిన పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com పై లభించును.

For Source Industries (India) Limited
సం/-
ఎస్.సుధాకర్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-05-2024

INNOCORP LIMITED

Regd Office :8-2-269/C/100, SAGAR SOCIETY, BEHIND SBI KOHINOOR BRANCH, ROAD NO-2, BANJARAHILLS HYDERABAD Hyderabad TG 500034

31.03.2024తో ముగిసిన త్రైమాసికం& సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)			1.41
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(4.10)	(26.62)	(56.85)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(4.10)	(26.62)	(56.85)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(3.59)	(26.11)	(208.89)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(3.59)	(26.11)	(208.89)
6	ఈక్విటీ వాటా మూలధనం	794.14	794.14	794.14
7	ఇతర ఈక్విటీ (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)		(529.94)	
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ. 10/-ల చొప్పున)			
	(ఎ) బేసిక్:	(0.05)	(0.33)	(2.63)
	(బి) డైల్యూటెడ్:	(0.05)	(0.33)	(2.63)
9	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ. 10/-ల చొప్పున)			
	(ఎ) బేసిక్:	(0.05)	(0.33)	(2.63)
	(బి) డైల్యూటెడ్:	(0.05)	(0.33)	(2.63)

గమనికలు:
1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు మంగళవారం, 28 మే, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com పై లభించును.

For innocorp Limited
సం/-
లక్ష్మి గడపాటి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28-05-2024

SoftSol India Limited

Regd. Off: Plot No. 4, Software units layout, Cyberabad, Hyderabad-500 081, India
T: +91(40)42568500, El: cs@softsol.com, URL: www.softsolindia.com CIN: L72200TG1990PLC01171

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్‌అలోన్& కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు

(రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	667.84	558.74	731.53	2,455.89	3,152.52	2,104.21	1,699.65	1,877.00	7,468.43	8,259.37
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	303.93	524.82	434.05	1,333.83	1,184.62	369.28	394.00	1,422.66	1,449.11	270.66
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	303.93	524.82	434.05	1,333.83	1,184.62	369.28	394.00	1,422.66	1,449.11	270.66
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	261.53	425.72	294.26	1,040.91	605.47	259.64	295.10	1,365.06	1,088.95	7.98
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	95.75	536.20	248.80	920.14	1,211.98	1,205.07	1,218.64	422.43	2846.00	(73.13)
6	ఈక్విటీ వాటామూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	1,517.77	1,517.77	1,517.77	1,517.77	1,517.77	1,517.77	1,517.77	1,517.77	1,517.77	1,517.77
7	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వు (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)				14,243.13	13,322.99				17,547.09	14,728.80
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)-రెండు- బేసిక్& డైల్యూటెడ్	1.77	2.88	1.99	7.05	4.10	1.76	2.00	9.25	7.38	0.05

గమనిక:
(1) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బాంబే స్టాక్ ఎక్ఛేంజీతో దాఖలుచేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.softsolindia.com పై అందుబాటులో ఉంటాయి.
(2) పై పేర్కొన్న ఆడిట్‌చేసిన స్టాండలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 29 మే, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
(3) కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 (ఇఎన్‌డి ఏఎస్) మరియు ఇతర గుర్తించబడిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ మరియు ఎక్స్‌టెండ్ వర్తించు పాలసీలతో అనుసరించి ఈ నివేదిక తయారు చేయబడినవి. 1 ఏప్రిల్, 2017 (ట్రాన్సిషన్ తేది.1 ఏప్రిల్, 2016) నుండి ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఇఎన్‌డి ఏఎస్)ను కంపెనీ ఆమోదించింది.
(4) సాఫ్ట్‌సోల్ రిసోర్సెస్ ఐఎన్‌సి, & కోవెన్స్ సాఫ్ట్‌సోల్ లిమిటెడ్‌పూర్తి స్వంతమైన కంపెనీ యొక్క సబ్సిడరీ యొక్క 31 మార్చ్, 2024తో ముగిసిన సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఫలితాలతోకలిపి కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఉన్నాయి.
(5) డిమర్జడ్ కంపెనీ నుండి రిజల్టింగ్ కంపెనీలోకి డిమర్జర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డివిజన్ ఇన్వాల్వింగ్ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 230 నుండి 232 మరియు ఇతర వర్తించు నియమాల క్రింద సాఫ్ట్‌సోల్ ఇండియా లిమిటెడ్ ("ది డిమర్జడ్ కంపెనీ") మరియు కోవెన్స్ సాఫ్ట్‌సోల్ లిమిటెడ్ (ది రిజల్టింగ్ కంపెనీ) మరియు వారి సంబంధిత వాటాదారులు& రుణదాతల మధ్య స్కీమ్ ఆఫ్ అరెంజ్‌మెంట్‌ను 14 ఆగస్టు, 2023న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదించారు. స్కీమ్‌లోపేర్కొన్న నియమాక తేది 1 ఏప్రిల్, 2023 లేదా సదరు ఇతర తేదీలు గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) లేదా ఏదేని ఇతర కాంపిటెంట్ అథారిటీ ఆమోదానికి లోబడి ఉంటుంది. బిఎస్ఇ లిమిటెడ్ నుండి స్కీమ్ కొరకు అబ్జర్వేషన్ లెటర్ 16 జనవరి, 2024న కంపెనీకి అందినది. తదుపరిగా, ఎన్‌సిఎల్‌టిచే నిర్వహించిన సమావేశంలో 18.05.2024న స్కీమ్ ఆఫ్ అరెంజ్‌మెంట్‌ను వాటాదారులు ఆమోదించారు.
(6) 31 మార్చ్, 2024తో త్రైమాసికపు అంకెలు అనునవి 31 మార్చ్, 2023తో ముగిసిన సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక నివేదికలు మరియు 31 డిసెంబర్, 2023తో ముగిసిన 9 నెలల కొరకు తొమ్మిది నెలల ఆడిట్‌చేయని ఆర్థిక నివేదికల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు.

FOR SOFTSOL INDIA LIMITED
సం/- భాస్కర్ రావు మదాల
పూర్తికాలపు డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-05-2024

SUPRA TRENDS LIMITED

Registered Office: 112, A BLOCK, PARAGON VENKATADRI APTS, 3-4-812, BARKATPURA, HYDERABAD Telangana ,500027 India. CIN:L17121TG1987PLC007120

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 47(1) (బి) (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	-	-	-	-
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(2.24)	(1.34)	(9.49)	(6.81)
3	పన్నుకు ముందు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(2.24)	(1.34)	(9.49)	(6.81)
4	పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(2.24)	(1.34)	(9.49)	(6.81)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(2.24)	(1.34)	(9.49)	(6.81)
6	ఈక్విటీ వాటా మూలధనం	50.00	50.00	50.00	50.00
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	(109.66)	(100.17)
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కోసం)				
	1. బేసిక్:	(0.45)	(0.27)	(1.90)	(1.36)
	2. డైల్యూటెడ్:	(0.45)	(0.27)	(1.90)	(1.36)

గమనికలు:
1) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 28 మే, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా రికార్డులో తీసుకోబడినవి మరియు ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసికపు/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికపు/వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలుస్టాక్ ఎక్ఛేంజీ(ల) వెబ్‌సైట్లు అనగా: www.bseindia.com నందు & కంపెనీ వెబ్‌సైట్ https://www.supratrends.com పై అందుబాటులో ఉంటాయి.
3) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఫలితాలతోకలిపి ఆర్థిక ఫలితాలు పూర్తి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్‌చేసిన అంకెలు మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం యొక్క 3వ త్రైమాసికం వరకు ప్రచురించిన ఆడిట్‌చేయని సంవత్సరం నుండి తేది అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు, అవి కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్ల పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి.

For Supra Trends Limited
సం/-
ఎంవిశి సునీల్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్
DIN:03597178

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28-05-2024

KNR CONSTRUCTIONS LIMITED

Regd. Office : KNR House , 3rd & 4th Floor, Plot No: 114, Phase-I, Kavuri Hills, Hyderabad - 500033. Ph: 040 -40268759 / 61 /62, Fax: 040-40268760; website : knrcl.com; E-mail : investors@knrcl.com CIN: L74210TG1995PLC130199

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూపాయలు లక్షల్లో, షేర్ డాటా మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	131,449.55	90,542.51	117,558.53	409,097.84	374,379.62	141,400.35	99,601.47	124,533.24	442,948.64	406,235.97
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	29,432.01	11,362.33	17,348.13	68,933.43	56,710.86	42,215.93	16,409.08	18,726.52	92,994.13	62,021.38
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	29,432.01	11,362.33	17,348.13	68,933.43	70,507.47	42,215.93	16,409.08	18,726.52	92,994.13	68,205.87
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	19,817.73	8,553.49	12,860.44	49,383.12	49,883.32	32,751.30	13,583.89	14,202.37	73,377.77	44,022.11
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	20,238.32	8,562.34	12,957.86	49,841.48	49,933.67	34,481.30	13,578.16	14,271.02	75,687.67	43,991.76
6	ఈక్విటీ వాటా మూలధనం	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70
7	ఇతర ఈక్విటీ				316,941.21	267,802.82				348,940.06	271,445.29
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)	-									
	1. బేసిక్: (రూ.)	7.05*	3.04*	4.57*	17.56	17.74	12.56*	4.96*	5.24*	27.64	16.29
	2. డైల్యూటెడ్: (రూ.)	7.05*	3.04*	4.57*	17.56	17.74	12.56*	4.96*	5.24*	27.64	16.29

* వార్షికం కానిది

గమనికలు:
1) పై పేర్కొన్న స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 29 మే, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) గత సంవత్సరం /కాలవ్యవధి కొరకు అంకెలు ప్రస్తుత కాలవ్యవధి యొక్క అంకెలకు నిర్ధారణకు రీగ్రూప్/ రీ-క్లాసిఫైడ్ చేయబడినవి.
3) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం/వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజి ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.knrcl.com పై అందుబాటులో ఉంటాయి.

For KNR Constructions Ltd.,
సం/-
కె. నరసింహా రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00382412

ప్రదేశం: హైదరాబాద్
తేది: 29-05-2024

RICH `N' RICH FINANCE AND HOLDINGS LIMITED

Registered Office: Flat No.403, Nirmal towers, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, 500082, Telangana, India.

31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం

సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 47(1) (బి) (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 31.03.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	46.03	170.67	158.17	560.88
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	26.29	61.93	42.84	173.34
3	పన్నుకు ముందు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	26.29	61.93	42.84	173.34
4	పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	21.15	45.74	33.54	129.11
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	21.15	45.74	33.54	129.11
6	ఈక్విటీ వాటా మూలధనం	500	500	500	500
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	314.70	281.15
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కోసం)				
	1. బేసిక్:	0.42	0.91	0.67	2.58
	2. డైల్యూటెడ్:	0.42	0.91	0.67	2.58

గమనికలు:
1) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 28 మే, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా రికార్డులో తీసుకోబడినవి మరియు ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసికపు/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికపు/వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలుస్టాక్ ఎక్ఛేంజీ(ల) వెబ్‌సైట్లు అనగా: www.msei.com నందు & కంపెనీ వెబ్‌సైట్ https://.rnr limited.com పై అందుబాటులో ఉంటాయి.
3) 31 మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఫలితాలతోకలిపి ఆర్థిక ఫలితాలు పూర్తి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్‌చేసిన అంకెలు మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం యొక్క 3వ త్రైమాసికం వరకు ప్రచురించిన ఆడిట్‌చేయని సంవత్సరం నుండి తేది అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు, అవి కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్ల పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి.

For RICH FINANCE AND HOLDINGS LIMITED
సం/-
లక్ష్మి సత్యశ్రీ నెక్కంటి
డైరెక్టర్
DIN: 07223878

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28-05-2024

TECHNVISION VENTURES LIMITED

1486 (12-13-522) Lane No.13, Street No.14, Tarnaka, Secunderabad-500 017
CIN: L51900TG1980PLC054066, Fax: 040-27173240, E-mail: info@technvision.com

31.03.2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు

(రూ.లక్షల్లో, ఈక్విటీ షేర్ డాటా మినహా)

క్ర. సం	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	గత సంవత్సరంలో ముగిసిన సంబంధిత 3 నెలలకు 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన గత త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన గత సంవత్సరానికి 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	గత సంవత్సరంలో ముగిసిన సంబంధిత 3 నెలలకు 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన గత త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరానికి 31.03.2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన గత సంవత్సరానికి 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	454.35	338.72	378.83	1577.55	1914.01	5223.87	4177.96	5978.32	19333.36	15124.65
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	30.72	28.92	11.43	78.48	62.19	905.85	318.21	925.08	1425.79	72.39
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	30.72	28.92	11.43	78.48	62.19	905.85	318.21	925.08	1425.79	72.39
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	23.04	15.95	7.30	57.04	5.69	886.76	300.38	894.22	1353.29	21.78
5.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	23.04	15.95	7.30	57.04	5.69	886.76	300.38	894.22	1353.29	21.78
6.	ఈక్విటీ వాటా మూలధనం	627.50	627.50	627.50	627.50	627.50	627.50	627.50	627.50	627.50	627.50
7.	రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	967.28	910.23	945.25	967.28	889.34	59.87	(1316.53)	(828.84)	59.87	(1316.53)
8.	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (ముఖ విలువ రూ. 10/- చొప్పున)										
	బేసిక్ :	0.37	0.25	0.12	0.91	0.09	14.13	4.79	14.25	21.57	0.35
	డైల్యూటెడ్:	0.37	0.25	0.12	0.91	0.09	14.13	4.79	14.25	21.57	0.35

గమనికలు:
1. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు ఎక్ఛేంజి వెబ్‌సైట్లు అనగా www.bseindia.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.technvision.com పై అందుబాటులో ఉంటాయి.
2. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 29.05.2024న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో రికార్డుపై తీసుకోబడినవి.
3. సంవత్సర కాలంలో ఇన్వెస్టర్ల నుండి ఏలాంటి ఫిర్యాదులు స్వీకరించబడలేదు.
4. సబ్సిడరీలు అనగా 5 ఎలిమెంట్ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, సిటి కార్పొరేషన్ ఐఎన్‌సి-యుఎస్ఎ, అస్పైర్ ఫోర్స్ పిటిఇ లిమిటెడ్-సింగపూర్ మరియు దీని సబ్సిడరీ కంపెనీలు అనగా సోలిక్స్ టెక్నాలజీస్ ఐఎన్‌సి-యుఎస్ఎ మరియు దీని సబ్సిడరీ సోలిక్స్ సాఫ్ట్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఎమగూగా కార్పొరేట్ యుఎస్ఏ యొక్క అంకెలతోసహా కన్సాలిడేటెడ్ ఫలితాలు కలవు.
5. సబ్సిడరీ కంపెనీ యొక్క అంకెల కొరకు పరిగణించిన ఎక్ఛేంజ్ కన్వర్షన్ రేటు అనగా @యుఎస్ డాలర్ 1= ఐఎన్‌ఆర్ రూ.83.38 (చివరి త్రైమాసికం 31.03.2023 నాటికి-1 యుఎస్‌డి =ఐఎన్‌ఆర్ రూ.82.22 లు)
6. ప్రస్తుత కాలవ్యవధి వర్గీకరణ నిర్ధారించుటకు గత సంవత్సరం/ కాలవ్యవధుల అంకెలు రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.
7. పై ఫలితాలలో మైనారిటీ వడ్డీ తగిన విధంగా రిపోర్ట్ చేయబడినది మరియు మైనారిటీ ఇంట్రెస్ట్ తగ్గించిన తరువాత నికర లాభంపై ఇపిఎస్ లెక్కించబడినది.

బోర్డు తరపున మరియు కొరకు
for TechNVision Ventures Limited
సం/-
గీతాంజలి తూప్రాన్
పూర్తికాలిక డైరెక్టర్ & సిఎఫ్ఓ
DIN: 01498741

తేది: 29-05-2024
ప్రదేశం: సికింద్రాబాద్

ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు గణితం బోధన వద్దు

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ఫిజికల్ సైన్స్ టీచర్ల ఫోరం వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఆరు, ఏడో తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్‌తోపాటు గణితం సబ్జెక్టును కూడా బోధించాలన్న నిబంధన వద్దని ఫిజికల్ సైన్స్ టీచర్ల ఫోరం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి అజయ్‌సింగ్, ప్రధాన కార్యదర్శి పి రాజశేఖర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఆరు, ఏడు తరగతుల విద్యార్థులకు గణితం బోధించాలంటూ గతనెల మూడున 11143 మెమోను విద్యాశాఖ జారీ చేసిందని తెలిపారు. దానివల్ల పాఠశాలల్లో అనేక ఇబ్బందులు ఎదరయ్యే అవకాశముందని పేర్కొన్నారు. ఆ మెమోను వెంటనే సవరించాలని కోరారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు కేటాయించిన పీరియెడ్లు సరిపోక అదనపు తరగతులను తీసుకోవాల్సి వస్తున్నదని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో తమకు సంబంధం లేని ఆరు, ఏడు తరగతులకు గణితం బోధించాలనడం సమంజసం కాదని పేర్కొన్నారు. దీనివల్ల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతారని తెలిపారు. విద్యాశాఖ ఇచ్చిన మెమోపు పున:పరిశీలించాలని కోరారు. ప్రొసీడింగ్ నెంబర్ 77ను అమలు చేస్తే అందరికీ న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

వెబ్‌సైట్‌లో లాసెట్ హాల్‌టికెట్లు

- జూన్ 3న రాతపరీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లా కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్ రాతపరీక్ష వచ్చేనెల మూడున జరగనుంది. ఈ మేరకు లాసెట్ కన్వీనర్ బి విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. లాసెట్ హాల్‌టికెట్లు https://lawcet.tsche.ac.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయనీ, అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. వచ్చేనెల మూడో తేదీన మూడున రాతపరీక్షలుంటాయని తెలిపారు. అదేరోజు ఉదయం తొమ్మిది నుంచి 10.30 గంటల వరకు లాసెట్ (మూడేండ్లు), మధ్యాహ్నం 12.30 నుంచి రెండు గంటల వరకు లాసెట్ (మూడేండ్లు) రెండు విడతల్లో, అదేరోజు సాయంత్రం నాలుగు నుంచి 5.30 గంటల వరకు లాసెట్ (ఐదేండ్లు, పీజీలాసెట్) నిర్వహిస్తామని పేర్కొన్నారు. మూడేండ్ల లా కోర్సుకు 36,079 మంది, ఐదేండ్ల లా కోర్సుకు 10,197 మంది, పీజీలాసెట్‌కు 4,408 మంది కలిపి 50,684 మంది అభ్యర్థులు లాసెట్‌కు దరఖాస్తు చేశారని వివరించారు.

డిపార్ట్‌మెంటల్ పరీక్ష 21కి వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులకు నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పరీక్షల్లో భాగంగా వచ్చేనెల 12న నిర్వహించే పరీక్షను 21కి వాయిదా వేశారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చేనెల 13 నుంచి 21వ తేదీ వరకు ఆ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు.

అధిక ధరలకు మందుల అమ్మకం

- తప్పుడు ప్రకటనలతో మోసం
- నకిలీ డాక్టర్ క్లినిక్ సీజ్
- కొనసాగుతున్న డీసీఏ దాడులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తవ్వినకొద్దీ అక్రమాలు బయటపడుతున్నాయి. డ్రగ్ కంట్రోల్ అధికారులు వరసగా చేస్తున్న దాడుల్లో విస్తుపోయే వాస్తవాలు బయటపడుతున్నాయి. నిర్దేశించిన ధరలకు మందులను అమ్మడం లేదు. పని చేయని వాటిని రోగాలను నయం చేసే మందులంటూ తప్పుడు ప్రకటనలతో అంటగడుతున్నారు. అర్హత లేకున్నా ఇష్టానుసారంగా క్లినిక్‌లు నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు తాజాగా మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా శామీర్ పేటలోని ఒక మెడికల్ షాపులో నిర్వహించిన దాడిలో టెక్స్ట్రా-200 క్యాప్సుల్స్ (10 క్యాప్సుల్స్)కు అదనంగా రూ.50 వసూలు చేస్తున్నట్టు గుర్తించారు. కంటి జబ్బుకు చికిత్స పేరుతో అమ్ముతున్న పి-మైసెటిన్ (అల్లోపతిక్ మెడిసిన్), జ్వరానికి చికిత్స అంటూ అమ్మకాలు చేస్తున్న ఆయుర్వేదిక్ మెడిసిన్ మహసుదర్శన్ కదను సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలిలో అర్హత లేకుండా క్లినిక్ నడుపుతున్న స్వరూప ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌పై దాడి ఔషధాలను స్వాధీనం చేసుకున్నారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్లు

- బ్యాంకింగ్, రియల్టీ షేర్లు పతనం
- లోక్‌సభ ఎన్నికల ముందు నాలుగు సీజన్లలో నష్టాలు

న్యూఢిల్లీ : దేశీయ స్టాక్ మార్కెట్ బుధవారం భారీగా నష్టపోయింది. సెన్సెక్స్ 667.55 పాయింట్లు, నిఫ్టీ 183.50 పాయింట్లు నష్టపోయాయి. ఆసియా మార్కెట్లలో ప్రతికూలతలతో పాటు మరో ఆరు రోజుల్లో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్న నేపథ్యంలో మదుపరులు ఆచితూచి వ్యవహరించడంతో స్టాక్ మార్కెట్లు నష్టాలతో ముగిశాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్ 667.55 పాయింట్లు నష్టపోయి 74,502.90 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ 183.50 పాయింట్లు కోల్పోయి 22,704.70 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగు సీజన్లుగా నష్టాలు చవిచూడడం గమనార్హం .పవర్‌గ్రిడ్, సన్‌ఫార్మా నెస్లే ఇండియా, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, ఇండస్ అండ్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభపడగా ఎం అండ్ ఎం, టెక్ మహింద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టపోయాయి. ప్రధానంగా బ్యాంకింగ్, రియల్టీ రంగాలు బాగా నష్టపో యాయి. ఐసీఐసీఐ, యాక్సిస్, హెచ్‌డీఎఫ్‌సీ, ఆర్‌బీఎల్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, కోటక్, ఎస్, ఫెడరల్, ఎస్‌బీఐ బ్యాంకుల షేర్లు నష్టపోయాయి. రియల్టీ రంగానికి సంబంధించి లోధా, ప్రెస్టేజ్, గోద్రెజ్ ప్రాపర్టీస్ భారీగా నష్టపో యాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ 21 పైసలు తగ్గింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.39 వద్ద స్థిరపడింది.

ఆయిల్ పామ్ మిల్లుల నిర్మాణానికి స్థలాలు సేకరించండి

- అధికారులకు ఉద్యానశాఖ డైరెక్టర్ అశోక్‌రెడ్డి ఆదేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అన్ని కంపెనీలు ఫ్యాక్టరీ జోన్లలో ఆయిల్ పామ్ మిల్లుల నిర్మాణం కోసం స్థలాలు సేకరించాలని ఉద్యాన శాఖ డైరెక్టర్ అశోక్‌రెడ్డి ఆయా జిల్లాల అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి జిల్లా ఉద్యాన అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు. ఆయిల్ పామ్ కొత్త పంట కావడంతో రైతులకు ఎప్పటికప్పుడు తగిన సాంకేతిక సహాయ, సహకారాలను అందించాలని కోరారు. 2024-25లో ఆయిల్ పామ్ సాగు ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. ఆయిల్ పామ్ నర్సరీలను నిరంతరం పర్యవేక్షించి, రైతులకు నాణ్యమైన మొక్కలు మాత్రమే అందించాలన్నారు.

ఆవిర్భావ వేడుకలకు ముస్తాబవుతున్న ట్యాంక్ బండ్

- రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరణ
- కళా బందాలచే సాంస్కృతిక కార్యక్రమాలు
- ఏర్పాట్లను పరిశీలించిన ఉన్నతాధికారులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అవతరణ వేడుకలకు ట్యాంక్ బండ్ ముస్తాబవుతోంది. స్వరాష్ట్రం ఏర్పడి పదేండ్లవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందుకోసం ట్యాంక్ బండ్‌ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. హుస్సేన్ సాగర్ పరిసరాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వేడుకలకు సామాన్య ప్రజలు సైతం పెద్ద ఎత్తున హజరయ్యే అవకాశమున్నందున అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేస్తున్నారు. సందర్శకులను ఆకట్టుకునే ప్రదర్శనలు, ఆట వస్తువులు, ఫుడ్ స్టాళ్ల ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కళా బందాలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ' పై పోలీసు సిబ్బందితో ప్రదర్శన నిర్వహించనున్నారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేస్తున్నారు. పాటు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్‌ఈడీ స్క్రీన్‌లపై లైవ్ అందించనున్నారు. ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను బుధవారం పలు విభాగాల ఉన్నతాధికారులు ట్యాంక్ బండ్ వేదిక వద్ద పరిశీలించారు. జూన్ ఒకటి సాయంత్రానికల్లా అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎమ్‌డీ. సుదర్శన్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, పంచాయత్ రాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, హెచ్‌ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలి, నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాహితీ ఇన్‌ఫ్రాతో ఎలాంటి ఆర్థిక లావాదేవీలున్నాయి?

- అక్రమాస్తుల కేసులో ఏసీపీ ఉమామహేశ్వర్‌రావును విచారిస్తున్న ఏసీబీ అధికారులు
- నిందితుడిని మూడ్రోజుల పాటు కస్టడీలోకి దర్యాప్తు సంస్థ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి : ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించిన కేసులో అరెస్టయిన నగర సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వర్‌రావును అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులు మూడ్రోజుల పాటు తమ కస్టడీలోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇటీవలన ఉమామహేశ్వర్ ఆస్తులపై ఏసీబీ అధికారులు మెరుపుదాడులు నిర్వహించి, దాదాపు రూ.50 కోట్లకు పైగా అక్రమాస్తులను కలిగి ఉన్నట్టు తేల్చారు. అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించబడ్డ నిందితుడిని మరింతగా విచారించాల్సినవసరం ఉన్నదనీ, అందుకు ఐదు రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలంటూ ఏసీబీ అధికారులు కోర్టును అభ్యర్థించారు. అయితే, మూడ్రోజుల పాటు కస్టడీకి కోర్టు అనుమతించింది. ఈ మేరకు బుధవారం ఉమామహేశ్వర్‌రావును చంచల్‌గూడ జైలు నుంచి తమ కస్టడీలోకి తీసుకున్న ఏసీబీ అధికారులు.. అతనిని బంజారాహిల్స్‌లోని తమ కార్యాలయానికి తరలించి విచారిస్తున్నారు. ప్రధానంగా, ఉమామహేశ్వర్‌రావును ఇన్ని కోట్ల రూపాయల ఆస్తులను ఏ విధంగా సంపాదించారు మొదలుకొని అందుకు అనుసరించిన మార్గాల పైనా ఏసీబీ అధికారులు నిందితుడిని ప్రశ్నించినట్టు తెలిసింది. ముఖ్యంగా, తాను విచారణ జరిపిన సాహితి ఇన్‌ఫ్రా సంస్థ నుంచి ఏ మేరకు ముడుపులను వసూలు చేశారనే కోణంలో నిందితుడిని నిలదీసినట్టు తెలిసింది. లేని భూమిని ఉన్నట్టుగా చూపించి, డిపాజిటర్ల నుంచి రూ.1500 కోట్ల మేరకు వసూలు చేసి బోర్డు తిప్పేసిన సాహితి ఇన్‌ఫ్రా కేసులో సవ్యంగా విచారణ జరపనందుకుగానూ ఉమామహేశ్వర్‌రావుకు భారీ మొత్తంలో ముడుపులు అందాయనీ ఏసీబీ అధికారులు అనుమానిస్తున్నారు. దీనికి సంబంధించిన నిజాలను వెలికి తీసే దిశగా ఏసీబీ అధికారుల దర్యాప్తు సాగుతున్నట్టు తెలిసింది.

ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

ఆశాలకు పరీక్షపై సీఐటీయూ

- ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ఇతర సమస్యలను పరిష్కరించాలి:
- వైద్యారోగ్యశాఖ కమిషనర్‌కు ఆశా యూనియన్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆశాలకు నష్టం కలిగించే పరీక్ష నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (ఆశా) యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దీంతో ఆశాలకు ఎలాంటి ఉపయోగం లేదని స్పష్టం చేసింది. పరీక్షకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్‌లో ఏఎన్ఎం ప్రమోషన్ లాంటి సౌకర్యాలు లేవని తెలిపింది. ఆశాలు తమ పనికి సంబంధించి జ్ఞాపకశక్తిని నిరూపించుకుంటే ఒక సర్టిఫికెట్‌కు రూ.5 వేలు ఇస్తామని పేర్కొందని గుర్తుచేశారు. సుదీర్ఘకాలం చేసిన పనిని, వారు చేస్తున్న డిమాండ్లను గుర్తించకుండా రూ.5 వేలు భిక్షం వేస్తామనడం అన్యాయమని విమర్శించింది. పైపెచ్చు పరీక్ష రాసి ఫెయిల్ అయిన వారినీ, ఎగ్జామ్ రాయలేని పరిస్థితిలో ఉన్న ఆశాలను ప్రభుత్వం తొలగించే ప్రమాదం ఉందంటూ ఆశాలు భయపడుతున్నారని తెలిపింది. ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవడంతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.నీలాదేవి, రాష్ట్ర కోశాధికారి పి.గంగమణి, రాష్ట్ర నాయకులు టి.యాదమ్మ బుధవారం కోఠిలోని వైద్యారోగ్యశాఖ కమిషనర్ కర్ణన్‌కు వినతిపత్రం సమర్పించారు. గిరిజన ప్రాంతాల్లో 33 ఏండ్లుగా, మైదాన ప్రాంతాల్లో 19 ఏండ్లుగా ఆశావర్కర్లు పని చేస్తున్నారని గుర్తుచేశారు. వారికి ఇస్తున్న పారితోషికాలను రూ.18 వేలకు పెంచి, ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా రెండో తేదీన పారితోషికాలు చెల్లించాలనీ, గతంలో ఇచ్చిన హామీ మేరకు ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. ఆశాలకు మట్టి ఖర్చుల కింద రూ.50 వేలు చెల్లిస్తూ సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలనీ, ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ చెల్లించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రిజిస్టర్లను ప్రింట్ చేసి ఆశాలకు అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

రైతులకు విత్తనాలివ్వాల్సిందే..

- 48 గంటల టైమిస్తున్నాం
- లేదంటే రైతుల తరఫున ఉద్యమం : ఎమ్మెల్యే పాయల్ శంకర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఏ జిల్లాలో ఏ రైతుకు ఏ విత్తనాలు అవసరమో గుర్తించి వెంటనే అందివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. 48 గంటల్లోగా రైతులకు విత్తనాలను అందివ్వకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రైతులకు సరిపడా విత్తనాలిచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదనీ, ఏ జిల్లాలో ఏ విత్తనాలు అవసరమనే అవగాహన కూడా సర్కారుకు లేదని విమర్శించారు. భార్యాపిల్లలతో సహా లైన్లో నిలబడ్డా విత్తనాలు దొరికే పరిస్థితి లేదని వాపోయారు. ఆదిలాబాద్‌లో నాసిరకం విత్తనాలు అమ్ముతున్నారని ఆరోపించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతూ పట్టుబడితే గంటకే బెయిల్‌పై ఎలా వస్తారు? వారికి ఎవరి సహకారం ఉంది? చట్టాలేమయ్యాయి? అంటూ ప్రశ్నించారు. ఏ కంపెనీ ఏ రకం విత్తనాలు తయారు చేస్తుందనే క్లారిటీ లేదని విమర్శించారు. రైతు సర్కారు అని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఫసల్ బీమా పథకంలో రాష్ట్ర వాటా ఎందుకు కట్టడం లేదని నిలదీశారు. ఈ సమస్యపై చీఫ్ సెక్రటరీ కి మెమోరాండం ఇచ్చామని తెలిపారు. రాష్ట్ర సర్కారుకు సోనియా, రాహుల్, ప్రియాంక మీద ఉన్న ప్రేమ రైతుల మీద లేదని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు, వైఫల్యాలపై అంతా నెట్టి కాంగ్రెస్ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నదన్నారు. లోగో, పాట, కాళేశ్వరం , అప్పులు అంటూ కాలం గడిపే యోచనలో రాష్ట్ర సర్కారు ఉందని విమర్శించారు.

కొత్త ప్రభుత్వానికి 100 రోజుల ప్రణాళిక

- తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో నూతన ప్రాజెక్టులు
- రూ.లక్షకోట్లకుపైగా అంచనా.. కేంద్ర విద్యుత్ శాఖ ప్రతిపాదనలు

న్యూఢిల్లీ : కేంద్రంలో కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వానికి విద్యుత్ మంత్రిత్వ శాఖ 100 రోజుల ప్రణాళికను ఆవిష్కరించింది. ప్రస్తుత విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడంతో పాటు బొగ్గు, జల విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి చేపట్టాల్సిన విధానపరమైన మార్పులను సూచించింది. ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి 3.3 గిగావాట్ల బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ సామర్థ్యాన్ని అందుబాటులోకి తేవాలని మంత్రిత్వ శాఖ యోచిస్తోంది. ఇదే సమయంలో అదనంగా 8.7 గిగావాట్ల థర్మల్ సామర్థ్యం కోసం అదనపు కాంట్రాక్టులు ఇవ్వాలని ఆలోచిస్తోంది. జల విద్యుత్‌కు సంబంధించి 3,770 మెగావాట్ల పంప్ స్టోరేజీ ప్లాంట్ల కోసం కూడా కాంట్రాక్టులు ఇవ్వాలని మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. జాతీయ గ్రిడ్‌కు బాసటగా 65 గిగావాట్ల ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపనున్నారు. ఈ ప్రాజెక్టులకు అయ్యే వ్యయాన్ని రూ.1.08 లక్షల కోట్లుగా అంచనా వేశారు. కర్నాటక, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణలో ఈ ప్రాజెక్టులు చేపడతారు. జల విద్యుత్, పంప్ స్టోరేజీ ప్రాజెక్టులకు ఊతమిచ్చేందుకు నూతన జల విధానాన్ని నోటీపై చేస్తామని మంత్రిత్వ శాఖ తెలిపింది. విద్యుత్ రంగానికి సంబంధించిన బొగ్గు కేటాయింపుల విధానాన్ని సమీక్షిస్తామని, సరళీకృత కేటాయింపు విధానాన్ని ప్రవేశపెడతామని వివరించింది.

ఫోన్ ట్యాపింగ్ .. లీగల్ సెన్స్ లేని నాన్సెన్స్

- సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



కాంగ్రెస్ వైఫల్యాలు తెరమీదకు రాగానే డైలీ సీరియల్లా ఏదో ఒక లీకును విడిచి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు...లీగల్ సెన్స్ లేని నాన్సెన్స్ అంటూ కొట్టిపారేశారు. టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం ప్రభుత్వంలోని అధికారులు నిర్ణయం తీసుకుని ఫోన్ ట్యాపింగ్ చేయొచ్చని స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ అనేది వ్యవస్థలో భాగంగా ఆయా సంస్థల పరిధిలో జరిగేదని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో ప్రజాప్రతినిధిని కొనుగోలు చేయడానికి వెళ్లి రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన ఎద్దేవా చేశారు. లైవ్‌లో దొరికిన రేవంత్‌కు లై డిటెక్టర్ పెడితే ఎలా ఉంటుంది ? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు లై డిటెక్టర్ పెడితే కాళేశ్వరం విషయాలు బయటకు వస్తాయని సీఎం మాట్లాడడం అవివేకమని విమర్శించారు.

తెలంగాణ ఆనవాళ్లను తుడిచేయడం అవివేకం :దాసోజు శ్రవణ్

ప్రజల జీవితాలలో మార్పు తెస్తానని అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ చరిత్ర ఆనవాళ్ళను తుడిచేసే పనిలో పడటం అవివేకమని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వాలు మారిన ప్రతిసారి ప్రభుత్వ గుర్తులు మార్చడం తుగ్లక్ చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తర్వాత మరో ముఖ్యమంత్రి మరో కొత్త లోగో తేవాలా? అని ప్రశ్నించారు. సీఎం అంటే రాజు కాదనీ, ప్రధాన సేవకుడు మాత్రమేనని గుర్తుచేశారు. అది కూడా శాశ్వతం కాదని హితవు పలికారు.

విధ్వంసం దిశగా కాంగ్రెస్:మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

కాంగ్రెస్ పాలన విధ్వంసం దిశగా కొనసాగనున్నదని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి 3 వరకు తెలంగాణ దశాబ్ది ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జూన్ 1 వ తేదీన గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్దకు కేసీఆర్ చేరుకుని నివాళులు అర్పిస్తారు. గన్‌పార్క్ అమరవీరుల స్థూపం నుండి సెక్రటేరియట్ ఎదురుగా వున్న అమరవీరుల స్థూపం వరకు పది వేల మందితో ర్యాలీ నిర్వహిస్తాం. జూన్ 2 న జాతీయ జెండా,పార్టీ జెండాను హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో ఎగురవేస్తాము. అదే రోజు తెలంగాణ భవన్‌లో సమావేశం,ఫోటో ఎగ్జిబిషన్ ఉంటుంది. 3న జిల్లా కార్యాలయాల్లో జాతీయ జెండాలు, పార్టీ జెండాలను జిల్లా అధ్యక్షులు ఎగురవేస్తారు. ఆస్పత్రులు, అనాథ శరణాలయాల్లో స్వీట్లు, పండ్లు పంపిణీ కార్యక్రమం వుంటుందని ప్రభాకర్ వివరించారు. రాజముద్రలో కాకతీయ కళాతోరణాన్ని చెరిపేస్తామంటున్న ప్రభుత్వం వారు నిర్మించిన గొలుసుకట్టు చెరువులను లేకుండా చేస్తుందా అని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వాసుదేవ రెడ్డి, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నా ఫ్యామిలీని చంపేస్తామని బెదిరింపు ఫోన్‌కాల్స్

- ఇంకా నెంబర్లు అడిగితే సీఎం రేవంత్‌రెడ్డి నెంబర్ ఇచ్చా
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, డీజీపీకి లేఖలు రాశా : రాజాసింగ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



తన ఫ్యామిలీని చంపేస్తామంటూ బుధవారం రోజంతా బెదిరింపు కాల్స్ వచ్చాయనీ, చేసింది పాలస్తీనాకు చెందిన వ్యక్తి అని తెలుస్తోందని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు. దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు, డీజీపీ రవిగుప్తాకు లేఖలు రాశానని తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ధర్మం కోసం పనిచేస్తుంటే చంపేస్తామని బెదిరింపు ఫోన్‌కాల్స్ వస్తున్నాయని తెలిపారు. తనకు ఎన్ని నెంబర్లున్నాయని ఫోన్‌కాలర్ ప్రశ్నించారని తెలిపారు. తనకు ఇంకో నెంబర్ ఉందని చెప్పి సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్ నెంబర్ ఇచ్చానని పేర్కొన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఎన్నో బెదిరింపు కాల్స్ వచ్చాయనీ, ఆ సమయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పుడు సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి అయినా చర్యలు తీసుకుంటారో? లేదో? చూడాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు బెదిరింపు కాల్ వస్తే పట్టించుకోవటం లేదని వాపోయారు. అందుకే ఈసారి సీఎం నెంబర్ ఇచ్చాననీ, ఆయనకు కాల్ వస్తే చర్యలు తీసుకుంటారా? లేదా? తనకు వచ్చిన ఫోన్ కాల్‌పై విచారణ జరుగుతుందా? లేదా? అనేది వేచిచూడాలని పేర్కొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి విదేశీ పర్యటప ముగించుకొని హైదరాబాద్‌కు విచ్చేసిన సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. తర్వాత పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట పుట్టగాళ్ల జగన్ కర్రె రమేష్, కర్రె సురేష్, కర్రె ఉమాకాంత్ పుట్టగాళ్ల మల్లేష్, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

విత్తన గోదాంలను ఆకస్మిక తనిఖీ





నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురంలోని ఆటోనగర్‌లో ఉన్న విత్తన గోదాంలపై హయత్ నగర్ వ్యవసాయ అధికారి సల్మా నాయక్ తో పాటు వనస్థలిపురం ఏసీపీ కాసిరెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తనిఖీలలో ఎలాంటి నకిలీ విత్తనాలు లభించలేదని తెలిపారు. ఎవరైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో వనస్థలిపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలియో బాధితుడికి గుండె మార్పిడి

- దేశంలోనే మొదటిసారి 'కామినేని'లో శస్త్రచికిత్స



నవతెలంగాణ - సిటీబ్యూరో

దేశంలోనే తొలిసారిగా పోలియో బాధితుడికి ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా గుండెమార్పిడి శస్త్రచికిత్స చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన 45 ఏండ్ల తీవ్రమైన గుండెవ్యాధితో బాధపడుతున్నాడు. మూడేండ్లుగా అతడి పాక్షిక పోలియో కారణంగా పరిస్థితి మరింత విషమించడంతో ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి రాగా.. ఇక్కడి గుండెమార్పిడి విభాగాధిపతి, కన్సల్టెంట్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ విశాల్ వి.ఖంటే, కన్సల్టెంట్ హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్, కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ రాజేశ్ దేశ్‌ముఖ్ తదితరులతో కూడిన బృందం ఈ అసాధారణ శస్త్రచికిత్సను విజయవంతం చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ విశాల్ వి.ఖంటే మాట్లాడుతూ..."శస్త్రచికిత్స విజయవంతం కావడంతో భాస్కర్ వేగంగా కోలుకుంటున్నాడు. అతడి రోజువారీ కార్యకలాపాలు క్రమంగా చేసుకోగలుగుతున్నాడు. గతంలో తీవ్రమైన అలసట కారణంగా మంచానికే పరిమితమైన అతడు ఇప్పుడు తగిన దూరాలు నడవగలుగుతున్నాడు.

సాధారణ జీవితంలోకి తిరిగి అడుగు పెడతాడు. అయితే, శస్త్రచికిత్స అనంతరం భాస్కర్‌ను నిశితంగా పరిశీలించాల్సి ఉంటుంది. కొత్త గుండెను శరీరం తిరస్కరించకుండా ఉండేందుకు మందులు వాడుతుండాలి. అతడి పరిస్థితిని మా బృందం నిరంతరం పరిశీలిస్తోంది" అని చెప్పారు. కామినేని ఆస్పత్రుల సీఓఓ డాక్టర్ గాయత్రీ కామినేని మాట్లాడుతూ.. "ఇప్పటి వరకు కిడ్నీ, కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలకు పెట్టింది పేరైన కామినేని ఆస్పత్రిలో ఇప్పుడు విజయవంతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు కూడా చేయడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది. ఈ శస్త్రచికిత్స విజయం మా ఆస్పత్రి వైద్య సామర్థ్యాలను సగర్వంగా ప్రదర్శిస్తుంది. ఈ శస్త్రచికిత్సలో పాల్గొన్న కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జన్లు డాక్టర్ విశాల్ ఖాంటే, డాక్టర్ రాజేశ్ దేశ్‌ముఖ్, చీఫ్ కార్డియాక్ ఎనస్థెటిస్ట్ డాక్టర్ సురేష్‌కుమార్ ఎసంపల్లి, కన్సల్టెంట్ ఎనస్థెటిస్ట్ డాక్టర్ రవళి సాదే, సుశిక్షితులైన ఐసీయూ సిబ్బంది, నర్సింగ్ బృందం అందరూ ఇందులో చాలా కీలక పాత్రలు పోషించారు" అని తెలిపారు.



యోగాతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత

- యోగా శిక్షణ బ్రోచర్ విడుదల చేసిన మేయర్ పారిజాత

నవతెలంగాణ - బడంగ్‌పేట్

యోగాతో విద్యార్థులలో జ్ఞాపక శక్తి తోపాటు ఏకాగ్రత పెరుగుతుందని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లోని లోటస్ ల్యాబ్ పాఠశాలలో యోగా శిక్షణ బ్రోచర్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని, మొబైల్ టీవీ, కంప్యూటర్ అడిక్షన్ నుంచి విద్యార్థులను కాపాడడానికి బాలల వ్యక్తిత్వ వికాస యోగా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బడంగ్‌పేట, కర్మన్ ఘాట్‌లో ఉన్నటువంటి లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ లో జూన్ 1 నుండి 10వ తేది వరకు గురు నిలయం ఆధ్వర్యంలో ప్రతిరోజు సాయంత్రం 6:00 నుంచి 8 గంటల వరకు శిక్షణ అందజేయడం జరుగుతుందన్నారు. యోగ ద్వారా మానసిక ప్రశాంతత సిద్ధించడమే కాకుండా శరీరం బలంగా, దృఢంగా తయారవుతుందని 10 సంవత్సరాల క్రితం తాను నేర్చుకొని యోగ సాధన ద్వారా ప్రయోజనాన్ని పొందానని తెలిపారు. ఈ వేసవి సెలవుల్లో చిన్నారులు ఈ శిక్షణలో పాల్గొనడం ద్వారా వారిలో మానసిక వికాసం పెరుగుతుందన్నారు. ఇస్మాయిల్ గురుజీ మాట్లాడుతూ ధ్యానం, ప్రాణాయామాలు, సూర్య నమస్కారాలు విద్యార్థులకు నేర్పిస్తామన్నారు. ఈ శిక్షణలో పాల్గొనాల్సిన వారు 9603256572 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. అనంతరం యోగ బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్వధర్మయోగి, ఇస్మాయిల్ గురుజీ, బోతపులి భాగ్యరాజు, దుగ్యాల నరేంద్రరావు గురుజీ, గట్టు బాలకృష్ణ గిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

18 నెలల శిశువుకు కణితి తొలగింపు



నవతెలంగాణ - సిటీబ్యూరో

కదలిక, నడవలేకపోతున్న 18 నెలల శిశువుకు న్యూరోమానిటరింగ్‌ని ఉపయోగించి సంక్లిష్టమైన తలకి వెన్నెముకకి మధ్యలో మెడ మీద ఉన్న కణితిని తొలగించి శిశువు నడిచేటట్టు మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు చేశారు. వెన్నెముక నుంచి తలకు మధ్యలో సుమారు ఐదు నుండి ఆరు సెంటీమీటర్ల దూరంలో ఉన్న సీ1-సీ2 నుంచి టీ2-టీ 3 వరకు విస్తరించి ఉన్న కణితి కారణంగా 18 నెలల శిశువు 8 నెలలుగా ఏడవడం, తల తిప్పకపోవడం, తీవ్రమైన కాలు నొప్పి, నడవలేని స్థితి, శ్వాసతీసుకోలేకపోవడం వంటి సమస్యలతో బాధపడుతూ ఉన్నది. దీంతో శిశువు తల్లీదండ్రులు చాలా హాస్పిటల్స్‌ను సంప్రదించారు. క్లిష్టమైన మెడ భాగంలో కణితి ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. అతి చిన్న వయస్సు కావడంతో శస్త్రచికిత్స నిర్వహించడానికి వైద్యులెవరూ ముందుకు రాలేదు. అప్పుడు వారు మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరోస్పైన్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డిని సంప్రదించారు. డాక్టర్ శిశువుకి తగిన ఎంఆర్ఐ స్కాన్ నిర్వహించి కణితి ఉన్నట్టు నిర్ధారించారు. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి శిశువు కణితి ప్రదేశం, పరిస్థితిని వివరించడంతో వారు శస్త్రచికిత్సకు అంగీకరించారు. ఈ సర్జరీ న్యూరోమానిటరింగ్ పద్ధతులను ఉపయోగించి కణితిని పూర్తిగా తొలగించేలా శస్త్ర చికిత్సను చేశారు. శస్త్రచికిత్స జరిగిన రెండో రోజు నుంచే శిశువు పరిస్థితి మెరుగుపడింది. ఇప్పుడు శిశువు అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండటంతోపాటు నడవగలుగుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ..న్యూరోమోనిటరింగ్, ఇంట్రా ఆపరేటివ్ న్యూరోఫిజియోలాజికల్ మానిటరింగ్ లేదా న్యూరల్ మానిటరింగ్ అని కూడా పిలుస్తారని తెలిపారు. ఇది శస్త్రచికిత్స సమయంలో మెదడు, మెదడు వ్యవస్థ, వెన్నుపాము లేదా నరాలను పర్యవేక్షించడానికి ఉపయోగించే అతి తక్కువ హానికర ప్రక్రియ అని తెలిపారు. న్యూరోమానిటరింగ్ లక్ష్యం శస్త్రచికిత్స సమయంలో నాడీ వ్యవస్థకు కలిగే నష్టాన్ని ముందుగా గుర్తించడం అనీ, సర్జన్‌కి, అనస్థీషియాలజిస్ట్‌కి హెచ్చరించడం, తద్వారా వారు జాగ్రత్తపడుతారని తెలిపారు. "చిన్న పిల్లలపై అలాంటి సున్నితమైన ప్రక్రియను నిర్వహించడం ఎంతో అనుభవం, ఖచ్చితత్వంతో కూడుకున్నది. దీర్ఘకాలిక సమస్యలను నివారించడంలో చాలా ముఖ్యమైనది" అని అన్నారు.



క్రీడలతో మానసిక ఉల్లాసం

ఎల్మేటి అమరేందర్ రెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

నేటి సమాజంలో క్రీడలతోనే యువతకు మానసిక ఉల్లాసం తో పాటు మనోధైర్యం పెరుగుతుందని కాంటెస్టెంట్ ఎమ్మెల్యే ఎల్మేటి అమరేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ కే.ఎల్ క్రీడా మైదానంలో తాహెర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఎంఐఏ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీతో పాటు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద , బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మతిన్ షరీఫ్, రషీద్ ఖాన్, జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అహ్మద్ బాం, మురళి, జగన్ గౌడ్, జగదీష్ గౌడ్, సలీం, అబూబిన్, క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్ పరిధిలో ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ - వనస్థలిపురం

హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీ, బి.డి.ఎల్.కాలనీ లలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పక్క కాలనీ నుండి వచ్చే వరదనీరు వలన ఇండ్లు, కమ్యూనిటీ కేంద్రాలు, దేవాలయాలు మునుగుతున్నాయని కాలనీ



వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కావున నూతన ట్రంక్ లైన్ నిర్మాణం చేపట్టాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలోనే ట్రంక్ లైన్ మంజూరు చేయడం జరిగిందని..అయితే ఆ ట్రంక్ లైన్ నిర్మాణంలో భాగంగా పక్కన ఉన్న ఒక ప్రైవేట్ యాజమాన్యాన్ని స్థలం అడిగితే వారు నిరాకరించారని తెలిపారు. దానితో కొంత మేర పనులు ఆలస్యం జరిగాయన్నారు. నూతన ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా ఎత్తుపల్లాలు చూసుకొని పనులు చేయాలని అప్పుడే అక్కడికి వచ్చిన అధికారులకు సూచించారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గించకుండా పనులు చేపట్టాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని వరదనీటి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ రమేష్ బాబు, ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు దీపావళి శ్రవణ్, దీపావళి శ్రీకాంత్, కాలనీవాసులు సుధీర్ రెడ్డి, శ్రీనివాస్, మోహన్ రెడ్డి, మురళి, శంకర్ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమ్మర్ క్యాంపుల్లో ఆత్మరక్షణకు శిక్షణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పుస్తకాలను పక్కన పెట్టిన చిన్నారులు ఎండాకాలం ఆటపాటలతో ఉత్సాహంగా గడిపేస్తున్నారు. ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థల ఆధ్వర్యంలో వేసవి కాలంలో క్రీడలతో పాటు వివిధ కళాంశాల్లో ప్రత్యేక శిక్షణనిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పలు చోట్ల నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులు ముగింపుకు వస్తున్నాయి. క్రీడలతో పాటు కరాటే వంటి ఆత్మరక్షణ కోసం నేర్చుకునే అంశాలతో పిల్లలకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యాన్ని పొందుతున్నారు. మాసబ్‌ట్యాంక్ సమీపంలోని విజయనగర్ కాలనీలో నిర్వహించిన సమ్మర్ క్యాంపులో మాస్టర్ మల్లేష్ యాదవ్ కరాటేలో ఇస్తున్న శిక్షణలో 50 మంది చిన్నారులు ఆరితేరుతున్నారు. సాధారణ రోజుల్లో 30 మంది చిన్నారులు వచ్చేవారనీ, వేసవికాలం కావడంతో 50 మంది వస్తున్నారని తెలిపారు. తల్లీదండ్రులు పిల్లలను ఇదే విధంగా ఎప్పుడూ ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

రైతుల, వ్యాపారుల సంక్షేమానికే ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు

- మార్కెట్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ పేద రైతుల, వ్యాపారుల సంక్షేమానికి ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను ఏర్పాటు చేశారని, ఈ మార్కెట్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.4 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను బుధవారం ఎమ్మెల్యే పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. రూ.4కోట్ల ప్రత్యేక నిధులతో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ చొరవతో నియోజకవర్గంలో మొత్తం నాలుగు ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు మంజూరు కాగా.. అందులో రెండు మాత్రమే నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. ఒకటి బడంగ్‌పేట్, రెండోది తుక్కుగూడ ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, సీనియర్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, బిమిడి జంగారెడ్డి, సంరెడ్డి వెంకటరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, పి.సంతోష్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పేదవారి ఆకలి తీర్చడం గొప్ప విషయం

- ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ- నాగోల్

పేదవారి ఆకలి తీర్చడం నిజంగా గొప్ప విషయం అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. హిమాయత్ నగర్‌లోని మలబార్ గోల్డ్ జ్యూవెలరీ వారు ఏర్పాటు చేసిన వరల్డ్ హంగ్రీ డే లంచ్ పోస్టర్‌ను బుధవారం ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలి రహిత ప్రపంచం సాధన దిశగా మలబార్ గ్రూప్ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా హిమాయత్ నగర్‌లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి రోజు దేశ వ్యాప్తంగా 51,000 పోషకాహార ప్యాకెట్లు పంపిణీ చేయడానికి నిర్ణయించడం అభినందనీయం అని కొనియాడారు. పేదవారి ఆకలి తీర్చడం నిజంగా గొప్ప విషయం అని, ఇంకా ముమ్ముందు కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

చిల్డ్రన్స్ క్లినిక్ మల్టీస్పెషాలిటీ కేర్ హాస్పిటల్ ప్రారంభం

నవతెలంగాణ - నాగోల్

నాగోల్ డివిజన్‌లోని ఆనంద్ నగర్‌లో నూతన ఐఆర్ఎ చిల్డ్రన్స్ క్లినిక్ మల్టీ స్పెషాలిటీ కేర్ హాస్పిటల్‌ను బుధవారం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేంద్రనాథ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం మీ క్లినిక్‌కు వచ్చిన వారికి సకాలంలో మెరుగైన వైద్యం అందించి.. మంచి పేరు తెచ్చుకోవాలని నిర్వాహకులకు, వైద్యులకు సూచించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్ రెడ్డి, రావుల శ్రీనివాస్ గౌడ్, దినేష్ రెడ్డి, మనోజ్, డాక్టర్ సౌమ్య రెడ్డి, డాక్టర్ యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
గురువారం | మే 30, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన సిల్వర్ క్రిస్ట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లోని సిల్వర్ క్రిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఏఎస్‌రావునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరి నవీన్ గౌడ్, సిల్వర్ క్రిస్ట్ అసోసియేషన్ కాలనీ ప్రెసిడెంట్ రజిత, కిరణ్, తదితరులున్నారు.

కిడ్జ్ ప్లే స్కూల్‌ను ప్రారంభించిన చైర్మెన్ చంద్రారెడ్డి



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఉన్న శ్రీనివాస నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కిడ్జ్ ప్లే స్కూల్‌ను నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ.. చిన్నారులకు ప్లే స్కూల్‌లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ పంబల సరితా రమేష్, స్కూల్ ప్రిన్సిపాల్ మంజు, నాయకులు పాల్గొన్నారు.

ఆదివాసి విద్యార్థులకు వసతి గృహాలు ఏర్పాటు చేయాలి



- సాగబోయిన పాపారావు

నవతెలంగాణ-కాప్రా,ఓయూ

అడిక్‌మెట్ ఆదివాసి బాలికల హాస్టల్లో మౌలిక సదుపాయాలు, నూతన భవన నిర్మాణం, హైదరాబాద్‌లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతు న్న ఆదివాసి నిరుద్యోగ యువతకి వసతి, స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సాగబోయిన పాపారావు ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డిని బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా ఆమె గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు ఫోన్ చేసి అడిక్‌మెట్ ఆదివాసి బాలికల హాస్టల్‌లో నిరుపయోగంగా ఉన్న 250 గజాల స్థలంలో నూతన భవనం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆదివాసి నిరుద్యోగ యువతకు నివాస గృహం స్టడీ సర్కిల్ ఏర్పాటుకు బంజారాహిల్స్ లో తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన కొమరం భీమ్ భవన్ కేటాయించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ విషయం పట్ల అధికారం త్వరితగతిన నిర్ణయం తీసుకొని వచ్చే విద్యా సంవత్సరంలోపు ఆదివాసి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరేం అరుణ్ కుమార్, అధికార ప్రతినిధిమల్లెల వెంకట్, సహాయ కార్యదర్శి బొచ్చు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ వేదాంత్ కళాశాలను సీజ్ చేయాలి



నవతెలంగాణ-కాప్రా

మల్టీ ఆక్యుపెన్సీ వ్యాపార భవన సముదాయాలలో అనధికారికంగా తరగతులు నిర్వహిస్తూ ఇంటర్ బోర్డ్‌ను మోసం చేస్తున్న విజ్ఞాన్ వేదాంత్ కళాశాలను సీజ్ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మేడ్చల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాకాధికారికి కిషన్‌కు ఫిర్యాదు చేశారు. మేరకు ఆయన కళాశాలను సందర్శించి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న తరగతులను బహిష్కరించారు. సదరు కళాశాలకు బోర్డ్ నుంచి ఎలాంటి అనుమతులు లేవని అడ్మిషన్లు నిర్వహించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏఐవై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్‌లు మాట్లాడుతూ..2024 విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే కార్పొరేట్ కళాశాలల ఆగడాలు హెచ్చుమీరి వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇంటర్మీడియట్ బోర్డ్‌ను, విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేయడంలో కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు కొత్త పంథాను ఎంచుకుంటున్నారని మండిపడ్డారు. అఫిలియేషన్ పొందకుండానే బిల్డింగ్‌లు తీసుకుని అరకొర వసతులు కల్పించి లక్షల రూపాయల ఫీజులు చేసి అడ్మిషన్లు నిర్వహించడం సిగ్గు చేట్టన్నారు. అర్హత లేని బోధనా సిబ్బందితో పాఠాలు చెప్పడంతో విద్యార్థులు నష్టపోతున్నారని వాపోయారు. ఇంటర్ బోర్డ్ రాష్ట్ర వ్యాప్తంగా 432 మల్టీ ఆక్యుపెన్సీ వ్యాపార భవన సముదాయాలలో నడుస్తున్న కళాశాలలకు అనుమతులు ఇవ్వలేదని పేర్కొన్నారు. విజ్ఞాన్ కళాశాలను బహుళ వ్యాపార సముదాయంలో ఫైర్ సేఫ్టీ అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఇంటర్ బోర్డ్ అధికారులు విజ్ఞాన్ కళాశాలను సీజ్ చేసి విద్యార్థులు కట్టిన ఫీజులను వాపసు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, మురళి, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

- ఈ ఏడాది 347 కూయటీ పచ్చి రొట్ట విత్తనాలు అందజేత
- రైతులు సద్వినియోగించుకోవాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయశాఖ అధికారి రేఖామేరీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

వ్యవసాయశాఖ ప్రతి వానాకాలం రైతులకు రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు అందజేస్తుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయశాఖ అధికారి రేఖామేరీ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అధికారులు బుధవారం విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రేఖామేరీ మాట్లాడుతూ ఈ ఏడాది గతేడాది కంటే ఎక్కువ విత్తనాలను రైతుల వినియోగం కోసం జిల్లాలో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ఈ ఏడాది 347 క్యూటీ పచ్చిరొట్ట విత్తనాలు పీఏసీఎస్ ద్వారా రైతులకు అందజేయనున్నట్టు తెలిపారు. ఈ ఏడాది ఇంకా 56 క్యూటీ పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయనీ, రైతులు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా ఎక్కువ విత్తనాలు కావాల్సి ఉంటే ప్రభుత్వం సరఫరా చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ విషయంపై స్థానిక వ్యవసాయాధికారి, వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని తెలిపారు.

మూడేండ్లుగా జిల్లాలో వినియోగమైన పచ్చిరొట్ట విత్తనాలు ఇలా..

సంవత్సరం	అందుబాటులో ఉన్నవి	అమ్మినవి	మిగిలిపోయినవి
2021-22	325 క్యూటీ	243	82
2022-23	398 క్యూటీ	356	42
2023-24	300 క్యూటీ	241	59
2024-25	347 క్యూటీ	291	56

రాష్ట్ర అవతరణ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష

- మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి

నవతెలంగాణ-జవహర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాల ని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో జూన్ 2వ తేదీన అధికారికంగా నిర్వహి స్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల గురిం చి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్వో ప్రభాకర్ రావు, డీఈ మాధవాచారి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, మరియు జూనియర్ అసిస్టెంట్లు, టీపీఎస్ శ్రవంతి, రెవెన్యూ ఆఫీసర్, జేఏవో, బిల్ కలెక్టర్‌లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలు

- ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు కొమ్ము కాస్తున్న విద్యాశాఖ అధికారులు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



నవతెలంగాణ-ఉప్పల్

రాష్ట్రంలో ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యా దోపిడీ చేస్తున్నాయని, ఫీజుల పేరిట లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నందుకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఉప్పల్ పరిధిలోని భరత్‌నగర్‌లో ఉన్న ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు చిన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ..రాష్ట్రంలో విద్య పేద వారికి అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను అంగడి సరుకుగా మార్చాయని వాపోయారు. అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు, బుక్స్ ఫీజులంటూ లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో శ్రీచైతన్య, నారాయణ, ఇతర విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు వత్తాసు పలకడంతో వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా యథేచ్చగా విద్యా వ్యాపారం చేస్తున్నారని, ఒకే కళాశాల అనుమతి పేరు మీద పదుల సంఖ్యలో కళాశాలలు నడుపుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఇంటర్ బోర్డు విద్యార్థులకు సెలవులు ప్రకటించినప్పటికీ ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతూ కార్పొరేట్ విద్యా సంస్థలు తరగతులు నిర్వహిస్తున్నాయని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు పూర్తిగా వారి కబంధ హస్తాల్లో చిక్కుకొని కార్పొరేట్ విద్యా సంస్థల ఆగడాలకు మద్దతు పలుకుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకుండా కాలయాపన చేసిందన్నారు. పాఠశాల విద్య ఫీజుల నియంత్రణపై తిరుపతిరావు కమిటీ వేసి దాని నివేదికను బహిర్గతం చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసి ఫీజుల నియంత్రణపై, కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలపై సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్, ఆఫీస్ బేరర్లు అరవింద్, సాయి, నరేష్, ఉప్పల్ మండల అధ్యక్ష, కార్యదర్శి విద్యా సాగర్, వినయ్ నాయకులు వినయ్, శివ, బన్నీ, భరత్, కర్ణాకర్, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై పోలీసులకు శిక్షణ



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధ్రువ ఇంజనీరింగ్ కళాశాలలో బుధ వారం నూతన నేర చట్టాలపై శిక్షణ తరగ తులు నిర్వహించారు. ఇందులో మేడ్చల్ డివిజన్ పరిధిలోని మేడ్చల్, సూరారం, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీఐలు, 30మంది పోలీసులు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మేడ్చల్ జోన్ అదనపు డీసీపీ నర్సింహరెడ్డి, ఏసీపీ బి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై కొత్త చట్టాలను అమలుకు పోలీసులకు సూచనలు చేశారు.



ఎన్ఆర్ఐఎఫ్‌లో అనురాగ్ యూనివర్సిటీకి 100వ ర్యాంక్



- అనురాగ్ సెట్ టాప్ 10వ ర్యాంక్
- విద్యార్థులకు మెమొంటో అందజేత
- అనురాగ్ యూనివర్సిటీ సీఈవో నీలిమ

నవతెలంగాణ-ఘట్కేసర్

అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఆర్ఐఎఫ్‌లో 100వ ర్యాంక్ సాధించిందని సీఈవో నీలిమ పేర్కొన్నారు. బుధవారం ఘట్కేసర్ మండలం వెంకటపూర్ గ్రామంలో ని అనురాగ్ యూనివర్సిటీలో మొదటి 10వ ర్యాంక్ వరకు విద్యార్థులకు అనురాగ్ అవార్డు సెర్మనీ నిర్వహించా రు. ఈ సందర్భంగా సీఈవో నీలిమ మాట్లాడుతూ.. అనురాగ్ యూనివర్సిటీలో చదువుతో పాటు సమగ్రమైన అన్ని కోర్సులు యూనివర్సిటీకి న్యాక్ గుర్తింపు ఉందన్నా రు. అనేక మంది విద్యార్థులకు ఉద్యోగాలు రావడమే కాకుండా ఉన్నతమైన చదువుల్లో కొనసాగుతూ..దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని పేర్కొన్నారు. రెండేం డ్లు తల్లిదండ్రులు ఏ విధంగా పిల్లల ఆలనా పాలన చూసుకుంటారో అదే విధంగా ఈ నాలుగేండ్లు విద్యార్థులను చూసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. బాలాజీ రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. విద్యార్థులు అనేక ప్రయోగాలు చేయాలని ఓటమితో కృంగి పోకుండా ముందుకు సాగాలన్నారు. అనురాగ్ యూనివర్సిటీలో థియరీ కన్నా ప్రాక్టికల్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ప్రొఫెసర్ ముక్తారెడ్డి మాట్లాడుతూ..మెడిట్ స్కాలర్ షిప్ వచ్చిన విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలని, 75శాతం అటెండన్స్ మైంటైన్ చేయాలని కోరారు. అడ్మిషన్ డైరెక్టర్ మహిపాతి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ..ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనురాగ్ యూనివర్సిటీ ఫ్యామిలీలోకి అడుగు పెడుతున్న నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి. విష్ణుమూర్తి, డీఈఏన్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీర్ ప్రొఫెసర్ నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వధశాలకు తరలిస్తున్న ఆవులు పట్టివేత



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని జాతీయ రహదారి 44పై వధించడానికి తరలిస్తున్న ఆవులను పట్టుకున్నారు. ఈ సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ నుంచి డీసీఎం వాహనంలో 40 ఆవులు తరలిస్తున్నారని సమాచారంతో గో రక్షాదళ్ నాయకులు శ్రీధర్ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలో బుధవారం తెల్లవారుజామున 5గంటల ప్రాంతంలో పట్టుకుని స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం ఆవులను పట్టణంలోని ఓ గోశాలకు పోలీసుల బందోబస్తు మధ్య తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత నూనెముంతల రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యథేచ్ఛగా గోహత్యలు జరుగుతున్నాయన్నారు. ప్రతినిత్యం వందలాది లారీల్లో ఆవులను వధశాలలకు తరలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు కేవలం పోలీస్‌లకు మాత్రమే ఆవుల వాహనాలను అప్పగించడం మాత్రమే జరిగిందని, ఇకమీదట ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే వాహనాలను తలగబెడతామని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గో రక్షాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కాల్‌సింగ్, హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు శంకర్ యాదవ్, కార్యవర్గ సభ్యుడు సచిన్, తదితరులు పాల్గొన్నారు.



విత్తనాల కోసం రైతులను క్యూలో నిలబెట్టిన ఘనత కాంగ్రెస్‌దే..

- ప్రజలు కోరుకున్న మార్పు ఇదేనా..
- రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వమూ బాగు పడలేదు



నవతెలంగాణ-ఘట్కేసర్

విత్తనాల కోసం రైతులను క్యూలో నిలబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ..మార్పు రావాలి అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఐదు నెలల్లోనే తన పరిపాలనా వైఫల్యాలు బయట పడుతున్నాయని పేర్కొన్నారు. విత్తనాల కోసం రైతులను క్యూలైన్ లో నిలబెట్టి వర్షాకాల సీజన్‌లో రైతుల విలువైన సమయాన్ని వృథా చేశారని పేర్కొన్నారు. విత్తనాల కోసం లైన్లలో నిలబెట్టే దుస్థితికి దిగజార్చడం సిగ్గుచేట్టన్నారు. ఇదే విషయంపై నిలదీసిన రైతులపై పోలీసులతో లాఠీ ఛార్జీ చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయకుండా మిల్లర్లతో కుమ్మక్కై రైతుల కష్టాన్ని దళారులతో దోచుకుతినడం ఏంటని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. గడిచిన పదేండ్లలో కేసీఆర్ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశాడని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి అదే దారిలో పోతుండడంతో రైతుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉన్న కష్టాలే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నాయని మండిపడ్డారు.

అభిషేక్ యాదవ్ జ్ఞాపకార్థం అనాథాశ్రమంలో అన్నదానం



నవతెలంగాణ-శామీర్‌పేట

మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడ పరిధిలోని అనాథాశ్రమంలో బుధవారం ఉమ్మడి శామీర్ పేట మండల మాజీ ఎంపీపీ బొల్లెబోయిన చంద్రశేఖర్ యాదవ్ సోదరుడి పెద్ద కుమారుడు అభిషేక్ యాదవ్ జ్ఞాపకార్థం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. కాగా తూంకుంట మున్సిపల్‌కు చెందిన చంద్రశేఖర్ యాదవ్ (మాజీ ఎంపీపీ) సోదరుడు సుభాష్ యాదవ్ పెద్ద కుమారుడు అభిషేక్ యాదవ్ గతేడాది రోడ్డు ప్రమాదంలో మరణించాడు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజు యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన



నవతెలంగాణ-శామీర్‌పేట

అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న రుద్ర బోయిన మహేందర్ కుటుంబానికి న్యాయం చేయాలం టూ తుర్కపల్లి గ్రామస్తులు, కటుంబ సభ్యులు బుధవా రం తుర్కపల్లి జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. తుర్కపల్లి గ్రామానికి చెందిన రుద్రబోయిన మహేందర్ ముదిరాజ్‌కు అప్పు ఇచ్చిన వ్యక్తి అప్పు కట్టాలని వత్తిడి చేయడంతో మహేందర్ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. కాగా మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని పోలీసులు హామీ ఇస్తూ అలాగే చట్టపరంగా చర్యలు తీసుకుం టామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

టిప్పర్ లారీ యాక్టివా ఢీ.. ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-జవహర్‌నగర్

టూవీలర్ యాక్టివా ను టిప్పర్ లారీ ఢీ కొట్టిన సంఘ టన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న రవి (41) నరేష్ (33) ఇద్దరూ కలిసి యాక్టివా బైక్ పై కలెక్టర్ ఆఫీస్ నుంచి జవహర్ నగర్ మున్సిపల్ ఆఫీస్‌కు వెళ్తుండగా మల్కారం చౌరస్తా వద్ద టిప్పర్ లారీ యాక్టివాను ఢీకొట్టగా నరేష్ తల, నోటికి రక్త గాయాలయ్యాయి. రవి కుడి చేయి భుజం వరకు పూర్తిగా తెగి పోయి పక్క ఎముకలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్‌లో మెరుగైన చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. మున్సిపల్ కమిషనర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

గురువారం | మే 30, 2024 | www.navatelangana.com



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ 128 డివిజన్, భగత్ సింగ్ నగర్, హెచ్ఎంటిలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్‌ని తన నివాసం వద్ద బుధవారం కలిసి, జూన్ 2వ తేదీన జరిగే ఆలయ ప్రథమ వార్షికోత్సవానికి రావలసిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సాంబయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఫతేనగర్‌లో గంజాయి విక్రయిస్తున్న మహిళ అరెస్ట్

- 1.57 కిలోల గంజాయి పట్టివేత, రిమాండ్ కు తరలింపు

నవతెలంగాణ-బాలానగర్



పారిశ్రామిక వాడల్లో బాలానగర్ ఫతేనగర్ ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న మహిళను బాలానగర్ ఎక్సైజ్ రాష్ట్ర టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫతేనగర్ ఎల్బీఎస్ నగర్‌కు చెందిన షేక్ జామీన్ కొంతకాలంగా ఇంట్లో గంజాయి విక్రయిస్తుంది. పురానాపూల్ నుంచి తక్కువ ధరకు గంజాయి తీసుకొచ్చి రూ.300, రూ.500 ప్యాకెట్లు తయారుచేసి అమ్ముకుని సొమ్ము చేసుకుంటుంది. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్టీఎఫ్ ఎస్ఐ బి.బాలరాజు ఆధ్వర్యంలో దాడి చేసి 1.57 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆమెపై కేసు నమోదు చేసుకుని బాలానగర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దాడిలో హెచ్సీ యాదగిరి, కానిస్టేబుళ్లు సంతోష్ అరుణ్ పాల్గన్నారు. గంజాయిని పట్టుకున్నందుకు ఈఎస్ ప్రదీప్ రావు సిబ్బందిని అభినందించారు.

ట్రాఫిక్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి



- ట్రాఫిక్ సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే అరెకే పూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ప్రజలకు ట్రాఫిక్ పైన అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయ నగర్ కాలనీ, నవోదయ కాలనీలలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, తీసుకోవాల్సిన చర్యల పై ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కానీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సూచించారు. కాలనీలలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలియచేసారు. అవసరం ఉన్న చోట విభాగిణిలు ఏర్పాటు చేయాలని, రోడ్డు మళ్లింపు చర్యలను తీసుకోవాలని తెలిపారు. రోడ్డు దాటే వద్ద సూచిక బోర్డులు పెట్టాలని వాహనాల రద్దీ వలన ఉదయం పూట, సాయంత్రం పూట రహదారులు నిత్యం రద్దీగా మారి కాలనీల వాసులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్య చాలా తీవ్రంగా ఉందని, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు ట్రాఫిక్ వలన నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. ప్రజలకు సుఖవంతమైన, ట్రాఫిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని, కాలనీ వాసులు కూడా సహకరించాలని ఎమ్మెల్యే తెలియ చేసారు. అందరి సహకారంతో ట్రాఫిక్ సమస్య కు పరిష్కారం చూపెట్టి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని ఎమ్మెల్యే అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, సత్యనారాయణ, నవీన్, స్వరూప, లావణ్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటాలే మాసుంకు నివాళి

- ఎంసీపీఐ(యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్

నవతెలంగాణ-సిటీబ్యూరో/జగద్గిరిగుట్ట





దేశంలో ప్రజలకు ఎదురవుతున్న ప్రజా సమస్యల పరిష్కారానికి వామపక్షాల ఐక్యతతో కూడిన ప్రజా పోరాటాలు చేయడమే ఎస్కే మాసంకి నిజమైన నివాళి అని ఎంసీపీఐ (యూ) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ అన్నారు. ఎంసీపీఐ(యూ) కమిటీ సభ్యులు అమరజీవి ఎస్.కె.మాసం సంతాప సభను కుత్బుల్లాపూర్ గాంధీనగర్‌లోని ఠాగూర్ హైస్కూల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య వక్తగా విచ్చేసి మాసం చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించి మాట్లాడారు. దేశంలో పదేండ్లుగా బీజేపీ పరిపాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత కాంగ్రెస్ పాలన దేశ ఆర్థిక విధానాన్ని విచ్చిన్నం చేయగా. బీజేపీ పాలన పెట్టుబడిదారి ఆర్థిక విధానాన్ని మరింత బలోపేతం చేసిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కార్మిక వ్యతిరేక విధానాలను తెచ్చాయనీ, ప్రజలపైన ధరల భారాన్ని మోపాయనీ, కార్పొరేట్ పెట్టుబడిదారీ విధానాలను అవలంబించడమే కాకుండా మతోన్మాద, కులతత్వ విధానాలతో ప్రజల మధ్య విద్వేషకర రాజకీయాలను పెంచి పోషించాయనీ, వీటిని మాసుం ఏనాడో వ్యతిరేకించి ప్రజలకు కార్మికులకు బోధించేవారు అని గుర్తు చేశారు. పాలకవర్గాలకు వ్యతిరేకంగా మాసుం పోరాట స్ఫూర్తితో పాలకవర్గాలపై ప్రజా పోరాటాలను బలోపేతం చేసిన రోజే ఆయన కు ఘనమైన నివాళి అని ముగించారు. ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి మాట్లాడుతూ ఓంకార్ పోరాట స్ఫూర్తితో గాంధీనగర్ ప్రాంతంలో అనేక పరిశ్రమల్లో యూనియన్లు స్థాపించారనీ, కార్మికులకు, సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలకు వారధిగా ఉండి ఎంసీపీఐ(యూ) పోరాటాలను బలోపేతం చేశారని కొనియాడారు. మాంసం పేద కుటుంబంలో పుట్టి కమ్యూనిస్టు పార్టీ జెండాను చివరి వరకు వదలకుండా మార్క్సిజం లెనినిజం సైతాంతిక అవగాహనతో నిజమైన వామపక్ష ఐక్యత కోరుకునే కమ్యూనిస్టు పార్టీ ఎంసీపీఐ (యూ) విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని గుర్తు చేశారు. ప్రజలకు ఆర్థిక, రాజకీయ, సామాజిక, సమనయం జరగాలని చివరి వరకు తపించారనీ, ఆయన లేని లోటు ప్రజా ఉద్యమాలు, శ్రామికవర్గ ప్రజలకు ఎనలేనిదన్నారు. నీతి నిజాయితీ నిబంధనం గల మాంసం ఆశయాలకు అనుగుణంగా ఎంసీపీఐ(యూ) తగిన కార్యక్రమాలు రూపొందించుకుని వారి స్ఫూర్తిని మరింత కొనసాగిస్తామని తెలిపారు. ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎండి యూసుఫ్, ఏఐఎడబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న, ఏఐసీటీయూ జాతీయ వర్కింగ్ మెంబర్ గోనె కుమారస్వామి, రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి వరప్రసాద్, మార్క్స్ భావజలవాది బీవీ రెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.సత్యం, ఏఐఎఫ్‌డీడబ్ల్యు రాష్ట్ర కోశాధికారి తాండ్ర కళావతి, ఏఐసీటీయూ రాష్ట్ర నాయకులు బిర్జు సింగ్, సత్యనారాయణ, జన విజ్ఞాన వేదిక మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కె బురాన్, ఎంసీపీఐయూ రాష్ట్ర కమిటీ సభ్యులు జి.మల్లేష్, కిష్టయ్య, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదన్ శెట్టి రమేష్, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు అంగడి పుష్ప, పల్లె మురళి, ఈ దశరథ్ నాయక్, వై.రాంబాబు, సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి లక్ష్మణ్, సీపీఐ మండల కార్యదర్శి మహేష్, ఎంసీపీఐ(యూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నాయకులు రవీందర్‌గౌడ్, డి.రేణుక, జి.శివాని, సుల్తానా బేగం, రజియా బేగం, లలిత పార్వతి, డప్పు రాజు, బి.సురేష్,మూర్తి, వెంకటేష్, సుభాని, మగ్దుల్, ఠాగూర్ హై స్కూల్ కరస్పాండెంట్ సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిచిన వారిపై చర్యలు తప్పవు

- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్



కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలను ఎవరు ఉల్లంఘించినా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హెచ్చరించారు. ప్రజాపాలన, అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ఈ మేరకు బాలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యక్రమాలను అభివృద్ధికి తీసుకునే చర్యలను వివరించారు. జేఎన్‌టీయూ హైటెక్ సిటీ రహదారిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం మెట్రో రైల్ ఏర్పాటు కానీ, స్కై బస్సు ఏర్పాటు గానీ, చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువులను కబ్జాదారుల నుంచి కాపాడుతామని, తద్వారా వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.10 కోట్లు విడుదల అయ్యాయని, ఎన్నికల కోడ్ ముగియగానే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ నిధులను అధికంగా రోడ్లు, పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తామన్నారు. త్వరలో కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ జరుగుతుందన్నారు. అందరి అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. కొందరు నాయకులు పార్టీ పేరు చెప్పి, వసూళ్ల దందాకు తెర లేపారని అలాంటి వారిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని, వారిని పార్టీ సస్పెండ్ చేస్తుందని బండి రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కోప శెట్టి దినేష్ పాల్గొన్నారు.

అవినీతి పరులపైన చర్యలు తీసుకోవాలి

- ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మారపు శ్రీకాంత్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



అవినీతి పరులపైన తగు చర్యలు తీసుకోవాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మారపు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్‌టీయూహెచ్ మాజీ వీసీ కట్ట నరసింహ రెడ్డి పూర్తి అండదండలతో అధర్మానికి శ్రీకారం చుట్టిన ప్రొఫెసర్ అరుణ కుమారిని వెంటనే బర్తరఫ్ చెయ్యాలన్నారు. జేఎన్‌టీయూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఉకులపతి, రిజిస్ట్రార్లకు జేఎన్టీయూ హైదరాబాద్ విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం సంచాలకురాలు ప్రొఫెసర్ అరుణ కుమారి పైన పరీక్షల విభాగంలో మాజీ ఉపకులపతి ఆధ్వర్యంలో... భారీ మొత్తంలో నగదు బదిలీ, కోట్ల రూపాయల తర్జుమా జరిగింది అని ఆరోపణలు గుప్పుమంటున్నాయన్నారు. పరీక్ష పత్రాల మూల్యాంక నం వాళ్లకు సంబంధించిన వాళ్లను పెట్టుకుని చేపించి, డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. వీళ్ల ఆగడాలకు అడ్డుకట్ట గా ఎవరైనా ఉంటే వారి సహకరించని ఒక అదనపు పరీక్షల నియంత్రణ అధికారినీ మూడు నెలలు అవ్వకముందే ఆమెను మాజీ ఉప కులపతికి చెప్పి పదవి నుండి తీపించిందన్నారు. ప్రొ.అరుణ కుమారికి కావల్సిన వాళ్లకు డబ్బులు తీసుకుని అన్ని రకాల పరీక్షల విభాగంకు చెందిన డ్యూటీలు వేస్తున్నారన్నారు. మాజీ ఉపకులపతికి దగ్గరగా వ్యవహరించి, ఇలాంటి అనైతికమైన పనులు చేసినందుకు గాను, అరుణ కుమారికి ఎటువంటి అనుభవం లేకున్నా పీజీఈ సెట్ కు కన్వీనర్‌గా నియమించారు. కావున ఇన్‌చార్జి ఉపకులపతి బుర్రా వెంకటేశంకి ఉన్నత స్థాయి కమిటీ వేయాలని విన్నవించారు.

తారకరామారావు జయంతి వేడుకలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా వసంత నగర్‌లో గల ఎన్టీఆర్ విగ్రహానికి కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా బాలాజీ నగర్‌లో కేక్ కట్ చేసిన అనంతరం బలుసు సుధీర్ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్...

జలమండలి ఉద్యోగి కుమారుడికి ఇంటర్నేషనల్ కరాటేలో గోల్డ్ మెడల్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఉద్యోగి కుమారుడు అంతర్జాతీయ కరాటే పోటీలో గోల్డ్ మెడల్ సాధించాడు. డివిజన్ -8లో టీజీ-2గా పనిచేస్తున్న పురాన్ సింగ్ కుమారుడు శంశాక్ సింగ్ మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ -2024 పోటీల్లో విజేతగా నిలిచి బంగారు పతకం సాధించాడు. శశాంక్‌ను జల మండలి ఎండీ సుదర్శన్ రెడ్డి ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ కరాటే పోటీల్లో 27 దేశాల నుంచి పిల్లలు పోటీ పడగా మన దేశం తరఫున శశాంక్ గోల్డ్ మెడల్ సాధించాడు. శశాంక్ సింగ్‌కు ఇప్పుడు ఎనిమి దేళ్లని అయిదేళ్ల నుంచి శిక్షణ ఇస్తున్నట్లు తండ్రి పురాన్ సింగ్ తెలిపారు.

రేపు శ్రీ భారతి మ్యూజిక్ అకాడమీ వార్షిక వేడుకలు

నవతెలంగాణ-కల్చరల్

ఈ నెల 31న శ్రీ భారతి మ్యూజిక్ అకాడమీ 24 వ వార్షిక వేడుకలు శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై నిర్వహిస్తున్నట్టు సంస్థ నిర్వాహకులు చింతలపాటి సురేష్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంలో శ్రీ భారతి ఫౌండేషన్ లోగో ఆవిష్కరిస్తారని చెప్పారు. ముఖ్య అతిథిగా సీబీఐ న్యాయ స్థానం విశ్రాంత న్యాయ మూర్తి జస్టిస్ నాగ మారుతీ శర్మ పాల్గొనే సభలో ప్రముఖ లలిత సంగీత స్వర కర్త ములగలేటి గోపాల కష్ణను శ్రీ భారతి జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించి లలిత సంగీత భారతి బిరుదును ప్రదానం చేస్తారన్నారు. కవి డాక్టర్ ఎం కె రాము అధ్యక్షత వహించే సభలో తిరుమల గ్రూప్ నంగునూరి చంద్ర శేఖర్ రాజేశ్వర రెడ్డి, వడ్డి సుబ్బారావు, ఎన్. సి శ్రీనివాస్ తదితరులు అతిథులుగా పాల్గొంటారన్నారు. ఈ సందర్భంలో శ్రీ భారతీయం పేరిట సురేష్ నిర్వహణలో సురేఖ వీ. కె దుర్గ ఆమని అమత వల్లి తదితరులు చే అధ్యాత్మిక, సమాజిక,తత్వ ప్రబోధ చైతన్య గీతాల గాన విభావరి ఉంటుందని ఆయన చెప్పారు.

పేదల మరుగుదొడ్లు కూల్చడం అన్యాయం



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ 5వ వార్డులో 30 సంవత్సరాల క్రితం కట్టిన మరుగుదొడ్లను అధికారులు రోడ్డుకు అడ్డంగా ఉన్నాయనే నెపంతో కూల్చడం అన్యాయమని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. కూల్చిన ప్రాంతాన్ని బుధవారం సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డ్రయినేజీ, రోడ్డు వేసినప్పుడు ఇబ్బంది ఏమీ లేదని, అధికారులు హడావిడిగా ఇరుకు రోడ్లని చెప్పి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చివేయ్యడం దారుణమన్నారు. దీని వెనుకాల స్థానిక బీఆర్ఎస్ కౌన్సిలర్ ప్రోద్బలం ఉందని స్థానికులు చెపుతున్నారన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌ను సీపీఐ నాయకులు కలిశారు.సీపీఐ నాయకులు మాట్లాడుతూ స్థానికులే మాట్లాడి కూల్చివేసుకున్నారని తమకు సంబంధం లేదు అనే విదంగా కమిషనర్ మాట్లాడారని తెలిపారు. వెంటనే పేదలకు న్యాయం చెయ్యాలని లేకపోతే బాధ్యుల పై చర్య తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,సీపీఐ కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు రాములు, సీపీఐ నాయకులు ప్రభాకర్, శాఖ కార్యదర్శి భిక్షపతి పాల్గొన్నారు.

గుంతలమయంతో ప్రమాదాలు.. పట్టించుకోవాలని ఆందోళన



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ వార్డ్ కార్యాలయం ప్రధాన రోడ్డుపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయని, అయితే ఈ రోడ్డులో డ్రయినేజీ గుంతలమయం ఇరుకు రోడ్డు కారణంగా నిత్యం వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని మల్లంపేట్ నివాసితులు బుధవారం ప్ల కార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలకు గురవుతున్న రోడ్లపై అధికారులు ప్రజా ప్రతి నిధులు రోడ్డు విస్తరణ వేగవంతం చేసే చర్యలు చేపట్టాలని ట్రాఫిక్‌తో ప్రమాదాలకు గురికాకుండా చూడలన్నారు. రోడ్డు వెడల్పులో భాగంగా అస్తవ్యస్తమైన డ్రయినేజీ వ్యవస్థను ఆర్అండ్‌బీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవాలని వెంటనే అండర్ గ్రౌండ్ పైప్ లైన్లు అమలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

బాచుపల్లి చౌరస్తా మొదలు బస్టాండ్ స్టాండ్ వరకు రోడ్డు విస్తరణ చేపడుతున్నారని, సదరు కాంట్రాక్టర్ కంకర, దుబ్బతో నెలల కారణంగా చేపట్టుచున్నారన్నారు. అలాగే మల్లంపేట వచ్చేసరికి ఇరుకు రోడ్లకు తోడుగా డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా గుంతలమయంతో ఉందన్నారు. రింగ్ రోడ్డులో వెళ్లేందుకు అనేక వాహనాలు ప్రయాణిస్తుంటాయని ట్రాఫిక్‌తో నరకయాత న తోపాటు రోడ్డుపై దుబ్బ పొగ మంచులాగా రావడంతో ఎదురు వచ్చే వాహనాలు సైతం కనపడకుండా ఉంటాయని తెలిపారు. తరచూ ప్రమా దాలు చోటు కుంటున్నాయన్నారు. మున్సిపల్ అధికారులు తమ పరిధిలో రోడ్లు పనులు రావని ఆర్అండ్‌బీ అధికారులు చేపట్టాలని అంటున్నారని.. ఇలా ఒకరిపై ఒకరు నిందించు కుంటూ కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవాలని మల్లంపేట్ వాసులు కోరుతున్నారు.

సురవరం ప్రతాపరెడ్డి విశేష సాహితీ సేవ



నవతెలంగాణ-కల్చరల్

తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వానికి సురవరం ప్రతాపరెడ్డి విశేష సాహితీ సేవ చేశారని ప్రముఖులు అన్నారు. గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న శతాబ్ది మహనీయులు యాదిలో భాగంగా తెలంగాణ సాహితీ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి సంస్మరణ సమావేశం బుధవారం నిర్వహించారు. ప్రముఖ కవి పెద్దూరి వెంకట దాసు మాట్లాడుతూ న్యాయవాదిగా సామాజిక వేత్తగా సంపాదకునిగా తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన ఉద్యమ కారుడిగా ప్రతాప రెడ్డి చరిత్ర పాఠ్య పుస్తకాలో పొందుపరచి భవిష్యత్ తరాలకు అందించే ప్రయత్నం చేయాలని కోరారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించి మాట్లాడారు. గోల్కొండ పత్రిక సంపాదకుడుగా తెలంగాణ కవులు సాహితీవేత్తలను వెలుగులోకి తెచ్చిన సురవరం ప్రతాపరెడ్డి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా కూడా మన్నన పొందారని తెలిపారు. ఆయన జీవితం నేటి రాజకీయ వేత్తలకు ఆదర్శం కావాలి అన్నారు. వేదిక పై వై ఎస్ ఆర్ మూర్తి, కామత్ శ్రీమణి, అభినందన, భవాని పాల్గొన్నారు.

జూన్ 1న శాస్త్రీయ నాట్య సంగీతం పై సోదాహరాణ ప్రసంగం



నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ నవ్య నాటక సమితి కొన్ని నెలలుగా నేటి తరానికి శాస్త్రీయ నాట్య సంగీత రీతుల పై ప్రముఖుల ప్రసంగాలు పరంపర నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జూన్ 1 వ తేదిన శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై ప్రముఖ శాస్త్రీయ గాయని, కేంద్ర సంగీత నాటక అకాడమీ ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ సంగీత యువ పురస్కార గ్రహీత శ్వేత ప్రసాద్‌చే నత్య సంగీతం పై ప్రసంగం ఏర్పాటు చేసినట్టు సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయ కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికను సంస్థ కార్యాలయంలో నత్య గురువులు సుధా మాల, ఇందిరా, హేమ, వాణీ రమణ, శ్రీలత నారప రాజులతో కలసి విజయకుమార్ విడుదల చేశారు. కార్యక్రమానికి అతిథులుగా రాష్ట్ర ఖజానా లెక్కల శాఖ ఉప సంచాలకులు వసుంధర, ఆనంద మోహన్, డాక్టర్ నందూరి విద్యారణ స్వామి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

'ఓయూలో కోర్సులు మూసివేయడం లేదు'

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పలు కోర్సులను మూసివేస్తున్నట్టు వచ్చిన వార్తలు నిరాధారమైనవని వర్సిటీ ఓ ప్రకటనలో తెలిపింది. పర్షియన్, మరాఠీ, కన్నడ, అరబిక్, థియేటర్ ఆర్ట్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులను మూసివేస్తున్నట్టు కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలను ఈ సందర్భంగా అధికారులు ఖండించారు. కోర్సుల రద్దుపై ఎలాంటి చర్చగాని, నిర్ణయం గాని తీసుకోలేదన్నారు. ఈ పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాముల్లో దేనినైనా అభ్యసించడానికి ఆసక్తి ఉన్న విద్యార్థులు, కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ) 2024కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ వెబ్ సైట్, లేదా నేరుగా సంబంధిత విభాగాన్ని సందర్శించాలని చెప్పారు. ఏదైనా కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఉత్సాహం చూపించని సందర్భంలో దరఖాస్తుల సంఖ్యను బట్టి ఎలాంటి ప్రవేశపరీక్ష నిర్వహించకుండానే ప్రవేశాలు నిర్వహించే సంప్రదాయం ఉందని గుర్తు చేశారు. ఓయూకు సంబంధించిన ఏదైనా సమాచారం కోసం అధికారిక వెబ్ సైట్‌ను అనుసరించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచించారు.

బాధితురాలికి కార్పొరేటర్ పరామర్శ



నవతెలంగాణ-ఓయూ

ఇటీవలే ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో అనుకోకుండా మహిళా మోర్చా సభ్యురాలు జ్యోతికి ప్రమాదం జరిగి చెయ్యి విరిగిన విషయం తెలిసిందే. ఆ సమయంలో హబ్సిగూడ కార్పొరేటర్ చేతన హరీష్ ఆమెను తీసుకెళ్లి సర్జరీ చేయించారు. ఇదిలా ఉండగా కార్పొరేటర్ చేతన హరీష్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డిలు బుధవారం జ్యోతి నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. వారితో పాటు మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ అనిత పద్మా రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పద్మ, బీజేపీ హబ్సిగూడ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లతా రెడ్డి, మహిళా నాయకురాళ్లు ఉన్నారు.



జూన్ 2 వేడుకలను కన్నుల పండుగగా నిర్వహిస్తాం

- నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ - బంజారాహిల్స్/ఓయూ

కనుల్ల పండుగగా జూన్ రెండున రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. జూన్ 2న పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించిన సభ ప్రాంగణం ఏర్పాట్లను ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఖైరతాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ డాక్టర్ సి.రోహిన్ రెడ్డిలతో కలిసి బుధవారం మేయర్ దగ్గరుండి పర్యవేక్షించారు. నిర్వాహకులకు దిశ నిర్దేశ్యం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలాల నుంచి విచ్చేసే ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు. స్టేజీ ఏర్పాట్లు, విద్యుత్, బారికేడ్లు, మంచి నీటి సరఫరా, ఎల్ఈడీ స్క్రీన్లు, మైక్ సిస్టమ్ తదితర అంశాల గురించి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి,లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో

జూన్ 10లోగా పనులు పూర్తి చేయాలి

- ప్రత్యేక అధికారులు ప్రతి రోజూ 3,4 పాఠశాలలు సందర్శించి నివేదిక వాట్సాప్‌లో సమర్పించాలి
- అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు చేపట్టక ముందు, పనులు చేపట్టిన తర్వాత పాఠశాల ఫోటోలు పంపాలి
- పాఠశాలల ప్రారంభం రోజున బెలూన్స్ పెట్టి పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో సమూల మార్పు తెచ్చేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన జూన్ 10లోగా పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన డ్రింకింగ్ వాటర్, మైనర్ రిపేర్స్, టాయిలెట్స్, విద్యుదీకరణ, బాలికల కోసం కొత్తగా టాయిలెట్స్ ఏర్పాటు పనుల పురోగతి, బడిబాట, టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సమూలమైన మార్పులు తెచ్చేందుకు చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలలో చేపట్టిన పనులను లక్ష్యం నిర్దేశించుకుని జూన్ 10లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనలో భాగంగా 384 చేపట్టిన తాగునీరు, టాయిలెట్స్, మైనర్ రిపేర్లు, బాలికల కోసం టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తయినవి, ఇంకా ఎన్ని చేపట్టవలసి ఉన్నవి, ఎప్పటిలోగా పూర్తి చేస్తారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జూన్ 4 వరకు ఎన్ని పూర్తి అవుతాయి, జూన్ 7వరకు ఎన్ని, జూన్ 10 వరకు ఎన్ని పూర్తి అవుతాయి ప్రణాళిక రూపొందించుకొని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. జూన్ 3 నుంచి పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టాలని ముఖ్యంగా ఇస్లాం ఏరియాలోని పిల్లలు బడిబాట పట్టేలా ప్రధానోపాధ్యాయులు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు పెద్ద ఎత్తున చేరేటట్టు చూడాలన్నారు. ఆరు సంవత్సరాల నుండి పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో ఎన్రోల్ అయేటట్టు చూడాలని, డ్రాప్ అవుట్ లేకుండా తగు చర్యలు చేపట్టాలని సీడీపీఓలను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలను ప్రారంభం రోజున బెలూన్స్ పెట్టి పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలని, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్ పంపిణీ జరగాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత కేశవ్, కదిరవన్ పాలాని, డీఈఓ ఆర్. రోహిణి, టీజీఈడబ్ల్యుఐడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షఫీ మియా, టీజీఎమ్ఎస్ ఐడీసీ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చలప తి రావు, నాయుడు, ప్రత్యేక అధికారులు, డిప్యూటీ ఐ ఓఎస్, డిప్యూటీ ఈఓలు, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు చట్టసభల్లో ప్రాధాన్యతనివ్వాలి



- బీసీలంతా ఏకతాటిపైకి రావాలి
- జాతీయ బీసీ చైతన్య సమితి జాతీయ అధ్యక్షులు పి.రమణ, రాష్ట్ర అధ్యక్షులు భయ్యా వెంకట నరసింహారాజ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని తద్వారా జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు సర్పంచులుగా అవకాశం కల్పించినట్టు అవుతుందని జాతీయ బీసీ చైతన్య సమితి జాతీయ అధ్యక్షులు పి. రమణ, జాతీయ బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు భయ్యా వెంకట నరసింహారాజ్ సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏండ్లు గడిచిపోయినా రాజ్యాధికారంలో బీసీలకు సమాన వాటా దక్కకపోవడం శోచనీయమన్నారు. బీసీల వెనుకబాటుతనానికి గత పాలకులే కారకులని మండిపడ్డారు. ఇకనైనా బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. జాతీయ బీసీ చైతన్య సమితి జాతీయ అధ్యక్షులు పి రమణ మాట్లాడుతూ ఇదే వేదిక నుంచి రాష్ట్ర అధ్యక్షులుగా భయ్యా వెంకట నరసింహారాజ్ , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా ఎలిగేటి కృష్ణవేణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వినుకొండ సంధ్యలను నియమిస్తున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో యువ నాయకులు చలపతి సుమంతా చారి,సోలార్ సైంటిస్ట్ డాక్టర్ రమేష్ కల్లూరి పాల్గొన్నారు.



పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-ఓయూ

పెండింగ్‌లో ఉన్న రూ. 7,500 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. బుధవారం సచివాలయంలో విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంను ఆయన కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించినట్టు తెలిపారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న తరుణంలో ప్రవేశ పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించే సమయం వస్తోందని, విద్యార్థులు ఒక కళాశాల నుండి మరొక కళాశాలలోకి వెళ్లాలంటే ఒరిజినల్ సర్టిఫికేట్ తప్పకుండా కావాలన్నారు. కళాశాలల యాజమాన్యాలు స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ రాలేదు కాబట్టి పూర్తి ఫీజు చెల్లిస్తేనే ఒరిజినల్ ధ్రువపత్రాలు ఇస్తామని చెబుతున్నారన్నారు. దాంతో గత అనేక సంవత్సరాలు నుంచి పేద విద్యార్థులు ప్రధానంగా అణగారిన వర్గాలు విద్యార్థులు ప్రభుత్వం నుంచి ఉపకార వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం అయినా ఫీజులు అన్ని బకాయిలు లేకుండా విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని, విద్య సంవత్సరం నష్టపోకుండా చూడవలసిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు రవి కిరణ్ పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య నుంచే సంస్కృతం ఉండాలి



- సంస్కృత అకాడమీ డైరెక్టర్ నీలకంఠం

నవతెలంగాణ-ఓయూ

ప్రాథమిక విద్య నుంచే పాఠ్య ప్రణాళికలో సంస్కృతం ఉండాలని సంస్కృత అకాడమీ డైరెక్టర్ ఆచార్య నీలకంఠం అన్నారు. సంస్కృత అకాడమీ పక్షాన రెండు సంవత్సరాలుగా నడుపుతున్న సంస్కృతం ద్వారా ఆయుర్వేదం అనే డిప్లొమా తరగతుల ముగింపు కార్యక్రమం బుధవారం సంస్కత అకాడమీలో వైభవంగా జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయ అనుసంధానంతో రెండు సంవత్సరాలుగా నడిపిన ఆయుర్వేదం సంస్కృతం కోర్స్‌కు విశేష స్పందన లభించిందని తెలిపారు. సుమారు 200మంది ఈ కోర్స్ లో చేరారని చెప్పారు. సంస్కృతంతో పాటు ఆయుర్వేదంలో నిష్ణాతులైన వైద్యులను ఆహ్వానించి శిక్షణ ఇప్పించామన్నారు. ఉత్తరభారతంలో అన్ని రాష్ట్రాలలో అన్ని పాఠశాలల్లో ప్రాథమిక విద్య నుంచే సంస్కృతం ఉందని, తెలంగాణాలోనూ ప్రాథమిక విద్య నుంచే సంస్కృతం సబ్జెక్ట్ పెట్టాలని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నామని అన్నారు.

సంస్కృత విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ విద్యానంద ఆర్య మాట్లాడుతూ భారతీయ వైద్యవిధానమంతా సంస్కృతంలోనే ఉన్నదని, భారతీయ జీవనవిధానాన్ని తెలిపే సరల సంస్కృతం విద్యార్థులకు బాల్యం నుండే నేర్పిస్తే భారతదేశం వ్యాధిరహితదేశం అవుతుందని అన్నారు. ఆయుర్వేదంలో ప్రసిద్ధులైన డాక్టర్ సింహాద్రి, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ సురేఖ, డాక్టర్ రాజ్యలక్ష్మి అతిథులుగా పాల్గొని సంస్కృతానికి ఆయుర్వేదానికి భారతీయ సంప్రదాయానికి గల వైశిష్ట్యాన్ని వివరించారు. టెస్ట్ లేవీ లేకుండానే వ్యాధి లక్షణాలు తెలుసుకునే శక్తి భారతీయ ఆయుర్వేద శాస్త్రానికి ఉందని డాక్టర్లు తెలిపారు. సంస్కృత భాషను అనుసంధానం చేస్తూ ఆయుర్వేదం తరగతులు నిర్వహించే ఆలోచన ప్రశంసనీయమైనదని వారన్నారు. రెండేండ్లుగా ఈ కోర్స్ నిర్వహిస్తున్న డాక్టర్ సంతోష్ కుమార్ జోషి ఢిల్లీలోని భారతీయ సంస్కృత ప్రతిష్టాన్ వారిచే ముద్రింపబడిన పుస్తకం అత్యంత ప్రమాణపూర్వకమైనదని, విద్యార్థులంతా శ్రద్ధతో ప్రతిపాఠాన్ని అభ్యసించారని ఈ కోర్స్ నిర్వహించే భాగ్యం కలగడం అదష్టమని అన్నారు. కాకినాడ, రాజమండ్రి, గుంటూరు ఇత్యాది పట్టణాల నుంచి కూడ ఈ తరగతుల్లో చేరారని సంతోష్ కమార్ తెలిపారు. ఇటువంటి తరగతులు సంస్కృత అకాడమీ నిరంతరం నిర్వహించాలని, ఇది తమకుబాగా ఉపయోగపడిందని విద్యార్థులు చాలా మంది తెలిపారు. ఓయూలో ఔషధమొక్కల వనాన్ని ఏర్పాటు చేసే విధంగా విశ్వవిద్యాలయ అధికారులను కోరాలని సభలో పాల్గొన్న ఆయుర్వేద వైద్యులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సంస్కృత అకాడమీ ద్వారా ముద్రించిన మహమ్మద్ షా అనే ముస్లీం విద్వాంసుడు రచించిన సంగీతమాలికా అనే సంస్కృత పుస్తకాన్ని లోకార్పణం చేశారు.

గాజా మారణహోమానికి వ్యతిరేకంగా గొంతెత్తుదాం



- ఐఎఫ్‌టీయూ జాతీయ ఉపాధ్యక్షులు పి.ప్రసాద్
- ఓయూ పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు

నవతెలంగాణ-ఓయూ

గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మారణహోమానికి వ్యతిరేకంగా ప్రజలు,ప్రజాస్వామికవాదులు గొంతెత్తాలని ఐఎఫ్టీయు జాతీయ ఉపాధ్యక్షులు పి.ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు), ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సును నిర్వహించారు. దీనికి ప్రధాన వక్తలుగా సామాజిక, రాజకీయ కార్యకర్త సారా మాథ్యూస్, ఐఎఫ్టీయు జాతీయ ఉపాధ్యక్షులు పి.ప్రసాద్ హాజరై మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజల జాతి ఆకాంక్షలను అణచివేస్తూ, పాలస్తీనాపై బాంబు ,వైమానిక దాడులు చేస్తూ మారణ హోమాన్ని సృష్టిస్తున్నారన్నారు. ఇజ్రాయిల్ దురాక్రమిత దాడుల్లో పాలస్తీనా వైద్యులు చనిపోయారని, హాస్పిటల్స్,పాఠశాలలు, కళాశాలలు, లైబ్రరీలు, విశ్వవిద్యాలయాలు బాంబు దాడులలో ధ్వంసమై శిథిలాలుగా మిగిలాయన్నారు. ఇదిలా ఉండగా ఇజ్రాయిల్ తన దురాక్రమనను యదేచ్ఛగా సమర్థించుకుంటున్నట్లు ,తమరక్షణ కొరకే పాలస్తీనా ప్రజల పై దాడులు చేస్తున్నామని ఇజ్రాయిల్ చెప్పడం అంటే ప్రపంచ శాంతిని ప్రత్యక్షంగా ధ్వంసం చేయడమేనని, వీరి అసలు లక్ష్యం పాలస్తీనా ప్రజలను నిర్మూలించడమే అని అన్నారు. గాజాలో ఇప్పటివరకు దాదాపు 35 వేల మంది,ఆక్రమిత వెస్ట్ బ్యాంక్ లో ఇజ్రాయిల్ సాయుధ బలగాలచే వందలాది మంది పాలస్తీనియన్లు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆధునిక చరిత్రలో ఇది అతి పెద్ద మారణ హోమమని, ఇది నేటికీ కొనసాగడం అత్యంత విషాదకరం అన్నారు. పి.డి.ఎస్.యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జార్జి మిత్రులు బూర్గుల ప్రదీప్, ప్రొ. కొండా నాగేశ్వర్ మాట్లాడుతూ. ఈ మారణహోమం ద్వారా అమెరికా కంపెనీలు ఆయుధాలు సరఫరా చేసి ఆర్థికంగా లాభపడుతున్నాయన్నారు.

నేడు గాజాలో మరణించిన ప్రజలకు సామూహిక ఖననాలు జరుగుతు న్నాయనీ ఎప్పుడు, ఎక్కడ ఎలా ఉపద్రవం ముంచుకొస్తుందో, ఇంకా ఎన్ని వేల మంది మరణిస్తారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఈ మారణహోమానికి వ్యతిరేకంగా నిలబడాల్సిన భారత ప్రభుత్వం సరైన విధానాన్ని అవలంభించడం లేదని,ఇజ్రాయిల్ దురాక్రమణకు మద్దతిస్తున్నదని దీన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. గాజా ప్రజలు చేస్తున్న జాతి పోరాటానికి మద్దతు తెలుపుతున్నట్టు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్.యు, పివైఎల్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేష్, సాగర్, శ్రీకాంత్, కోల లక్ష్మీనారాయణ, పీఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, విద్యార్థి యువజన సంఘాల నాయకులు గౌతమ్ కుమార్, శ్రీకాంత్ , గొర్రెపాటి రమేష్, రవి, మస్తాన్, తిరుపతి,చరణ్, శ్రీనివాస్, సంతోష్ ,కార్తీక్ ,పవన్,పుష్ప,సంతోష,ఆసియా పాల్గొన్నారు.



ప్రభుత్వ స్థలం కబ్జా..

- గుడెసెలు వేసేందుకు యత్నం
- తొలగించిన ఖైరతాబాద్ రెవిన్యూ అధికారులు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

రహమత్ నగర్ డివిజన్, ఎస్పీఆర్ హిల్స్ టి.అంజయ్య నగర్ లో సుమారు 150 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి గుడిసెలు వేయాలని కొందరు యత్నించారు. దాంతో అసోసియేషన్ నాయకులు అడ్డుకొని బుధవారం రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం అధికారులు అక్కడికి చేరుకొని ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న గుడిసెలను తొలగించారు.

అనంతరం టి అంజయ్య నగర్ అసోసియేషన్ నాయకులు శివ ఆధ్వర్యంలో టి. అంజయ్య నగర్ కాకతీయ వైన్స్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కమ్యూనిటీ హాల్ కు కేటాయించాలని కోరుతూ రెవెన్యూ అధికారులకు, జీహెచ్ఎంసీ అధికారులకు వినతి పత్రం అందజేశారు.



చిరకాల మిత్రుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ' మనం సైతం' ఫౌండర్, ప్రముఖ సినీ నటుడు, డైరెక్టర్ కాదాంబరి కిరణ్ బుధవారం కలిశారు.
నవతెలంగాణ-జూబ్లీహిల్స్

కానిస్టేబుల్ అభ్యర్థులను శిక్షణకు పంపించాలి

- ఎంపీ ఆర్. కృష్ణయ్య



నవతెలంగాణ-బంజారాహిల్స్

సెలెక్ట్ అయిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులను వెంటనే శిక్షణకు పంపించాలని ప్రభుత్వాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధ'వారం అభ్యర్థులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

గత రెండు నెలల క్రితమే సెలెక్ట్ అయ్యి కోర్టు తీర్పు ద్వారా ఆడర్ల కాపీలు అందుకున్నప్పటికి ట్రైనింగ్‌కు అనుమతించకపోవడం విచారకరమన్నారు. దీంతో 70 మంది పోలీస్ అభ్యర్థుల కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయని తెలిపారు. ట్రైనింగ్ లేట్ చేయడం వల్ల ఏదైనా మెడికల్ సమస్య ఎదురైతే బోర్డు బాధ్యత వహించాలని, ఒకే లిస్టులో సెలెక్ట్ అయిన 150 మందిలో కేవలం 80 మందిని మాత్రమే ట్రైనింగ్‌కు పంపడం సరైన విధానం కాదన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడం పై ఆయన మండిపడ్డారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎంపికైన పోలీస్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెలెక్టెడ్ అభ్యర్థి జి. శ్రీనివాస్,నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు నీల వెంకటేశం, ఉద్యమకారులు అన్వర్,వయిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆమని ఫౌండేషన్ ఆధ్వర్యంలో

స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

యువతకు వాళ్ల కెరీర్లో స్థిరపడేందుకు సహకరించే విధంగా ఆమని ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ బుధవారం సోమాజిగూడలో నిర్వహించారు. యువత వారికి ఇష్టమైన రంగాల్లో స్థిరపడే విధంగా మెంటర్ ఆశాలత(ఎంఎస్ఎంఈ), సర్టిఫైడ్ ట్రైనర్ అరిషియా, కెరీర్ కన్సల్టెంట్ వారికి మార్గ నిర్దేశం చేశారు.

యువతకు ముఖ్యంగా ఉద్యోగం, వ్యాపారంలో కెరీర్ గైడెన్స్ తో పాటు వారికి అవసరమైన స్కిల్స్ పెంపొందించే విధంగా ప్రత్యేక అవగాహన కల్పిస్తూ ఆమని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఆమని వైస్ ప్రెసిడెంట్ భారతి, ట్రెజరర్ యమునాతో పాటు ఆమని ఫౌండేషన్ సభ్యులు భాగస్వా మ్యులయ్యారు. మరిన్ని వివరాలకు 9100563300 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రైలులో బాలికతో అసభ్య ప్రవర్తన.. హోంగార్డు అరెస్ట్

నవతెలంగాణ-అంబర్‌పేట

రైలు బోగీలో 15 ఏండ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన పోలీసు హోంగార్డును కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం రామంతపూర్‌లో నివాసముంటున్న సుబ్బయ్య కుమారుడు టి ప్రతాప్(43) ఆంధ్రప్రదేశ్ కడప జిల్లాలోని కోడూరు పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. నగరానికి చెందిన 15 ఏండ్ల బాలిక తల్లిదండ్రులతో కలిసి తిరుపతి నుంచి కాచిగూడ రైల్వే స్టేషన్ కు వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైల్‌లో ఎస్ -3 బోగీలో ఈనెల 28న ప్రయాణం చేసింది. అయితే బోగి లోని 48 సీట్‌లో బాలిక నిద్రిస్తుండగా . అదే సమయంలో అక్కడికి వచ్చిన హోంగార్డు టి ప్రతాప్ ఆమెతో అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక వెంటనే మేల్కొని ప్రతిఘటించింది. అయినా అతను అదే విధంగా ప్రవర్తించాడు.దాంతో బాలిక తండ్రి బుధవారం కాచిగూడ రైల్వే పీఎస్ లో ఫిర్యాదు చేశాడు. హోంగార్డు ప్రతాప్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు సీఐ ఎల్లప్ప తెలిపారు

అర్ధరాత్రి వరకు నిర్వహిస్తున్న హోటళ్లపై కేసు



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా సమయపాలన లేకుండా అర్ధ రాత్రి వరకు నిర్వహిస్తున్న పలు హోటళ్లు, పాన్ షాపుల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. హోటల్స్ గ్రీన్ బావర్చి, మెమో రెస్టారెంట్, బ్లూ బెల్ రెస్టారెంట్, ఈబాకో ఐస్ క్రీమ్ పార్లర్, పాన్ షాపులు, టీ షాపులు మొత్తం తొమ్మిదింటిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోనున్నట్టు బాచుపల్లి సీఐ ఉపేందర్ తెలిపారు. నిర్వాహకులను అరెస్టు చేశారు.

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

- పరేడ్ గ్రౌండ్‌లో వివిధ శాఖలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు
- షామియానాలు, మెడికల్ క్యాంపులు తాగునీటి సౌకర్యాలు..
- ట్యాంక్‌బండ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు, లేజర్ షో,



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. . రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యే ఈ ఆవిర్భావ వేడుకల నిర్వహణకు సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్‌లో వివిధ శాఖలు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టాయి. జూన్ 2న ఉదయం ముఖ్యమంత్రి గన్-పార్క్ లో అమరవీరుల స్థూపానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించిన అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే దాదాపు 20 వేలమంది పట్టె భారీ షామియానాలు ఏర్పాటు చేస్తున్నారు. వేసవి ఉండడంతో హాజరయ్యే ప్రజలకు, ప్రముఖులకు ఏమాత్రం ఇబ్బందులు లేకుండా ఉండేందుకు జాగ్రత చర్యలు చేపడుతున్నారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల క్యాంపుల ఏర్పాటు కూడా చేస్తున్నారు. తాగునీటి సౌకర్యాలు, తగు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్.ఈ.డీ స్క్రీన్ లు, కార్యక్రమ లైవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేశారు.

ట్యాంక్ బండ్ పై కనులపండగగా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ

జూన్ 2 వతేదీన సాయంత్రం ట్యాంక్ బండ్ పై పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కార్నివాల్, బాణ సంచా లేజర్ షో, ఫుడ్, గేమింగ్ స్టాళ్లను ఏర్పాటు చేశారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరవుతారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు ఉంటాయి. ప్రధాన స్టేజీ పై పలు శాస్త్రీయ, జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ' పై జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్, మిరుమిట్లు గొలిపే ఫైర్ వర్క్స్ ప్రదర్శన ఉంటుంది.

ట్యాంక్ బండ్ పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ స్టాళ్లలో రాష్ట్రంలోని హస్త కళలు, స్వయం సహాయక బృందాలు తయారు చేసే వస్తువులు, చేనేత ఉత్పత్తులు, నగరం లోని పలు ప్రముఖ హోటళ్ళచే స్టాళ్ళ ఏర్పాటు. చిన్న పిల్లలకు గేమింగ్ షో ల ఏర్పాటు చేశారు.





భూమిని పేదలకు ఇవ్వకుండా ప్రయివేటు యూనివర్సిటీకి ఎలా ఇస్తారు



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ పరిధి గాజులరామరం డివిజన్ సర్వే నెంబర్ 354 లో,ఇతర సర్వే నంబర్లలో ఉన్న ఎకరాల భూమిని కే.ఎల్.యూనివర్సిటీ కి కేటాయించడం దారుణమని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఈ.ఉమామహేష్ విమర్శించారు. బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ లేకపోవడంతో ఇన్‌వార్డ్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు సీపీఐ రాష్ట్ర నాయకులు కె.ఏసురత్నం,లు మాట్లాడుతూ పేద ప్రజలు, ఇండ్లు లేని వారికి 60 గజాల స్థలం ఇవ్వమంటే ప్రజలను అరెస్టు చేయించే అధికారులు,కోట్లాది రూపాయల వ్యాపారం చేసే వారికి స్థలం కేటాయించడం దుర్మార్గమన్నారు. అలాంటి నిర్ణయం తీసుకుంటే వెంటనే ఉపసంహరించుకోవాలని వినతిపత్రంలో తెలియజేశారు. లేనిపక్షంలో అధికారులకు, ప్రభుత్వానికి, కబ్జాదారులకు డబ్బులు కావాలంటే ఇండ్లు లేనివారి దగ్గర వసూలు చేసి ఇస్తామని, 60 గజాల స్థలం కేటాయించాలని కోరారు.లేనిపక్షంలో మరోసారి భూపోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు వి.హరినాథ్ రావ్,వంగాల శ్రీనివాస్, రాములు,శాఖ నాయకులు ప్రభాకర్ పాల్గొన్నారు.



కాచిగూడలో ఇద్దరు మహిళల అదృశ్యం

నవతెలంగాణ-అంబర్‌పేట


భర్తతో గొడవపడి ఓ భార్య ఇద్దరు పిల్లలను తీసుకొని ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈ సంఘటన కాచిగూడ పిఎస్ పరిధిలో జరిగింది ఎస్సై రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ గోరఖ్పూర్ కు చెందిన రాజ్ కుమార్ కాచిగూడలో భార్యతో నివాసం ఉంటున్నాడు. పెయింటింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వీరికి ఇద్దరు సంతానం భార్య సరిత మంగళవారం భర్తతో గొడవ పడింది. అనంతరం ఇద్దరు పిల్లలను తీసుకొని ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయింది. భర్త పలు ప్రాంతాలలో వెతికిన భార్య ఆచూకీ లభించలేదు. బుధవారం రాత్రి భర్త రాజ్ కుమార్ కాచిగూడ పీఎస్ లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవికుమార్ తెలిపారు

మరో సంఘటనలో మరో మహిళ

మరో సంఘటనలో మరో మహిళ ఇద్దరు పిల్లలతో అదృశ్యమైంది ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ పీఎస్ పరిధిలోని కృష్ణ నగర్ లో నివాసముంటున్న మమ్మద్ నహీం డ్రైవర్ గా పనిచేస్తున్నాడు అతని భార్య ఫర్జానా బేగం 15 రోజుల క్రితం భర్తతో గొడవపడి ఇద్దరు పిల్లలను తీసుకొని అన్న ఇంటికి వెళ్లింది. మంగళవారం తన ఇద్దరు పిల్లలను తీసుకొని పర్జన బేగం అన్న ఇంటి నుంచి వెళ్లిపోయింది. బంధువులు స్నేహితుల ఇండ్లల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు, బుధవారం రాత్రి భర్త నహీం కాచిగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిది

- ఉద్యమకారుల జాబితాల్లో టీఎస్ఆర్టీసీ నాయకులను చేర్చి.. తగిన గౌరవం కల్పించాలి
- ప్రొఫెసర్ కోదండరామ్‌కు టీఎంయూ రాష్ట్ర నాయకత్వం విజ్ఞప్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిదని, తెలంగాణ సాధనకు ముందు వరసలో ఉండి పోరాటం చేసింది ఆర్టీసీ ఉద్యోగులేనని, తెలంగాణ ఉద్యమకారుల జాబితాలో తెలంగాణ ఆర్టీసీ యూనియన్ నాయకులను ముఖ్యంగా ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రస్తుత ప్రధాన కార్యదర్శి మారం రెడ్డి థామస్ రెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల జాబితాలో చేర్చాలని.. తగిన గౌరవం కల్పించాలని బుధవారం ప్రొఫెసర్ కోదండరామ్‌ను కలిసి ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్(టీఎంయూ) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా ఆర్టీసీకి సంబంధించి 12 అంశాలపై ఆయనకు వినతిపత్రాన్ని సమర్పించింది.

ఆర్టీసీ స్థితిగతులు, యూనియన్ పునరుద్ధరణ, ప్రభుత్వంలో విలీనం, కార్మికులకు రావాల్సిన బకాయిలు, రెండు పీఆర్సీలు ఇప్పించాలని కోదండరామ్‌కు ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి కోరారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం 2013..50శాతం బాండు డబ్బులు వెంటనే మిగిలిన ఉద్యోగులకు చెల్లించాలని, యూనియన్లను పునరుద్ధరించేలా చూడాలన్నారు. 2021 సంబంధించిన పీఆర్సీ 21శాతం.. జూన్ నెల జీతంతో వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని, 2021 సంబంధించిన పీఆర్సీ 30శాతం ఇవ్వాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు పీఆర్సీలన్నీ గ్రేడ్ పే తో ఇవ్వాలి. సీసీఎస్, పీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, జూన్ ఒకటో తారీకు నుంచి ప్రతినెలా కార్మికుల నుంచి వసూలు చేసిన డబ్బులను సీసీఎస్‌కి ఇవ్వాలన్నారు. హయ్యర్ పెన్షన్‌కి పీఎఫ్ కాంట్రిబ్యూషన్ నుంచి కార్మికులకు చెల్లించాలని, అధునాతన టీమ్ మిషన్లను డ్రైవర్లకు, కండక్టర్లకు ఇప్పించాలన్నారు. స్థానికులకు సరిపడా కొత్త బస్సులను కొనుగోలు చేయాలని, బడ్జెట్‌లో ఆర్టీసీకి ప్రతి సంవత్సరం 2వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలో అన్ని కేటగిరీలో రిక్రూట్‌మెంట్ చేపట్టాలని, సర్వీస్‌లో ఉన్నవారికి అందరికీ పదోన్నతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా ఉప్పల్ వర్క్‌షాప్, బీబీడబ్ల్యు మియాపూర్, కరీంనగర్ వర్క్‌షాప్ అన్ని గ్యారేజీల కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలని, గ్రేడ్ టెస్ట్ పాస్ అయిన వారందరికీ ఇవ్వాలని కోరారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన డబ్బులు ప్రతినెలా ఆర్టీసీకి చెల్లించాలని, ఆర్టీసీ మనుగడ కొనసాగాలంటే మిగతా విషయాలలో ప్రభుత్వ సహకారమందిస్తూ.. ఆదుకోవాలన్నారు. ఆర్టీసీలో ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న అధికారులను వెంటనే తీసివేయాలని, బస్సు భవన్‌లో కన్సల్టెన్సీ పేరుమీద పనిచేస్తున్న దాదాపు 120 మందిని వెంటనే తొలగించి ఆర్టీసీని ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సహృదయంతో ఆర్టీసీ కార్మికులకు, సంస్థకు తగు న్యాయం చేయాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని..థామస్ రెడ్డి తెలియజేశారు.

MSR INDIA LIMITED

Address: Survey No.36, Bowrampet Village, Quthubullapur Mandal, Rangareddi,, Hyderabad, Telangana, 500043
CIN: L15122TG2002PLC039031

Audited Financial Results for the Quarter ended March 31, 2024

Rs. In Lakhs

S.No	PARTICULARS	Quarter Ended 31.03.2024 Audited	Quarter Ended 31.12.2023 Unaudited	Quarter Ended 31.03.2023 Audited	Quarter Ended 31.03.2024 Audited	Quarter Ended 31.03.2023 Audited
1	Revenue from Operations	-	-	53.94	0.76	458.99
2	Net Profit (Loss) for the period before exceptional items And Tax	(369.57)	(8.68)	(657.55)	(492.28)	(1,227.81)
3	Net Profit (Loss) for the period before Tax and after exceptional items	42.59	(8.68)	1,501.87	93.48	931.61
4	Net Profit (Loss) for the period after Tax and exceptional items	42.59	(8.68)	382.73	93.48	2,050.75
5	Total Comprehensive income for the period	-	-	-	-	-
6	Equity Share Capital (F.V. Rs.5)	3,144.00	3,144.00	3,144.00	3,144.00	3,144.00
7	Reserve excluding Revaluation reserve	-	-	-	-	-
8	Earning Per Share					
	Basic	0.01	(0.01)	0.12	0.15	(0.04)
	Diluted	0.01	(0.01)	0.12	0.15	(0.04)

Notes:
1 The above financial results as reviewed by the audit committee have been approved by board of directors at its meeting held on May 28, 2024. Audit Report of the results for the quarter and financial year ended March 31, 2024 have been carried out by our Statutory
2 SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015 the full format of the quarterly financial results are available on the website of BSE Ltd (https://www.bseindia.com) respectively and also on the Company's website.
6 Previous period figures have been regrouped and recasted wherever necessary.

Place: Hyderabad
Date: 28.05.2024

By order of the Board
MSR India Limited

DURGAADIDEVA VARAPRASAD CHALLA
Whole-time Director & CFO. DIN: 09039943)

PUBLIC NOTICE (LOST DOCUMENT)

The General Public hereby informed that my client **Smt.BATHALA VENKATA SUBBULU, alias BATHALA VENKATA SUBBAMMA, W/O B.VENKATESHWARLU**, aged about 71 years, R/o H.No1-127, Mallikarjunanagar, Peerzadiguda Municipal Corporation, Medipally Mandal, Medchal Malkajgiri Dist-98. My client is an absolute owner and possessor of the Plot No.15, in Survey No.43/Part, an admeasuring 260 Sq.yds or 217.39 Sq.mtrs situated at Peerzadiguda Village and Municipal Corporation, Medipally Mandal, Medchal Malkajgiri Dist (previously Ghatkesar Mandal, Ranga Reddy Dist.) vide Original Doct. No. **(1) Sale Deed No.7174/1994 (2) Sale Deed No.6345/1995 (3) Cancellation of Sale Deed No.4749/1997, all were Registered at SRO Uppal.** My client lost / misplaced above said documents, while painted to her house on last month. My client searched everywhere in her House, the documents are could not find. In spite of her best efforts, she unable to trace it and it is lost beyond recovery of documents. In case of it is traced in future, shall submit it into the concern department. Therefore if anybody found the above mentioned documents, please handover the same to above mention address and pay a suitable reward.

V. MALLESHAM (Advocate)
TS.ENO/1000/2002
Mobile 9848483541, 9666428666.

PUBLIC NOTICE ON MISSING OF DOCUMENTS

Mr. Roopesh M Desai, S/o. Mahesh K Desai, Age: 52 years, R/o. 1-11-222/3/1, Gurumurthy Lane, Begumpet, Hyderabad-500016, has lost the Original registered **Sale Deed Document No. 229/1995,** dt: 06-01-1995, SRO. Vallabh Nagar. If anybody got custody of above said original document, the same may be returned to me.

Sd/- **Mr. Roopesh M Desai**
Mob: 9848010461

PUBLIC NOTICE

General public is informed that my client **Smt. M.Varalaxmi, W/o M.Balasundaram R/o Flat No.102, H.No.30-266/17C/F2, in First Floor of Vijay Saicharan Apartments, Old Safilguda, Malkajgiri, Medchal-Malkajgiri District,** on **26.05.2024** has lost her Original title documents viz., Sale Deed Doct. No.745/2005, dated 10.02.2005 and link sale Deed Doct. No.1757/1994, dated 21.09.1994 both registered at SRO Malkajgiri, while doing shopping in ECIL X Roads area. If anybody finds the same kindly return to the undersigned or my client. Any misuse of the document by the finder or anybody else through such finder, shall be liable to criminal prosecution as per law. Finder will be rewarded suitably.

Sd/-
O. Lakshminarasimham (Advocate)
201, Aditya Towers, Vinayak Nagar. Neredmet, Hyderabad-500 056. Mobile : 9989044802

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client GORKA SWAMY S/o Gorka Narsimulu, R/o 45-222/2, NMDC Colony, East Anandbagh, Malkajgiri-47, has purchased a Semi finished Residential House bearing No.25-61/33/2/1A part, on Plot No. 21 southern Part covering under Sy.No. 532 & 525, situated at East Anandbagh, Malkajgiri, within the limited of GHMC, Medchal-Malkajgiri dist, vide Sale Deed NO. 5955/2019 dated 06.08.2019 from Chellapuram Balamani wife of late Chellapuram Ramuloo. It is relevant to state that My clients Vendor's husband i.e. Chellapuram Ramuloo was the absolute owner of the above schedule property. after the death of Chellapuram Ramuloo all his legal heirs and Successors made partition of his properties among themselves and the same was registered vide Partition Deed bearing No.1796/2019. And the above schedule property was allotted to Chellapuram Balamani w/o Chellapuram Ramuloo.

My client in order to show his Bonafide is hereby issuing this Public Notice informing the Public in General that if any person or persons, Bank or Financial Institutions etc., are having any claims, rights and interest over the above said Property can contact me, the undersigned Advocate along with the necessary and relevant documents within a period of 15 days from the date of publication of this Public Notice, failing which any objection or claims whatsoever will not be considered and my client will proceed for further process of loan by believing that nobody is having any objection or claim in respect of the title of the aforesaid property. Boundaries of the above mentioned property:

North by : H.No. 25-61/33/2/1A, on plot no.21 North party,
South by : Plot No.28,
East By :30-0 wide road (Land of Bucchi Ramulu)
West by : 30-0 wide road.

M/s. JAYA ASSOCIATES Advocates
2nd Floor, Padmasali Bhawan,
Opp.Secunderabad Public School,
West Marredpally,
Secunderabad-26
Date:29-05-2024 Ph.9293942778

DOCUMENT MISSING

నేను గుండా శివకృష్ణ S/o.గుండా వెంకయ్య R/o.అన్నోజిగూడ, పోచారం మున్సిపాలిటి. నేను ఈ నెల 05/05/2024 నాడు ఉప్పల్ నుంచి అన్నోజిగూడకు ఆటో లో వస్తుండగా నా రెండు ప్లాట్ల డాక్యుమెంట్లు :5534/2022. 16832/ 2015 పోయినవి. నా డాక్యుమెంట్లు ఎవరికైన దొరికిన చో నా యొక్క క్రింద ఉన్న నెంబర్ సంప్రదించ గలరు. 812 4 272 839

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDITIONAL METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.NO. 291 OF 2024

BETWEEN:
BADAMPETA SRILATHA ... PLAINTIFF
AND
THE TAHSILDAR, Hayathnagar Mandal And another ... DEFENDANTS

To
All Concerned

NOTICE

The Plaintiff herein had filed the above suit for declaration to declare the Plaintiff as theLEGAL HEIR and SUCCESSOR of Late B.Nagamani against the Defendants which includes you in respect of Plot No.391, admeasuring 200 sq.yds or 167.23 sq.mts in Sy.Nos.260 & 261, situated at Brahmanpally H/o Torrur Village, Hayathnagar Mandal, Ranga Reddy District and bounded on North: Plot No.390, South: Plot NO.392, East: 25 Feet Wide Road and West: Plot No.370. The Hon'ble Court was pleased to order notice by way of publication for your appearance in the said suit and the matter is posted on 04.06.2024 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- KLNR LAW CHAMBERS
Advocates & Consultants,
K.L.N.REDDY, M.MURALIDHAR
Advocates
H.No.2-2-23/22/A,
D.D.Colony,Hyderabad.

PUBLIC NOTICE

It is hereby informed to general public and to all the persons who are relating to the below "Schedule Property" that my Client SRI. BHAMIDIPATI PHANI KUMAR S/o. B.PRABHAKARA RAO, Age: 45 Years, Occ: Employee, R/o H.No.9-8/6, Left Lane 3, Street. No.11, S.V.Nagar, Nagaram, Medchal Malkajgiri, Hyd. T.S-500083, (Cell No.8886199861), Purchased the below said "Schedule Property" for a Valid sale consideration from SRI. PUTHAN PURAYL KUNHIKRISHNAN, S/0 LATE. P.P. NARAYANAN, age: 75 Years, occ: Business, R/o H.No. 1-8-726/38 and 39, Flat No.203, Srinivasa Apartment, Brindavan Colony, Achaiah Nagar, Musheerabad, New Nallakunta, Hyderabad, T.S-500044, and entered in to an agreement of sale dt.09-05-2024, executed by above, in respect of All that the residential Open Plot bearing No. 1, admeasuring 316.5 Sq.Yrds.,or 264.60 Sq.Mtrs., in Survey Nos.304/2, 305 & 306, Situated at NAGARAM VILLAGE, Under nagaram Municipality, Keesara Mandal, Medchal-Malkajgiri District, T.S, and bounded by NORTH 25'-0" WIDE ROAD, SOUTH : PLOT NO. 8, EAST : 25,' WIDE Road, WEST NEIGHBOURS LAND. (Herein after called as the "Schedule Property") Hence who ever having any legal right, interest or claim and having any objections over the above said "Scheduled Property" may raise their objections and contact along with their Legal Title Deeds, if any, to the undersigned address, within 7 days from this date.

DEPA GAYATHRI REDDY ADVOCATE
CELL No: 7386612288
OFF: H.NO. 5-13-51, Indiranagar, Meerpet, Kapra circle, Uppal (M), M.M Dist., HYD., T.S.
Enroll. No. T.S/622/2022

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT & SESSIONS JUDGE, MEDCHAL-MALKAJIRI DISTRICT: AT : MALKAJGIRI
O.S. No. 255 OF 2019

Between:
T. Venkat Reddy and another ....Plaintiffs
AND
Ramidi Sathi Reddy and others ....Defendants

To,
D 5. Anil Kumar Jilla, S/o Laxmi Narasimham, Aged about 51 years, Occ: Business, R/o HIG-2, Block-II, Flat No.3, Bagh Lingampally, Hyderabad - 44.
D 10. Smt. Nalla Uma Rani, W/o Nalla Sudhakar, Aged about 52 years, Occ: business, R/o H.No.10-3-163/1, Flat No.901C, Amsri Central Court, Old Lancer Road, Himmat Nagar, Secunderabad - 25.

Please take notice that the Plaintiffs herein have filed the above suit for declaration of title and recovery of possession and to declare the documents as null and void and not binding on the plaintiffs before the Hon'ble Principal District Judge, Medchal-Malkajgiri District, at Malkajgiri for suit scheduled property all that the land admeasuring Ac.5-19 gts., out of Ac.18-19 gts., in Survey No.94, situated at Cheryal village, Keesara Mandal, Medchal-Malkajgiri district and bounded by: **NORTH:** Land in Sy.No.95, **SOUTH:** Land in Sy.No.93, **EAST:** Plots in Sy.No.94, **WEST**: Land in Survey No.101.

Therefore, you both are hereby informed that if you have got any objection or interest should appear and file the same before the above said Hon'ble Court on 19-06- 2024 at 10.30 A.M through counsel or in person failing which the matter will decided on merits.

(BY ORDER OF THE COURT)
KOTA RAMCHANDRA REDDY
Advocate
M/S. KOTA LAW ASSOCIATES
H.No. 40-254/1/1, Raghavendra Nagar, Moula-Ali, Hyderabad -40.
Cell No. 98493 25055

IN THE COURT OF HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.No.1728 of 2024

Between:
Chilukuru V.S. Vasu and another. ...Plaintiff.
And
The Tahsildar, Musheerabad Mandal, Musheerabad, Hyderabad and others. ...Defendants.

NOTICE

To
1).The Tahsildar, Musheerabad Mandal, Musheerabad,Hyderabad district. T.S.Pin: 500 020.
2).Sri.Kushana Srinivas, s/o late Kushana Rajaiah, aged about: 47yrs, Occ: Business, R/o H.No. 1-4-27/71/111, Padmashali colony Bholakpur, Musheerabad, Hyderabad. T.S. Pin: 500 020.
3).All Concerned.

Take notice that above named plaintiffs have filed the above suit against you for Declaration of status to declare them as absolute owners and legal heirs of late Sri. Chilukuru Suryanarayaa in respect of suit schedule property as mentioned in suit schedule. The above suit is posted **on 03-06-2024 at 10.30 A.M.** for your appearance before the Hon'ble Court. Therefore you or any person have any objections in declaring them as absolute owners and legal heirs, are hereby directed to appear before the Hon'ble Court either in person or through your pleader on the said date and time, failing which matter will be heard and decided in your absence.

(PUBLISHED AS PER THE ORDERS OF THE HON'BLE COURT)
Mahmood Ali
Gautam Mahmood.
Shaik Mohin Pasha,
SHAIK MOHIN PASHABABL
ADVOCATES
#8-4-393/15/4, 1st Floor, Hotel RS. Erragadda Metro Station, Hyd

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM VI M.M.MEDCHAL-MALKAJGIRI DISTRICT AT:UPPAL / L.B.NAGAR
I.A NO.372 OF: 2023
IN
O.S.NO.212 OF: 2023

Between :
B.Unitha &others ...Petitioners / Plaintiffs
AND
Smt.M.Laxmi Bai &; others ...Respondents / Defendants

To,
R4.M.Harshda S/o.Late Mohan Kumar, Aged about: 26yrs, Occ:Student,
R5.M.Nitin S/o.Late MohanKumar Aged about: 25yrs, Occ.Pvt. Employee,
R4 &R5 both are R/o.Plot No.5, Road No.1 New Gayathri Nagar, Jillelaguda, Karmanghat, L.B. Nagar, Ranga Reddy District.TS.

Please take notice in the above said I.A.NO.372 OF: 2023 In O.S. NO.212 OF 2023 has been filed by the petitioners / plaintiffs under O.39 Rule 1 & 2 by praying the Hon'ble court for Not to alienate / transfer the petition schedule property in favour of third parties and the suit is filed for partition & separate possession in respect of the suit schedule property, praying the Hon'ble Court to divide the suit schedule property into seven equal shares and allot 1/7 th share each to the plaintiffs in metes and bounds and Consequentially to declare the registered release deed bearing document No.7014 of 2006 dated 06-05-2006 registered at SRO/Uppal, as null and void and not binding on the petitioners / plaintiffs against you. The Hon'ble court has posted the said I.A.NO.372 OF:2023 along with the suit on Dated: 18-06-2024 for your appearance, therefore if you have any objections in this regard please appear before the Hon'ble II Addl Junior Civil Judge Cum VI MM Medcahl-Malkajgiri District Court, at L.B.Nagar **by 10.30 A.M. on 18-06-2024** by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.

-SD-
B.RADHA KRISHNA
ADVOCATE
R/O.Flat.No.403, Lahari Susheela App, Beerappagadda Road, Uppal Vill &Mandal, Medchal-Malkajgiri District.
Ph No.7893137327.

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM VI M.M.MEDCHAL-MALKAJGIRI DISTRICT AT:UPPAL/L.B.NAGAR
IN
O.S.NO.212 OF: 2023

Between :
B.Unitha & others ...Plaintiffs
AND
Smt.M.Laxmi Bai &others ...Defendants

To,
D4.M.Harshda, S/o.Late Mohan Kumar, R/o.Plot No.5, Road No.1 New Gayathri Nagar, Jillelaguda, Karmanghat, L.B.Nagar, Ranga Reddy District. TS.
D5.M.Nitin S/o.Late MohanKumar R/o.Plot No.5, Road No.1, New Gayathri Nagar, Jillelaguda, Karmanghat, L.B.Nagar, Ranga Reddy District. TS.

Please take notice in the above said suit O.S.NO.212 OF 2023 has been filed by the Plaintiffs for Suit for partition and separate possession in respect of the suit schedule property and, praying the Hon'ble Court to divide the suit schedule property into seven equal shares and allot 1/7 th share each to the plaintiffs in metes and bounds & Consequentially to declare the registered release deed bearing document No. 7014 of 2006, dated: 06-05-2006 registered at SRO / Uppal, as null and void and not binding on the plaintiffs against you. The Hon'ble court has posted the said matter to Dated: 18-06-2024 for your appearance, therefore if you have any objections in this regard please appear before the Hon'ble II Addl Junior Civil Judge Cum VI MM Medcahl-Malkajgiri District Court, at L.B.Nagar **by 10.30 A.M. on 18-06-2024** by person or through your counsel failing which the matter shall be decided in your absence basing on the merits of the case.

-SD-
B.RADHA KRISHNA
ADVOCATE
R/O.Flat.No.403, Lahari Susheela App, Beerappagadda Road, Uppal Vill &Mandal, Medchal-Malkajgiri District.
Ph No.7893137327.

BEFORE DISTRICT CONSUMER DISPUTES REDDRESSAL COMMISSION HYDERABAD-I AT HYDERABAD
CC No.7 of 2024

Between
1. Mr Kartik V Ramachandruni s/o. Mr.Ravi Kumar V Ramachandruni aged about 27 years Rep. by GPA Mr.Ravi Kumar V Ramachandruni
2. Smt.Meenakumar Ramachandruni w/o.Mr.Ravi Kuma V Ramachandruni aged about 51 years
3. Mr.Ravi Kumar V Ramachandruni s/o.Chalapathirao V Ramachandruni aged about 58 years
All Are R/o.HNo.8-3-228, Flat No.202, Dhruva-2, Srinivasa Village Complex Yousufguda Hyderabad-500045
Complainants

AND:
1. Ms.Sahiti Infratec Ventures India (P) Ltd CIN No.U45203TG2015PTC099984 Rep. by its Authorized Signatory Mr.Eathamukkala Bhaskar Naidu O/o.Plot No.1222, HNo.8-2-293/82/A/1222/F4 Fourth Floor Road No.36, Jubilee Hills Hyderabad-500033
2. Mr.Eathamukkala Bhaskar Naidu s/o. Pandurangaiah Naidu aged about 51 years Authorized Signatory of Ms.Sahiti Infratec Ventures India (P) Ltd CIN No.U45203TG2015PTC099984 O/o.Plot No.1222, HNo.8-2-293/82/A/1222/F4, Fourth Floor Road No.36, Jubilee Hills Hyderabad-500033
Opposite Parties

That the complainants have filed a consumer complaint against opposite parties herein before honorable District Consumer Disputes Redressal Commission Hyderabad-I at 9 th Floor Chandra Vihar Complex Nampally Hyderabad thereby honorable commission vide its orders dt.17-5-2024 has directed to take out notice on OP2 (Mr.Eathamukkala Bhaskar Naidu) by way of paper publication hence this paper publication.

That the OP2 is advised to take notice and appear before honorable commission on 10-6-2024 by 10.30 AM for cause of any reply otherwise honorable commission may proceed with CC proceedings and will decide on ex party as per law.

V.Appa Rao, Advocate
HNo.1-10-38/2/4/A; Pent House, Royal Sadan apts; Begumpet; Hyderabad-500 016; Cell.9886709054

Hyderabad
Dt.28-5-2024

నవతెలంగాణ
హైదరాబాద్
14
గురువారం | మే 30, 2024 | www.navatelangana.com

'సేవా రత్న అవార్డు'కు ఎంపికైన డా.జి.అనూహ్య రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

యూకే పార్లమెంట్ వారు అందజేసే అరుదైన పురస్కారం 'సేవా రత్న అవార్డు-2024'కు కోవిద సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కళా బంధు, ప్రముఖ సంఘ సేవకురాలు డాక్టర్ జి.అనూహ్య రెడ్డి ఎంపికయ్యారు. ఫౌండేషన్ ద్వారా పేదలకు నిజాయితీగా అందించిన సేవలను గుర్తించి హైదరాబాద్ నగరానికి చెందిన కళాబంధు అనూహ్య రెడ్డిని ఈ అరుదైన పురస్కారానికి ఎంపిక చేశారు. జూన్ 22న లండన్ పార్లమెంట్ వేదికగా హౌస్ ఆఫ్ లార్డ్స్ లో ఈ అరుదైన పురస్కారాన్ని ఆమె అందుకోనున్నారు. 2014 నుంచి కోవిద సహృదయ ఫౌండేషన్ ద్వారా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిస్వార్థంగా ఆమె పేదలకు అందించిన సేవలను సోషల్ మీడియా ద్వారా, వివిధ ఎన్జీవోల ద్వారా, టెలిఫోనిక్ సర్వేల ఆధారంగా గుర్తించిన లండన్ పార్లమెంట్ వారు అనూహ్య రెడ్డిని ఈ అత్యున్నత పురస్కారంతో సత్కరించనున్నారు.

దశలవారీగా బహిరంగ చెత్త కేంద్రాల తొలగింపు



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గంలో చెత్త డంపింగ్ కేంద్రాలను దశలవారీగా తొలగించేందుకు శ్రీకారం చుట్టినట్టు జీహెచ్ఎంసీ సర్కిల్-16 డీఎంసీ మారుతీ దివాకర్ తెలిపారు. బుధవారం అంబర్‌పేట డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలో ఉన్న చెత్త డంపింగ్ కేంద్రాన్ని శాశ్వతంగా తొలగించారు. ఇక్కడ చెత్త వేయకుండా ఇకపై చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. చెత్త డంపింగ్ కేంద్రం వద్ద ప్రత్యేకంగా ముగ్గులు వేసి అలంకరించారు. అక్కడ చెత్త వేయకుండా పరిసరాల ప్రాంతాల వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ డాక్టర్ హేమలత, ఎస్ఎంఏలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

'ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు ప్రతి నెలా 5న వేతనాలు చెల్లించాలి'

- ఎన్‌హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఎన్‌హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఎన్‌హెచ్ఎం లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 78 క్యాడర్లలో సుమారు 17వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విభాగాలలో నిత్యం ప్రజలకు సేవలందిస్తున్నట్లు చెప్పారు. తమకు సమాయానికి వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. గత 2 నెలల నుంచి వేతనాలు అందక దయనీయ స్థితిలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల కుటుంబాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో గతంలో అనేక సందర్భాల్లో జిల్లా స్థాయి అధికారులకు వినతులు ఇచ్చినట్టు తెలిపారు. అధికారులు స్పందించి వేతనాలు చెల్లించకపోవడం శోచనీయమన్నారు. ఎన్‌హెచ్ ఎం ఉద్యోగులకు ప్రతి నెల 5న వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఏడు నెలల పీఆర్సీ ఏరియర్స్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రైలు ఢీ కొని ఇద్దరు వ్యక్తులు మృతి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గుర్తుతెలియని రైలు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన నాంపల్లి ప్రభుత్వ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేచర్ క్యూర్-ఫతేనగర్ మధ్య రైలు పట్టాలు దాటుతుండగా గుర్తు తెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. అతని వయసు (25-30) ఉంటుందన్నారు. బ్లాక్ కలర్ నైట్ ప్యాంటు, బ్లూ కలర్ షర్ట్ ధరించి ఉన్నట్లు చెప్పారు. సనత్ నగర్-ఫతేనగర్ మధ్య రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో మరో వ్యక్తి గుర్తు తెలియని రైలు ఢీకొని అక్కడికక్కడే తీవ్ర రక్తస్రావం జరిగి మృతి చెందినట్లు తెలిపారు. అతని వయసు (50-55) ఉంటుందన్నారు. వైట్ కలర్ సెట్ ధరించి ఉన్నడని తెలిపారు. మిగతా వివరాల కోసం ఫోన్ 040 23202 238, 8712658580, 9866352238ను సంప్రదించవచ్చని చెప్పారు.

కాచనపల్లి అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదాం

- సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-ముషీరాబాద్

కాచనపల్లి అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదామని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం విద్యానగర్‌లోని చంద్ర పుల్లారెడ్డి భవన్ లో కాచనపల్లి అమరవీరుల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం-ఎల్) న్యూడె మోక్రసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1991 మే 29వ తేదీన కాచనపల్లిలో ఆదివాసీ ముద్దుబిడ్డ కామ్రేడ్ పూనెం కోటన్న మోకాళ్ల నొప్పులతో 65 సంవత్సరాలు పైబడిన వృద్ధుని అత్యంత కిరాతకంగా కాల్చి వేసి ఎన్ కౌంటర్ అని కట్టుకతలు అల్లారు ఆయనతో పాటు నలుగురు ప్రజా సంఘాల నాయకులు పోలీసులు పట్టుకొని కాల్చివేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, కే.గోవర్ధన్, సి.యస్ సాగర్,పి.డి.ఎస్.యు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి తీగల శ్యామ్, ప్రజాపందా మేనేజర్ మల్లిక్, సర్వేశ్ పాల్గొన్నారు.

డిసిల్టింగ్ మరమత్తు పనులు ముమ్మరం చేయాలి

- కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

రానున్న వర్షాకాలం దృష్ట్యా డిసిల్టింగ్ (కచ్చా నాలా) మరమత్తు పనులు ముమ్మరం చేయాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ లో రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించారు. డివిజన్ పరిధిలో రానున్న వర్షాకాలం దృష్ట్యా పలు చోట్ల వరద నీరు నిలిచిపోయే సమస్య నివారణ కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. డిసిల్టింగ్ (కచ్చా నలా) మరమత్తు పనులు ముమ్మరం చేసేందుకు ఆదేశించారు. సిబ్బంది చేపట్టిన పనులను ఎక్కడ వరద నీరు నిలవకుండా, ట్రాఫిక్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, కచ్చా నాలాలో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగించే ప్రక్రియను ముందస్తుగా చేపడుతున్నట్లు తెలిపారు. వీటితో పాటుగా వర్షాల వల్ల కలిగే పలు సమస్యల పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసేందుకు ఏర్పాట్లు జరుపుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్, బీజేపీ నాయకులు ఆనంద్‌రావు జ్ఞానేశ్వర్, ప్రవీణ్ పలువురు స్థానికులు పాల్గొన్నారు.

అఫ్జల్ గంజ్ రాష్ట్ర,కేంద్ర గ్రంథాలయంలో ఉచిత ధ్యాన శిక్షణా శిబిరం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం అఫ్జల్ గంజ్‌లో అఖిల భారతీయ సంతమత్ సత్సంగ్ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం సిబ్బందికి పాఠకులకు ఉచిత ధ్యాన శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు ధ్యానము వలన కలుగు లాభాలు, ఆరోగ్యం, జ్ఞాపకశక్తి నిగ్రహశక్తి, అనేక ఆరోగ్యకరమైన మేలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమం ప్రతి బుధవారం నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అఖిల భారతీయ సంతమత్ సత్సంగ్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు ముఖ్య గ్రంథపాలకులు ఏవీఎస్ రాజు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీఏలో 'ఏసీబీ' దాడుల ఎఫెక్ట్..!

- ఆర్టీవో ఆఫీసుల్లో టీ-యాప్ ఫోలియో డిస్‌ప్లే బోర్డులు
- 18సేవలపై వాహనదారులకు హెల్ప్‌డెస్క్ సిబ్బందితో అవగాహన కల్పించేలా చర్యలు
- దరఖాస్తుదారులకు ఇబ్బందులు కలగకుండా సేవలందించేలా సిబ్బందికి పలు సూచనలు
- ఆర్టీఏ స్లాట్ ఉన్నవారికే ఆఫీసుల్లోకి అనుమతినిచ్చేలా ప్లాన్
- ఏసీబీ దాడులు, అనంతర పరిణామాలు, చేపట్టిన చర్యలపై కమిషనర్‌కు నివేదిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళవారం 12 ఆర్టీఏ ఆఫీసులతో పాటు మూడు సరిహద్దు చెక్‌పోస్టులపై ఆకస్మిక దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందులో గ్రేటర్ పరిధి లోని మలక్‌పేట్, బండ్లగూడ, టోలిచౌకి, రంగారెడ్డి, కూకట్‌పల్లి ఆర్టీఏ కార్యాలయాల్లో కూడా ఈ సోదాలు జరిగాయి. మలక్‌పేట్, బండ్లగూడ, టోలిచౌకి, రంగారెడ్డి ఆర్టీఏ కార్యాలయాల్లో అక్కడి ప్రయివేట్ వ్యక్తులు, సిబ్బంది వద్ద నుంచి లెక్క పత్రాల్లేని డబ్బులను ఏసీబీ స్వాధీనం చేసుకున్నది. అలాగే ఈ దాడుల సందర్భంగా అదుపులోకి తీసుకున్న పలువురు ప్రయివేట్ వ్యక్తులు, ఏజెంట్లతో పాటు అధికారులను, సిబ్బందిని ఏసీబీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఇది ఇంకా కొనసాగుతోంది. 12 ఆర్టీఏ ఆఫీసులతో పాటు మూడు చెక్‌పోస్టులపై ఏసీబీ జరిపిన దాడులు, అనంతర పరిణామాలు, చేపట్టిన చర్యల పై వెంటనే నివేదిక ఇవ్వాలని రాష్ట్ర రవాణాశాఖ కమిషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్లను ఆదేశించారు. అలాగే ఆయా కార్యాలయ అధికారులు, సిబ్బంది ప్రమేయంపై కూడా కమిషనర్ ఆరా తీసినట్టు సమాచారం.

కాగా హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ రమేష్ బుధవారం ఖైరతాబాద్, సికింద్రాబాద్, మలక్‌పేట్, టోలిచౌకి, బండ్లగూడ ఆర్టీవోలతో ఇదే విషయంపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్టీవోలు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా రవాణాశాఖ సేవలను తెలియపరుస్తూ.. ప్రతి కార్యాలయంలో డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని, అందులో టీ-యాప్ ఫోలియో ద్వారా అందిస్తున్న 18 రకాల ఆన్‌లైన్ సేవలను ప్రజలు, వాహనాదారులకు తెలిసేలా బోర్డులు వివరణాత్మకంగా ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టీ-యాప్ ఫోలియోలో ఆర్టీఏ సేవలను పొందేందుకు కావాల్సిన పత్రాలు, వాటి వివరాలు బోర్డులపై స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని చెప్పారు. ఆర్టీవో, ఎంవీఐ, ఏఎంవీఐ దగ్గర నుంచి సీనియర్, జూనియర్ అసిస్టెంట్ వరకు ఆఫీస్ కౌంటర్లలో పనులు సులువుగా జరిగేలా చూడాలన్నారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులకు గురిచేయొద్దని.. ర్యాష్‌గా మాట్లాడొద్దని, ఏమైనా పత్రాలు మర్చిపోయింటే వారికి నెమ్మదిగా తెలియజేసి.. వాటిని తెప్పించేలా చూడాలని సూచించారు. ఒక పనికి ఒకే వ్యక్తిని అనుమతివ్వాలని, కుటుంబ సభ్యులు, ఇతరులను బయటే ఉండమని చెప్పాలని, ఏజెంట్లు, మధ్యవర్తులను కార్యాలయాల్లోకి రానివ్వకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే హెల్ప్‌డెస్క్‌ల్లో ఉండే కానిస్టేబుళ్ల ఆన్‌లైన్ సర్వీసులు, టీ-యాప్ ద్వారా అందిస్తున్న 18 సేవలపై అవగాహన కల్పించాలని, ప్రతిరోజూ ఒక గంటపాటు డేటాబేస్ ఆపరేటర్ కూడా హెల్ప్‌డెస్క్‌ల్లో కూర్చుని వివిధ పనుల కోసం కార్యాలయాలకు వచ్చేవారికి టీ-యాప్ ఫోలియో సేవలకు సంబంధించి తెలియజేయాలని, సందేహాలుంటే నివృత్తి చేయాలని వారికి సూచించారు.

ఏజెంట్ల కట్టడికి చర్యలు..!

వాహనదారులకు అందించే సేవల్లో పారదర్శకంగా వ్యవహరించడం, ఏజెంట్ల వలలో పడకుండా వినియోగదారులు పౌరసేవల్ని వినియోగించుకునేలా ఆర్టీఏ సేవలను ఆన్‌లైన్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే రవాణా కార్యాలయాలకు రాకుండానే దరఖాస్తుదారులు నేరుగా 18 రకాల పౌర సేవల్ని పొందే విధంగా టీ-యాప్ ఫోలియో(ఎనీవేర్-ఎనీటైం) ద్వారా ఆన్‌లైన్ సౌకర్యాన్ని మెరుగుపరిచిన విషయాన్ని గుర్తు చేస్తూ.. నియమ, నిబంధనలను అనుసరిస్తూ వాహనదారులు ఎప్పుడైనా ఎక్కడి నుంచి అయినా కంప్యూటర్ లేదా స్మార్ట్ ఫోన్‌లో వెబ్‌సైట్ ద్వారా కూడా ఈ సేవలను పొందేలా రూపకల్పన చేశామని గుర్తుచేశారు. వినియోగదారుల సౌలభ్యం కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ సేవల్ని మరింత మెరుగుపరిచారు. ఆన్‌లైన్ ద్వారా ఆయా సేవలకు సంబంధించిన ఫీజులు చెల్లించి, సరిపడా డ్యాక్యుమెంట్స్ సమర్పిస్తే చాలని, అంతేగాని దరఖాస్తుదారులు ఎవరిని ఆశ్రయించాల్సిన అవసరం లేదని, మధ్యవర్తుల ప్రమేయం, గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన అవసరం లేకుండా నేరుగా ఆన్‌లైన్ లోనే ఎంపిక చేసిన సేవలను పొందేలా తగిన చర్యలు ఇప్పటికే తీసుకున్నారు. ప్రస్తుతం దరఖాస్తుదారులు ఏజెంట్లను, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూచిస్తూ రవాణా కార్యాలయానికి వచ్చే వాహనదారులు నేరుగా హెల్ప్‌డెస్క్ ల్లోని సిబ్బందిని సంప్రదించేలా చర్యలు తీసుకోవడంతో పాటు టీ-యాప్ ఫోలియో డిస్‌ప్లే బోర్డులు వివరాణాత్మకంగా ఉండేలా ఏర్పాటు చేయాలని జేటీసీ ఆర్టీవోలను ఆదేశించారు. ఇక ఆర్టీఏ ఆఫీసులపై ఏసీబీ దాడుల అనంతరం జరిగిన పరిమాణాలు, చేపట్టిన చర్యలపై కమిషనర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ జేటీసీ రమేష్ పూర్తిస్థాయి నివేదికను తయారు చేసి నేడో.. రేపో సమర్పించనున్నారు.

18 సేవలు ఇవే..

రవాణాశాఖ మొత్తం 59 రకాల పౌరసేవలను ఆన్‌లైన్‌లో అందిస్తోంది. ఇందులో 18 సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లో టీ-యాప్ ఫోలియా ద్వారా ఎనీవేర్-ఎనీటైం పద్ధతిలో ఇంటి నుంచే పూర్తిచేసుకునేలా అవకాశం కల్పించింది. అందులో.. డూప్లికేట్ లెర్నింగ్ లెసెన్స్, డూప్లికేట్ డ్రైవింగ్ లైసెన్స్, బ్యాడ్జి మంజూరు, పాత లెసెన్సుల స్థానంలో స్మార్ట్‌కార్డులు పొందడం, లైసెన్స్ హిస్టరీ షీట్, డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్, డ్రైవింగ్ లెసెన్స్‌లో అడ్రస్ మార్పు, ప్రమాదకర లైసెన్స్(హజార్డ్స్) ఆమోదం, లైసెన్స్ ఎండార్స్‌మెంట్, గడువు తీరిన లర్నర్ లైసెన్స్ స్థానంలో కొత్త ఎల్ఎల్ఆర్, వాహన తరగతి ప్రకారం లెర్నర్ లైసెన్స్, ఎక్స్‌పైర్డ్ డ్రైవింగ్ లైసెన్స్ వాళ్లకు లెర్నర్ లైసెన్స్, ఆర్సీలో చిరునామా మార్పు, ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఓనర్‌షిప్‌తో పాటు రాష్ట్ర పరిధిలో క్లియరెన్స్ సర్టిఫికెట్, కొత్త పర్మిట్, డూప్లికేట్ పర్మిట్, పర్మిట్ రెన్యూవల్, తాత్కాలిక లేదా ప్రత్యేక పర్మిట్‌లు ఉన్నాయి. ప్రస్తుతం ఈ సేవలు విజయవంతంగా కొనసాగుతుండటంతో పాటు మరిన్ని సేవలను ఆన్‌లైన్‌లోకి తీసుకువచ్చేందుకు రవాణాశాఖ ఉన్నతాధికారులు ఒకవైపు కసరత్తు చేస్తున్నారు.

కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ అన్నారు. బుధవారం విద్యానగర్ మార్క్స్ భవన్‌లో ఐ ఎఫ్‌టీయు రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్.జనార్దన్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 3లక్షలకు పైగా కాంట్రాక్టు వర్కర్స్ సింగరేణి, కేజీబీవీ, గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ తదితర రంగాలలో ఉన్నారని వారిని పర్మినెంట్ చేయాలన్నారు. 73 రంగాల కార్మికుల కనీస వేతనాల జీవోల షెడ్యూల్డ్‌ను ప్రభుత్వం ప్రకటించింది. దీనిలో ఇప్పటికే అమలవుతున్న వేతనాల కంటే తక్కువ ఉన్నాయని,పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఉండేవిధంగా జీవోలను గెజిట్ నోటిఫికేషన్ చేసి అమలు చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇతర రాష్ట్రాలలో వీటిని వ్యతిరేకించాయి. తెలంగాణలో బీఆర్ఎస్ వ్యతిరేకించలేదు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి ఉంది. అందుకే నాలుగు లేబర్ కోడ్‌లను తెలంగాణ లో అమలు చేయవద్దని తెలిపారు. రాష్ట్రంలో మూత పడిన పరిశ్రమలను పున ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయు జాతీయ ప్రధాన కార్యదర్శిగా టి.శ్రీనివాస్ బాధ్యతల్లో ఉన్నందున రిలీవ్ చేసి ఐఎఫ్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్న ఐ.కృష్ణను రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, దాసు, భూమన్న, సిహెచ్ భూమేశ్వర్, సహాయ కార్యదర్శిలు గంట నాగయ్య, సూర్య శివాజీ, వై.గీత, కోశాధికారి సారంగపాణి, సభ్యులు నరేష్, డి.ప్రసాద్, బ్రహ్మానందం, బి.వెంకట నారాయణ, టీ.శ్రీనివాస్, ఐ.వెంకన్న, శంకర్, రాజేష్, గౌని నాగేశ్వరరావు, రాములు, తొడేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

31న మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-అంబర్‌పేట:

పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్, లాయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్(గ్రీన్ ల్యాండ్స్) సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 31న జాబ్ మేళా చేపట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు హరిసందీప్, ముప్వ రాంరెడ్డి, లక్ష్మీకుమారిలు బుధవారం తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలతో పాటు ఇతర పేరొందిన సంస్థలు పాల్గొని వివిధ రకాల ఉద్యోగులను నియమించుకొనున్నట్లు వారు వెల్లడించారు. 10వ తరగతి నుంచి బీటెక్, ఎంబీఏ అర్హత కల నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18 - 30 సంవత్సరాల వయసు వారు అర్హులన్నారు. ఈ జాబ్ మేళాలో 25 సంస్థలు పాల్గొని 5 వేల ఉద్యోగాలను భర్తీ చేసుకుంటాయని వారు తెలిపారు. ఈ జాబ్ మేళా రాణీగంజ్ గుజరాతీ హైస్కూల్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వెబ్‌సైట్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లో సంప్రదించాలన్నారు. ఫోన్ - 9542433427 లలో వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

ఉపాధ్యాయులకు ప్రత్యేకం..

అర్హత గల ఉపాధ్యాయుల నియమాకలను ప్రత్యేకించి ఈ జాబ్ మేళాలో నిర్వహించడం నియమించుకోవడం జరుగుతుంది. ఈ జాబ్ మేళాకు ప్రయివేట్ పాఠశాల యాజమాన్యలు విచ్చేసి ఉపాధ్యాయులను ఎంపిక చేసుకోవడం జరుగుతుంది. వేతనం రూ. 17 వేల నుంచి రూ.60 వేలు ఉంటుందన్నారు.

బాల సాహిత్యంతో భవిష్యత్తు ఉజ్వలం..

- సారస్వత పరిషత్తు సమ్మేళనంలో వక్తలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బాలల్లో పాఠ్యాంశాల అధ్యయనంతో పాటుగా ఉత్తమ సాహిత్య సృష్టికి ప్రోత్సాహం అందించడం తక్షణ కర్తవ్యం అని వక్తలు అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెండు రోజుల 'మాతృమూర్తి కోడూరు శాంతమ్మ స్మారక బాల సాహిత్య సమ్మేళనం' బుధవారం ప్రారంభమైంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అరచేతుల్లోకి అందడం వల్ల మంచి కన్నా దుష్పరిణామాలే ఎక్కువగా సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిలో బాలలను, యువతను మాతృభాష, సాహిత్యం, కళలు, సంస్కృతి, మానవీయ మూల్యాల వైపు మళ్లించడానికి సాహిత్యమే సోపానమవుతుందన్నారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాంత- వసంతా ట్రస్టు అధ్యక్షులు పద్మ భూషణ్ డాక్టర్ కేఐ వరప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సమ్మేళనాన్ని ప్రారంభించారు. ప్రవాహంగా కండ్ల ముందున్న మాధ్యమాల అంశాల నుంచి బాలల దృష్టి మానవ ధర్మాలు, సత్ప్రవర్తన, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అభిమానం వైపు మళ్లించాలని, ఇటువంటి కార్యక్రమాలు కొనసాగించేందుకు తెలంగాణ సారస్వత పరిషత్తుకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ బాలలకు కథ, కవిత వంటి అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసి రచనాభిరుచి వైపు ప్రోత్సాహం అందించామని, బాల సాహిత్య వికాసానికి ఇతోధికమైన కృషిని అందించే దృష్టితో రెండేళ్లుగా నిర్వహిస్తున్న బాల సాహిత్య సమ్మేళనాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటుగా ఈ రాష్ట్రాల వెలుపల నుంచి కూడా రచయితలు, ఉపాధ్యాయులు బాలసాహితీ వేత్తలు పాల్గొంటున్నారని తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి ప్రసంగిస్తూ ఉత్తమ సమాజ నిర్మాణానికి బాల సాహిత్య వికాసం ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ సుమారు 200 మంది తెలుగు ఉపాధ్యా యులు, బాల సాహితీవేత్తలు, రచయితలు, బాల సాహిత్య వికాసానికి కృషి చేస్తున్న సంస్థల ప్రతినిధులు సమ్మేళనంలో పాల్గొంటున్నారని తెలిపారు.

'సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పొందుపర్చాలి'

- పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ కె.ఐ.వరప్రసాద్ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ వైతాళికులు, బహుముఖ ప్రజ్ఞాశాలి, సురవరం ప్రతాపరెడ్డి జీవిత చరిత్రను ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో పొందుపర్చాలని, ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని శాంతా బయోటెక్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, శాంతా వసంతా ట్రస్ట్ అధ్యక్షులు పద్మ భూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ కె.ఐ.వరప్రసాద్ రెడ్డి కోరారు. తెలంగాణ వైతాళికులు సురవరం ప్రతాప రెడ్డి 128వ జయంతిని పురస్కరించుకుని 'సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి సాహితీ పురస్కారం -2024'ను సీనియర్ పాత్రికేయులు తిరునగరి ఉడయవర్లుకు అందజేసి ఘనంగా సన్మానించారు. బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సురవరం ప్రతాప రెడ్డి సాహిత్య వైజయంతి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన సభకు ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా పద్మభూషణ్ అవార్డు గ్రహీతడాక్టర్ కె.ఐ.వరప్రసాద్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టియుడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ట్రస్ట్ కార్యదర్శి సురవరం పుష్పలత హాజరయ్యారు. సభలో వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తన అక్షరమే ఆయుధంగా చరిత్ర సృష్టించిన మహనీయులు సురవరం ప్రతాప రెడ్డి సాహిత్యాన్ని అక్షరీకరించిన పాత్రికేయులు తిరునగరి ఉడయవర్లుకు అందజేయడం ఎంతో సముచితమన్నారు. మహావ్యక్తి జీవిత చరిత్ర పాఠ్యా పుస్తకాల్లో పొందపర్చితే అది భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. అనంతరం విరాహత్ అలీ మాట్లాడుతూ నిజాం నిరకుశ పాలన కాలంలో తన సాహిత్యం ద్వారా తెలంగాణ ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని రగిలించడమే కాకుండా ఓ ఆంధ్ర పండితుడు తెలంగాణలో కవులే లేరంటూ అపహాస్యం చేస్తే 350 మంది తెలంగాణ కవులను ఒక చోట చేర్చి కవితా సంపుటి ద్వారా తెలంగాణ గడ్డ పౌరుషాన్ని చాటి చెప్పిన అక్షర యోధుడు సురవరం ప్రతాప రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి, డాక్టర్ చెన్నయ్య, కవులు సురవరం ప్రతాప రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాలలో మోస్ట్ వాంటెడ్

- ఘరానా నేరస్తునితోపాటు రిసీవర్ అరెస్టు.. 8 కేసుల ఛేధింపు
- ప్రధాన నిందితుడిపై 80కిపైగా కేసులు, రిసీవర్‌పై 26కేసుల నమోదు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల ల్లో మోస్ట్‌వాంటెడ్ నేరస్తునితోపాటు ఓ రీవర్‌ను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 80గ్రాముల బంగారు ఆభరణాలు, 25గ్రాముల వెండితో పాటు ద్విచక్రవాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.6,70,000 ఉంటుందని పోలీసులు తెలిపారు. బుధవారం డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపిన వివరాల మేరకు... నాగర్‌కర్నూల్‌కు చెందిన రత్లావత్ శంకర్ నాయక్ ఘరానా నేరస్తుడు. జల్సాలకు అలవాటైన నిందితుడు గంజాయి, మద్యానికి బానిసైయ్యాడు. ఈ క్రమంలో వరసనేరాలకు పాల్పడుతున్నాడు. రాచకొండ, సైబరాబాద్, హైదరాబాద్ మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలోనే కాకుండా మహబూబ్ నగర్, వనపర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలల్లో తాళాలేసిన ఇండ్లను టార్గెట్ చేస్తున్న నిందితుడు ఇంటోని బంగారు ఆభరణాలు, వెండి, విలువైన వస్తువులతో పాటు నగదును ఎత్తుకెళ్తున్నాడు. 12ఏండ్ల క్రితం ఓ హత్యాయత్నం కేసులో గద్వాల్ పోలీసులకు చిక్కిన నిందితుడు జైలుకెళ్లాడు. అప్పటి నుంచి వివిధ కేసులల్లో పలుసార్లు జైలు కెళ్లొచ్చినా నిందితుడిలో మార్పు రాలేదు. ఇక్కడ పోలీసుల నిఘా అధికం కావడంతో ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, గుంటూర్, ఒంగోల్ తది తర ప్రాంతాల్లో దోపిడీలు చేశాడు. అక్కడ 80 కేసుల వరకు నమోదు కావడంతో పోలీసులు పీడీ యాక్టు నమోదు చేశారు. హైదరాబాద్, రాచ కొండ, సైబరాబాద్ మూడు కమిషనరేట్ల పరిధిలో సైతం నాలుగు సార్లు పీడీయాక్టు నమోదు చేశారు. దోపిడీ చేసిన సొమ్మును వనస్థలి పురంకు చెందిన బంద్రవల్లి రాకేష్‌కు విక్రయించేవాడు. రాకేష్‌పైన కూడా 26కేసులున్నాయని డీసీపీ తెలిపారు. జైలులో వీరిద్దరికి పరియం ఏర్పడిందని, జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఇద్దరు కలిసి పలు దోపిడీ లు సైతం చేసినట్టు విచారణలో తేలిందన్నారు. ఈ కార్యక్ర మంలో ఇన్‌స్పెక్టర్ ఎస్.రామకృష్ణ, ఎస్ఐ డీ.శ్రీకాంత్ గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

'కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో ఆన్ లైన్ దరఖాస్తులు'

- నేషనల్ స్కిల్ అకాడమీ కో-ఆర్డినేటర్ శ్రీమన్ రెడ్డి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

కేంద్ర ప్రభుత్వ ఆమోదిత కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ దరఖాస్తులను రాష్ట్రవ్యాప్తంగా ఆహ్వానిస్తున్నట్టు నేషనల్ స్కిల్ అకాడమీ కో-ఆర్డినేటర్ శ్రీమన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆమోదిత నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దేశ విదేశాలలో అత్యధిక ఉద్యోగావకాశాలు గల లేటెస్ట్ ఇంటర్నేషనల్ కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కోర్సుల్లో ఆన్ లైన్ శిక్షణకు రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు కోరుతోందన్నారు. ఇంటర్ పాస్, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా అభ్యర్థులు ఈ క్రింది కోర్సుల్లో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు.ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాల్సిన 50కి పైగా లేటెస్ట్ ఇంటర్నేషనల్ సాఫ్ట్‌వేర్ కోర్సులు ఆర్టిఫీషియల్ ఇంటలి జెన్స్, మిషన్ లార్నింగ్, బిజినెస్‌అనలిటిక్స్, దేవోప్స్, ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, పైథాన్, డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్, ప్రాజెక్ట్ మేనేజి మెంట్, బ్లాక్ చైన్, డీప్ లెర్నింగ్, సాస్, సెలీనియం, సేల్స్ ఫోర్స్, సాఫ్ట్ వేర్ డెవలప్మెంట్, జావా, ఒరాకిల్ లాంటి కంప్యూటర్ సాఫ్ట్ వేర్ సర్టిఫికేషన్ కోర్సుల్లో ఆన్ లైన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆమోదిత సర్టిఫికెట్ ప్రదానం చేస్తామన్నారు. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు దేశ విదేశా లలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్‌సైట్: www.nationalskil-lacademy.in దరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేదీ: 05/06/ 2024, ఫోన్ నెంబర్: 9505800050కు సంప్రదించగలరని ఆయన కోరారు.

క్యాప్సికంతో టేస్టీగా...


క్యాప్సికం చాలామందికి నచ్చదు. పచ్చి వాసన వస్తుందని పక్కన పెడతారు. నిజానికి క్యాప్సికం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వారానికి ఒక్కసారైనా వీటిని తినడం చాలా అవసరం. ఎందుకంటే ఇందులో కొవ్వు చాలా తక్కువ. అంతేకాదు వీటిని తినడం వల్ల అదనపు కొవ్వు కూడా కరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారు కచ్చితంగా తినాల్సిన కూరగాయల్లో క్యాప్సికం ఒకటి. ఇవి ట్రైగ్లిజరైడ్స్ తగ్గిస్తాయి. దీనివల్ల గుండెకు రక్షణ లభిస్తుంది. వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలూ చాలా ఎక్కువే. అలాగే కొన్ని రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవడంలోనూ క్యాప్సికం ముందుంటుంది. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్న క్యాప్సికంతో చేసే వెరైటీ వంటలు నేటి మానవిలో...



పచ్చడి

కావలసిన పదార్థాలు : క్యాప్సికం- రెండు, వెల్లుల్లి రెబ్బలు - నాలుగు, చింతపండు - నిమ్మకాయ సైజంత, నూనె - కొద్దిగా. జీలకర్ర - అర స్పూను, మెంతులు - అర స్పూను. ఉప్పు - రుచికి సరిపడా.

తయారీ విధానం : క్యాప్సికమ్‌ను చిన్న ముక్కలుగా కోసి పక్కన పెట్టుకోవాలి. స్టవ్ మీద కళాయి పెట్టి మూడు స్పూన్ల నూనె వేయాలి. ఆ నూనెలో అర స్పూను జీలకర్ర, అర స్పూన్ మెంతులు వేసి వేయించాలి. ఆ తర్వాత క్యాప్సికం ముక్కలను వేసి కలిపి మూత పెట్టాలి. క్యాప్సికమ్ ముక్కలు మెత్త పడే వరకూ



వేయించుకోవాలి. రుచికి సరిపడా ఉప్పును కూడా వేసుకోవాలి. ఈ మొత్తం మిశ్రమాన్ని చిన్న మంట మీద మగ్గనివ్వాలి. నూనె పైకి తేలి ఇగురులాగా అవుతుంది. ఇప్పుడు స్టవ్ ఆఫ్ చేయాలి. ముందుగానే చింతపండును నానబెట్టుకొని ఉంచుకోవాలి. ఈ మొత్తం మిశ్రమాన్ని రోటిలో కానీ, మిక్సీలో కానీ మరీ మెత్తగా కాకుండా రుబ్బుకోవాలి. అంతే క్యాప్సికం పచ్చడి రెడీ అయినట్టే. ఇది వేడి వేడి అన్నంలో చాలా టేస్టీగా ఉంటుంది.

మసాలా రైస్

కావలసిన పదార్థాలు : క్యాప్సికం - రెండు, వండిన అన్నం - మూడు కప్పులు, కొబ్బరి తురుము - ఒక స్పూను, కొత్తిమీర తరుగు - రెండు స్పూన్లు, దాల్చిన చెక్క - చిన్న ముక్క, పల్లీలు - రెండు స్పూన్లు, నెయ్యి - తగినంత, తాలింపు దినులు - కొద్దిగా.

తయారీ విధానం : అన్నాన్ని పొడిపొడిగా వచ్చేలా వండుకోవాలి. అందులో ఒక స్పూన్ నెయ్యిని వేసి కలిపి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి కొద్దిగా నెయ్యి వేసుకోవాలి. అందులో పల్లీలను వేసుకోవాలి. అవి కొద్దిగా వేగాక ఆవాలు, జీలకర్ర, మినపప్పు, కొద్దిగా దాల్చిన చెక్క, ఎండుమిర్చి వేసి చిటపటలాడించాలి. ఇప్పుడు ఇవన్నీ మిక్సీలో వేసి మెత్తగా పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. మసాలా పొడి రెడీ అయినట్టే. ఇప్పుడు అదే పాత్రలో కాస్త నూనె వేసి సన్నగా తరిగిన క్యాప్సికం ముక్కలను వేసి వేయించుకోవాలి.

క్యాప్సికం ముక్కలు కాస్త పచ్చిగా ఉంటేనే టేస్టు బాగుంటుంది. ఇప్పుడు తురిమిన కొబ్బరి, ముందుగా రుబ్బి పెట్టుకున్న మసాలా పొడి, రుచికి సరిపడా ఉప్పును వేసి లైట్‌గా వేయించుకోవాలి. ఉడికించిన అన్నాన్ని అందులో వేసి బాగా కలుపుకోవాలి. స్టవ్ ఆఫ్ చేసి పైన కొత్తిమీర తరుగు చల్లుకోవాలి. అంతే క్యాప్సికం మసాలా రైస్ రెడీ అయినట్టే. పిల్లలు, పెద్దలు కూడా దీన్ని ఇష్టంగా తింటారు.

చీజ్ స్టఫ్ట్ క్యాప్సికం

కావలసిన పదార్థాలు : క్యాప్సికం - రెండు, పనీర్ తురుము - అరకప్పు, జీలకర్ర పొడి - ఒక స్పూను, ఉల్లిగడ్డ - ఒకటి, ఉడకబెట్టిన ఆలూ - రెండు, చీజ్ తురుము - అరకప్పు, నూనె - అర స్పూను, కారం - ఒక స్పూను, గరం మసాలా పొడి - అర స్పూను, పచ్చిమిర్చి - రెండు, మిరియాల పొడి - ఒక స్పూను, ఉప్పు - రుచికి సరిపడా,


తయారీ విధానం : ఓవెన్ ముందుగానే ప్రీ హీట్ చేసుకుని పెట్టుకోవాలి. క్యాప్సికంను మధ్యలోకి రెండు ముక్కలు చేయాలి.



రెండువైపులా ఉన్న గింజలను తీసేయాలి. అప్పుడు అవి చిన్న కప్పుల్లాగా అవుతాయి. వాటిని పక్కన పెట్టుకోవాలి. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. నూనెలో సన్నగా తరిగిన ఉల్లిగడ్డలు, ఉడకబెట్టిన ఆలూ తురుము, పనీర్ తురుము, కారం, గరం మసాలా, మిరియాలు పొడి, ఉప్పు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, జీలకర్ర పొడి వేసి బాగా కలుపుకోవాలి. ఈ మొత్తం మిశ్రమాన్ని ఐదు నుంచి ఏడు నిమిషాలు వేయించుకోవాలి. అవి బాగా వేగాక తీసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు క్యాప్సికంలో ఈ మిశ్రమాన్ని వాటిలో స్టఫ్ చేయాలి. స్టఫ్ చేశాక పైన చీజ్ తురుమును పూర్తిగా చల్లుకోవాలి. బేకింగ్ ట్రేలో పెట్టి 20 నిమిషాలు బేక్ చేయాలి. అంతే చీజ్ స్టఫ్ట్ క్యాప్సికం రెడీ అయినట్టే.

క్యాప్సికమ్ గ్రేవీ కరీ..

కావలసిన పదార్థాలు : నూనె - 2 టేబుల్ స్పూన్, క్యాప్సికమ్ - 4 (చతురస్రాకారంలో కట్ చేసుకోవాలి), జీలకర్ర - 1/2 టీస్పూన్, బిర్యానీ ఆకులు - 2, పెద్ద ఉల్లిపాయ - 2 (సన్నగా తరిగినవి), ఎండు మిర్చి-2, అల్లంవెల్లుల్లి పేస్ట్ - 1 టేబుల్ స్పూన్, టొమాటోలు - 2 (సన్నగా తరిగినవి), శనగ పిండి - 1 టేబుల్ స్పూన్, కారం - 1 టేబుల్ స్పూన్, ధనియాల పొడి - 1 టేబుల్ స్పూన్, పసుపు - కొద్దిగా, గరం మసాలా - ఒక స్పూను, ఉప్పు - రుచికి తగినంత. పెరుగు - 3 టేబుల్ స్పూన్లు, నీరు - కావలసిన పరిమాణం, కసూరి మేతి - కొద్దిగా.



తయారీ విధానం : బాండీలో నూనె పోసి వేడయ్యాక ఎండుమిర్చి, ఉల్లిపాయలు వేసి రెండు నిమిషాలు వేయించి ప్లేట్‌లోకి తీసుకుని ఉంచుకోవాలి.

తర్వాత అదే బాండీలో మరి కొంచెం నూనె వేసి జీలకర్ర, బిర్యానీ ఆకులు వేసి తాలింపు వేయాలి. ఇప్పుడు అందులో అల్లం, వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి. తర్వాత టొమాటోలు వేసి మెత్తగా వేయించాలి. టొమాటోలు ఉడికే ముందు మరో పొయ్యి మీద శనగ పిండిని పచ్చి వాసన లేకుండా వేయించుకోవాలి. టమాటాలు బాగా వేగిన తర్వాత కారం, ధనియాల పొడి, గరం మసాలా, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలుపుకోవాలి. పెరుగు, వేయించిన శెనగపిండి వేసి బాగా కలుపుకోవాలి. గ్రేవీకి కావల్సినంత నీళ్లు పోసి ఉండలు లేకుండా కలుపుతూ రెండు నిమిషాలు మరిగించాలి. తర్వాత వేయించిన మిరపకాయలు, ఉల్లిగడ్డలువేసి 5 నిముషాలు బాగా మరిగించుకోవాలి. పైన కసూరి మెంతిని వేసుకుని.. తిప్పితే రుచికరమైన క్యాప్సికమ్ గ్రేవీ రెడీ.

క్యాప్సికం పులావ్

కావలసిన పదార్థాలు : బాస్మతి రైస్ రెండు కప్పులు, క్యాప్సికం - మూడు, లవంగాలు - నాలుగు, వెల్లుల్లి రెబ్బలు - నాలుగు, నూనె - నాలుగు స్పూన్లు, అల్లం - చిన్న ముక్క, యాలుకలు - రెండు, నీళ్లు - సరిపడినన్ని, గరం మసాలా పొడి - అర స్పూన్, ఉప్పు - రుచికి సరిపడా, జీడిపప్పు - గుప్పెడు, దాల్చిన చెక్క - చిన్న ముక్క, జీలకర్ర - రెండు స్పూన్లు, నల్ల మిరియాల పొడి - అర స్పూను, పచ్చిమిర్చి -మూడు.

తయారీ విధానం : బాస్మతి బియ్యాన్ని కడిగి అరగంటపాటు నీళ్లలో నానబెట్టుకోవాలి. జీడిపప్పు, వెల్లుల్లి రెబ్బలు, పచ్చిమిర్చి, అల్లం మిక్సీలో వేసి మెత్తగా రుబ్బుకోవాలి. అవసరమనుకుంటే నీళ్ల కలుపుకోవచ్చు. ఇప్పుడు స్టవ్ మీద గిన్నె పెట్టి బాస్మతి బియ్యం ఉడికించేందుకు ఒకటికి ఒకటిన్నర నీటిని పోసుకోవాలి. ఆ నీరు మరుగుతున్నప్పుడు నానబెట్టుకున్న బాస్మతి బియ్యాన్ని వేయాలి. అందులోనే రుచికి సరిపడా ఉప్పు, యాలకులు, దాల్చిన చెక్క, లవంగాలు వేసి ఉడికించాలి. అన్నం ముద్దవ్వకుండా పొడిపొడిగా వచ్చేలా వండుకోవాలి. ఇప్పుడు పులావ్ కోసం వేరే



కళాయిని స్టవ్ మీద పెట్టాలి. అందులో నూనె వేసి కాగాక.. జీలకర్ర వేసి వేయించుకోవాలి. అందులోనే జీడిపప్పు, వెల్లుల్లి పేస్ట్ వేసుకోవాలి. అవి వేగాక సన్నగా తరుక్కున్న క్యాప్సికం, వేసి వేయించాలి. గరం మసాలా పొడి, మిరియాల పొడి వేయాలి. మూత పెట్టి క్యాప్సికం ఉడకనివ్వాలి. ఐదు నిమిషాలు ఉడకనిచ్చాక మూత తీసి కలుపుకోవాలి. అందులో ముందుగా ఉడికించుకున్న బాస్మతి అన్నాన్ని వేసి పొడిపొడిగా వచ్చేలా మొత్తం కలుపుకోవాలి. పైన స్ప్రింగ్ ఆనియన్స్ చల్లుకోవాలి. అంతే క్యాప్సికం పులావ్ రెడీ అయినట్టే. దీన్ని వేడి వేడిగా తింటే చాలా రుచిగా ఉంటుంది. స్పైసీగా తినాలనుకునే వారు పచ్చిమిర్చిని ఎక్కువ వేసుకుంటే సరిపోతుంది. ■

మీ గుండె పదిలంగా ఉండాలంటే...

ఈరోజుల్లో వయసుతో తేడా లేకుండా చాలా మంది గుండె సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందుకే గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలంటున్నారు వైద్యులు.

గుండె ఆరోగ్యంగా ఉండాలంటే లైఫ్‌స్టైల్‌లో కొన్ని మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా సెడంటరీ లైఫ్‌స్టైల్ నుంచి యాక్టివ్ లైఫ్‌స్టైల్‌కు మారాలి. వీటితోపాటు



గమనించుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన విషయాలేంటంటే..

గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చూసుకోవాలి. మూడు నుంచి అయిదు శాతం వరకు బరువు తగ్గడం వల్ల రక్తంలో కొన్ని కొవ్వులు, రక్తంలో గ్లూకోజ్, టైప్-2 డయాబెటిస్ ప్రమాదం కొంత వరకు తగ్గుతుంది.

ఏ వయసు వారైనా కంటి నిండా నిద్రపోవాలి. పెద్దలకు రాత్రిపూట కనీసం ఏడు గంటల నిద్ర అవసరం. రోజూ ఒకే సమయాల్లో పడుకోవడం, మేల్కోవడం చేయాలి.

స్మోకింగ్, డ్రింకింగ్, గుట్కాల వాడకాన్ని మానేయాలి. ఈ అలవాటు ఇప్పటికిప్పుడు మానేసినా గుండె జబ్బు ప్రమాదం సగం తగ్గుతుంది.

పండ్లు, బీన్స్, చిక్కుళ్లు వంటివి, చేపలు, తక్కువ కొవ్వు లేదా కొవ్వు లేని ఉత్పత్తులు, తృణధాన్యాలు, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు కలిగిన పదార్థాలు తీసుకోవాలి. అప్పుడప్పుడు ఫాస్టింగ్ ఉండడం కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.

ఎక్కువ ఉప్పు, చక్కెర ఉండేవి, ప్రాసెస్ చేసిన కార్బోహైడ్రేట్ ఆహారాలు, ఆల్కహాల్, మాంసం, కొవ్వు, కార్బోనేటెడ్ డ్రింక్స్, పాల ఉత్పత్తులు, వేయించిన ఫాస్ట్ ఫుడ్, చిప్స్, కాల్చిన ఆహారం వంటివాటికి దూరంగా ఉండాలి.

రోజూ 20 నిమిషాల పాటైనా వ్యాయామం చేయాలి. వారానికి కనీసం 150 నిమిషాలు వ్యాయామం ఉండేలా చూసుకోవాలి.

ఉద్యోగాలు చేసేవాళ్లు ఒకేరకమైన పనికి అతుక్కుపోవడం వల్ల తెలియకుండానే స్ట్రెస్ పెరుగుతుంది. కాబట్టి ఉద్యోగులు వర్క్ లైఫ్ బ్యాలెన్స్ సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. ఆఫీస్ అయిపోయిన తర్వాత ఫ్యామిలీతో టైం స్పెండ్ చేయాలి.

ఈ మధ్య కాలంలో యూత్ వెస్టర్న్ ఫుడ్స్‌ను ఎక్కువ ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా పిల్లలు ఇలాంటి జంక్ ఫుడ్‌కు ఎక్కువగా అలవాటైతే.. ఫ్యూచర్‌లో గుండె జబ్బుల బారిన పడే ప్రమాదం పెరుగుతుంది.

విటమిన్ బిలో ఉండే ఫోలిక్ యాసిడ్ గుండె ప్రమాదాలను తగ్గిస్తుంది. అలాగే మెగ్నీషియం, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఫుడ్స్ కూడా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

అన్నింటికంటే ముఖ్యంగా మానసిక ఆరోగ్యానికి గుండె ఆరోగ్యానికి లింక్ ఉంది. డిప్రెషన్, బాధతో ఉండేవాళ్లకు రక్తప్రసరణ కష్టంగా మారుతుంది. అలాకాకుండా ఎప్పుడూ నవ్వుతూ ఉంటే.. బ్లడ్ వెజిల్స్ రిలాక్స్ అయ్యి రక్త సరఫరా పెరుగుతుంది. ఒత్తిడిని తగ్గించుకునేందుకు కార్డియో వర్కవుట్లు, యోగా, ధ్యానం వంటివి చేయొచ్చు. ■

అదిగో వచ్చేస్తున్నాయ్..

(మొదటిపేజీ తరువాయి)

మెరుపులు, గాలులతో కూడిన భారీ నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేటి నుంచి జూన్ 2 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కేంద్ర వాతావరణ శాఖ అధికారులు తెలుపుతూ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది.

4,5 తేదీల్లో ఏపీ, తెలంగాణలకు నైరుతి విస్తరణ !

- రాష్ట్రంలో పెరిగిన పగటి పూట ఉష్ణోగ్రతలు

నతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అన్నదాతలకు గుడ్ న్యూస్. గురువారం నైరుతి రుతుపవనాలు ప్రవేశంతో తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జులై నాలుగు, ఐదు తేదీల నాటికి (ఒకటెండ్రు రోజులు అటూఇటూ) విస్తరించే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న ప్రకటించారు. రాష్ట్రంలో రాబోయే రెండు రోజుల్లో పగటి పూట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. అదే సమయంలో రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. రాష్ట్రంలో బుధవారం పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. మంచిర్యాల జిల్లా కొండాపూర్‌లో అత్యధికంగా 46.4 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది.

జయ జయహే తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

గడుస్తున్న నేపథ్యంలో జూన్ 2న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర చిహ్నం, రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ సమీక్షలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జయజయహే గేయ రచయిత అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, అద్దంకి దయాకర్, సీఎం సలహాదారు వేం నరెందర్‌రెడ్డి, జేఏసీ నేత రఘు తదితరులు పాల్గొన్నారు.

షార్జీల్ ఇమామ్‌కు ఉపశమనం

(మొదటిపేజీ తరువాయి)

షార్జీల్ ఇమామ్‌కు కాస్త ఊరట లభించింది. ఢిల్లీ హైకోర్టు బుధవారం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఢిల్లీ అల్లర్ల కేసులో మాత్రం ఆయన జైలులోనే ఉండనున్నారు. ఈ కేసులో చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం ఆరోపణలతో కూడిన పెద్ద కుట్ర కేసులో అతను జైలులోనే గడపనున్నారు. ఈ మేరకు న్యాయమూర్తులు సురేష్ కుమార్ కైత్, మనోజ్ జైన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు ఇచ్చింది. షార్జీల్ ఇమామ్ జనవరి 28, 2020 నుంచి జైలులో ఉన్నారు.

ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ(జేఎన్‌యూ)లో మాజీ స్కాలర్ షార్జీల్ ఇమామ్.. 2019లో జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీలో, 2020లో అలీఘర్ ముస్లిం యూనివర్సిటీలో వివాదాస్పద సీఏఏకు వ్యతిరేకంగా జరిగిన నిరసనల సందర్భంగా చేసిన ప్రసంగాలకు సంబంధించినది ఈ కేసు. ఫిబ్రవరి 17న ఢిల్లీ కోర్టు బెయిల్ నిరాకరించటంతో షార్జీల్ ఇమామ్ హైకోర్టును ఆశ్రయించారు. షార్జీల్ ఇమామ్ చట్టబద్ధమైన బెయిల్ దరఖాస్తుపై నిర్ణయం తీసుకోవాలని ఢిల్లీ హైకోర్టు జనవరి 30న ఇచ్చిన ఆదేశాలను ట్రయల్ కోర్టు అనుసరించింది. షార్జీల్ ఇమామ్ నాలుగు సంవత్సరాలు జైలులో గడిపినందున ఆయన చట్టబద్ధమైన బెయిల్‌కు అర్హుడని ఆయన తరపు న్యాయవాది వాదించాడు. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంలోని సెక్షన్ 13 ప్రకారం దోషిగా తేలితే గరిష్ఠంగా ఏడేళ్ల శిక్ష పడే అవకాశం ఉన్నదని చెప్పారు. సీఆర్పీసీలోని సెక్షన్ 436ఏ ప్రకారం.. వ్యక్తులు కస్టడీలో ఉన్న నేరానికి నిర్దేశించిన గరిష్ఠ శిక్షలో సగానికి పైగా గడిపినట్టయితే వారిని జైలు నుంచి విడుదల చేయవచ్చు.

ఆ..ఒక్కటీ అడక్కు

(మొదటిపేజీ తరువాయి)

మాత్రం వినడం లేదు. రెండు, మూడేండ్లుగా మే నెలలోనే వర్షాలు కురవటం...ఆ తర్వాత మొఖం చాటేస్తున్నా రైతుల తీరు మారట్లేదని అధికారులు చెబుతున్నారు. అదును కాకముందే విత్తనాలు వేస్తుండటంతో అవి దెబ్బతింటున్నాయి. ఇలా చేయడం వల్ల రెండు, మూడుసార్లు విత్తనాలు వేయాల్సి వస్తోంది. దాంతో రైతులకు కావాల్సిన విత్తన రకాల కొరత ఏర్పడుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది తమకు కావాల్సిన విత్తన రకాల కోసం రైతులు తిప్పలుపడుతున్నారు. ముందే కొనుగోలు చేయాలనే ఆత్రుతతో అదనపు ధర వెచ్చిస్తున్నారు. ఫలితంగా డిమాండున్న 450 గ్రాముల పత్తి విత్తన ప్యాకెట్ ధర రూ.864 ఉండగా, కొన్నిచోట్ల అప్పుడే రూ.1,500కి పైగా ధరకు విక్రయిస్తున్నారు. లేదంటే అడిగిన విత్తన రకంతో పాటు మరో రకం విత్తన ప్యాకెట్లనూ అంటగడుతున్నారని రైతులు వాపోతున్నారు.

పొరుగు జిల్లాలు.. వేరే ప్రాంతాల నుంచి రాకతో కొరత

రాష్ట్రంలోని పలు ప్రాంతాలు, ఇతర జిల్లాలు, రాష్ట్రాలతో సరిహద్దులను పంచుకుంటుండటం తో ఆయా జిల్లాలు, రాష్ట్రాల నుంచి రైతులు తెలంగాణలోని వివిధ పట్టణాలకు వచ్చి పత్తి విత్తనాలను కొనుగోళ్లు చేస్తున్నారు. డిమాండ్ ఉన్న విత్తనాలను అవసరమైతే అదనపు ధర వెచ్చించి మరీ కొంటున్నారు. దీనివల్ల స్థానికంగా కొరత ఏర్పడుతోంది. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో 50కి పైగా నాణ్యమైన పత్తి విత్తన రకాలు అందుబాటులో ఉన్నా రైతులు నాలుగైదు రకాలపై మాత్రమే ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా ఒకరకం విత్తనాన్నే ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా అడుగుతున్నారు. ఆ రకం విత్తనాల కోసం విత్తన డీలర్లు, దుకాణాదారులు, వ్యవసాయశాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఖమ్మం జిల్లా మధిర ప్రాంతానికి చెందిన రైతులు ఓ కంపెనీ సీడ్స్ కోసం పదుల సంఖ్యలో ఏకంగా జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయానికి మంగళవారం వచ్చారు. గతేడాది ఆ రకం విత్తనాన్ని సాగు చేయడంతో ఎకరానికి 15 క్వింటాలకు పైగా దిగుబడి వచ్చిందని చెబుతూ.. తిరిగి అవే విత్తనాలను ఇప్పించాలని అధికారపార్టీ నేతలతో అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. దీనిపై వ్యవసాయ అధికారి సరిత ప్రభుత్వం ధ్రువీకరించిన అనేక రకాల బీటీ పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, వాటిలో ఏదైనా సత్ఫలితమే ఇస్తుందని సూచించినా రైతులు మాత్రం తమకు అదే రకం కావాలని పట్టుబడుతుండటం కనిపించింది. రైతుల ఆకాంక్షను అధికారులు.. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. బాగా కొరత ఏర్పడితే డిమాండ్ లేని ప్రాంతాల నుంచి ఆ విత్తనాలను జిల్లాకు తీసుకొద్దామని చెప్పినట్టు సమాచారం.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పత్తి సాగు.. విత్తన లభ్యత..

ఖమ్మం జిల్లాలో మొత్తం 7.03 లక్షల ఎకరాల సాగు భూమి ఉంది. దీనిలో వరి తర్వాత అధికంగా పత్తినే సాగు చేస్తున్నారు. 2,01,834 ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని వ్యవసాయశాఖ అంచనా. దీని కోసం 5 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లను జిల్లాలో అందుబాటులో ఉంచారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెంలో 2.2 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తుండగా 2,47,044 పత్తి విత్తన ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. దీనిలో సుమారు 30వేల ప్యాకెట్లు ఇప్పటికే విక్రయించారు. కానీ ఉమ్మడి జిల్లాలో రకరకాల నేలలు ఉన్నాయి. ఎర్రనేలల్లోనూ నల్లరేగడికి సూట్ అయ్యే ఒకే ఒక విత్తన రకాన్ని రైతులు ఎక్కువగా ఆశిస్తుండటం గమనార్హం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8.50లక్షల ఎకరాల్లో పత్తి పంటను సాగుచేస్తారు. ఎకరాకు కేజీన్నర పత్తి విత్తనాల అవసరం ఉంటుంది. అయితే మార్కెట్‌లో 70శాతం విత్తనాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

నాణ్యమైన పత్తి విత్తనాలేవైనా పది క్వింటాళ్లకు పైగా దిగుబడి : మోర కోటిరెడ్డి, రైతు, మేడిదపల్లి

ఒకే రకం పత్తి విత్తనం కోసం అందరూ ఎగబడుతుండటంతో బ్లాక్‌లో విక్రయిస్తున్నారు. సాధారణంగా రూ.864కు లభించే ఆ విత్తన ప్యాకెట్‌ను రూ.1500కు కొంటున్నారు. నేను 12 ఎకరాల్లో పత్తి వేస్తున్నా. కానీ ఒక్క ప్యాకెట్ కూడా ఆ విత్తన రకాన్ని తీసుకోలేదు. నాణ్యమైన పత్తి విత్తన రకాల్లో ఓ మూడింటిని తీసుకున్నా. ఎకరానికి పది క్వింటాళ్లకు పైగా దిగుబడి ప్రతి ఏటా సాధిస్తున్నా. విత్తనాన్ని బట్టి కాదు వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యత, సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులను బట్టి దిగుబడి ఉంటుందని నా అభిప్రాయం.

పేదలకు భారంగా ప్రజా రవాణా

(మొదటిపేజీ తరువాయి)

టిక్కెట్ రేటు గణనీయంగా పెరిగిపోయింది. కానీ ఆ రైళ్ల వేగం, వాటిలో సౌకర్యాలు మాత్రం అలాగే ఉన్నాయి. ఇక తత్కాల్ టిక్కెట్ పొందడం భగీరథ ప్రయత్నమే. ప్రీమియర్ తత్కాల్ రేట్లు విమాన టిక్కెట్ రేట్లతో పోటీ పడుతున్నాయి.

భద్రతా వైఫల్యాలు

రైళ్లలో భద్రత గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. గత సంవత్సరం బాలాసోర్‌లో జరిగిన ఘోర ప్రమాదంలో 300 మంది ప్రాణాలు కోల్పోగా వెయ్యి మందికిపైగా గాయపడ్డారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే భద్రత గుర్తుకు రావడం శోచనీయం. రైలు ప్రమాదాలకు ప్రధాన కారణం పట్టాలు తప్పడమేనని మీకు తెలుసా? ఇప్పటికీ 10.000 కిలోమీటర్ల ట్రాక్ పునరుద్దరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. 98శాతం రైల్ నెట్‌వర్క్‌లో కవచ్ సిస్టమ్ లేనే లేదు. భద్రత కోసం ఖర్చు చేయాల్సిన సొమ్ము పక్కదారి పడుతోందని గత సంవత్సరం కాగ్ వేలెత్తిచూపింది. సరకు రవాణా రైళ్ల వేగం పెరిగిందని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ వాస్తవానికి అది తగ్గిపోయింది. 2010-11లో గంటకు 27.2 కిలోమీటర్ల వేగంతో నడిచిన గూడ్సు రైలు 2019-20లో 24.4 కిలోమీటర్ల వేగంతో మాత్రమే నడిచింది.

అధ్వానంగా ప్రజా రవాణా

కోట్లాది రూపాయల విలువైన రైల్వే ఆస్తులు ఇప్పుడు ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. అదానీకి దేశంలోనే అత్యంత పొడవైన (300 కిలోమీటర్లు) రైల్వే లైను ఉంది.



రైల్వేలో ప్రస్తుతం మూడు లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేయాల్సిన ప్రభుత్వం, సిబ్బందితో అదనపు గంటలు పని చేయిస్తోంది. దీంతో సిబ్బందిపై ఒత్తిడి పెరిగి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రైల్వేల పనితీరును గమనించిన ప్రయాణికులు బస్సులను ఆశ్రయిస్తున్నారు. బస్సు టాపులు, ఫుట్‌బోర్డులపై ఎక్కి ప్రయాణించడం నిత్యకృత్యమైపోయింది. ఒడిశా, గోవా వంటి రాష్ట్రాల్లో ప్రజా రవాణాను అభివృద్ధి చేయలేదు. అక్కడ ప్రభుత్వ బస్సులు కన్పించవు. కొన్ని రూట్లలో మాత్రం ప్రయివేటు బస్సులు తిరుగుతుంటాయి. పలు రాష్ట్రాల్లో ప్రభుత్వ బస్సులు తిరుగుతున్నప్పటికీ సమయపాలన కన్పించదు. బస్సులను తరచూ రద్దు చేస్తుంటారు. రాజకీయ నాయకులకు మాత్రం బస్సులు ఎప్పుడూ అందుబాటులోనే ఉంటాయి. వాటిలోనే సభలకు జనాన్ని తరలిస్తుంటారు.

రహదారుల ప్రయివేటీకరణ

కొన్ని రాష్ట్రాల్లో రహదారుల ప్రయివేటీకరణ జరుగుతోంది. హర్యానా, కర్నాటక, తమిళనాడు, ముంబయిలో రోడ్‌వేస్ ఉద్యోగులు సమ్మెలు చేయడంతో బస్సు సర్వీసులు ఇప్పటికీ ప్రభుత్వం చేతిలోనే ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బస్‌స్టాండ్‌లను ప్రయివేటీకరించాలని యోచిస్తోంది. ప్రయివేటు బస్సుల్లో స్టూడెంట్ పాసులు, సీనియర్ సిటిజన్ పాసులు, ఉచిత సేవలు అనేవే ఉండవు. అధ్వానంగా ఉండే రోడ్లను చూస్తుంటే దేశంలో ప్రజా రవాణా వ్యవస్థ ఎందుకు వెనుకబడి ఉన్నదో అర్థమవుతుంది. 2022 నాటికి జాతీయ రహదారుల సంఖ్యను రెట్టింపు చేయాల్సి ఉంది. కానీ వాస్తవమేమిటో మనకు తెలుసు. జాబితాలో రాష్ట్ర రహదారులను చేర్చి జాతీయ రహదారుల సంఖ్యను ఎక్కువగా చూపుతున్నారు. అనేక రోడ్డు నిర్మాణ ప్రాజెక్టులు నత్తనడక నడుస్తుండడంతో వాటి నిర్మాణ వ్యయం పెరిగిపోతోంది. ఎన్నికల బాండ్ల ద్వారా అధికార పార్టీకి విరాళాలు సమకూర్చిన వారికే నిర్మాణ ప్రాజెక్టులు దక్కాయి.

అభివృద్ధి ఆటలో పావులుగా బ్యాంకులు

అభివృద్ధిపై పాలకులు ఎన్ని హామీలు కుమ్మరిస్తున్నప్పటికీ ఇప్పటికీ ప్రతి గ్రామానికీ రోడ్డు సౌకర్యం లేదు. గర్భిణులు, రోగులను నానా కష్టాలు పడుతూ ఆస్పత్రులకు తరలించాల్సిన దుస్థితి నెలకొంది. మౌలిక సదుపాయాల కల్పన పేరిట జరుగుతున్న ఆటలో సామాన్యుడితో పాటు నష్టపోతోంది ఎవరో తెలుసా? బ్యాంకులు. అవును...ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు రావాల్సిన వేలాది కోట్ల పారుబకాయిలు రోడ్డు రంగానికి చెందినవే. దేశంలో రవాణా సౌకర్యాలు తగినంతగా లేవని, అవి ప్రయాణికులతో కిక్కిరిసి ఉంటున్నాయని, నిర్వహణ అధ్వానంగా ఉంటోందని గత సంవత్సరం నిర్వహించిన ఓ సర్వేలో 85 శాతం మంది ప్రజలు అభిప్రాయపడ్డారు.

మార్కెట్‌కు ఎన్నికల భయాలు

(మొదటిపేజీ తరువాయి)

పడిపోయింది. బుధవారం సెషన్‌లో 0.2 శాతం తగ్గి 83.34 వద్ద ముగిసింది. ఇంతక్రితం సెషన్‌లో ఇది 83.17 వద్ద ముగిసింది. ఏప్రిల్ 12 తర్వాత ఇదే కనిష్టం. నెలాఖరు కావడంతో చమురు దిగుమతిదారులు డాలర్ల కొనుగోళ్లను పెంచడంతో రూపాయి విలువ తగ్గిందని వెల్‌స్ట్రీట్ ఫౌండర్ సుగంధ సచ్‌దేవా పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల ఫలితాలకు ముందు రూపాయి విలువలో భారీ అనిశ్చితి నెలకొనే అవకాశాలు ఉన్నాయన్నారు. డాలర్‌తో రూపాయి విలువ 84.20కు తగ్గొచ్చన్నారు.

కేఆర్ఎంబీ కొత్త చైర్మెన్‌గా అశోక్ ఎస్.గోయల్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణానది యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) కొత్త చైర్మెన్‌గా అశోక్ ఎస్.గోయల్ నియమతులయ్యారు. కేంద్ర జలశక్తి శాఖలో సీనియర్ ఇంజినీర్‌గా, అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారు. మెకానికల్ ఇంజినీరింగ్‌లో పట్టా తీసుకున్నారు. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ సీనియర్ అధికారి నరిందర్‌కుమార్ ఆదేశాలు జారీచేశారు. ఇప్పటివరకు చైర్మెన్‌గా వ్యవహరించిన శివనందన్‌కుమార్ శుక్రవారం పదవీ విరమణ చేయనున్నారు.

బ్రిజ్ భూషణ్ కుమారుడి కాన్వాయ్‌లో ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

అదుపులోకి తీసుకున్నారు. సంఘటనల క్రమాన్ని అర్థం చేసుకునేందుకు డ్రైవర్ వాంగ్మూలాన్ని నమోదు చేస్తున్నామని గోండా అదనపు పోలీసు సూపరింటెండెంట్ రాధే శ్యామ్ రాయ్ తెలిపారు. "బుధవారం ఉదయం కరణ్ సింగ్ కాన్వాయ్ నాలుగు వాహనాలతో కర్నల్‌గంజ్ గుండా వెళుతున్నట్టు ప్రాథమిక విచారణలో తేలింది. మూడు వాహనాలు రైల్వే క్రాసింగ్‌ను దాటగా, ప్రమాదానికి గురైన నాలుగో వాహనం రైలు వెళుతుండగా వెనుకబడింది. రైలు దాటిన తర్వాత నాలుగో వాహన డ్రైవర్ ఇతర వాహనాలను చేరుకునే క్రమంలో పెట్రోల్ పంపు సమీపంలో ఎదురుగా వస్తున్న మోటార్‌సైకిల్‌ను ఎస్‌యూవీ ఢీకొట్టింది" అని పోలీసులు తెలిపారు. ప్రమాదం తర్వాత ఎస్‌యూవీ డ్రైవర్ ప్రమాద స్థలం నుంచి వాహనం వదిలి పారిపోయాడు.

స్థానికులు గాయపడిన ద్విచక్రవాహనదారులను సమీపంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. అక్కడ ఇద్దరు వ్యక్తులు చనిపోయినట్టు వైద్యులు ప్రకటించారు. అనంతరం చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానికులు ఆస్పత్రి వద్ద ఆందోళనకు దిగారు. వాహనం విద్యా సంస్థలో రిజిస్టర్ చేయబడిందనీ, దాని యజమానిని గుర్తించే ప్రక్రియలో ఉన్నామని పోలీసులు తెలిపారు.


కవిత కేసులో ఈడీ సప్లమెంటరీ చార్జిషీట్

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించింది. అలాగే ఇప్పటికే దర్యాప్తు సంస్థలు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవిత, చరణ్ ప్రీత్‌సింగ్‌కు రక్షణ వారెంట్, మరో ముగ్గురు నిందితులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 3కు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. ఈ తేదీన కవిత, చరణ్ ప్రీత్‌సింగ్‌లను కోర్టులో హాజరుపరచాలని జైలు అధికారులను ఆదేశించింది. అలాగే దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ సింగ్‌ను అరెస్టు చేయకపోవడంతో 3న వీరు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని సమన్లలో స్పష్టం చేసింది. కాగా, ఈనెల 10న కవితతో పాటు మరో నలుగురు నిందితుల పాత్రపై దాదాపు 8 వేల పేజీలతో 6వ సప్లమెంటరీ ప్రాసిక్యూషన్ ఫిర్యాదు (అనుబంధ చార్జిషీట్)ను ఈడీ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

నవచిత్రం

సూసేకి అగ్గిరవ్వ.. సందడి మొదలైంది


అల్లు అర్జున్, రష్మిక మందన్న

అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో రూపొందిన 'పుష్ప'కు సీక్వెల్‌గా రాబోతోన్న 'పుష్ప 2: ది రూల్'పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. ఆగస్ట్ 15న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్, పుష్ప పుష్ప సాంగ్ యూట్యూబ్‌లో ఆల్ టైమ్ రికార్డులను నెలకొల్పాయి. తాజాగా కపుల్ సాంగ్ 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామీ' లిరికల్ సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. మేకింగ్ విజువల్స్‌తో వచ్చిన ఈ కపుల్ సాంగ్.. 'నా సామి' పాటను బీట్ చేసేలా దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేశారు. అంతకుమించి అనేలా చంద్రబోస్ సాహిత్యం అందించారు.

ఈ పాటను 5 భాషల్లోనూ గాయని శ్రేయా ఘోషల్ పాడటం విశేషం. ఈ పాట మేకింగ్ విజువల్స్ చూస్తుంటే.. ఐ ఫీస్ట్ అన్నట్లుగా ఉంది. అల్లు అర్జున్, రష్మికా మందన్నా మరోసారి తమ డ్యాన్స్‌తో దుమ్ములేపారనేది అర్థమవుతోంది. ఈ పాటతో 'పుష్ప 2: ది రూల్'పై క్రేజ్ డబులైంది. ఫహద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు ఈ

యూనిక్ లైన్‌తో గం.. గం.. గణేశా


ఆనంద్ దేవరకొండ

ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'గం..గం..గణేశా'. ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్‌గా కనిపించనున్నారు. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మించారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న సందర్భంగా హీరో ఆనంద్ దేవరకొండ ఈచిత్రానికి సంబంధించి పలు విశేషాలను మీడియాతో షేర్ చేసుకున్నారు.

- దర్శకుడు ఉదయ్ శెట్టి పంపిన స్క్రిప్ట్ సినాప్సిస్‌లో అత్యాశ, భయం, కుట్ర అనే మూడు పదాలు నన్ను అట్రాక్ట్ చేశాయి. ఈ లైన్ ఎగ్జైట్ చేసింది. యూనిక్‌గా అనిపించింది. వినాయకుడి విగ్రహం చుట్టూ జరిగే కథ ఇది. ఆ విగ్రహం దక్కించుకోవడం కోసం కొందరు ప్రయత్నాలు చేస్తుంటారు. వాళ్లంతా బ్యాడ్ ఇంటెన్షన్ ఉన్నవాళ్లు. ఆ విగ్రహంలో అంత విలువైనది ఏముంది. ఎవరికి విగ్రహం దక్కింది అనేది కథాంశం. మనలోనూ భయం, అత్యాశ, కుట్ర అనే లక్షణాలు ఉంటాయి. అవి కొందరి జీవితాలను ఎలా ప్రభావితం చేశాయి అనేది ఈ సినిమాలో చూపిస్తున్నాం.
- తొలిసారి హీరో సెంట్రిక్ మూవీ చేశాను. గతంలో కనిపించినట్లు ఇందులో పక్కింటి కుర్రాడిలా కనిపించను. ఎనర్జిటిక్‌గా ఉంటా, కామెడీ చేస్తా, ఏడవాలనిపిస్తే ఏడుస్తా...హైపర్‌గా ఉంటాను. తనను తాను హీరో అనుకుంటాడుగానీ హీరోలా ప్రవర్తించడు. నేను పెట్టుకున్న నమ్మకానికి తగినట్లు మా డైరెక్టర్ ఉదయ్ కథను అందరికీ నచ్చేలా స్క్రీన్ ప్లేతో తెరకెక్కించాడు. కథలో ఒక పదిహేను కీలకమైన పాత్రలు ఉంటాయి. ఇంతమందితో పర్‌ఫార్మ్ చేయించుకోవడంలో ఒక డెబ్యూ డైరెక్టర్‌గా ఉదయ్ సక్సెస్ అయ్యాడు.
- ఇటీవల ఫ్యామిలీ, యూత్ ఆడియెన్స్ కోసం ఈ సినిమా స్పెషల్ షోస్ వేశాం. వాళ్లు సినిమా చూస్తున్నంత సేపు ఎంటర్‌టైన్ అవుతూ ఎంజాయ్ చేశారు. వాళ్ల రెస్పాన్స్ చూసి మాకు మరింత కాన్ఫిడెన్స్ వచ్చింది.



సరికొత్త కమర్షియల్ చిత్రం

విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటించారు. ఈనెల 31వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్ వేడుకను మేకర్స్ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు బాలకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ సినిమాలోని 'గిరి గిరి' అనే మాస్ సాంగ్‌ను విడుదల చేశారు.

బాలకృష్ణ మాట్లాడుతూ, 'విశ్వక్ సినీ ప్రయాణాన్ని మొదటి నుంచి చూస్తున్నాను. తను కూడా నాలాగే సినిమా సినిమాకి, పాత్ర పాత్రకి కొత్తదనం చూపించాలని ప్రయత్నిస్తూ ఉంటాడు. మంచి కిక్కిచ్చే సినిమాలా ఉంది. నిర్మాత నాగవంశీ, సోదరుడు విశ్వక్ సేన్ కలయికలో వస్తున్న ఈ సినిమా ఖచ్చితంగా బాగుంటుంది. నా తనయుడు మోక్షజ్ఞ కూడా సినీ రంగంలోకి వస్తాడు. వాడికి ఈ తరం హీరోలు విశ్వక్ సేన్, సిద్ధు జొన్నలగడ్డ, అడివి శేష్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని చెబుతుంటాను' అని అన్నారు.


'ఇది కొత్త అప్రోచ్‌తో వస్తున్న ఒక కమర్షియల్ సినిమా. బాలకృష్ణ నాకు ఫోన్ చేసి ఇచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ ఇది కొత్త సీసాలో ఉన్న పాత వైన్ అన్నారు. ఇదే ఆ కొత్త సీసా. నాగ వంశీకి థ్యాంక్యూ సో మచ్. చాలా మంచి సినిమా తీశాం. ఖచ్చితంగా ఈనెల 31న థియేటర్‌కి ఫ్యామిలీ మొత్తం కలిసి రావచ్చు. రత్న అనే వాడు ఏడిపిస్తాడు, నవ్విస్తాడు, తిట్టించుకుంటాడు కానీ చివరికి మీతో పాటు ఇంటికి వస్తాడు' అని విశ్వక్ సేన్ చెప్పారు.

భావోద్వేగాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుంది


కృష్ణ చైతన్య

'గోదావరి అనగానే కొబ్బరి చెట్లు చూపించి, అంతా ప్రశాంతంగా ఉంది అన్నట్టుగా చూపిస్తారు. కానీ నిజానికి మా ప్రాంతంలో కూడా నేరాలు జరుగుతాయి. ప్రాంతాలను బట్టి కాకుండా మనుషులను బట్టి నేరాలు జరుగుతాయి. ఆ ఆలోచన నుంచి పుట్టినదే ఈ కథ. నా ఆలోచనకు తగ్గట్టుగా సితార నిర్మాణ సంస్థ దొరికింది. ఇది గ్యాంగ్ స్టర్ మూవీ కాదు. రత్న పాత్రలో విశ్వక్‌సేన్ అద్భుతంగా నటించాడు. యువన్ శంకర్ రాజా కథకి తగ్గట్టు మంచి సంగీతం అందించారు. చినబాబు, నాగవంశీ ఎక్కడా రాజీపడకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రం భావోద్వేగాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుంది' అని దర్శకుడు కృష్ణ చైతన్య చెప్పారు.

నా ఇమేజ్‌కి సరైన సినిమా


కార్తికేయ

యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా 'భజే వాయు వేగం'. ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా, హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రలో నటించారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ నెల 31న ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సందర్భంగా హీరో కార్తికేయ గుమ్మకొండ మీడియాతో ముచ్చటించారు.

- లాక్ డౌన్ టైమ్‌లో ప్రశాంత్ రెడ్డి ఈ కథ వినిపించాడు. కథ చెప్పడం ప్రారంభించిన కొద్దిసేపటికే నేను అందులోని ఎమోషన్స్‌కు కనెక్ట్ అయ్యాను. ఈ సినిమా ఖచ్చితంగా చేయాలని నిర్ణయించు కున్నాను. క్యారెక్టర్ కోసం రెడీ అయ్యేందుకు కొంత టైమ్ అడిగాను. ఈ సినిమా షూటింగ్ ప్రారంభించిన తర్వాత కథ మీద, దర్శకుడు ప్రశాంత్ మీద మరింత నమ్మకం పెరిగింది.
- ఈ సినిమా ఇప్పుడున్న నా ఇమేజ్‌కు సరైన మూవీ. హీరో అంటే మనం పోల్చుకునేలా ఉండాలి. అతనికి ఎదురయ్యే సమస్యలు, వాటిని సాల్వ్ చేసుకునేందుకు ఎంచుకునే మార్గాలు..ఇవన్నీ స్ఫూర్తినిచ్చేలా ఉండాలని భావిస్తా. అప్పుడే అతన్ని ప్రేక్షకులు హీరోలా చూస్తారు. ఇందులో మంచి ఎంటర్‌టైన్‌మెంట్ కూడా ఉంటుంది. ఇందులో హీరోయిజం, యాక్షన్, సెంటిమెంట్, ఎమోషన్, లవ్ అన్నీ కుదిరాయి. సెకండాఫ్‌లో రేసీ స్క్రీన్ ప్లేతో మూవీ సాగుతుంది.
- యూవీ క్రియేషన్స్‌లో సినిమా చేస్తున్నానంటే హీరోగా నాకొక పెద్ద బ్యానర్ దొరికిందని సంతోషించాను. యూవీలో చేస్తే మేకింగ్, పోస్ట్ ప్రొడక్షన్, రిలీజ్ అన్నీ సరిగ్గా జరుగుతాయి అనే నమ్మకం ఉంటుంది. యూవీ కాన్సెప్ట్స్ నుంచి మా టీమ్‌కు కంప్లీట్ సపోర్ట్ దొరికింది.
- హీరోయిన్ ఐశ్వర్య మీనన్‌కు సంబంధించిన ట్విస్టులేవీ ఈ సినిమాలో ఉండవు. ఆమెది ఇంపార్టెంట్ రోల్. కథను ముందుకు తీసుకెళ్తుంటుంది. ఆమెకు సంబంధించిన షాట్స్ ఎక్కువ పెడితే కథ రివీల్ అవుతుంది. ట్రైలర్‌లో హీరోని అడాప్ట్ చేసుకున్న కొడుకుగా చూపించాం. అక్కడే కథ మొదలవుతుంది. నా దృష్టిలో ఫైట్స్ చేయడం, విలన్‌ను ఎదిరించడం ఎలా హీరోయిజమో. తండ్రి కోసం నిలబడటం, నా అనుకున్న వాళ్ల కోసం ఎక్కడిదాకా అయినా వెళ్లడం, ప్రేమించిన అమ్మాయి కోసం పోరాటం చేయడం కూడా హీరోయిజమే. ఫస్టాఫ్‌లో ఎమోషన్ ఉన్న హీరోను చూస్తారు. సెకండాఫ్‌లో ఆ ఎమోషన్ వల్ల ఎలాంటి స్టెప్స్ తీసుకున్నాడు అనేది చూపిస్తున్నాం.

దచ్చన్న దారిలో త్యాగాల పాట



నేర్నాల క్రియేషన్స్ బ్యానర్‌లో తెలంగాణను సాధించుకుని పదేళ్ల పూర్తి అవుతున్న సందర్భంగా దచ్చన్న దారిలో త్యాగాల పాటల చిత్రీకరణ చేశారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలిచ్చిన అమరవీరుల త్యాగాలను స్మరించుకునేలా ఈ పాటను చిత్రీకరించారు. ఈ పాటకు కాన్సెప్ట్, రచన, గానం, దర్శకత్వం నేర్నాల కిషోర్ వహించారు.ఈ పాటలో 200 మందికి పైగా కళాకారులు నటించారు.ఈ పాట చిత్రీకరణ కరీంనగర్ జిల్లాలోని ప్రసిద్ధ కొత్తగట్టు, మొలంగూర్ గుట్టలపై చేశారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల ఆశయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ పాట ప్రత్యేక పాత్రలో ప్రజా యుద్ధనౌక గద్దర్ వేషధారణలో ఏ.డీ.ఎం.ఎస్ శివాజీ ఆకట్టుకున్నారు. ఈ పాటను తెలంగాణ అమరుల కుటుంబాలకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పాటను ప్రతీ ఒక్కరూ ఆదరించాలని నేర్నాల కిషోర్ కోరారు. ఈ పాటను తెలంగాణ అమరుల కుటుంబాల చేతుల మీదుగా రిలీజ్ చేయించారు. ఈ పాటకు కోరియోగ్రఫీ, డి.ఓ.పి శాంతిరాజ్ చేశారు.

ఈ కార్యక్రమానికి అతిథులుఆ ఎంఎల్‌సి మహేష్ కుమార్ గౌడ్, ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, హైకోర్టు అడ్వకేట్ గోపాల్ శర్మ, దర్శకులు ఎన్ శంకర్, హీరో సంజోష్, ప్రజా నాట్య మండలి విమలక్క, విమల గద్దర్ (వెన్నెల) పాల్గొన్నారు.

ఆటలు


31 నుంచి హెచ్‌సీఏ శిక్షణా శిబిరాలు



హైదరాబాద్: క్యురేటర్స్, అంపైర్స్, స్కోరర్స్‌కు నిర్వహించనున్న శిక్షణ శిబిరాల తేదీలను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ప్రధాన కార్యదర్శి దేవ్‌రాజ్ వెల్లడించారు. నిర్ణీత గడువు లోపు ధరఖాస్తులు పంపించిన అభ్యర్థులను మాత్రమే వర్క్‌షాప్స్‌లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఈనెల 31 నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు ఉదయం 10.30 నుంచి 12.30 గంటల వరకు వారం రోజుల పాటు క్యురేటర్స్ వర్క్‌షాప్, స్కోరర్లకు వచ్చే నెల 3 నుంచి 4వ తేదీ వరకు ఉదయం 8.15 గంటల నుంచి రెండ్రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. అంపైర్లకు జూన్ 1వ తేదీన ఉదయం 8.15 గంటల నుంచి ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించనుండగా, ఇందులో హెచ్‌సీఏ రిజిష్టర్ అంపైర్లు, స్కోరర్లు, వీడియో అనాలిసిస్టులు కూడా పాల్గొనవచ్చు. వర్క్‌షాప్స్‌లో పాల్గొనేవారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం హై-టీ అందించనున్నామని దేవ్‌రాజ్ తెలిపారు.

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ

మూడో రౌండ్‌కు అల్కరాజ్



పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ మూడోరౌండ్‌లోకి స్పెయిన్ సంచలనం కార్లోస్ అల్కరాజ్ ప్రవేశించాడు. బుధవారం జరిగిన రెండోరౌండ్ పోటీలో 3వ సీడ్ అల్కరాజ్ 6-3, 6-4, 2-6, 6-2తో డీ-జంగ్(ఫ్రాన్స్)ను ఓడించాడు. మరో పోటీలో 9వ సీడ్ సిట్సిపాస్(గ్రీక్) 6-3, 6-2, 6-7(2-7), 6-4తో అల్టిమేయర్(జర్మనీ)పై చెమటోడ్చి నెగ్గాడు. ఇక మహిళల సింగిల్స్‌లో 8వ సీడ్ అన్స్ జబీర్ మూడోరౌండ్‌లోకి ప్రవేశించారు. జబీర్ 6-3, 1-6, 6-3తో సెర్రెన్నో(కొలంబియా)ను ఓడించింది. మరో పోటీలో 21వ సీడ్ ఫ్రాన్స్‌కు చెందిన గార్సియా అనూహ్యంగా రెండోరౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. గార్సియాపై అమెరికాకు చెందిన కెనిన్ 6-3, 6-3తో వరుససెట్లలో విజయం సాధించింది. మరో పోటీలో 26వ సీడ్ బుల్టర్(ఇంగ్లండ్) 6-4, 5-7, 4-7తో బడోసా(స్పెయిన్) చేతిలో అనూహ్యంగా ఓటమిపాలైంది.

ప్రాక్టీస్.. ప్రాక్టీస్...

- టి20 ప్రపంచకప్‌కు టీమిండియా సిద్ధం
- 1న బంగ్లాదేశ్‌తో ఏకైక ప్రాక్టీస్ మ్యాచ్



న్యూయార్క్: ఐసిసి టి20 ప్రపంచకప్‌కు టీమిండియా ఆటగాళ్లు సిద్ధమౌతున్నారు. జట్టు సభ్యులంతా న్యూయార్క్‌కు చేరుకోవడంతో బుధవారం ఆటగాళ్లంతా ప్రాక్టీస్‌లో నిమగ్నమయ్యారు. టి20 ప్రపంచకప్‌కు ముందు టీమిండియా ఏకైక వార్మప్ మ్యాచ్‌ను బంగ్లాదేశ్‌తో జూన్ 1న తలపడనుంది. ఈ మ్యాచ్ న్యూయార్క్ వేదికగా జరగనుంది. ప్రాక్టీస్ సందర్భంగా జట్టు బలాబలాలు, బలహీనతలు, అవకాశాల గురించి కెప్టెన్, కోచ్ ప్రధానంగా దృష్టి సారించారు. ఇక టీమిండియా టి20 ప్రపంచకప్‌లో మరోసారి టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. చాలాకాలంలో టీమిండియాకు అందని ద్రాక్షలా ఉన్న ఐసిసి ట్రోఫీని ఈసారి తప్పక సాధించాలన్న దృఢ సంకల్పంతో ఆటగాళ్లంతా కసరత్తు చేస్తున్నారు. ఐసిసి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) ఫైనల్లోకి రెండుసార్లు ప్రవేశించిన టీమిండియా రెండుసార్లు ఫైనల్లోకి చతికిలపడి రన్నరప్‌కే పరిమితమైంది. అలాగే 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు చేరిన టీమిండియా.. ఆసీస్ చేతిలో ఓడింది. ఇక 2022 టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరుకోవడంలో టీమిండియా విఫలమైంది. ఈ క్రమంలో 9వ టి20 ప్రపంచకప్‌లో టీమిండియా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ టోర్నీకి ఆతిథ్యమిస్తున్న అమెరికా, వెస్టిండీస్ పిచ్‌లు పేసర్లకు స్వర్గధామాలు. ఈ ఏడాది జనవరిలో బెంగళూరు వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన టి20లో టీమిండియా 212 పరుగుల భారీ స్కోర్‌ను కాపాడుకోలేకపోయింది. చివరకు సూపర్ ఓవర్లో గెలిచి ఊపిరి పీల్చుకుంది. ఈ క్రమంలో టి20 ఫార్మాట్‌లో భారీస్కోర్లు నమోదైనా ఫలితం ఏ నిమిషంలోనైనా తరుమారయ్యే అవకాశముంది.

ఆటగాళ్లు లేక మైదానంలోకి కోచ్, చీఫ్ సెలక్టర్ కూడా..

మరో మూడురోజుల్లో టి20 ప్రపంచకప్ ప్రారంభం కానుండగా.. ఆస్ట్రేలియా ఆటగాళ్లు ఇంకా న్యూయార్క్‌కు చేరుకోలేదు. దీనికి ప్రధాన కారణం కొందరు ఆటగాళ్లు ఐపిఎల్‌లో ఆడటం కాగా.. మరికొందరు గాయాలబారిన పడడం. బుధవారం నమీబియాతో జరగాల్సిన వార్మప్ మ్యాచ్‌కు ఆస్ట్రేలియాకు కనీసం 11మంది కూడా అందుబాటులో లేకుండాపోయారు. దీంతో నమీబియాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో ఆసీస్ చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ, ప్రధాన కోచ్ ఆండ్రూ మెక్ డొనాల్డ్ మైదానంలోకి దిగారు. వారితోపాటు ఇతర సహాయక సిబ్బంది కూడా ఫీల్డింగ్ చేశారు. జూన్ 5లోగానే కమిన్స్‌తోపాటు ఇతర క్రికెటర్లు విండీస్‌కు చేరుకుంటారు. ఆ రోజే ఆస్ట్రేలియా జట్టు ఒమన్‌తో గ్రూప్ లీగ్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఇక ఐపిఎల్‌లో పెద్దగా ఆకట్టుకోని డేవిడ్ వార్నర్ తన మునుపటి ఫామ్‌ను అందుకున్నాడు. ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు ఏడు వికెట్ల తేడాతో నమీబియాను చిత్తుచేసింది. పోర్ట్‌స్పెయిన్ వేదికగా జరిగిన వార్మప్ మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన నమీబియా 20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 119పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని ఆస్ట్రేలియా జట్టు 10ఓవర్లలో కేవలం 3వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. వార్నర్(54నాటౌట్)అర్ధసెంచరీకి తోడు టిమ్ డేవిడ్(23), వేడ్(12నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. నమీబియా బ్యాటర్లలో వికెట్ కీపర్ గ్రీన్(36) బ్యాటింగ్‌లో రాణించగా.. ఆసీస్ బౌలర్లు జంపాకు మూడు, హేజిల్ వుడ్‌కు రెండు వికెట్లు దక్కాయి. బియాను 119/9 స్కోరుకే కట్టడి చేసిన ఆసీస్.. లక్ష్య ఛేదనలో కేవలం 10 ఓవర్లలోనే పూర్తి చేసింది. డేవిడ్ వార్నర్ 21 బంతుల్లో 54 పరుగులు చేశాడు. టిమ్ డేవిడ్ (23), మ్యాథ్యూ వేడ్ (12లి) దంచేశారు. ఈ మ్యాచ్ ఫీల్డింగ్ సమయంలో కెప్టెన్ మిచెల్ మార్ష్ గాయం కారణంగా మధ్యలోనే డగౌట్‌కు వెళ్లాడు. అయితే, తన ఇంజూరీ పెద్ద సమస్య కాదని ఆ తర్వాత మార్ష్ వెల్లడించాడు.

సింధు శుభారంభం

సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

సింగపూర్: సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో పివి సింధు శుభారంభం చేసింది. బుధవారం జరిగిన తొలిరౌండ్ పోటీలో సింధు వరుససెట్లలోనూ డెన్మార్క్ షట్లర్‌ను చిత్తుచేసి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లింది. తొలిరౌండ్‌లో సింధు 21-12, 22-20తో కేవలం 44 నిమిషాల్లోనే హోమార్క్(డెన్మార్క్)ను ఓడించింది. రెండోరౌండ్‌లో సింధుకు గట్టి ప్రతిఘటన ఎదురుకానుంది. స్పెయిన్‌కు చెందిన కరోలినా మారిన్‌తో సింధు తలపడనుంది. ఇక పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్ రాయ్ మూడుసెట్ల హోరాహోరీ పోరులో గెలుపొందగా.. లక్ష్యసేన్ టాప్‌సీడ్ అక్సెల్సన్ చేతిలో పోరాడి ఓడాడు. ప్రణయ్ 21-9, 18-21, 21-9తో కర్రాజి(జర్మనీ)ని చిత్తుచేయగా.. లక్ష్యసేన్ 13-21, 21-16, 13-21తో అక్సెల్సన్ చేతిలో ఓడాడు. రెండోరౌండ్‌లో ప్రణయ్.. జపాన్‌కు చెందిన నిషిమోటోతో తలపడనున్నాడు.

టాప్‌లోనూ సూర్యకుమార్

ఆల్‌రౌండర్ల జాబితాలో అక్షర్ పటేల్‌కు మూడో ర్యాంక్

దుబాయ్: ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా మిస్టర్ 360డిగ్రీస్ సూర్యకుమార్ యాదవ్ మరోసారి అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా టి20 బ్యాటర్ల జాబితాలో సూర్యకుమార్ యాదవ్ 861 పాయింట్లతో టాప్‌లో ఉన్నాడు. ఆ తర్వాత ఫిల్ సాల్ట్(ఇంగ్లండ్) 788 పాయింట్లు, మహ్మద్ రిజ్వాన్(పాకిస్తాన్) 769 పాయింట్లు, బాబర్ ఆజం 761పాయింట్లు, మార్క్రమ్(దక్షిణాఫ్రికా) 733 పాయింట్లు టాప్-5లో ఉన్నారు. ఇంగ్లండ్ సారథి జోస్ బట్లర్ ఒక ర్యాంకు మెరుగుపరచుకుని ఏడో స్థానానికి చేరుకున్నాడు. ఇక వెస్టిండీస్ స్టార్ బ్రాండన్ కింగ్ ఏకంగా ఐదుస్థానాలు ఎగబాకి ఎనిమిదో ర్యాంకు సాధించాడు. టీమిండియా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ ఐసిసి ర్యాంకింగ్స్‌లో దుమ్మలేపాడు. టీ20 మెన్స్ ర్యాంకింగ్స్ ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ ?తొలిసారిగా మూడో స్థానం సంపాదించాడు. బౌలర్ల జాబితాలో ఇంగ్లండ్ స్టార్ ఆదిల్ రషీద్, శ్రీలంక కీలక ఆటగాడు వనిందు హసరంగ తర్వాతి స్థానం ఆక్రమించాడు. వెస్టిండీస్ లెఫ్టార్మ్ స్పిన్నర్ ఆకీల్ హొసేన్ దక్షిణాఫ్రికాతో సిరీస్‌లో తేలిపోవడంతో ఐదు స్థానాలు దిగజారగా.. అతడి స్థానాన్ని అక్షర్ పటేల్ భర్తీ చేశాడు. ఇక టీమిండియా నుంచి మరో స్పిన్నర్ రవి బిష్ణోయి టాప్-5లో చోటు దక్కించుకోవడం విశేషం.

ఢిల్లీలో భానుడి ఉగ్ర రూపం!

52.3 డిగ్రీలతో జాతీయ రికార్డు

- 8,300 మెగావాట్లతో విద్యుత్ డిమాండ్ కూడా రికార్డే
- నీరు వృధా చేస్తే రూ.2వేలు ఫైన్



న్యూఢిల్లీ : దేశ రాజధానిలో ప్రజలు బుధవారం భానుడి ఉగ్రరూపాన్ని చూశారు. మధ్యాహ్నం 2.30గంటల సమయంలో ఢిల్లీలోని ముంగేష్‌పూర్‌లో 52.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఇది ఇప్పటివరకు దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతగా రికార్డు సృష్టించిందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అధికారులు వెల్లడించారు. ఢిల్లీతో సహా దేశంలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వడగాడ్పులు వీస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ శివారు ప్రాంతమైన ముంగేష్‌పూర్‌లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రత నమోదై ఇప్పటివరకు వున్న జాతీయ రికార్డును చెరిపివేసింది. రాజస్థాన్ ఎడారి ప్రాంతంలో గతంలో 51.3 డిగ్రీలుగా నమోదైంది. అప్పటికి అదే రికార్డు. ఆ రికార్డును అధిగమించి బుధవారం ఢిల్లీలో 52.3 డిగ్రీలు నమోదు కాగా, మంగళవారం వాయవ్య ఢిల్లీలో 49.9 డిగ్రీలు నమోదైంది.

అత్యధిక వేడిమితో ప్రజలు అల్లాడిపోతుండడంతో నగరంలో విద్యుత్ డిమాండ్ కూడా బాగా పెరిగింది. మరోవైపు నీటి కొరత కూడా తీవ్రంగానే వుంది. దేశ రాజధాని చరిత్రలోనే మొదటిసారిగా బుధవారం విద్యుత్ డిమాండ్ 8,300 మెగావాట్ల మార్క్‌ను దాటింది.

మరోవైపు నీటి కొరత నెలకొన్న ప్రాంతాలకు నీటి సరఫరాను పెంపొందించేందుకు గానూ చాలా ప్రాంతాల్లో నీటి సరఫరాలను సగానికి సగం తగ్గించినట్లు ఢిల్లీ జల వనరుల శాఖ మంత్రి అతిషి చెప్పారు. ఎవరైనా నీటిని వృధా చేసినట్లు వెల్లడైతే రూ.2వేల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.


కారణమేంటంటే...

రాజస్థాన్ నుండి వీచే వేడిగాలులు మొట్టమొదటగా తాకేది ఢిల్లీ శివారు ప్రాంతాలేనని అందువల్ల ఇక్కడ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండి ప్రాంతీయ విభాగ అధిపతి కుల్‌దీప్ శ్రీవాత్సవ మీడియాతో చెప్పారు. అసలే వాతావరణ పరిస్థితులు అత్యంత దుర్భరంగా వున్నాయని, దానికి తోడు రాజస్థాన్ నుండి ఆ వేడి గాలులు కూడా తోడవడంతో ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలు విలవిల్లాడిపోయాయయని చెప్పారు.

ఎలాంటి నిర్మాణాలు లేని ఖాళీ బహిరంగ ప్రదేశాల్లో రేడియేషన్ బాగా ఎక్కువగా వుంటుందని, నేరుగా సూర్యరశ్మి నేలను తాకడం, ఎక్కడా నీడన్నది లేకపోవడంతో ఇటువంటి ప్రాంతాలు అసాధారణమైన వేడిమిని నమోదు చేస్తాయని స్కైమెట్ వెదర్ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ పలావత్ చెప్పారు. పశ్చిమ ప్రాంతాల నుండి బలమైన గాలులు వీచడం, పైగా నగర శివార్లు కావడంతో ముందుగా ఈ ప్రాంతాలు ప్రభావితమవుతాయని, విపరీతంగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని చెప్పారు.

వడగాడ్పులతో ఉక్కిరిబిక్కిరి

తీవ్రమైన వడగాడ్పుల గుప్పిట్లో మంగళవారం ఉత్తర, మధ్య భారతాల్లో పలు ప్రాంతాలు విలవిలలాడాయి. రాజస్థాన్‌లోని చురులో, హర్యానాలోని సిర్సాలో ఉష్ణోగ్రతలు 50డిగ్రీలు దాటాయి. చురులో 50.5, సిర్సాలో 50.3 డిగ్రీలు నమోదయ్యాయి. ఢిల్లీలో సాధారణం కన్నా ఏకంగా 9డిగ్రీలు అధికంగా నమోదైంది. ఢిల్లీలోని ముంగేష్‌పూర్, నరేలా ప్రాంతాల్లో 49.9, నజఫ్‌గర్‌లో 49.8 డిగ్రీల సెల్సియస్ నమోదైనట్లు ఐఎండి అధికారులు తెలిపారు. బంగాళాఖాతం నుండి తేమతోకూడిన గాలులు వీచడం వల్ల గురువారం నుండి కాస్త వేడి తగ్గే అవకాశం వుందని ఇంకో రెండు రోజులు పోతే వర్షాలు పడే అవకాశం వుందని అధికారులు చెబుతున్నారు. రాబోయే కొద్ది రోజుల పాటు రాత్రుళ్ళు కూడా అధిక వేడి, ఉక్కపోత వుండొచ్చునని వాతావరణ శాఖ అధికారి తెలిపారు.



వేసవి...తాపం...
నోయిడాలో కూలి పని చేస్తున్న ఓ మహిళ దాహం తీర్చుకుంటున్న దృశ్యం

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

యువకునిడిపై పది మంది దాడి

- సోషల్ మీడియాలో వైరల్
- కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ఓ యువకునిపై పది మంది కలిసి దాడి చేసిన ఘటన బుధవారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో, పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండలం ది లావుపూర్ గ్రామానికి చెందిన నవీన్ మిర్యాలగూడ పట్టణంలోని మెడికల్ షాపులో పని చేస్తున్నాడు. ఈ నెల 25న చింతపల్లి గ్రామంలో జరిగిన ఫుట్‌బాల్ క్రీడలో యువకుల మధ్య ఘర్షణ నెలకొంది. ఈ ఘర్షణ విషయంపై గ్రామ పెద్దలు యువకులను సముదాయించి రాజీ కుదిర్చారు. కానీ, దాన్ని మనసులో పెట్టుకున్న పది మంది యువకులు బుధవారం మెడికల్ షాప్‌లో పనిచేస్తున్న నవీన్‌ను బలవంతంగా లాక్కెళ్లి ఒక సందులో దాడి చేశారు. ఈ ఘటనను కొందరు యువకులు వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టగా, అది వైరల్ అయింది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పెంపుడు కుక్కకు అంత్యక్రియలు

నవతెలంగాణ-జగదేవపూర్



ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకున్న పెంపుడు కుక్క అనారోగ్యంతో మృతి చెందడంతో దానికి అంత్యక్రియలు నిర్వహించి యజమాని మానవత్వం చాటుకున్నారు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం గోపాల్‌పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. కుక్క యజమానులైన నర్సింలు, పద్మ దంపతులకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. కుమార్తె మానస కోరిక మేరకు 14 సంవత్సరాల నుంచి అచ్చు కుక్కను పగ్ డోమ్ (జాకీ) పెంచుకుంటున్నారు. కానీ నాలుగేండ్ల క్రితం అనారోగ్యంతో కుమార్తె చనిపోయింది. కుమార్తె చనిపోక ముందు పెంపుడు కుక్క చనిపోతే అంత్యక్రియలు జరిపిస్తామని తల్లిదండ్రులు ఆమెకు మాటిచ్చారు. అచ్చు కుక్క అనారోగ్యంతో చనిపోవడంతో కుమార్తె కోరిక మేరకు మనుషులకు జరిపించిన విధంగానే సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు జరిపించి సమాధి నిర్మించారు.

జేడీ ర్యాంకుకు 11 మంది ఈడీ క్యాడర్ అధికారులకు పదోన్నతులు

- మొదటిసారిగా ఎక్కువ మందికి ప్రమోషన్లు : కేంద్రం ఉత్తర్వులు జారీ



న్యూఢిల్లీ : ఫెడరల్ యాంటీ మనీ లాండరింగ్ ఏజెన్సీలో 11 మంది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) క్యాడర్ అధికారులను జాయింట్ డైరెక్టర్ (జేడీ) ర్యాంకుకు కేంద్రం పదోన్నతని కల్పించింది. ఈ విధంగా ఇంత ఎక్కువ సంఖ్యలో అధికారులు జేడీ స్థాయికి పదోన్నతిని పొందటం ఇదే మొదటిసారనీ, జేడీ స్థాయి అనేది దర్యాప్తులో ఒక ముఖ్యమైన స్థానమని అధికారిక వర్గాలు చెప్పాయి. జేడీలుగా క్యాడర్ అధికారులను గతంలో రెండు, మూడు స్థానాలకు మాత్రం నియమించేవారని వివరించాయి. కాగా, అధికారుల పదోన్నతులకు సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కింద ఉండే రెవెన్యూ విభాగం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. జేడీ ర్యాంకు అనేది ఈడీలో అత్యాధునిక అడ్మినిస్ట్రేటివ్ పోస్ట్. ఇది మనీలాండరింగ్, విదేశీ మారకపు ఉల్లంఘనలకు సంబంధించి పరిశోధనలను పర్యవేక్షించటానికి అప్పగించబడింది. ఏజెన్సీకి దేశవ్యాప్తంగా మొత్తం 30 కంటే ఎక్కువ జేడీ పోస్టులు ఉన్నాయి.

లిక్కర్, స్టాంపుల ద్వారా

ఆదాయాన్ని పెంచుకునే యత్నం

- కొత్త బ్రాండ్లపై మధ్యప్రదేశ్‌లో వ్యతిరేక ప్రచారం : ఎన్వీ సుభాష్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లిక్కర్, స్టాంపు పేపర్ల ద్వారా ఆదాయాన్ని పెంచుకునే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బీజేపీ అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ విమర్శించారు. సోమ్ డిస్టిల్లర్స్ అధినేత దిగ్విజయ్ సింగ్‌గా ప్రచారం జరుగుతున్నదనీ, కొత్త బ్రాండ్ల వల్ల వ్యాధులు వస్తున్నాయని మధ్యప్రదేశ్‌లో ప్రచారమవుతున్నదని తెలిపారు. అలాంటి వాటిని ఇక్కడ ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రైతులు కరెంటు కోతలు, నీళ్ల సమస్య, విత్తనాల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నాసిరకం విత్తనాలు మార్కెట్‌లో విచ్చలవిడిగా అమ్ముతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తున్నదని ప్రశ్నించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు సోనియాగాంధీని ఏం హోదాలో ఆహ్వానిస్తున్నారని ప్రశ్నించారు. అధికార ప్రతినిధి పోరెడ్డి కిశోర్ మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసును సీఎం రేవంత్‌రెడ్డి పక్కదారి పట్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. అన్ని వర్గాల వారి ఫోన్లపై నిఘా పెట్టి ట్యాపింగ్ చేస్తున్నారన్నారు. కర్నాటకలో ఫోన్ ట్యాపింగ్ జరిగితే అక్కడ సీబీఐ విచారణ వేశారని గుర్తుచేశారు. కాళేశ్వరం అక్రమాలు బయటపెట్టాలనీ, సీబీఐ విచారణ చేయించాలని అడిగిందే కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక సీబీఐపై నమ్మకం లేదని మాట్లాడటం దారుణమన్నారు.

స్వాతి మలివాల్ దాడి కేసు.. హైకోర్టుకు బిభవ్‌కుమార్

న్యూఢిల్లీ : ఆప్ ఎంపీ స్వాతిమలివాల్‌పై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత అనుచరుడు బిభవ్ కుమార్ దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేగింది. స్వాతి ఫిర్యాదు మేరకు బిభవ్‌కుమార్ మే 18న పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా బిభవ్ ఈ దాడి కేసులో హైకోర్టును ఆశ్రయించారు. ఈ దాడి కేసులో తనను అక్రమంగా అరెస్టు చేశారని ఆయన ఆరోపించారు.

కాగా, బిభవ్‌కుమార్ బెయిల్ పిటిషన్‌ను దిగువ కోర్టు సోమవారం తిరస్కరించింది. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ గౌరవ్ గోయల్.. బిభవ్‌కుమార్‌కు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించారు. దీంతో ఆయన తాజాగా తన అరెస్టును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు.

అలవెన్స్‌లకు 'చెక్'



- ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్‌తో ఎగవేత
- ఉపాధి హామీలో కేంద్రం మరో మోసం
- రాష్ట్రంలో ఏడాదికి రూ.2 వేల కోట్ల నష్టం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలకు అవకాశం కరువు
- తట్ట, గడ్డపార, తాగునీరు బిల్లులకూ దిక్కులేదు
- ఆందోళనలో ఉపాధి కార్మికులు

నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై కేంద్రం మరో మోసానికి పాల్పడింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కార్మికుల నోటికాడి బుక్క కూడా ఉండేలా లేదు. ఉపాధి హామీ చట్టం అమలులోకి వచ్చిన నాటి నుంచి వేసవి కాలంలో కూలీలకు వేసవి భత్యం కింద కూలి డబ్బులకు అదనంగా 20 నుంచి 30 శాతం బోనస్ ఇచ్చేది. ఇటీవల కేంద్రం తీసుకువచ్చిన ఎన్ఐసీ (నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్) సాఫ్ట్‌వేర్‌తో అలవెన్స్‌లకు చెక్ పడింది. కనీసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే తట్ట, గడ్డపార డబ్బులకు కూడా అవకాశం లేకుండా చేయడం తో ఉపాధి కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వచ్చిన వేతనంలో సగం డబ్బులు తట్ట, గడ్డపార, తాగు నీటి ఖర్చులకే పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు, వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించేందుకు 2005లో నాటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం కింద ప్రతి కుటుంబానికీ ఏడాదిలో వంద రోజులు పని దినాలు కల్పించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డులను 1.5 కోట్ల కుటుంబాలు కలిగి ఉన్నాయి. ఇందులో సుమారు 60 నుంచి 70 లక్షల మంది రెగ్యులర్‌గా పనికి వెళ్తున్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 3,47,241 జాబ్ కార్డులు ఉండగా ఇందులో 6,49,675 మంది కూలీలు ఉన్నారు. ఇందులో రెగ్యులర్‌గా రెండు లక్షల మంది కూలీలు ఉపాధి పనులకు హాజరవుతున్నారు. వ్యవసాయ పనులు లేని సమయంలో ఈ సంఖ్య రెండింతలుంటుందని అధికారులు తెలిపారు. అయితే ఉపాధి హామీపై కేంద్రం పెడుతున్న ఆంక్షలు కూలీలకు ఇబ్బందులు కల్గిస్తున్నాయి.



అలవెన్స్‌లకు అవకాశం లేదు

కేంద్రం తీసుకొచ్చిన సాఫ్ట్‌వేర్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అలవెన్స్‌లకు అవకాశం లేకుండా పోయింది. ఐఎన్‌సీ సాఫ్ట్‌వేర్‌లో అటెండెన్స్, పని కొలతల వివరాలు తప్ప మరొకటి నమోదు చేయడానికి అవకాశం లేదు.

– శ్రీలత, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి

కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

ఉపాధి హామీపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలి. కొత్త సాఫ్ట్‌వేర్ పేరుతో కూలీలను దగా చేస్తున్నారు. రెండు పూటలా అటెండెన్స్ తీసుకుంటున్నారు. పని భారం పెంచారు. కానీ ఇచ్చే అలవెన్స్‌లో కోతలు పెట్టారు. కార్మికులకు కూలి గిట్టడం లేదు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, కూలీలకు రావాల్సిన డబ్బులు చెల్లించాలి.

– జగన్, వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి

రూ.2 వేల కోట్ల వేసవి భత్యం ఎగవేత..

ఉపాధి హామీ చట్టం ప్రారంభం నుంచి వేసవి భత్యం పేరుతో ప్రతి ఏడాదీ ఫిబ్రవరి నుంచి జూన్ వరకు చేసిన పనికి అదనంగా బోనస్ వచ్చేది. ఫిబ్రవరిలో 20 శాతం, మార్చిలో 25 శాతం, ఏప్రిల్, మేలో 30 శాతం, జూన్‌లో 25 శాతం సమ్మర్ అలవెన్స్ వచ్చేది. కానీ కేంద్ర ప్రభుత్వం 2021 డిసెంబర్‌లో ఐఎన్‌సీ సాఫ్ట్‌వేర్ తీసుకువచ్చింది. ఈ సాఫ్ట్‌వేర్‌లో ఎలాంటి అలవెన్స్ కాలం లేకుండా డిజైన్ చేసింది. దాంతో కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలకు కూడా డబ్బులు అందడం లేదు. ఒక నెలలో ఒక కుటుంబానికి 14 రోజుల పని దినాలు కల్పిస్తోంది. అయితే ఎక్కువగా ఉపాధి హామీ పనుల కల్పన జనవరి నుంచి జూన్ వరకు ఉంటుంది. జనవరి, ఫిబ్రవరిలో వ్యవసాయ పనులు పూర్తికాగానే ఉపాధి పనులకు కూలీలు హాజరవుతుంటారు. నెలలో ఒక కుటుంబం సమ్మర్ అలవెన్స్ రూ. 420 కాగా.. ఆరు నెలలకు గాను రూ. 2520 అవుతుంది. ఒక కుటుంబం ఏడాదికి సుమారు రూ. 2,520 నష్టపోతుంది. ఈ లెక్కన ఉమ్మడి రంగారెడ్డిలో రెగ్యులర్‌గా పనులకు హాజరవుతున్న సుమారు మూడు లక్షల మంది కూలీలకు గాను సుమారు రూ. 75 కోట్లా 60 లక్షలు నష్టపోతున్నారు. రాష్ట్రమంతటా హాజరవుతున్న 60లక్షల మంది కూలీలకు గాను సుమారు రూ. 2 వేల కోట్ల వరకు నష్టపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, కూలీలకు రావాల్సిన డబ్బులు చెల్లించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

- బెయిల్ పొడిగింపు పిటిషన్ స్వీకరణకు సుప్రీం నిరాకరణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



ఢిల్లీ లిక్కర్ స్కాం మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించ లేదు. తన ఆరోగ్య పరీక్షల కోసం మధ్యంతర బెయిల్‌ను ఏడు రోజుల పాటు పొడిగించాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను స్వీకరించేందుకు కోర్టు నిరాకరించింది. దీంతో కేజ్రీవాల్ జూన్ 2న లొంగిపోవాల్సి ఉంటుంది. అయితే సాధారణ బెయిల్ కోసం దిగువ కోర్టును ఆశ్రయించే స్వేచ్ఛ కేజ్రీవాల్‌కు ఉన్నందున, పిటిషన్‌ను స్వీకరించలేమని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ స్పష్టం చేసింది. అరవింద్ కేజ్రీవాల్ తన ఆరోగ్య కారణాలను పేర్కొంటూ మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని కోరుతూ సోమవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అత్యవసరంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. కానీ ఆ పిటిషన్‌ను తక్షణమే విచారించేందుకు సుప్రీంకోర్టు మంగళవారం నిరాకరించింది. మధ్యంతర బెయిల్ గడువును పొడిగించాలని మళ్లీ అరవింద్ కేజ్రీవాల్ తరపున దరఖాస్తు చేశారు. అయితే బుధవారం మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలన్న రిజిస్ట్రార్ దరఖాస్తును సుప్రీంకోర్టు అంగీకరించలేదు. ఆయన దరఖాస్తును తిరస్కరించింది.

ఫోన్ ట్యాపింగ్‌పై

సీబీఐతో విచారణ జరిపించాలి

- బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తు వ్యవహారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దల ఒత్తిడికి లొంగిపోయారా? అని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐతో వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో తానూ బాధితుడినేనన్న రేవంత్, ఇప్పుడేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారో తెలియడం లేదన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగేలా వ్యవహరించిన గత ప్రభుత్వ పెద్దలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ఈ అంశంపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని వెల్లడించారు. బుధవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. లిక్కర్ స్కాంలో పీకల లోతులో కూరుకుపోయిన తన బిడ్డ కవితను కాపాడుకునేందుకే కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని అన్నారు. ఈ రకంగా ఏదో విధంగా ఢిల్లీ బీజేపీ పెద్దలను ఇరికించి కవితను గట్టెక్కించుకోవాలని కేసీఆర్ కుట్ర పన్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో ఆగకుండా బ్రౌజింగ్ హిస్టరీ, వాయిల్ కాల్స్, నెట్‌వర్క్ కాల్‌ను సైతం ట్రాక్ చేసినట్లు తెలు స్తోందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం, నేతలు, జర్నలిస్టులు, చివరకు జడ్జీల ఫోన్ ట్యాపింగ్ చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఇంతలా ప్రజల వ్యక్తిగత హక్కును కాలరాసే హక్కు కేసీఆర్‌కు ఎవరిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాక్ లో ఘోర ప్రమాదం

- బస్సు లోయలో పడి 28మంది మృతి

బలూచిస్థాన్ (పాకిస్థాన్) : పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. బస్సు లోయలో పడిపోవడంతో 28 మంది మృతి చెందిన ఘటన బలూచిస్థాన్ రాజధాని క్వెట్టా సమీపంలో జరిగింది. మీడియా కథనాల మేరకు ... టర్బాట్ నుంచి క్వెట్టాకు బస్సు ప్రయాణికులతో బయలుదేరింది. కనుమ మార్గంలో ప్రయాణిస్తుండగా అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 28 మంది అక్కడికక్కడే మతి చెందగా, 22 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా విషాద వాతావరణం అలుముకుంది. ఆ దృశ్యాలు వెలువడ్డాయి. డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం కారణంగానే వాహనం అదుపుతప్పి ఆ లోయలో పడినట్టు తెలుస్తోంది. ఘటనాస్థలానికి చేరుకున్న రెస్క్యూ బందం సహాయక చర్యలు చేపట్టింది. గాయపడిన వారిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు.

స్టూడెంట్ యూనియన్ ఎన్నికల్లో పోటీచేయాలనుకుకోవడమే నేరమా?!

- పోటీ చేయాలనుకున్నందుకు ఓ విద్యార్థిని చంపేశారు
- విద్యార్థి సంఘం ఎన్నికల్లో పోటీ చేయాలనుకోవడమే కారణమా..?!





(ఫైల్)

పాట్నా : పాట్నా యూనివర్సిటీలో ఓ విద్యార్థిపై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడి.. అతి దారుణంగా కొట్టి చంపారు. స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకోవడం వల్లే హత్యకు గురయ్యాడని... అతని స్నేహితులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే, వైశాలి జిల్లాకు చెందిన హర్ష్‌రాజ్... బి.ఎస్ కాలేజీలో ఫంక్షనల్ ఇంగ్లీష్ వొకేషనల్ కోర్సు చివరి సంవత్సరం చదువుతున్నాడు. బోరింగ్ కెనాల్ రోడ్ ప్రాంతంలో ఓ ఇంట్లో అద్దెకుంటున్న హర్ష్‌రాజ్... మే 27వ తేదీన పరీక్షలు రాసి బయటకు వచ్చిన అనంతరం లా కాలేజీ క్యాంపస్‌లోని ఆడిటోరియం సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు పదిమంది వచ్చి అతనిపై దాడి చేశారు. ఇనుప రాడ్లు, కర్రలతో అతన్ని బలంగా కొట్టారు. ఈ ఘటనలో హర్ష్ తలకు బలమైన గాయం తగిలింది. చికిత్స కోసం పాట్నా మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ (పిఎంసిహెచ్)కి తరలించగా, అప్పటికే అతను చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడైన చందన్ యాదవ్‌ను మంగళవారం అరెస్టు చేసినట్లు పాట్నా నగర పోలీసు సూరింటెండెంట్ (ఈస్ట్) భరత్ సోనీ తెలిపారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించామని, వారిలో కొంతమంది పరారీలో ఉన్నారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం గాలిస్తోందని సోనీ తెలిపారు.కాగా, ఈ ఘటనకు సంబంధించి హర్ష్ రాజ్ స్నేహితుడు బహు కుమార్ మాట్లాడుతూ.. 'మేము పరీక్ష రాసి హాల్ నుంచి బయటకు వచ్చినప్పుడు సుమారుగా పదిమంది మా దగ్గరకు వచ్చి హర్ష్‌ను, నన్ను కొట్టారు. ఆ సమయంలో మేమిద్దరం తప్పించుకుని పారిపోయాము. హర్ష్ పరిగెత్తుతూ చెట్టును ఢీకొట్టి పడిపోయాడు. గుంపుగా వచ్చిన వ్యక్తులు పడిపోయిన హర్ష్‌పై దాడి చేశారు. వారంతా ముఖాలను మాస్కులతో కప్పుకున్నారు' అని బహుకుమార్ తెలిపాడు. హర్ష్ మరో స్నేహితుడు మాట్లాడుతూ... 'ఈ ఏడాది చివరల్లో జరగనున్న పాట్నా యూనివర్సిటీ యూనియన్ (పియుఎస్‌యు) ఎన్నికల్లో హర్ష్ పోటీ చేయాలనుకున్నాడు. అలా తాను తీసుకున్న నిర్ణయమే అతని హత్యకు కారణమైంది. హర్ష్‌రాజ్ సామాజికాంశాల్లో చాలా చురుగ్గా ఉంటాడు. కరోనా కాలంలో చాలామందికి సహాయం చేశాడు. అతను 'లోక్‌నాయక్ యువ పరిషత్' పేరుతో ఒక సంస్థను కూడా నడుపుతున్నాడు. విద్యార్థులకు సంబంధించిన అంశాలపై హర్ష్‌కు మంచి పట్టు ఉంది. విద్యార్థులందరితోనూ కలసిపోతాడు' అని అన్నారు.కాగా, హర్ష్ తండ్రి అజిత్ కుమార్ స్థానిక వార్తాపత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. అతను తన కుమారుడిపై దాడికి పాల్పడిన వారి గురించి సుమారు 12 మంది పేర్లను పోలీసులకు చెప్పారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తన కుమారుడిని స్టూడెంట్ ఎన్నికల్లో పోటీ చేయవద్దని కోరానని, అయినా పోటీ చేసేందుకు సిద్ధపడ్డాడు. ఈ కారణంగానే తన కుమారుడ్ని హత్య చేశారని అజిత్ చెప్పారు. ఇక హర్ష్ రాజకీయాల్లో కూడా చురుగ్గా ఉంటాడు. లోక్‌సభ ఎన్నికల్లో లోక్‌జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అభ్యర్థి శాంభవి కునాల్ చౌదరి తరపున సమస్తిపూర్‌లో ప్రచారంలో కూడా పాల్గొన్నాడు. ఈ సందర్భంగా 'హర్ష్ నా సోదరుడిలాంటివాడు. ఎన్నికల సమయంలో ఎప్పుడూ నాతో ఉండేవాడు. సంఘ వ్యతిరేక శక్తులు అతన్ని దారుణంగా హత్య చేశాయి. ఈ హత్యకు సంబంధించి సమగ్రంగా విచారణ జరిపి నిందితులను వీలైనంత త్వరగా అరెస్టు చేయాలని కోరుతున్నాను' అని శాంభవి కునాల్ చౌదరి ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. హర్ష్‌రాజ్ మృతి పట్ల పాట్నా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.సి సిన్హా విచారం వ్యక్తం చేశారు. హర్ష్‌ని చంపిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసుల్ని కోరారు. ప్రస్తుతం

డివైడర్‌ను ఢీకొట్టిన బైక్

ఇద్దరి మృతి

నవతెలంగాణ- హుజూర్‌నగర్ రూరల్

ద్విచక్ర వాహనం డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరు ప్రాణం కోల్పోయారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గరిడేపల్లి మండలం వెంకట్రామాపురం గ్రామానికి చెందిన కుర్రి సైదులు(40) హుజూర్ నగర్ పట్టణంలో ఉంటున్నాడు. గ్రామంలో గంగమ్మ జాతర ఉండటంతో భార్య రమాదేవి, కుమార్తె సోమికతో కలిసి వెళ్లారు. తిరిగి వచ్చే క్రమంలో బుధవారం మధ్యాహ్నం రమాదేవిని గరిడేపల్లి గ్రామంలో బస్ ఎక్కించాడు. తన బైక్‌పై కుమార్తె సోమికని, తమ్ముడు కుమార్తె శ్రీనిధి(10)ని ఎక్కించుకొని ముందు లగేజీ బ్యాగ్‌లు పెట్టుకొని వస్తున్నాడు. మార్గమధ్యంలో గోపాలపురం రాగానే మోటార్ సైకిల్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దాంతో సైదులు, శ్రీనిధి అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన సోమికను చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. మృతుని భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సైదులు



శ్రీనిధి

బీహార్‌లో ఎండదెబ్బకు సొమ్మసిల్లిన విద్యార్థులు

- 50 మంది విద్యార్థులకు పైనే అస్వస్థత
- పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు సరిగ్గా లేవు : ఆర్జేడీ నేత తేజస్వియాదవ్ విమర్శ

పాట్నా : ఉత్తర భారతదేశంలో ఎండలు హడలెత్తిస్తున్నాయి. భానుడి భగభగలకు ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా బుధవారం బీహార్‌లోని షేక్‌పురా జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో ఎండదెబ్బకు 50 మందికి పైగా విద్యార్థులు సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో చిన్నారులకు చికిత్స కోసం షేక్‌పురాలోని సదర్ హాస్పిటల్‌కి తరలించారు. ప్రస్తుతం ఈ ఆస్పత్రి వైద్యులు విద్యార్థులకు చికిత్సనందిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సదర్ ఆస్పత్రి వైద్యులు రజనీకాంత్ కుమార్ తెలిపారు. ఇక ఈ ఘటనపై బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆర్జేడీ నేత తేజస్వియాదవ్ నితీశ్‌కుమార్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో ప్రభుత్వం లేదు. ప్రజాస్వామ్యం లేదు. బ్యూరోక్రసీ మాత్రమే ఉన్నది. రాష్ట్రంలో 47 డిగ్రీల ఉష్ణోగ్రతలున్నాయి. ఈ నేపథ్యంలో స్కూల్ టైమింగ్స్ మార్చమని ఎవరు చెప్పినా రాష్ట్ర సీఎం నితీశ్‌కుమార్ వినే పరిస్థితి లేదు. ఎండలు మండుతున్నవేళ చిన్నారులకు కనీస విశ్రాంతి లేదు. బీహార్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు సరిగ్గా లేవు. ఈ విషయాల్లోనే కాదు.. అసలు ఏ విషయమూ సీఎం చేతులో లేదు.' అని తేజస్వి అన్నారు.

కాగా, షేక్‌పురా జిల్లాలోనే కాదు.. పలు జిల్లాల్లోని పాఠశాలల్లోని విద్యార్థులు ఎండవేడిమికి తట్టుకోలేక సొమ్మసిల్లి పడిపోయారు. ఈ రాష్ట్రంలోని మన్‌కుల్ జిల్లాలోని మిడిల్ స్కూల్‌లో కూడా ఈరోజు ఉదయం ఆరేడుగురు విద్యార్థులు కళ్లుతిరిగి పడిపోయారు. ఈ ఘటనపై ఆ స్కూల్ హెడ్ మాస్టర్ సురేస్ ప్రసాద్ మాట్లాడుతూ.. 'ఈరోజు ఉదయం స్కూల్లో ప్రార్థనలు జరుగుతున్న సమయంలో విద్యార్థులు స్పృహతప్పి పడిపోయారు. వీరికి ప్రథమ చికిత్స అందించేందుకు ప్రయత్నించాము. ఎండలకు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు' అని ఆయన అన్నారు. మరో జిల్లా అయిన బెగుసరాయ్‌లోని మతిహాని మిడిల్ స్కూల్‌లో ఆరుగురు విద్యార్థులు స్పృహతప్పి పడిపోయారు. వీరిని ప్రాథమిక చికిత్సా కేంద్రానికి తరలించారు. ఎండలు మండుతున్నా పాఠశాలలు నిర్వహిస్తుండడం పట్ల మతిహాని స్కూల్ ఉపాధ్యాయులు బీహార్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉదయం ఆరు నుంచే పాఠశాలు నిర్వహించాలని విద్యాశాఖ అదనపు కార్యదర్శి కె.కె పాఠక్ ఆదేశాలను ఉపాధ్యాయులు తప్పుపట్టారు. ఇలాంటి వాతావరణంలో పాఠశాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం 'తుగ్లక్ ఫార్మాన్' అని వారు తీవ్రంగా విమర్శించారు. ఈ నిర్ణయం ఆమోదయోగ్యమైనది కాదు. దీనివల్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని టీచర్స్ విమర్శించారు.

పాలస్తీనాకు సంఘీభావంగా అకడమిక్ సిబ్బంది విధుల బహిష్కరణ

లాస్‌ఏంజెల్స్ : పాలస్తీనాకు సంఘీభావంగా అందోళన చేస్తున్న విద్యార్థులపై అణచివేతను నిరసిస్తూ లాస్‌ఏంజెల్స్‌లోని కాలిఫోర్నియా యూని వర్శిటీలో అకడమిక్ సిబ్బంది మంగళవారం తమ విధులను బహిష్కరించారు. పాలస్తీనా అనుకూల నిరసనలు, ఆందోళనల పట్ల కాలిఫోర్నియా యూనివర్శిటీ వ్యవహరించిన తీరును వారు నిరసించారు. కాలిఫోర్నియా యూనివర్శిటీ లాస్‌ఏంజెల్స్ కేంపస్ అధికారికంగా సమ్మెలో వుందని యునైటెడ్ ఆటో వర్కర్స్ (యుఎడబ్ల్యు) లోకల్ 4811 మంగళవారం ఉదయం ఎక్స్‌లో పోస్టు పెట్టింది. కాలిఫోర్నియా వర్శిటీకి చెందిన పది కేంపస్‌లు, లారెన్స్ బర్కిలీ నేషనల్ లేబరేటరీకి చెందిన దాదాపు 48వేల మంది అకడమిక్ సిబ్బంది ఈ యూనియన్‌లో సభ్యులుగా వున్నారు. 'ఎవరి యూనివర్శిటీ? ఇది మా యూనివర్శిటీ' అంటూ నిరసనకారులు నినదించారు. డిక్సన్ ప్లాజా వద్ద వారు ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు యూనివర్శిటీ విద్యార్థి వార్తాపత్రిక డైలీ బ్రూయిన్ వార్తలను ప్రచురించింది. స్వతంత్ర పాలస్తీనాకు అనుకూలంగా వారు నినాదాలు చేశారు. కేంపస్ ప్రవేశ మార్గాన్నిదిగ్బంధించారు. గాజాలో కాల్పుల విరమణ తక్షణమే పాటించాలని వారు కోరారు. శాంతియుతంగా ఆందోళనలు నిర్వహించే హక్కు తమకు వుందని పేర్కొన్నారు. అకడమిక్ వర్కర్లు, విద్యార్థులు, కమ్యూనిటీ సభ్యులు శాంతియుతంగా ఆందోళనలు నిర్వహిస్తున్నపుడు, కేంపస్‌లో మకాం వేసినపుడు యూనివర్శిటీ యాజమాన్యం తప్పుడు మార్గం అనుసరించింది.కాలిఫోర్నియా వర్శిటీ శాంతాక్రజ్ కేంపస్‌లో అకడమిక్ వర్కర్లు గత సోమవారం తమ విధులను బహిష్కరించారు.



ఒడిశాకు భట్టి విక్రమార్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఒడిశాకు బయలుదేరారు. బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి భువనేశ్వర్‌కు వెళతారు. ఉదయం భువనేశ్వర్ నుంచి రోడ్డు మార్గంలో భద్ర లోక్‌సభ నియోజకవర్గానికి చేరుకుంటారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు.